# దారి దీపం

DAARI DEEPAM - RNI TITLE CODE : APTEL 16175 మాసపత్రిక

సంపుటి 1 - సంచిక 9 జూన్ 2023 వెల : రూ.50





## విద్యా వ్యవస్థ భిన్న దృక్పథాలు

ప్రత్యేక సంచిక







శశి
విశాఖపట్నం
(డే & రెసిడెన్షియల్)
సంగివలస
97059 25599
97056 35599
95051 85599
NEET-2022
M VIPUL
OPEN CATEGORY
ALL INDIA
690
720
263
RANK
ABOVE 500 MARKS-33
ప్రతి ఇద్దరిలో ఒకరికి
2వ బ్యాచ్ కొద్దిమంది విద్యార్థులతో
92
IIT, NIT & IIIT SEATS
35
MEDICAL SEATS
JEE MAINS-2023
99.89 PERCENTILE
K ABHIRAM
99.84 PERCENTILE
B KAVYA
99.75 PERCENTILE
P SAI RAM
99.61 PERCENTILE
R SAI NARAYANA
99 Above - 10, 98 Above - 20
96 Above - 41, 95 Above - 48
SSC-2023
V JAHNAVI
595
600
Sr.INTER-2023
M.P.C
988
1000
Bi.P.C
988
1000
Jr.INTER-2023
M.P.C
465
470
Bi.P.C
435
440




# Nursery To X Class

డాక్టర్ హుస్సేన్ అహ్మద్ గారిచే తణుకు నగరంలో **INIDAN ENGLISH MEDIUM SCHOOL** 2002 సం॥లో నర్సరీ నుండి 10వ తరగతి వరకు స్టేట్ సిలబస్‌తో, మధ్య తరగతి వారికి అందుబాటు ఫీజులతో, నైతిక విలువలతో కూడిన కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న సదుద్దేశంతో ఈ స్కూల్‌ను స్థాపించడం జరిగింది.



ప్రగతి
జూనియర్ కాలేజి
(Affiliated to Board of Intermediate Education A.P)
IIT - JEE
NEET
EAMCET
IIT - JEE / NEET & EAPCET
డే స్కాలర్ విద్యార్థులతో MEDICAL, VETERINARY,AGRICULTURE
మరియు NIT సీట్లు సాధించుచున్న సంస్థ “ప్రగతి”
NIT
JONNADA SWATHI B.TECH
M.B.B.S
SK.Safiya Begam
VETERINARY
SK.AYISHA BEGUM B.V.Sc
AGRICULTURE
S.UMA LAKSHMI
AGRICULTURE
P.V.V.LAKSHMI
HORTICULTURE
J.S.N.D.PRAHARSHITHA
“Every Victory
Is A Milestone
In Our Journey”
EAPCET TOPPERS
ENGEENERING
J.Swathi 2883
S.Raghva 3804
M.Tarun Reddy 3897
S.Bindu Varsha 5292
P.S.Venkata Harsha 6895
N.Jyothsna Pallavi 9240
AGRICULTURE
SK.Ayisha Begum (AP) 2406 (TS) 1897
S.Uma Lakshmi 4873
Ch.K.Sahithi Varma 7228
S.Latha Sri 10233
M.S.N.Praharshitha 10616
K.J.D.V.Rathna Sai 11635
P.Eswari Priya 11677
M.Surya Harshitha 13742
S.Nava Kranthi 13804

జూన్ - 2023

# దారి దీపం

మాసపత్రిక

సంపుటి : 1 - సంచిక : 9

డీవీవీఎస్ వర్మ
- సంపాదకులు

సంపాదక వర్గం
కొప్పర్తి వెంకటరమణ మూర్తి
మందలపర్తి కిషోర్
డి.సోమసుందర్
డా॥ బి.రమేష్ చంద్రబాబు

వెల : 50 రూపాయలు

## ఈ సంచికలో..

విద్యా భారతంలో వెనుకచూపు - సంపాదకీయం 7

**విద్యా దృక్పథాలు**

1. గాంధీజీ 'నయీ-తాలీం' (నవీన విద్య) - వాడ్రేవు చినవీరభద్రుడు 8
2. అబ్రహాం లింకన్ టీచర్‌కి రాసిన లేఖ 11
3. ఔరంగజేబు - దేవరాజు మహారాజు 12
4. మన విద్యా వ్యవస్థ.. ఓ చారిత్రక పరామర్శ - మందలపర్తి కిషోర్ 14
5. భారతీయ జ్ఞాన వ్యవస్థలు - ఎస్.గోవిందరాజులు 17
6. మహిళా చైతన్యమూర్తులు - ఎం.రాం ప్రదీప్ 20
7. అక్షరాస్యత అంటే ప్రపంచాన్ని చదవడం - డాక్టర్ సి.కృష్ణమోహనరావు 21

**పిల్లల చదువు**

1. చదువు - కొన్ని ఆలోచనలు - ఎన్.వేణుగోపాల్ 25
2. అమెరికాలో పాఠశాల విద్య - ఆకుల అమరయ్య 28
3. పిల్లలు ఎలా ఎదగాలి - కె.శాంతారావు 32
4. బాల్యానికి భరోసా : బ్రిడ్జి కోర్స్‌లు -ఆర్.వెంకట్‌రెడ్డి 35
5. ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ - వి.అప్పారావు 39
6. ప్రాథమిక విద్య ఏ భాషలో వుండాలి - విరించి విరివింటి 40
7. పిల్లలకు మత బోధనలు ! 43
8. పసి పిల్లల చదువుల్లో కాషాయ కషాయం! -విశపు బాలసుబ్రహ్మణ్యం 46
9. విద్యా వికాసంతోనే పురోగమనం -కె.రామ్మోహన్‌రావు 54
10. విద్యా హక్కు చట్టం-2009 - షరీఫ్ అహ్మద్ 55
11. పిల్లల అభ్యసనా సామర్థ్యాలు - దూసనపూడి సోమసుందర్ 58

**నూతన విద్యా విధానం**

1. జాతీయ విద్యా విధానం 2020 ఉపోద్ఘాతం - 61
2. కేంద్ర విద్యా విధానం పెద్ద వెనకడుగు - ప్రభాత్ పట్నాయక్ 65
3. విద్యను పేదలకు దూరం చేయడమే మోడీ లక్ష్యం : - ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు 68
4. డార్విన్ సిద్ధాంతం తొలగింపు అశాస్త్రీయం - డాక్టర్ ఏ.వేణుగోపాల్‌రెడ్డి 71
5. మనుధర్మం పునరుద్ధరణే లక్ష్యం - రమేష్ పట్నాయక్ 72
6. నూతన విద్యా విధానం చెప్పే సంస్కృతి - కాత్యాయనీ విద్మహే 76

**చరిత్ర పుస్తకాలు**

1. చరిత్ర పాఠ్య పుస్తకాల్లో మార్పులు! : - రొమిల్లా థాపర్ 83
2. లౌకిక తత్వాన్ని నిరాకరిస్తున్న చరిత్ర కొత్త సిలబస్ - కొప్పర్తి వెంకటరమణమూర్తి 88

**విద్యాలయ గణాంకాలు**

1. ఆంధ్రా - తెలంగాణాలో విద్యాలయాలు 91

దారి దీపం మాసపత్రిక

వివరాలకు సంప్రదించండి
డా॥ బి.రమేష్ చంద్రబాబు, 34-15-1, దొడ్డిపట్ల వారి తోట వీధి, తణుకు - 534211, ప.గో.జిల్లా, ఏపీ ఫోన్ : 93971 14495

డీవీవీఎస్ వర్మ
సంపాదకులు, తణుకు
85006 78977

# PRISM

## INTERNATIONAL SCHOOL

**Vandanapuri Colony, Beeramguda**

**NURSERY to VII**

**CBSE CURRICULUM**

## ADMISSIONS OPEN

*Limited Seats... Unlimited Care*

## : 7993448771

*Our Innovative Branch*

# VISIONARY

## GLOBAL SCHOOL

**CHILD'S SAFETY & PROSPERITY IS OUR PRIORITY**

**Behind KFC, Krishna Nagar, Beeramguda**

## NURSERY to GRADE-3

**Further Classes will be Upgraded**

**CBSE CURRICULUM**

## ADMISSIONS OPEN

## : 7386527199 / 7993448771



# విద్యా భారతంలో వెనకచూపు

విద్య కోసం పాఠశాలలు ఉన్నాయి. కళాశాలలు, యూనివర్శిటీలు ఉన్నాయి. విద్యను అందించడానికి అధ్యాపకులు, పాఠ్య పుస్తకాలు ఉన్నాయి. విద్యను కొలవడానికి పరీక్షలున్నాయి. ప్రశ్నపత్రాలు ఉన్నాయి. సర్టిఫికెట్లు, డిగ్రీలు, డాక్టరేట్లు ఉన్నాయి. విద్య పరీక్షల చుట్టూ, విద్యార్థుల మార్కుల చుట్టూ, ర్యాంకుల చుట్టూ తిరుగుతున్నది. చదువు దీనికి భిన్నమైంది. పరీక్షలకు, పాఠ్య పుస్తకాలకు పరిమితమైంది కాదు. అదొక నిరంతర అధ్యయన ప్రక్రియ. జ్ఞాన సముపార్జనే దాని లక్ష్యం. దీనికి కొలతలుండవు. అదొక తీరని దాహం.. విద్య పెరుగుతున్నది కాని చదువు తరుగుతున్నది. అందుకే దేశంలో విద్య కొత్త ఆవిష్కరణలకు దూరం అవుతున్నది. విద్యలో బహుకోణాలున్నాయి. అందులో మతపరమైన విద్య ఒకటి. గొప్పగా చెప్పుకునే గురుకులాలు, మదర్సాలు, మొనాస్టీలు అంధ విశ్వాసుల్ని తయారు చేసేవే తప్ప అధునిక జీవుల్ని రూపొందించేవిగా వుండవు.

విద్య పాలక వర్గాలకు పరిచారికగా పనిచేయడం అనాదిగా వస్తున్నదే. బ్రిటీష్ పాలకులు తమ పరిపాలనా అవసరాలకు మెకాలే విద్యా పద్ధతిని తెచ్చుకున్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని పెంచి పోషించడానికి అవసరమైన విద్యా విధానం కోసం ప్రయత్నాలు ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వమే రంగంలోకి దిగింది. కాలేజీలు, యూనివర్శిటీలను ప్రారంభించింది. తన వ్యవస్థ అవసరాలకు తగిన శాస్త్ర, సాంకేతిక విద్యా సంస్థలను ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. కార్పొరేట్ విద్య పైచేయి సాధించింది. అవి ఒక పక్క విద్యా రంగాన్ని లాభసాటి వ్యాపారం చేసుకోవడంతోపాటు ,తన కార్పొరేట్ ఆర్థిక వ్యవస్థ కు అవసరమైన బిజినెస్ స్కూల్స్, మేనేజ్మెంట్ స్కూల్స్, వ్యాపార, వాణిజ్య అవసరాలు తీర్చే విద్యా సంస్థలను అవే నిర్వహిస్తున్నాయి. ఇలా విద్యా రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పిన ప్రభుత్వం తన పాత్రను పరిమితం చేసుకుంది. పర్యవసానంగా దేశంలో ఉన్నవాడికో చదువు, లేనివాడికో చదువుగా స్థిరపడింది. ఇది దేశంలో ఆర్థిక, సామాజికపరమైన అంతరాలను విపరీతంగా పెంచింది. ప్రభుత్వం సమ్మిళిత విద్య అని చెప్పేది ఒక తంతు మాత్రమే.

ఇప్పుడు విద్య పాలక వర్గానికి తన భావజాల వ్యాప్తికీ, తన పాలన సుస్థిరత్వానికి వినియోగపడే సాధనం మాత్రమే భారత ప్రభుత్వం తలపెట్టిన నూతన విద్యా విధానం దీనికి అద్దం పడుతున్నది. మత జాతీయ వాదాన్ని, విద్వేషాన్ని, విభజన రాజకీయ అవసరాలకు విద్యను సాధనం చేసుకుంటున్నది. ఇది విద్యను వెనకచూపు పట్టిస్తుంది. చరిత్రను వక్రీకరిస్తుంది. అంతిమంగా దేశాన్ని వెనక్కి నడిపిస్తున్నది. ఈ అంశాలను రేఖామాత్రంగా వివరించే ప్రయత్నమే ఈ దారి దీపం ప్రత్యేక సంచిక.

- డీవీవీఎస్ వర్మ
సంపాదకులు, 85006 78977

**కృతజ్ఞతలు**

**ఈ ప్రత్యేక సంచికకు జీవం పోసిన రచయితలకు, కార్టూనిస్టులకు కృతజ్ఞతలు. ఈ సంచిక వెలుగు చూడడానికి తమ ప్రకటనలు ఇచ్చి సహకారాన్ని అందించిన విద్యా సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.**

విద్యా దృక్పథాలు

# గాంధీజీ నయీ తాలీం (నవీన విద్య)



- వాడ్రేవు చినవీరభద్రుడు

**పిల్లలకి చదువుతోపాటు ఏదో ఒక వృత్తి పని నైపుణ్యాన్ని అందచేసి ఉంటే, ఈపాటికి భారతీయ ఆర్థిక వ్యవస్థ వినియోగదారుల వ్యవస్థగా కాక, ఉత్పాదక శీల వ్యవస్థగా రూపొంది ఉండేది. గాంధీజీ మాటలకి విరుద్ధ దిశగా ప్రయాణించిన దాని దుష్ఫలితాల్ని ఇప్పుడు చూస్తున్నాం. కేవలం 20 శాతం మందికి మాత్రమే స్థిరమైన ఉద్యోగాల్నీ, ఉపాధినీ కల్పిస్తూ, 80 శాతం మందిని అటు బడికీ, ఇటు పనికీ పనికిరాకుండా చేసిన విద్య మనది. మన పాఠశాలలు సరిగ్గా నడిపి ఉంటే, ఈ రోజు నిరుద్యోగుల కోసం పెద్ద ఎత్తున నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వచ్చి ఉండేది కాదు.**




మహాత్ముడు పుట్టి నేటికి నూట యాభై ఏళ్ళు. ఆయన జీవిత కాలంలో వెలిబుచ్చిన అభిప్రాయాల్లోనూ, సాగించిన ఆలోచనల్లోనూ, చేపట్టిన ప్రయోగాల్లోనూ ఇప్పటి ప్రపంచానికి పనికొచ్చే అంశాలేమైనా ఉన్నాయా అనే ఒక చర్చ ప్రపంచవ్యాప్తంగా నడుస్తున్నది. ఆయన నిర్వహించింది కేవలం ఒక దేశానికి, ఒక జాతికి, ఒక కాలానికి మాత్రమే పరిమితమైన చారిత్రక పాత్ర కాదనేది దాదాపు అందరూ గుర్తిస్తున్నారు. వివిధ దేశాలకీ, వివిధ జాతులకీ, వివిధ మానవ సమూహాలకీ, వివిధ కాలాలకీ స్ఫూర్తినివ్వగల ప్రాసంగికత వాటిలో ఉందనేది ఒక మెలకువ. కొందరు ఆయనలో ఒక పౌరహక్కుల ఉద్యమకారుణ్ణి చూస్తున్నారు. ఆధునికతకు ప్రత్యామ్నాయ జీవన శైలిని అన్వేషించిన వాడిగా కొందరు ఆయనను గుర్తిస్తున్నారు. కొందరి దృష్టిలో ఆయన స్థానిక గ్రామ స్వపరిపాలనను ప్రోత్సహించిన పోస్ట్ మాడర్న్ రాజనీతిజ్ఞుడు, పాలనాతత్త్వవేత్త. మరికొందరికి ఆయన వస్త్రధారణలో, ఆహార వినియోగంలో, గృహ నిర్వహణలో కొత్త పద్ధతుల్ని పాటించిన మనిషి. ఏమైనప్పటికీ మారుతున్న కాలం తోపాటు ఆయన్ని అర్థం చేసుకునే పద్ధతిలోను మార్పువస్తోంది. ఒకప్పుడు ఆయన్ని యంత్ర నాగరికతకీ, ఆధునిక సాంకేతికతకీ వ్యతిరేకిగా భావించారు. కాని, సైన్సు అంటే నిజమైన అర్థం నిరంతర ప్రయోగశీలత్వమనీ, కొన్ని మూఢ విశ్వాసాలకు కట్టుబడి ఉండకపోవడమనీ అనుకుంటే, గాంధీజీ, తన జీవితం పొడగునా, అనుదినం, అనుక్షణం ప్రయోగాల వెనక ప్రయోగాలు చేపడుతూనే ఉన్నారనీ, ఆ అర్థంలో ఆయనది నిజ మైన scientific temper అనే భావన ఇటీవల బలపడుతున్నది.

రానున్న రోజుల్లో గాంధీజీని ప్రపంచం ఏ పార్శ్వంలో ఎక్కువగా గుర్తు పెట్టుకుంటుంది, ఏ అంశంలో ఆయన్ను ఎక్కువ అనుసరించడానికి సిద్ధపడుతుందనేది ఈ క్షణాన తేల్చి చెప్పడం కష్టం. నానాటికీ, ప్రపంచం ఒక గ్లోబల్ మార్కెట్‌గా మారుతూ, పర్యావరణాన్ని కొల్లగొడుతూ, అత్యధిక సంఖ్యాకులకు అస్థిరతనీ, అభద్రతనీ కలిగించే ఆర్థిక-రాజకీయ వ్యవస్థగా రూపొందుతున్న కాలంలో, వ్యక్తి విశ్వాసాలకీ, గౌరవానికీ, మానవ మర్యాదకీ భంగం వాటిల్లుతున్న కాలంలో, బహుశా, మనిషి తన అస్తిత్వ గౌరవాన్ని తాను కాపాడుకునే ప్రయత్నంలో గాంధీజీని ముందు ముందు మరింత శ్రద్ధగా పరికిస్తాడని భావించవచ్చు. కాని, నేనేమనుకుంటానంటే, తాను విద్య పట్ల చేపట్టిన ప్రయోగాలూ, నవీన విద్య గురించి కన్న కలలూ, ప్రకటించిన అభిప్రాయాల వల్ల గాంధీజీ నేడు మునుపెన్నటి కన్నా మిన్నగా మరింత ప్రాసంగికుడవుతున్నాడని. విద్య గురించి ఆయన జీవితకాలం పొడుగుతా తనకై తానుగా ఏర్పరచుకుంటూ వచ్చిన స్పష్టత, ఈనాడు మనకి మరింత స్పష్టతనిచ్చేదిగా కనిపిస్తున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే, 1921 దాకా తన జీవిత గమనాన్ని ఆయన ఆత్మకథగా రాసుకున్నప్పుడు 'సత్యంతో నా ప్రయోగాలు' అని పేరు పెట్టాడు గాని, తన పూర్తి జీవితాన్ని ఆత్మకథగా రాసుకుని ఉంటే 'విద్యతో నా ప్రయోగాలు' అని పేరు పెట్టి ఉండేవాడనిపిస్తుంది.

మనం ఆధునిక విద్యగా భావిస్తున్నది పద్దెనిమిదో శతాబ్దిలో యూరోప్‌లో వికాసయుగం కాలంలో రూపుదిద్దుకున్నది. సైన్సు, రీజను, ప్రజాస్వామ్యం, లౌకిక భావజాలం పునాదులుగా రూపుదిద్దుకున్న ఆ విద్యా వ్యవస్థ, మధ్యయుగాల దాస్యం నుంచి మానవాళిని విడుదల చేస్తుందనీ, కుల, మత, ప్రాంత, లింగ, వర్ణ ప్రాతిపదికలతో నిమిత్తం లేకుండా, మనుషులందరినీ, సమాన పౌరులుగా తీర్చిదిద్దుతుందనీ ఒక ఆశ కల్పించింది. కాని పందొమ్మిదో శతాబ్ది నాటికే, ఆధునిక విద్యా పద్ధతుల పట్ల అనుమానం మొదలై, ఇరవయ్యవ శతాబ్దం చివరికి వచ్చేటప్పటికి, అది కొందరికి అమృతాన్నీ, అత్యధికులకు విషాన్నీ పంచే మోహినీ మాయగా బయటపడింది. మనుషుల్ని విడదీసే రాక్షస శక్తుల్లో, అసమానతల్ని కొనసాగించే వాటిలో అన్నిటికన్నా బలమైనదిగా, 21వ శతాబ్దం నాటికి, ఆధునిక విద్య పూర్తిగా స్పష్టపడింది. మధ్యయుగాల్లో కులం,మతం, వర్ణం, లింగం, జాతి వంటి ప్రాతిపదికలు మనుషుల మధ్య సృష్టించిన అసమానతలకన్నా, ఆధునిక కాలంలో ఆధునిక విద్య మనుషుల మధ్య పైకెత్తిన అడ్డుగోడలు మరింత అనుల్లంఘ్యనీయాలుగా కనిపిస్తున్నాయి. ఆధునిక విద్యలోని ఈ అమానుషత్వాన్నీ, హృదయ రాహిత్యాన్నీ రూసో, టాల్‌స్టాయి, థోరో, రస్కిన్ వంటి వారు పసిగట్టకపోలేదు. దాన్ని ప్రక్షాళన చేయడానికి అటువంటి వారు కొన్ని ప్రయోగాలు చేపట్టకపోలేదు. కానీ, వారందరికన్నా కూడా గాంధీజీ చేపట్టిన ప్రయోగాలు మరింత ప్రభావశీలమైనవీ, మరింత ఆచరణ సాధ్యమైనవీను.

ఆధునిక విద్యకి ఒక ప్రత్యామ్నాయాన్ని అన్వేషించవలసిన అవసరం గాంధీజీకి 1897లోనే కలిగింది. టాల్‌స్టాయి ఫారంలోనూ, ఫీనిక్సులోనూ మొదలైన ప్రయోగాల అనుభవాల మీద ఆయన 1907లో రాసిన 'హింద్ స్వరాజ్'లో మొదటి సారిగా విద్య గురించి ఒక స్పష్టత కోసం ప్రయత్నించాడు. కేవలం విషయ పరిజ్ఞానం విద్య కాదనీ, మనిషి తన ప్రవృత్తినీ, ఇంద్రియాల్నీ అదుపు చేసుకోవడమెట్లానో తెలుసుకోకపోతే ఆ విద్య నిరుపయోగమనే మెలకువ అందులో కనిపిస్తుంది. దాదాపు వందేళ్ళ తరువాత, 1996లో యునెస్కో వెలువరించిన 'లెర్నింగ్: ద ట్రెజర్ విదిన్'లో ప్రపంచ విద్యావేత్తలు దీన్నే 'లెర్నింగ్ టు లివ్ టుగెదర్' అన్నారు. కేవల విషయ పరిజ్ఞానం, సమాచార సంచయం మనిషిని మనిషికి చేరువగా తీసుకుపోదు. విద్య పరమార్థం సాంఘికీకరణ అని మనం నమ్మినట్లయితే, అది మనిషి తన ప్రవృత్తినీ, ఇంద్రియాల్నీ అదుపు చేసుకోవడం ద్వారానే సాధ్యపడుతుందని నేడు మనకి అర్థమవుతున్నది. 1915లో భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత, గాంధీజీ శిష్య బృందానికి టాగోర్ శాంతి నికేతనంలో ఆశ్రయమిచ్చాడు. గాంధీజీకి శాంతినికేతన్ నచ్చిందిగాని అందులో నలుగురూ కలిసి కాయకష్టం చేసుకోవడానికి తావు లేదు. అక్కడ బుద్ధికీ, హృదయానికీ విద్య ఉంది గాని, శరీరానికి లేదు. అందుకని, దేహానికీ, బుద్ధికీ, హృదయానికీ ఏకకాలంలో శిక్షణనివ్వగల ఒక సమగ్ర విద్య కోసం గాంధీజీ అన్వేషణ మొదలుపెట్టాడు. 1916-17 చంపారన్ సత్యాగ్రహ కాలంలో ఆయన మనసంతా అటువంటి ఒక పాఠశాల ప్రారంభించడం మీదనే ఉండింది. చంపారన్ రైతుల కోసం తాము ఒక కమిటీ వేస్తున్నామనీ, ఇక గాంధీజీకి అక్కడ ఏమి పని ఉంటుందనీ తనని ప్రశ్నించిన బీహారు లెఫ్టినెంటు గవర్నరుతో 'చంపారన్‌లో తిరిగిన తరువాతనే తన సామాజిక లక్ష్యాలు తనకి స్పష్టంగా అర్థమయ్యాయనీ, అవి 'శిక్షా, స్వాస్థ్య, సఫాయీ '(చదువు, ఆరోగ్యం, పరిశుభ్రత) అన్నాడు ఆయన. ఇప్పుడు భారత దేశంలో సుపరిపాలన అందించాలనుకునే ఏ ప్రభుత్వానికైనా ఈ మూడే ప్రధాన ఆదర్శాలు కావడంలో ఆశ్చర్యం లేదు. 1918 నుంచి 1948 దాకా గాంధీజీని భారత జాతీయోద్యమం రాజకీయ పోరాటాలవైపు తిప్పకపోయి ఉంటే, ఆయన పూర్తికాలపు విద్యావేత్తగా ప్రయాణించి ఉండేవాడు. కాని, రాజకీయ పోరాటాల మధ్య విరామం లభించినప్పుడల్లా ఆయన విద్యాప్రయోగాలు చేపడుతూనే ఉన్నాడు. ఆ ప్రయోగాల మొదటి ముసాయిదాగా ఆయన 1937లో ప్రకటించిన 'నయీ-తాలీం' (నవీన విద్య)ను పేర్కొనవచ్చు.

స్వాతంత్ర్యం తరువాత భారతీయ విద్యా వ్యవస్థ మీద నయీ తాలీం ప్రభావం నెమ్మదిగా కనుమరుగవుతూ వచ్చిన మాట నిజమే గాని, ఆ స్ఫూర్తి అంతర్లీనంగా కొనసాగుతూనే ఉందని మనం ఒప్పుకోవాలి. ఉదాహరణకి, మన రాజ్యాంగంలో, ఆదేశ సూత్రాల్లో పొందుపరిచిన ఒక ఆశయం, బాల బాలికలందరికీ పద్నాలుగేళ్ళ దాకా ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యని అందించాలనే దాని వెనక, గాంధీజీ ప్రతిపాదించిన ఏడేళ్ళ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అనే ఆశయమే పునాది. కానీ రాజ్యాంగ రూపకర్తలు ఆ ఆశయాన్ని ఒక ప్రాథమిక హక్కుగా కాక, ఒక ఆదేశ సూత్రంగా మాత్రమే భావించారు. కాని గాంధీజీ దృష్టిలో అది ఒక హక్కు. అది చట్టబద్ధమైన హక్కుగా మారడానికి మనం 2009 దాకా ఆగవలసి వచ్చింది. గాంధీజీ ప్రతిపాదించిన నవీన విద్యలో చాలా ప్రయోగాలకి కాలం చెల్లిపోయి ఉండవచ్చు. కాని, దాని స్ఫూర్తికి మాత్రం కాల దోషం లేదు. 'మీరు ప్రతిపాదిస్తున్న నవీన విద్యలో కొత్తదనమేమిటి' అని ఆయన్ని ప్రశ్నించినప్పుడు 1938లో ఆయనిలా అన్నాడు:


**'నయీ తాలీం నిజంగా కొత్త చదువే అయితే దానివల్ల రావలసిన ఫలితాలివీ:**

దానివల్ల మనల్ని ఆవరించిన నిస్పృహ పోయి, జీవితం పట్ల కొత్త ఆశ చిగురించాలి. మన పేదరికం, కరువు, కొరత తొలగిపోయి మనకి తగినంత జీవనోపాధి దొరకాలి. నిరుద్యోగం అంతరించి చేతులనిండా పని, పరిశ్రమ వికసించాలి. మనుషుల మధ్య ద్వేషం నశించి మైత్రి పెరగాలి. దానివల్ల మన పిల్లలకి చదవడం, రాయడంతోపాటు, అన్నం పెట్టి, ఆనందాన్నిచ్చే ఒక చేతిపరిశ్రమ కూడా అందుబాటులోకి రావాలి.'

భారతదేశం తన చరిత్రలో ఎన్నడూ చూసి ఉండని ఒక జనాభా లబ్ధి (population dividend) శకంలో నేడు పయనిస్తున్నది. 15-60 ఏళ్ల మధ్య వయస్కులు నేడు దేశ జనాభాలో దాదాపు 63 శాతం మంది ఉండే ఈ అవకాశం మరొక ముప్పై అయిదేళ్ళపాటు మాత్రమే ఉంటుంది. పిల్లలకి చదువుతోపాటు ఏదో ఒక వృత్తి పని నైపుణ్యాన్ని కూడా మనం అందచేసి ఉంటే, ఈపాటికి భారతీయ ఆర్థిక వ్యవస్థ కేవలం వినియోగదారుల వ్యవస్థగా కాక, ఉత్పాదక శీల వ్యవస్థగా రూపొంది ఉండేది. గాంధీజీ మాట్లాడిన మాటలకి విరుద్ధ దిశగా ప్రయాణించిన దాని దుష్ఫలితాల్ని ఇప్పుడు మనం దేశవ్యాప్తంగా పట్టణాల్లో, గ్రామాల్లో చూస్తున్నాం. కేవలం 20 శాతం మందికి మాత్రమే స్థిరమైన ఉద్యోగాల్నీ, ఉపాధినీ కల్పిస్తూ, 80 శాతం మందిని అటు బడికీ, ఇటు పనికీ కూడా పనికిరాకుండా చేసిన విద్య మనది. మనం మన పాఠశాలలు సరిగ్గా నడిపి ఉంటే, ఈ రోజు నిరుద్యోగుల కోసం పెద్ద ఎత్తున నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వచ్చి ఉండేది కాదు.

పందొమ్మిదో శతాబ్దిలోనే, మహాత్మా జోతిబా ఫూలే వ్యవసాయ క్షేత్రాల్లోనే పాఠశాలలు నడపవలసిన అవసరం గురించి మాట్లాడేడు. మన గ్రామీణ పాఠశాలల్ని మనం వ్యవసాయ క్షేత్రాలకీ, పండ్ల తోటలకీ, పాడి పరిశ్రమకీ, మత్స్యరాశులకీ అనుసంధానంగా నడిపి ఉండి ఉంటే, ఈ రోజు ఇంత మంది నిరర్థక అక్షరాస్యులు ఉండి ఉండేవారు కాదు. చైనా ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం వెనక, ఆ దేశం మానుఫాక్చరింగ్ రంగంలో అభివృద్ధి చెందడం ముఖ్య కారణమనీ, అందుకు ఆ దేశం ప్రాథమిక విద్య మీద పెట్టిన పెట్టుబడి ప్రధాన కారణమనీ అమర్త్యసేన్ వంటి వాడే చెప్తున్నాడు. కాని, మనం మన పిల్లల్ని పదోతరగతి దాకా పనికి దూరంగా పెంచి ఆ తర్వాత వాళ్ళని ఇంజనీరింగ్ చదువుల్లో చేర్పించినందు వల్ల, వాళ్ళల్లో నిజంగా ఉద్యోగాలకు అర్హత పొందిన వాళ్ళు నూటికి ఎనిమిది మంది కూడా లేని స్థితికి చేరుకున్నాం. ఈ విద్య కేవలం నిరుద్యోగాన్ని మాత్రమే కాదు, అరకొర చదువులు తెచ్చిపెడుతున్న అసమానతల వల్ల, ద్వేషభావాన్ని కూడా పెంపొందిస్తున్నది. ❑

## గాంధీ మాటల్లో..



- సాధ్యమని తలిస్తే ఎంతటి పనైనా సులువుగా పూర్తవుతుంది.
- మనం మన కోసం చేసేది మనతోనే అంతరించి పోతుంది. ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచి వుంటుంది
- మతాలన్నీ గొప్పవే వాటిలో దోషమేమి లేదు, దోషమంతా వాటిని అనుసరించే మనుషుల్లోనే ఉంది.
- నన్ను స్తుతించే వారికంటే నన్ను కఠినంగా విమర్శించే వారి వల్లనే నేను అధికముగా మంచిని పొందియున్నాను.
- మనిషి శీల ప్రవర్తనలను తీర్చిదిద్దలేని విద్య విలువ లేనిది.
- సత్యం,ప్రేమ ఎక్కడుంటాయో అక్కడ శాంతి తప్పక ఉంటుంది
- శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు. అణిచి పెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది సాధ్యం.
- ప్రేమ బాధల్ని సహిస్తుందే కాని ఎప్పుడూ ప్రతీకారాన్ని తలపెట్టదు.
- మానవ సమాజం మనస్సు, మత, రాజకీయ, సామాజిక అడ్డుగోడలతో విభజింపకూడదు.
- భవిష్యత్తు గురించి ఆలోచించుకోవడంకంటే ఈ క్షణాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోవడమే నాకిష్టం.
- అధికారం రెండు రకాలు, భయపెట్టి సంపాదించేది, ప్రేమతో వచ్చేది. ప్రేమతో వచ్చే అధికారం భయంతో వచ్చే దానికన్నా శక్తివంతమైనది.
- రాళ్లతో కట్టబడే ఆలయం కంటే నరాలు,రక్తమాంసాలతో కట్టబడియున్న మనిషి శరీరమే నిజమైన ఆలయం.
- మన దేశంలో ఏ రంగంలో ప్రగతి సాధించినా దాని ఫలితాలు అందరికీ సమానంగా దక్కాలి. అప్పుడే నేను ఆ ప్రగతిని గుర్తిస్తాను.
- మనం అభ్యుదయాన్ని సృష్టించాలంటే చరిత్రను పునరావృతం చేయడం కాదు. నూతన చరిత్రను సృష్టించగలగాలి.

# అబ్రహాం లింకన్ టీచర్‌కి రాసిన లేఖ

అనువాదం : శ్రీమతి శాంతసుందరి

**తన కుమారుణ్ణి స్కూల్లో చేరుస్తూ ఒకనాటి అమెరికన్ ప్రెసిడెంట్ అబ్రహాం లింకన్ టీచర్‌కి రాసిన లేఖ. ఇది ప్రతి తల్లికి, తండ్రికి, టీచర్‌కు, విద్యార్థికి చేరాల్సిన లేఖ. దీనిని ప్రముఖ అనువాదకురాలు శ్రీమతి శాంత సుందరి గారు తెలుగులోకి అనువదించారు.**



- 'మా అబ్బాయి ఇవాళే మొదటిసారి స్కూలుకి వస్తున్నాడు. కొంత కాలం అక్కడ అంతా వాడికి వింతగానూ కొత్తగానూ ఉండబోతోంది. అందుకే వాడితో మీరు కొంచెం సున్నితంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాను.
- ఈ సాహసకృత్యం వాణ్ణి సప్త సముద్రాలూ దాటి వెళ్ళేందుకు సాయపడవచ్చు. ఆ సాహసాల్లో యుద్ధాలూ, విషాదాలూ, దుఃఖాలూ వాడికి అనుభవంలోకి రావచ్చు. అలాంటి జీవితంలో వాడికి నమ్మకం, ప్రేమ, ధైర్యం తోడుగా ఉండ వలసిన అవసరం ఎంతైనా ఉంది. అందుచేత, దయచేసి మీరు దగ్గరుండి ప్రేమతో వాడు నేర్చుకోవలసినవన్నీ నేర్పిస్తారా? వీలైతే అవన్నీ సున్నితంగా నేర్పగలరా?
- ఒక మిత్రుడుంటే ఒక శత్రువు కూడా ఉంటాడని నేర్పండి.
- మనుషులందరూ న్యాయంగా ఉండరనీ, అందరూ సత్య సంధులు కారనీ వాడికి తెలియాలి. ఒక దుష్టుడున్న చోట ఒక వీరుడు ఉంటాడనీ, జిత్తులమారి రాజకీయ నేత ఉండే చోటే అంకితభావంతో పనిచేసే నేత ఉంటాడనీ చెప్పండి.
- అప్పనంగా దొరికిన ఒక డాలరుకన్నా సొంతంగా సంపాదించుకున్న పది సెంట్లు ఎక్కువ విలువైనవని నేర్పండి. స్కూల్లో మోసం చేసి గెలవటం కన్నా ఫెయిల్ అవ్వడం ఎక్కువ గౌరవంగా ఉంటుందని నేర్పండి. ఓడిపోయినప్పుడు చక్కగా దాన్ని అంగీకరించటం, గెలిచినప్పుడు మనస్ఫూర్తిగా ఆనందించటం నేర్పండి.
- అందరితో మృదువుగా ప్రవర్తించమనీ, కఠినంగా ఉన్న వాళ్ళతో కఠినంగా ఉండమనీ నేర్పండి. అసూయకు వాణ్ణి దూరంగా ఉంచగలిగితే బావుంటుంది. చప్పుడు చెయ్య కుండా నవ్వటం నేర్పండి.
- వాడు విచారంగా ఉన్నప్పుడు నవ్వటం నేర్పగలిగితే నేర్పండి. కన్నీళ్ళు కార్చటం అవమానమేమీ కాదని నేర్పండి.
- ఓటమిలో కూడా కీర్తి ప్రతిష్ఠలు ఉండవచ్చనీ, గెలుపులో నిరాశ ఉండవచ్చనీ నేర్పండి.
- పుస్తకాలు ఎంత అద్భుతంగా ఉంటాయో నేర్పండి.
- అందరూ వాడి ఆలోచనలు తప్పని అన్నప్పటికీ, వాటిని తనుకు గౌరవించటం నేర్పండి. అందరూ దేన్నో అను సరిస్తున్నా, తను అలా చెయ్యకుండా ఉండే మనోబలాన్ని మా అబ్బాయికి నేర్పండి.
- అందరు చెప్పేదీ వినమనీ, సత్యమనే జల్లెడతో వడబోసి మంచిని మాత్రమే గ్రహించమనీ చెప్పండి.
- తన ప్రతిభనీ, మేధస్సునీ ఎక్కువ ధర చెల్లించే వారికే అమ్మమని చెప్పండి. కానీ తన హృదయానికీ, ఆత్మకీ వెల నిర్ణయించద్దని నేర్పించండి.
- అసహనం ప్రదర్శించే ధైర్యాన్నీ, ధైర్యంగా ఉండేందుకు ఓర్పునీ కలిగి ఉండనివ్వండి.
- ఉదాత్తమైన ఆత్మ విశ్వాసం ఉండాలనీ, అప్పుడే మానవాళి మీద, దేవుడి మీద వాడికి ఉదాత్తమైన విశ్వాసం ఏర్పడ గలదనీ నేర్పించండి.
- మీకు వీలైనంత వరకూ ప్రయత్నించి వాడిని మంచి పిల్ల వాడుగా మలచండి. మీరు మలచగలరు. ఇది మా నమ్మకం. ❑

# మీరు నా బాల్యాన్ని నాశనం చేశారు

**తన గురువుకు రాసిన లేఖలో ఔరంగజేబు**

- డాక్టర్ దేవరాజు మహారాజు



**మతం చెప్పింది, దేవుడు చెప్పాడు - వంటి బూటకపు మాటలతో తరతరాలుగా కోట్ల మందిని బానిసల్ని చేశారు. హీనజనులుగా చూసి, ఈసడించారు. ప్రపంచంలో అధిక సంఖ్యాకులైన క్రిస్టియన్లు ఈ పని ఎక్కువగా చేస్తే, ఆ తర్వాత వరుసలో ఉన్న ముస్లింలు, హిందువులూ ఆ పని విజయవంతంగా కొనసాగించారు. అదే ఇప్పటికి ఇంకా ఇంకా కొనసాగాలని భావిస్తున్నారు కూడా!**




భారతదేశాన్ని పరిపాలించిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు తన గురువుకి ఉత్తరం రాశారు. దానిలో సారాంశం ఏమిటంటే.. 'నాకు అత్యవసరమని భావించి మీరు నాకు అరబ్బీ భాష నేర్పారు. దీనివల్ల అటు మీకూ, ఇటు నాకూ చాలా ఏళ్లు వృథా అయ్యాయి. ఎదుగుతున్న లేత వయసులో విద్యార్థి బుద్ధిని తేజోమయం చేయాలి గానీ, మీరు నన్ను మంద బుద్ధిని చేశారు. జీవితంలో ఎక్కడా ఎందుకూ ఉపయోగపడని భాష నేర్పడానికి మీరు నా జీవితంలోని విలువైన పది, పన్నెండేళ్ళు వృథా చేశారు. ఆ ఒక్క భాష, అందులోని సంప్రదాయ రచనలు, అల్లాహ్ స్మరణ మాత్రమే నన్ను లోక జ్ఞానిగా, మేధో సంపన్నుడిగా చేస్తాయని మీరు ఎట్లా అనుకున్నారు ? ఉపయోగపడే విద్యను పిల్లలకు నేర్పించాలి. వారి అభిరుచికి తగిన విధంగా జ్ఞానాన్ని అందించాలి. కాగా, మీరు నా బాల్యాన్ని సర్వ నాశనం చేశారు కదా?'

'భూగోళశాస్త్రం తెలియదు. గణితం తెలియదు. చరిత్రా తెలియదు. ఇంగ్లాండ్, హాలెండు, పోలెండు, పోర్చుగీస్ వంటి దేశాలు ఉన్నాయని మీరు నాకు చెప్పలేదు. దేశమంటే ఏమిటో, ద్వీపమంటే ఏమిటో, ద్వీప కల్పమంటే ఏమిటో మీరు నాకు చెప్పనే లేదు. సముద్ర మట్టమంటే ఏమిటో, సముద్రమట్టానికి ఏ దేశం ఎంత ఎత్తున ఉందో తెలియదు. ఈ హిందుస్థాన్ బాదుషా పేరు వింటేనే ప్రపంచదేశాల రాజులందరూ గడగడ వణికిపోతారని అబద్ధాలు చెప్పారు కదా ? అబద్ధాలతో ఎవరైనా జ్ఞాన సముపార్జన చేయగలరా ? ప్రపంచంలోని వేరు వేరు రాజ్యాలేవీ ? వారి పాలకులు ఎవరు ? అక్కడి ఆచార వ్యవహారాలు, ఆహార నియమాలు ఎలాంటివి ? సంపత్తిగల దేశాలేవి ? విపత్తులు ఎదుర్కొన్న రాజ్యాలేవీ మాట వరుసకైనా చెప్పలేదే ? ఇక మాకు విషయాలు ఎలా తెలుస్తాయి ? ప్రపంచంలో మన దేశం ఎక్కడ ఉంది ? దీని బలాబలాలు ఏమిటీ ? వనరులేమిటి ? శక్తి సామర్థ్యాలేమిటి ? వంటి విషయాలు అంచనా వేసుకోవాలంటే చుట్టూ ఉన్న దేశాల పరిస్థితిని అర్థం చేసుకోవాలి కదా? చక్రవర్తి కుమారులమైన మాకు విషయాలు తెలియాల్సిన వయసులో తెలియకపోతే ఎలా? దేశాన్ని సమర్థవంతంగా ఎలా పరిపాలించగలం ?' అని మదనపడ్డాడు ఔరంగజేబు. ఈ ఉత్తరంలో చాలా వాస్తవాలు ఉన్నాయి. ఒక భాషను బోధించడం, తర్వాత మతబోధలు చేయడం తప్ప ప్రపంచ పరిజ్ఞానానికి ప్రాధాన్యతే ఇవ్వలేదు. అతను మొఘల్ చక్రవర్తి వారసుడు గనక, అరబ్బీ నేర్పించారు. దాని ద్వారా అల్లాను పరిచయం చేశారు. దాంతో మతానికి పునాదులు వేశారు. ఆ సమయంలో హిందూ కుటుంబాల లోనూ దాదాపు అదే జరిగేది. ఆ కుటుంబాలలో సంస్కృతం నేర్పేవారు. వేదాలు, పురాణాలు చదివించి, మతంలోకి దారి చూపించేవారు. ఇంకా ఇతర మతాల్లోనూ అలానే జరిగేది. దాన్నే పాండిత్యంగా ప్రకటించుకునే వారు.

# ఐన్‌స్టీన్ ఏమంటారంటే..

ఆ విషయాల్ని పక్కనపెట్టి అల్బర్ట్ ఐన్‌స్టీన్ బాల్య అనుభవాల్ని చూద్దాం. జర్మనీ మ్యూనిచ్ నగరంలోని ఒక కేథలిక్ స్కూల్లో చదువుకున్న ఐన్‌స్టీన్ అక్కడి మత బోధనలకు, వారి పద్ధతులకూ విసిగి తర్వాత కాలంలో ఇలా రాసుకున్నారు. 'నాకు పన్నెండో యేట నుంచి పాఠశాల మీద, ఉపాధ్యాయుల మీద అపనమ్మకం ప్రారంభమైంది. స్కూలు నన్ను ఫెయిల్ చేసింది. నేను స్కూలును – ఉపాధ్యాయులెప్పుడూ మిలిట్రీ సార్జంట్లలాగే ప్రవర్తించేవారు. నాకు కావాల్సింది నన్ను నేర్చుకోనిచ్చేవారు కాదు. నా జ్ఞానతృష్ణను ఉపాధ్యాయులు మెలికవేసి తిప్పుతుండేవారు. ప్రభువు ప్రార్థనలు ఎంతసేపనీ?' అంటూ విసుక్కున్నాడు. ఇంగ్లీషు కవి డబ్ల్యూ.బి.ఈట్స్ అంటాడు – 'విద్య నేర్పడం అంటే, బకెట్ నింపడం కాదు అగ్నిని రగిలించడం!'– అని! ఈ గురువులు విద్య పేరుతో దైవభావనకీ, మత బోధనలకు ప్రాధాన్యం ఇచ్చారే గానీ. జ్ఞాన బోధ చేసింది ఎక్కడ ? బకెట్లు నింపడమే గానీ అగ్ని రగిలించిందెక్కడ? సమాజంలో అభ్యుదయ భావనలు చోటు చేసుకున్న దశలో ఉపాధ్యాయుడి నిర్వచనం మారింది. ఉపాధ్యాయుడంటే స్నేహితుడు, మార్గదర్శకుడు, ప్రణాళికా నిపుణుడు, క్రమశిక్షణ నేర్పేవాడు, స్ఫూర్తి కలిగించేవాడు. తరగతి నిర్వహించేవాడు. వ్యక్తీకరించే నేర్పుగలవాడు, ఆ నేర్పు నేర్పించేవాడు, కౌన్సెలింగ్ చేసేవాడు, పరీక్ష నిర్వహణాధికారి, సృజనకారుడు, తత్త్వవేత్త, తండ్రిలాంటి వాడు, వసతులు కల్పించేవాడు.. బోధకుడు వగైరా. గతంలో బోధించే వారిని 'గురువు' అని అనేవారు. గురువు – మతబోధలు చేసేవాడు. ముక్తిమార్గం చూపేవాడు. రానురాను గురువుల అవసరం తగ్గిపోయింది. ప్రపంచ జ్ఞానాన్ని, విశ్వ రహస్యాల్ని విప్పి చెప్పే ఉపాధ్యాయుల అవసరం ఎక్కువైంది. అందుకే అన్నారు 'వేయి మంది పూజారు (గురువు)ల కన్నా, బాధ్యత గల ఒక ఉపాధ్యాయుడు మిన్న'– అని! పిల్లలకు ఇంగ్లీషు, జర్మన్, ఫ్రెంచ్ వంటి భాషలు నేర్పించే దేశాల్లో ఆయా భాషల ద్వారా మతబోధలు కొనసాగించారు. వందల ఏళ్ళు అదే ధోరణి నడిచింది. అదే జీవిత పరమార్థం అనుకున్నారు. తర్వాత కాలంలో తప్పని సరై గణితం, చరిత్ర, భూగోళం పిల్లలకు చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. సమాజం ఆధునిక యుగంలోకి ప్రవేశిస్తున్న కొద్దీ సైన్సు ప్రాధాన్యత పెరుగుతూ వచ్చింది. గతాన్నంతా దృష్టిలో ఉంచుకొని, ఇప్పుడు ఈ అత్యాధునిక యుగంలో నిలబడి ఆలోచిద్దాం. ఇప్పుడు కూడా ఓ భాష నేర్చుకుని, దాంట్లోంచి మత బోధలు వంటి బట్టించుకుని, మంద బుద్ధులై ఉందామా? లేక నేటి జీవితంలో ఏ ఉపయోగమూ లేని మత బోధలు పక్కనపెట్టి, ఆధునిక విజ్ఞానాన్ని ఆహ్వానిద్దామా? ఆ నాటి ఔరంగజేబు చక్రవర్తే తనకు సరైన విద్య అందించలేదని తన గురువును దోషిగా నిలబెట్టాడు



కదా ? మరి ఇప్పుడూ ? విద్యా సంస్థల్లోనే కాదు, అనేకానేక మాధ్యమాల ద్వారా జ్ఞాన సముపార్జన చేసుకునే వెసులుబాటు ఉంది. ఎవరి ఊర్లో వారు కుంచించుకుని ఉండి పోవాల్సిన పరిస్థితిలోంచి విశ్వమంతా నా గ్రామమే అని అనుకునే స్థాయికి ఎదిగాం. కులమతాల్ని వదిలేసి, మతేతరులుగా జీవించగలిగే స్వేచ్ఛను సంపాదించుకున్నాం. దేవుడు శిక్ష విధిస్తాడన్న భయంతో కాక, స్వచ్ఛందంగా మానవీయ విలువల్ని కాపాడుకునేంతటి వివేకవంతులమయ్యాం. మరి ఇప్పుడు ప్రశ్నించుకోవాలి. మూఢత్వమా, వివేకమా? బానిస మనస్తత్వమా? స్వేచ్ఛాలోచనా? పురాణాల పాండిత్యమా? వైజ్ఞానిక అవగాహనా? ఏది? ఏది మనం కావాలనుకుంటున్నాం?

'ఒక పిల్లాడు ఆపదలో ఉంటే కాపాడేవాడు–మనిషి. కాపాడమని ఎవరినో ప్రార్థించేవాడు–భక్తుడు. తనకేమీ సంబంధం లేనట్టు ఉండేవాడు – దేవుడు'. మత విషయాలు బోధించి జనాన్ని 'జ్ఞానుల్ని' చేయాలని కొన్నివర్గాలు ప్రయత్నించాయి. చాలా వరకు సఫలమయ్యాయి కూడా ! మతం చెప్పింది, దేవుడు చెప్పాడు – వంటి బూటకపు మాటలతో తరతరాలుగా కోట్ల మందిని బానిసల్ని చేశారు. హీనజనులుగా చూసి, ఈసడించారు. ప్రపంచంలో అధిక సంఖ్యాకులైన క్రిస్టియన్లు ఈ పని ఎక్కువగా చేస్తే, ఆ తర్వాత వరుసలో ఉన్న ముస్లింలు, హిందువులూ ఆ పని విజయవం తంగా కొనసాగించారు. అదే ఇప్పటికి ఇంకా ఇంకా కొనసాగాలని భావిస్తున్నారు కూడా! జ్ఞాని అయినవాడికి అన్ని విషయాల మీద అవగాహన ఉండదు. అజ్ఞానికి మాత్రం ఉంటుంది. ఎంతటి జ్ఞాని అయినా కొన్ని కొన్ని విషయాల మీదే అవగాహన పెంచుకుంటాడు. తెలియని విషయాలు తెలియవని ఒప్పుకుం టాడు. అదే అజ్ఞాని తెలియని విషయాలు తెలియవని ఒప్పు కోడు. ఇలాంటి వారు తమకు తాము బాగుపడరు. తమని బాగుపరిచే అవకాశాన్ని ఇంకొకరికి ఇవ్వరు. ఇది మతం పిచ్చిలో (మిగతా 17వ పేజీలో)

# మన విద్యా వ్యవస్థ ఓ చారిత్రక పరామర్శ



- మందలపర్తి కిషోర్

**ప్రపంచంలోని అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలకు విద్య-వైద్య-వైజ్ఞానిక-సాంకేతిక-సామాజిక శాస్త్ర రంగాల్లో నిపుణులను ఎడతెరిపి లేకుండా సరఫరా చేస్తున్న దేశం భారతదేశం! ఏటా ఇక్కడి నుంచి 14-15 లక్షల మంది నిపుణులు విభిన్న రంగాల్లో ఉద్యోగాలు చేసుకునేందుకు 200 దేశాలకు తరలిపోతున్నారన్నది ఓ అనధికారికమైన అంచనా. మన బోధకుల పుణ్యమాని అక్షర జ్ఞానం సంపాదించుకోని దేశం లేదంటే అతిశయోక్తి కాదు.**

మన వైద్యుల చేతి చలవ పుణ్యమాని బతికి బట్టకట్టని దేశమే లేదంటే అందులోనూ అబద్ధం లేదు. మన నర్సుల ఆదరణ వల్ల సేదదీరని రోగులు ఏ దేశంలోనూ లేరనడం అవాస్తవం కాదు! మన సాంకేతిక నిపుణులు అల్గోరిథ్ రాయని ప్రోగ్రామ్ లేకుండా ఏ దేశంలోనూ కృత్రిమ మేధస్సు కోట్ల నోట్ల పంటలు పండించడం లేదు! ప్రపంచ వైజ్ఞానిక రంగ ప్రగతిని మన నిపుణులు నియంత్రించడంలేదేమో కానీ, దాని నాణ్యతను స్థిరీకరిస్తున్నది మాత్రం మనవాళ్ళే! ఇది ఎలా సాధ్యమయింది? భారతదేశంలో అయిదారు వేల సంవత్సరాలుగా ఏదో ఓ రూపంలో–ఒక్కోసారి బహుళ రూపాల్లో విద్యా వ్యవస్థ రూపు దిద్దుకుని వుండడం వల్లనే ఇది సాధ్యమైందని చెప్పుకుతీరాలి. అదేవిధంగా, ఇక్కడ విద్యాబుద్ధులు నేర్చినవాళ్ళకి ఈ గడ్డ మీదే ఉపాధి కల్పించగల ఇతరేతర వ్యవస్థలు కొరవడినందు వల్లనే మనవాళ్ళు అలా దేశాలు పట్టిపోయారని అనుకోక తప్పదు! ఈ అయిదారు వేల సంవత్సరాల కాలంలో ఇక్కడ విద్యావ్యవస్థ ఏయే రూపాలు తీసుకుంటూ పోయిందో పిట్టచూపు మాదిరిగా పరామర్శించే ప్రయత్నం ఇది. “ఎనభై యేళ్ళు నెత్తిమీదికొచ్చాకా చదువుకోక మట్టిగొట్టుకుంటానా?” అని ఓ పెద్దాయన ప్రశ్నించాడట. అతనిది ఏవూరో నేను తేల్చి చెప్పలేను కానీ, కచ్చితంగా భారతీయుడేనని ఢంకా బజాయించి చెప్పగలను. బహుశా, ఆ పెద్దాయన భారతీయ చరిత్ర రంగంలో విశేష కృషి చేసి వుండిన మహనీయుడే అయి వుంటాడని నా కెందుకో అనిపిస్తోంది. మనకు ప్రామాణికమైన, వివాదాలకు అతీతమైన, అందరికీ ఏదో ఒక మేరకైనా ఆమోద యోగ్యం కాదగిన చరిత్ర శాస్త్రం ఇప్పటికీ రూపుదిద్దుకోనందు వల్లనే మనసు చెడి ఆ పెద్దాయన పలకా బలపం తీసుకుని బడికి బయల్దేరివుంటాడని నా ప్రగాఢ విశ్వాసం. ఆ పెద్దాయనకన్నా మనమేదో ఊడపొడిచేస్తామని కాదు గానీ, ఆయనలాగా రేపొద్దున్నే పలకా బలపం ఎత్తుకుని, నోట్లో వేలేసుకుని బడికి బయల్దేరే పరిస్థితి రాకూడదనే, మన విద్యా వ్యవస్థలో కాలానుగుణంగా వచ్చిన మార్పుల్ని పరామర్శ చేసుకుందాం!

### గురుకుల విద్యా విధానం - తీరుతెన్నులు

అయిదారు వేల సంవత్సరాల కిందట మన దేశంలో వైదిక కార్య సమాజ వ్యవస్థ రూపుదిద్దుకుందన్నది ఓ లెక్క. ఈ వైదిక కార్య సమాజ వ్యవస్థలో విద్యకు నిర్దిష్టమైన ప్రాధాన్యం వుంది. ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అథర్వ వేదం వైదిక ‘బ్రహ్మచారు’లకు బోధించే గురుకులాలు ఉండేవని భారతీయ విద్యా వ్యవస్థ చరిత్ర గురించి రాసిన వాళ్ళలో అత్యధికులు పేర్కొన్నారు. కానీ, ఈ గురుకులాల వ్యవస్థకు సంబంధించిన కచ్చితమైన, విశ్వసనీయమైన సమాచారం నిర్దిష్టంగా ఎక్కడా దొరకదు. అయితే, పరోక్ష మూలాల ద్వారా ఈ విషయం తెలుసుకోవడం అసాధ్యమేమీ కాదు. ఉదాహరణకు పది మండలాలతో వుండే ఋగ్వేదానికి స్వరమే ప్రాణం. అందుకే, ఛందస్సనేది దానికున్న మరో పేరు. ఎవరూ బోధించకుండా ఛందస్సు ఒంటబట్టదు కదా! ఋగ్వేదంలో సమష్టిగా చెప్పిన మంత్రాలూ ఉన్నాయి. వ్యష్టిగా చెప్పినవీ ఉన్నాయి. ఋగ్వేదం పదో మండలంలోని 129వ సూక్తం “నాసదీయ సూక్తం”. ప్రకృతి (సృష్టి) ఎలా మొదలై ఉంటుందన్న చర్చ ఈ సూక్తంలోని మంత్రాల్లో ప్రతిధ్వనిస్తుంది. ఇది ఏ ఒక్కరో చేసి వుండే అవకాశం తక్కువ. ఇక, ఋగ్వేదం మూడో మండలంలోని సూక్తాలన్నీ విశ్వామిత్రుడే చెప్పాడంటారు. ఉషాసూక్తం వాటిల్లో ప్రముఖమైంది. అది ఎవరో భావుకుడైన కవి చెప్పినట్లే వుంటుంది. నాసదీయం, ఉషాసూక్తం లాంటివి ఛందస్సులో చెయ్యి తిరగని వాళ్లు రాయగలిగేవి కావు. అంచేత ఆ కాలంలో ఏదో రూపంలో బోధన వ్యవస్థ ఉండి వుండాలి. అదే గురుకుల వ్యవస్థ కూడా అయివుండవచ్చు.

### కులాలు - గురుకులాలు!

దాదాపు మూడు వేల ఏళ్ళ నాటి బ్రాహ్మణాల్లోనూ, ఉపనిషత్తుల్లోనూ, కొన్ని పురాణాల్లోనూ, సంస్కృత కావ్యాల్లోనూ గురుకులాల ప్రస్తావనలు కనిపిస్తాయి. విశ్వామిత్రుడు, వశిష్ఠుడు, గాలవుడు, ద్రోణుడు, ఉద్దాలకుల గురించి ఉపనిషత్కాలంలో కూడా వినిపిస్తుంది. చండ–అమరక (తెలుగు నాటకాలూ

సినిమాల భాషలో చండా మార్కుల వారు) తదితరుల ప్రస్తావన భాగవతంలోని ప్రహ్లాద చరితంలో కనిపించే విషయం మనలో చాలా మందికి తెలుసు. అయితే, వాటిల్లో ఎక్కడా ఈ గురు కులాల వ్యవస్థ(నిర్మాణం - నిర్వహణ - నియంత్రణ)కు సంబంధించిన వివరాలు నిర్దిష్టంగా ఎక్కడా కనిపించవు. కానీ, బ్రాహ్మణాల్లోనూ, ఉపనిషత్తుల్లోనూ, పురాణాల్లోనూ, కావ్యాల్లోనూ వర్ణితమైన గురుకులాల్లో కళ్ళు మూసుకున్నా ఒక్క వాస్తవం మాత్రం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అదే కుల వివక్ష! మహా భారతంలో - కుంతీ కన్య జ్యేష్ఠ పుత్రుడిగా జన్మించిన- కర్ణుడిని సూతపుత్రుడిగా పరిగణించి అస్త్ర విద్య అభ్యసనానికి అనర్హుడిగా చేసినది ఈ గురుకుల వ్యవస్థే. అదే భారతంలో, ఏకలవ్యుడనే ఆది వాసి తన మట్టి బొమ్మను గురువుగా భావించి విలు విద్య నేర్చిన పాపానికి అతగాడి బొటన వేలును గురు దక్షిణగా పుచ్చుకున్నాడు ద్రోణాచార్యుడు! రామాయణంలో దశరథుడికి మంత్రిగా పనిచేసిన లోకాయతుడు జాబాలి. అతగాడు గౌతముడి దగ్గిర విద్య నేర్వడానికి వెళ్ళి, తన తల్లిపేరు మాత్రమే చెప్పగలిగాడు. ఆమె జాబాల. జాబాలు అంటే, మేకలను తోలుకుని బతికే స్త్రీ అని అర్థం. అలాంటి ఒక స్త్రీతో గురు దేవుల వారికీ సంబంధం వుంది. తీగలాగితే డొంకంతా ఎక్కడ కదులుతుందోననే భయంతో, గౌతముడు, జాబాలికి సకల శాస్త్రాలు నేర్పాడని కథ చెప్తారు. అలాంటివాడు లోకాయతుడిగా మారడంలో వింతేముంది? రుగ్వేదం చివరి మండలంలో మాత్రమే వినిపించేది శూద్ర వర్ణం పేరు. అసలు నాలుగు వర్ణాల ప్రసక్తి వచ్చినదే అక్కడ! ఈ పదో మండలం రుగ్వేదంలో భాగమే కాదనీ, అది ప్రక్షిప్తమై వుండవచ్చుననీ వేదాలను మథించిన పరిశోధకులు వ్యాఖ్యానించారు. కాగా, శూద్రులకు విద్యా భ్యాసం చేసే 'యోగ్యత' కల్పించ లేదు వైదికార్య సమాజ జీవనం. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలకు మాత్రమే చదువుకునే అవకాశమిచ్చి, శూద్రులనూ, దళితులనూ నడ్డి విరిగే చాకిరీకి మాత్రమే అర్హులుగా పరిగణించిన గురుకుల వ్యవస్థను పునరుద్ధరించాలని - ఈ ఇరవయ్యొకటో శతాబ్దిలో గొంతు చించుకు చెప్పే మహానుభావులకు ఈ వాస్తవాలు తెలుసా తెలియదా?

## సింధు నాగరికత ఓ పొడుపు కత?

వైదికార్య సమాజ వ్యవస్థకు సమకాలికమైందే సింధు నదీ లోయలో వర్ధిల్లిన నాగరికత. దీన్ని హరప్పా, మొహంజదారో (దెయ్యాల దిబ్బ) నాగరికత అని పిలుస్తారు. భారతదేశానికి సంబంధించి అత్యంత ప్రాచీనమైన నాగరిక జీవన విధానమి దేనని కొందరి నమ్మకం. ఆధునిక పట్నవాసపు జీవనాన్ని తలపింపచేసే రీతిలో కచ్చితమైన నిర్మాణ ప్రణాళికలో భాగంగా కాల్చిన ఇటుకలతో కట్టిన ఇళ్ళు, మంచినీటి సరఫరా వ్యవస్థ, మురుగునీటి కాల్వల వ్యవస్థ, ఆహార పరిరక్షణ వ్యవస్థ, సమష్టి స్నాన సౌకర్యాలు, సమష్టి వంట సౌకర్యాలు, సమష్టి భోజన సౌకర్యాలు కలిగి వుండిన సింధు లోయ నాగరికతలో నివాసేతర ప్రయోజనాల కోసం ఉద్దేశించిన కట్టడాలు బయట పడ్డాయి. కానీ, 'విద్యాలయాల కోసం కేటాయించిన కట్టడాల్లాంటివి తమకెక్కడా కనిపించలే'దనే నిపుణుల నివేదిక చెప్తోంది. సింధు లోయ నాగరికతను పాటించిన వాళ్ళకు చేతి వృత్తులు తెలుసు! ఇంటికీ వంటకూ పాత్రలు మట్టితో చేసుకుని కాల్చి జాగ్రత్త చేసుకోవడం తెలుసు. బొమ్మలు చేయడమూ తెలుసు. బళ్ళకు ఎద్దుల్ని కట్టి రవాణా సాధనాలుగా వాడుకోవడం తెలుసు. కోళ్ళను పెంచడమూ తెలుసు! లోహ, ఖనిజ ధాతువుల రసాయనిక స్వభావం ఏమిటో, లోహాలను ఎలా మార్చుకుని వాడుకోవచ్చో వారికి తెలుసు! ఈ నాగరికతను అవలంబించిన వాళ్ళు ఒకప్పుడు యాభై లక్షల మంది వరకూ ఉండి వుండవచ్చునన్నది ఓ అంచనా. ఈ నాటి వరకూ, సింధు లోయ నాగరికతకు సంబంధించిన శిథిలాలపై రాసివున్నదేమిటో చదవలేకపోయాం! అంతగా అభివృద్ధి చెందిన నాగరికతలో విద్యా వ్యవస్థ ఏదో రూపంలో ఉండేదనుకోవడం సహజం-దాని స్వరూప స్వభావాలు ఎలా వుండేవి? అవి చరిత్రకెందుకు ఎక్కలేకపోయాయి? సింధు లోయ నాగరికతకు సంబంధించి ఇలాంటి జవాబు లేని ప్రశ్నలెన్నో వున్నాయి! అంతగా వర్ధిల్లిన ఈ నాగరికత అంత అకస్మాత్తుగా ఎలా అంతరించిపోయిందనే ప్రశ్నకు జవాబు దొరికితే తప్ప ఈ పొడుపుకతలను విప్పడం కష్టమే!

## ఆరామ చైతన్యాలు

సామాన్య శకం అనే క్రీస్తు శకం మొదలు కావడానికి ఐదారొందల ఏళ్ల పూర్వమే బుద్ధబోధ బౌద్ధమతంగా మారిందని త్రిపురనేని వెంకటేశ్వరరావు గారనుకుంటా - ఎన్నడో రాసింది చదివిన గుర్తు ! బౌద్ధంకన్నా ప్రాచీనమైంది జైనం. ఈ రెండు మతాలకు తోడుగా, లోకాయతం, దేహవాదం, ఆజీవకం, వైశేషికం తదితర మతాలన్నీ వైదిక మతాన్ని ఏదో మేరకు వ్యతిరేకించినవే. కానీ, జైన బౌద్ధాలకు ఉన్న విశిష్టతలు అవి అభివృద్ధి చేసిన విద్యా-బోధన వ్యవస్థలు. కణాదుడు 'వైశేషిక వాదం' చెప్పి, పదార్థ నిర్మాణ సూత్రాన్ని ప్రతిపాదించిన సంగతి చరిత్రకెక్కిందే. కానీ, సొంతంగా ఓ విద్యా వ్యవస్థను రూపొందించలేకపోయింది వైశేషికం. జైనంలో 24 మంది తీర్థంకరులున్నారు. 24వ తీర్థంకరుడిగా చెప్పుకునేవాడు మహావీరుడు! ఈ తీర్థంకరులందరూ విద్యల్ని ప్రోత్సహించిన మాట నిజమే! ఎందరో గణిత, ఖగోళ శాస్త్రజ్ఞులు జైనులు. సామాన్య శకం పదకొండో శతాబ్ది వరకూ ఈ జైనుల ప్రాభవ వైభవాలు-విద్యారంగంలో- ఓ వెలుగు వెలుగుతూనే వున్నాయి. నన్నయకన్నా నూరేళ్ళకు ముందే తెలుగులో ఓ లక్షణ గ్రంథం రాసిన మల్లియ రేచన జైనుడే! అయితే, జైనంలో 'చదువులలో

సారమెల్ల' మోక్ష సాధన మార్గాన్ని కనుక్కోవడమే! మోక్షాన్ని సాధించదల్చుకున్న వారికి–వారెవరైనా సరే!–అది సాధ్యమే అనేంత వరకూ జైన బోధన వైదిక గురుకుల వ్యవస్థకన్నా అభ్యుదయకరమైనదేగా! ఇక, జంతు బలులతో కూడిన యజ్ఞ యాగాదులను బౌద్ధం ప్రధానంగా వ్యతిరేకించింది. వ్యవసాయానికి ఆర్థిక వ్యవస్థలో ఉన్న ప్రాధాన్యాన్ని నొక్కిచెప్పింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చేతి వృత్తులకున్న కీలక ప్రాముఖ్యాన్ని విశదీకరించింది. వర్ణాలు గానూ, కులాలు గానూ సామాజిక వర్గీకరణ జరగడంలో పొంచి వున్న ప్రమాదాన్ని వివరించింది. అవసరానికి మించి కొల్లలుగా సంపద పోగేసుకునే మనస్తత్వాన్ని గురించి వైరాగ్యాన్ని ప్రబోధించింది. అన్నిటికీ మించి నీరు–నేల పంచుకునే విషయంలో అవసరమే ప్రాతిపదికగా ఉండాలని బోధించింది. ఇవన్నీ, కథలూ గాథల రూపంలో సామాన్య జనానికి చేర్చింది. ఈ బుద్ధ బోధనలతోనే బౌద్ధ విద్యా విధానం రూపుదిద్దుకుంది. త్రిపిటకాలే బౌద్ధులకు వాచకాలు. బుద్ధ బోధనలను త్రిపిటకాల రూపంలో భద్రపరిచారని చెబుతారు. కానీ, ఈ త్రిపిటకాలకు కనీసం 18 'ప్రామాణిక' ప్రతులున్నాయని ఈ రంగంలో జీవితకాలం కృషిచేసిన పెద్దలు నిర్వేదంతో చెప్పారు!

## మిషనరీలకు విద్య 'మిష'మాత్రమేనా?

ఏసు క్రీస్తుకు ఉండిన పన్నెండుగురు అంతేవాసుల్లో ఒకడైన సెయింట్ థామస్ సామాన్య శకం 52లోనే భారతదేశానికి వచ్చాడు. సామాన్య శకం 192 నాటికే భారతదేశంలో "క్రైస్తవ సమాజం" ఉందని గ్రీకు దైవజ్ఞుడు (థియోసఫిస్టు పాంటేనియస్ పేర్కొన్న సంగతి చరిత్రకెక్కిందే! కానీ 14 వందల సంవత్సరాల తర్వాత గానీ, మన దేశంలో మిషనరీ విద్యాబోధన మొదలు కాలేదన్నది వాస్తవం. 1540లోనే సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ శిష్య బృందం గోవాలో నెలకొల్పిన విద్యాలయమే, తొట్టతొలి క్రైస్తవ మిషనరీ పాఠశాల అంటోంది చరిత్ర. దాన్ని జేవియర్ తన చేతుల్లోకి తీసుకుని అభివృద్ధి చేసి, ఎనిమిదేళ్ళలోనే కాలేజ్‌గా మార్చాడట! అదే శతాబ్దిలోనే, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోను మిషనరీ పాఠశాలలు పుట్టుకొచ్చాయి. 18–19 శతాబ్దాల్లో దేశం మొత్తం మీద వందకు పైగా మిషనరీ పాఠశాలలు స్థాపితమయ్యాయి. వాటిల్లో కొన్ని సంస్కృత పాఠశాలలు వుండడం గమనార్హం!

ఈ మిషనరీ పాఠశాలలకు విద్యాబోధన కేవలం ఓ సాకు మాత్రమేననీ, భారతీయుల్లో క్రైస్తవ మతవ్యాప్తి కోసమే ఈ పాఠశాలలను నెలకొల్పారనీ చిరకాలంగా విమర్శ వుండనేవుంది అందులో చాలామటుకు నిజమే కూడా! ఈ విమర్శ క్రైస్తవ మిషనరీలకు మాత్రమే పరిమితమా? వైదిక సమాజంలో ఉండిన గురుకులాలకది వర్తించదా? కుల వ్యవస్థను పటిష్ఠం చెయ్యడమే గురుకులాల ద్వారా ఆశించిన ప్రయోజనం కాదా? ఏ గురివింద గింజైనా ఆ మాట పైకి చెప్పిందా? చారిత్రక పరామర్శ మరీ ఇంత అమాయకంగా వుంటే చరిత్ర మనల్ని క్షమిస్తుందా ? క్రైస్తవ మిషనరీలు పాఠశాలలను ఎందుకు నెలకొల్పినప్పటికీ, ఆనాటి ఆధునిక విద్యాబోధన వాటి ద్వారా జరిగిన మాట నిజం! ముఖ్యంగా బహుజనుల, దళితుల, స్త్రీల జీవితాలు కొత్తమలుపు తిరగడానికి ఈ మిషనరీ పాఠశాలలు కచ్చితంగా సహకరించాయి.

## మతం-మద్రసా

పదహారో శతాబ్దంలోనే భారతదేశంపై దాడి చేయడానికి వచ్చి, ఇక్కడే మొగల్ చక్రవర్తిగా తిష్ట వేసిన బాబర్ ప్రవేశపెట్టిన కొత్త వ్యవస్థల్లో మద్రసా వ్యవస్థ ముఖ్యమైంది. రాజ్యం చేసిన నాలుగేళ్ళ స్వల్పకాలంలోనే భారతదేశంలో మద్రసా విద్యా వ్యవస్థ నిలదొక్కుకోవడానికి తగిన పునాదులు వేశాడు బాబర్. రాజ్యాధికారానికీ, మతానికీ ఉన్న ఘనిష్టమైన సంబంధం గురించి బాగా తెలిసినవాడు కనకనే బాబర్ అలా చేశాడు. వైదికార్యులు మతంలో మాదిరిగానే, ఇస్లాంలో కూడా ఆత్మ – పరవంచన కాస్త తక్కువనే చెప్పాలి. తమ ఘనతను చాటుకునే విషయంలోగానీ, ఇతరులు తక్కువతనం గురించి ఎత్తి చూపించడంలో కానీ, రాజ్యం వీరభోజ్యం మాత్రమేనని ప్రకటించడంలో గానీ, ఇస్లాం నీళ్ళు నమలదు. ఈ లక్షణమే మద్రసా విద్యా బోధన వ్యవస్థలోనూ ప్రతిఫలించడం సహజం. అయితే, ఇతర మతాల నుంచి, సొంత కారణాల వల్ల, ఇస్లాంలోకి వచ్చి చేరిన అట్టడుగు వర్గాల వారికి ఈ మద్రసాల వల్ల కచ్చితంగా కొంత ప్రయోజనం జరిగే వుంటుంది. హిందూ మతం నుంచి అన్ని మతాల్లో ముందుగా మారినవాళ్ళు అగ్ర కులస్థులేనని చరిత్ర చెప్తోంది! అక్కడితో మతాంతరీకరణలు ఆగిపోవు కదా! కులాల ప్రెషర్ కుక్కర్లో తగిన 'స్పేస్' దొరక్క లోలోపలే ఉడికిపోయే అట్టడుగు కులాలు ఎన్నో ఇతర మతాల్లోకి మారిపోయాయి. అలాంటి కొన్ని జన సమూహాలకు ఈ మద్రసా వ్యవస్థ వలన కొద్దోగొప్పో మేలు జరిగేవుంటుంది. అయితే, ఇస్లాం మతస్థుల్లో ఇప్పటికీ చదువుసంధ్యలు ఉండవలసినంతగా లేవన్నది ముస్లిము బుద్ధి జీవుల నుంచే వినిపించే విమర్శ. అందులో ఏమైనా నిజం వున్నట్లయితే, మద్రసా వ్యవస్థ, మత ప్రచారం చేసినంతగా విద్యా వ్యాప్తి చేయలేక పోయిందనే చెప్పవలసి వుంటుంది! ఇక 20 21 శతాబ్దాల్లో విద్యావ్యవస్థ బరితెగించి వాణిజ్య స్వభావాన్ని సంతరించుకుంది. అది బహుశా యుగ ధర్మంగా ఏర్పడిన లక్షణమనుకోవాలేమో! ఈ సామాన్య సూత్రానికి ఏ మతానికి అనుబంధంగా వుండే విద్యా సంస్థలూ వ్యవస్థలూ మినహాయింపు కావన్నది ఓ చేదు నిజం! ఇదే, ఈ చారిత్రక పరామర్శ సారం!! ❑

# భారతీయ జ్ఞాన వ్యవస్థలు - ఒక నిశిత పరిశీలన



- ఎస్.గోవిందరాజులు

**దేశ విద్యా వ్యవస్థను మొట్ట మొదటిసారిగా వలసవాద ప్రభావం నుండి విముక్తి చేసి, భారతీయకరణ చేయడానికి కొత్త విద్యా విధానం-ఎన్ఈపీ-2020ని తెచ్చామని కేంద్ర పాలకులు ఘనంగా చెబుతున్నారు. ఈ విధానం అమలుతో మన దేశానికి తిరిగి విశ్వ గురు స్థానం పునః ప్రతిష్ట చేయబడుతుందని కూడా కీర్తి గానం చేస్తున్నారు. అందుకు గాను విద్యారంగంలోని అన్ని స్థాయిల్లో భారతీయ జ్ఞాన వ్యవస్థల గురించిన ఆకర్షణీయమైన కోర్సులు ఒక అంతర్భాగం అవుతాయని ఎన్ఈపీ-2020 విధానపత్రంలో పేర్కొన్నారు. ఇంతకీ వీరి దృక్కోణంలో భారతీయ జ్ఞాన వ్యవస్థలు అనే గంభీర పదబంధం యొక్క అసలు అర్థమేమిటి ?**

సారాంశంలో సంక్షిప్తంగా చెప్పాలంటే ప్రాచీన కాలంనాటి సంస్కృత ప్రతులలోని సంప్రదాయ జ్ఞానాన్ని గురించి తెలుసుకోవడం. అందుకే సంస్కృత భాషకు సింహాసనం వేసి, పాఠశాల నుండి ఉన్నత విద్యాస్థాయి వరకు బోధించాలనీ, త్రిభాష సూత్రంలో సంస్కృతం ఒక ఐచ్ఛికంగా ఉండాలని ఆ పత్రంలో చెప్పడం జరిగింది.

### సంస్కృత విద్యను తిరస్కరించిన జాతి వైతాళికులు

భారతీయ జ్ఞాన వ్యవస్థలు, సంస్కృత భాష గురించి ఎన్ఈపీ-2020 విధాన పత్రంలో పొందుపరిచిన అంశాలను, కొంచెం లోతుగా పరిశీలిస్తే, వీటిని వాస్తవికంగా, నిష్పాక్షికంగా అంచనా వేయడానికి బదులు హ్రస్వదృష్టితో చేసిన ప్రశంశయే అధికంగా కనిపిస్తుంది. నిజానికి సంస్కృతాన్ని ఒక భాషగా నేర్చుకోవడానికి, ఆ భాషలోనున్న వేద-వేదాంగాలను, ఇతిహాసిక సారస్వతాన్ని చదివి తెలుసుకోవడానికి, నాటి చారిత్రిక స్థితిగతులను అర్థం చేసుకోవడానికి అభ్యంతరం ఏమీ లేదు. అయితే వచ్చిన చిక్కల్లా వీటిలోనే జ్ఞాన భాండాగారమంతా ఉందనీ, ఆధునిక వైజ్ఞానిక శాస్త్రాల ఆవిష్కరణలన్నీ ఆనాడే కనుక్కోవడం జరిగిందని మూర్ఖంగా వాదించడం. ఈ రకమైన వాదనలు నేడు కొత్తగా పుట్టుకొచ్చినవి కావు. లేదా ఎన్ఈపీ-2020 విధానకర్తలు తాజాగా కనుగొన్నవి కావు. సమీప గతంలోకి వెళితే, అనగా నిజమైన భారత జాతీయత అనే భావనకు బీజాలు వేసిన మన దేశ నవజాగరణ (రినైజాన్స్) ఉద్యమం, అనంతరం ఆ భావన పునాదిగా జాతిని సంఘటితం చేసిన స్వాతంత్ర్య పోరాట కాలంలో ఈ తరహా వాదనలపై పెద్ద సంవాదమే నడిచింది. ఆ కాలపు జాతి వైతాళికులు ఒకవైపు విదేశీ బ్రిటిష్ వలస పాలకుల ప్రయోజనాలకు సేవచేసే విధేయులైన గుమస్తాలను మాత్రమే తయారుచేసే విద్యా విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, అదే సమయంలో మరోవైపు కాలం చెల్లిన స్థానిక సంప్రదాయ సంస్కృత విద్యా పద్ధతులను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. వాటి స్థానంలో ఆధునిక వైజ్ఞానిక శాస్త్రాలను, ప్రయోగ సహిత సత్యాలను, పరిసరాల విజ్ఞానాన్ని బోధించి, హేతువాద దృక్పథాన్ని, కార్యాకారణ ఆలోచనా సరళిని పెంచే విద్య కావాలని ఎలుగెత్తి చాటారు. వారంతా సార్వత్రిక, శాస్త్రీయ, లౌకిక, ప్రజాస్వామ్య విద్యా విధానం అనే డిమాండును లేవనెత్తారు. నాటి నవజాగరణ ఉద్యమానికి నాంది పలికిన రాజా రామమోహన్ రాయ్ స్వయానా సంస్కృత భాషలో గొప్ప పండితుడే అయినప్పటికీ 200 సంవత్సరాల క్రితమే లార్డ్ అమ్హెర్ట్స్ రాసిన ఉత్తరంలో ఇలా చెప్పాడు: "సంస్కృత విద్యా విధానం అనేది దేశాన్ని అంధకారంలో ఉంచ డానికి అత్యుత్తమమైనదిగా ఎంచబడింది. విద్యార్థులు రెండు వేల సంవత్సరాల క్రిందటి జ్ఞానాన్ని పొందుతారు. అప్పటి నుండి అలాంటి జ్ఞానానికి స్వీయాత్మక ఆలోచనలు కలిగిన మనుష్యులు తయారు చేసిన కొంత వ్యర్థమైన, పసలేని సూక్ష్మ వ్యత్యాసాలను జోడించి హిందూ పండితుల ద్వారా అందించ డానికి ప్రభుత్వం సంస్కృత పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు మనకు తెలుస్తుంది. ఆ విధమైన ఊహాత్మక ఆలోచనల వల్ల పెద్దగా మెరుగైనది ఏదీ లభించదు. వచ్చేదంతా వేదాంతం ప్రవచించిన ఇతివృత్తాలనే కలిగి ఉంటాయి. వేదాంత సిద్ధాంతాల వలన యువతరం సమాజ ఉత్తమ సభ్యులుగా తయారు కాలేరు. ఈ సిద్ధాంతాలు కంటికి కనిపించే విషయాలన్నింటికీ వాస్తవ ఉనికి లేదని బోధిస్తాయి." అలాగే మనదేశ సంఘ సంస్కరణకు అనన్య, అనితర కృషి చేసిన, ప్రాచీన సంస్కృత గ్రంథాలను ఔపోసన పట్టిన ఈశ్వర చంద్ర విద్యాసాగర్ కూడా 'వేదాంతం, సాంఖ్య అనేవి తప్పుడు తాత్విక విధానాలనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. జాగ్రఫీ, జామెట్రి, సాహిత్యం, ప్రకృతిశాస్త్రం, శరీరశాస్త్రం, రాజకీయార్థిక శాస్త్రం మొదలైన వీటిలో విద్య గరపడం చాలా అవసరం" అని నొక్కి చెప్పాడు. వీరే కాదు, వేదాంతాన్ని గాఢంగా విశ్వసించిన

వివేకానంద కూడా 'ప్రాచీన కాలం నుండి మన దేశంలో నేర్చుకోవడం అనేది సంస్కృతంలో ఉండడం వలన విద్యావంతులకు, సాధారణ ప్రజానీకానికి మధ్య అనంతమైన అగాధం ఏర్పడింది'. ఈ విధంగా గత కాలపు మహనీయులు చేసిన హెచ్చరికలను, సూచనలను విస్మరించి, తిరిగి ఆ కాలంచెల్లిన సంస్కృత విద్యనే ప్రోత్సహిస్తూ, నేటి తరాలకు బోధించాలని చెప్పడం కొత్త విద్యావిధానంలోని ఒక ప్రధాన అంశం కావడం ఒక తిరోగమనం. జ్ఞానానికి దేశ, జాతి సరిహద్దులు సమంజసమా ? మానవ జాతి సుదీర్ఘ చరిత్రలో భూగోళంపై ఒక్కొక్క కాలంలో ఒకానొక నాగరికత విలసిల్లి, అనంతరం కాలగర్భంలో కలిసిపోయిన సంగతి మనకు తెలుసు. అలా వికసించిన అనేక ప్రాచీన నాగరికతలు ఒక్కొక్కటి ఒక పార్శ్వంలో మానవ జ్ఞానాన్ని సుసంపన్నం చేసిన విషయం కూడా నిస్సందేహం. ప్రస్తుత ఆధునిక నాగరికత కూడా యూరప్‌లో వచ్చిన నవజాగరణ, పారిశ్రామిక విప్లవాలతో ప్రారంభమై ప్రపంచ పరివ్యాప్తమైంది. ఒక్క ఆధునిక యుగంలోనే కాదు, ప్రాచీన కాలాలలోకూడా మన భారత ఉపఖండం, గ్రీకు, ఈజిప్టు, బాబిలోనియా (నేటి ఇరాక్), చైనా మొదలైన ప్రాంతాల మధ్య పరస్పర జ్ఞాన అదాన ప్రదానాలు జరిగాయి. ఈ క్రమంలోనే మానవ జ్ఞానం బహుముఖంగా విస్తరించింది, నేటికీ విస్తరిస్తోంది కూడా. జ్ఞానం ఏమూలలో పుట్టుకొచ్చినప్పటికీ, కొంత వెనుకా ముందూ భౌగోళిక సరిహద్దులను అధిగమించి విశ్వ విజ్ఞానంలో భాగం కావడం సహజం. మరీ ముఖ్యంగా ప్రస్తుత డిజిటల్ యుగంలో జ్ఞాన వ్యాప్తి అనేది అన్ని అడ్డుగోడలను అధిగమించి శర వేగంతో సాగుతోంది. ఈ దశలో జ్ఞానానికి దేశ, ప్రాంత నామాలు తగిలించి, దాన్నే గొప్పది చేసి ప్రస్తుతించడం సంకుచితమే కాక అవివేకం అవుతుంది. ఆ ప్రాచీన కాలంలోనే భారత జాతి, జాతీయత అనే భావనలు ఉన్నట్లుగా ప్రచారం చేయడం కూడా చరిత్ర విరుద్ధం. ఈ భావనలు వాస్తవానికి ఆధునిక యుగంలో ప్రధానంగా 16, 17 శతాబ్దాల కాలంలో ఫ్యూడల్ అనైక్యతకు వ్యతిరేకంగా ఒక ప్రాదేశిక ప్రాంత పరిధిలోని ప్రజలను ఐక్యం చేయడానికి పుట్టుకొచ్చాయి. ఈ క్రమంలో మొదట యూరప్‌లో, అనంతరం వివిధ చోట్ల రాజరిక వ్యవస్థలు అంతమై జాతీయ రాజ్యాలు ఆవిర్భవించాయి. ఇక భారతజాతి, జాతీయత భావనలు పుట్టుకు రావడానికి పునాది అనేది బ్రిటిష్ పాలకులు తమ దోపిడి ప్రయోజనాల కోసమే అయినప్పటికీ వివిధ ఫ్యూడల్ సంస్థానాలను ఒకే ఆర్థిక, రాజకీయ, పాలనా చట్రం కిందకు తెచ్చిన తరువాత ఏర్పడింది. ఆ భావనలు మరింత స్పష్టంగా ఆ వలస పాలనకు వ్యతిరేకంగా వివిధ జాతులు సమైక్యంగా చేసిన స్వాతంత్ర్య పోరాట కాలంలో రూపుదిద్దుకున్నాయి. ఈ చారిత్రక వాస్తవాలకు విరుద్ధంగా భారతీయత భావన అచిరకాలంగా అవిచ్ఛిన్నంగా ఉన్నట్లు, ప్రాచీన భారత కాలంలోనే ముఖ్యంగా వేద నాగరికత దశలో అన్ని శాఖలకు చెందిన జ్ఞానం ప్రవర్ధమానమైనట్లు చెప్పే ఒక తప్పుడు కథనం విశేష ప్రాచుర్యాన్ని పొందింది. ఆ కథనాన్నే అధికార ప్రాపకంతో భావితరాల మెదళ్ళలోకి ఎక్కించే ప్రయత్నం ఎన్ఈపీ-2020లో బలంగా కనిపిస్తుంది.

### ప్రాచీన జ్ఞాన వ్యవస్థల అధ్యయనానికి ప్రేరణ జాతి దురహంకారమా!

ఒక విషయం వాస్తవం. ప్రాచీన యుగంలో నేటి భారత దేశానికి చెందిన భౌగోళిక ప్రదేశంలో గణితం, వైద్యం, శస్త్ర చికిత్స, ఖగోళ శాస్త్రం, తత్వశాస్త్రం మొదలైన రంగాలలో అధ్యయనం జరిగింది. ఆర్యభట్ట, భాస్కరాచార్య, సుశ్రుత, చరక తదితర ప్రాచీన పండితులు తమ తమ రంగాలలో విశేషమైన కృషి చేశారు. కానీ ఆ గొప్ప సంప్రదాయం తరువాతి కాలంలో కొనసాగలేదు. జ్ఞానం లేదా విజ్ఞాన శాస్త్రాల అభివృద్ధి దాదాపు ఆగిపోయింది. దీనికిగల కారణాన్ని ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే తన "ది హిస్టరీ ఆఫ్ హిందూ కెమిస్ట్రీ" రచనలో ప్రస్తావించారు. ఆయన చెప్పిన ప్రకారం, కఠోర కుల వ్యవస్థ, మనుస్మృతి, వేదాంతం వంటి మూడు ప్రధాన అంశాలు మనుషుల ఆలోచనను, ఆచరణను, జీవన విధానాన్ని ప్రభావితం చేసి, ప్రయోగపూరిత విజ్ఞాన అభివృద్ధిని తీవ్రంగా అడ్డుకున్నాయి. ఈ విషయాన్ని లోతుగా విశ్లేషించిన ఆచార్య రే ఎంతో విచారంతో 'ఈ భూభాగం (భారతదేశం) ఒక బోయిల్, ఒక డెస్ కార్టెస్ లేదా ఒక న్యూటన్ పుట్టుకను అసాధ్యం చేసే మరణ శాసనాన్ని లిఖించింది. విజ్ఞాన శాస్త్ర ప్రపంచ పటం నుండి దేశం పేరు తొలగించబడింది' అని వ్యాఖ్యానించాడు. తిరిగి చాలా సంవత్సరాల తరువాత, యూరప్ లో అభివృద్ధి చెందిన ఆధునిక విజ్ఞాన శాస్త్రాల ప్రభావంతో మాత్రమే భారతదేశం ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే, జె.సి. బోస్, సర్ సి.వి. రామన్, ఎస్.ఎన్. బోస్, మేఘనాథ్ సాహా, రామానుజన్ వంటి గొప్ప శాస్త్రవేత్తలకు జన్మనిచ్చింది. చారిత్రక వాస్తవికత ఇలా ఉండగా, కొద్దిమంది ఛాందసులు పురాణాలలో పుష్పక విమానాల ప్రస్తావనను చూపించి, రామాయణ కాలంలోనే వైమానిక విజ్ఞానం మన సొంతమనీ, గణపతికి ఏనుగు తల ప్లాసిక్ సర్జరీకి రుజువనీ, టెస్ట్ ట్యూబ్ బేబీ టెక్నాలజీని మన పూర్వీకులే కనుగొన్నారని చెప్పడం పరిపాటి అయ్యింది. ఇలాంటి మూర్ఖ వాదనలను ఏకంగా సైన్స్ కాంగ్రెస్‌ల వేదికల మీద సైతం చేయడం చూసి, ప్రపంచం నివ్వెరపోయింది. దేశం అభాసు పాలైంది. ఈ వాదనలకు అనుకూలంగా ఎలాంటి ప్రాథమిక ఆధారాలు ఇంతవరకు ఎక్కడా లభించలేదు. లభించడానికి అవకాశం లేదు కూడా. ఎందుకంటే విజ్ఞాన శాస్త్రాలలోని ప్రతి ఆవిష్కరణకు ముందుగానో, సమకాలంలోనో అనుకూల భూమికను సిద్ధం చేసే పరిస్థితులు తలెత్తకుండా, అది సాకారం

కాదు. వైమానిక శాస్త్రం లేదా ప్లాస్టిక్ సర్జరీ లేదా మరే ఇతర శాస్త్ర-సాంకేతిక ఆవిష్కరణలకు పునాదివేసే సైద్ధాంతిక శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధి ఆ కాలానికి పెంపొందలేదని స్పష్టంగా రుజువైంది. అందువల్ల, ఈ తరహా వాదనలను విజ్ఞాన శాస్త్ర ప్రపంచంలో అహేతుకమైనవిగా, అశాస్త్రీయమైనవిగా హాస్యాస్పదమైనవిగా పరిగణించబడుతున్నాయి. అలాగే ప్రాచీన జ్ఞాన వ్యవస్థలంటే ఒక్క సంస్కృత వాఙ్మయ సంప్రదాయాన్ని మాత్రమే ఘనంగా ఉదహరించడం సంకుచితం కాదా! ప్రాచీనకాలంలో ఇదే భూమిపై బలంగా ముందుకొచ్చిన జైన, బౌద్ధ, చార్వాకుల తాత్విక ధోరణులను, మధ్యయుగాలలో మన సంస్కృతిని వైవిధ్యపూరితం చేసిన ఇస్లామిక్, భక్తి ఉద్యమాల భావనా స్రవంతులను పూర్వపక్షం చేయడం ఏమి సూచిస్తుంది? అంటే భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని, జాతిని, జాతీయతను ఏకశిలా సదృశ్యం చేసి, వాటిని ఒక మత సంప్రదాయంతో ముడిపెట్టే ప్రయత్నం కనిపిస్తుంది. స్పష్టంగా హిందూ మతతత్వ ఆధిక్య భావజాలంతో జాతి దురహంకార మనస్తత్వాన్ని ప్రేరేపించే పథకం వెల్లడవుతుంది.

### విదేశీ నమూనాల అనుకరణ భారతీయతకు అర్థమా!

భారతీయకరణ, భారతీయ జ్ఞాన వ్యవస్థలు అనే అంశాన్ని చర్చించినప్పుడు మరొక ఆసక్తికరమైన విషయం బయట పడుతుంది. ఒకవైపు ఐటీఐలతో సహా అన్ని ఉన్నత విద్యా సంస్థలలో భారతీయ జ్ఞాన వ్యవస్థల అధ్యయనానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయడం, ప్రత్యేక కోర్సులను రూపొందించడం, తప్పనిసరి క్రెడిట్స్ ఉండాలని నిర్బంధించడం, చాలా ఉదార నిధులను కేటాయించడం జరుగుతోంది. అదే సమయంలో భారతీయ విద్యార్థులను నిజమైన ప్రపంచ పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యమని చెబుతూ విదేశీ విద్యా నమూనాలను, నకళ్లను ఇతోధికంగా ప్రోత్సహించడం కనిపిస్తుంది. తరగతి గదిలో ఉపాధ్యాయుని ప్రత్యక్ష బోధనకు బదులు వర్చువల్ మోడ్, బ్లెండెడ్ మోడ్, ఓపెన్ అండ్ డిస్టెంట్ మోడ్ పద్ధతులకు, ఇంటర్ డిసిప్లినరీ స్థానంలో మల్టీ డిసిప్లినరీ కోర్సులను, నాలుగు సంవత్సరాల డిగ్రీ ప్రోగ్రాం, మల్టిపుల్ ఎంట్రీ, మల్టిపుల్ ఎగ్జిట్, మల్టీ-మోడల్ అప్రోచ్, ఏబీసీ స్కీమ్, సీబీసీఎస్, సెమిస్టర్ సిస్టమ్ మొదలైన విధానాలను ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఇవన్నీ విదేశాలలో ముఖ్యంగా అమెరికాలో అమలవుతున్న ప్రయోగాలు. వీటినే యూజీసీ వంటి కేంద్ర సంస్థలు, ఏజెన్సీలు తలకెత్తుకొని, డిజిటల్ టెక్నాలజీలో ఒక సర్వ సాధారణ కసరత్తు అయిన కాపీ-పేస్ట్‌ను అనుసరిస్తున్నాయి. ఇవి మనదేశ విద్యను గ్లోబల్ మార్కెట్‌తో అనుసంధానం చేసి, సాధారణ ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ దశ నుండి, పూర్తి కార్పొరేటీకరణ వైపుగా మళ్ళిస్తాయి. దీనికి మసిపూసి మారేడుకాయ చేయడానికి భారతీయకరణ, భారతీయ జ్ఞాన వ్యవస్థలు, విశ్వగురు వంటి నినాదాలు పాలకులకు అవసరమయ్యాయి. ❑

## మీరు నా బాల్యాన్ని నాశనం చేశారు

(13వ పేజీ తరువాయి)

మునిగిన అవివేకుల లక్షణం! 'అభూత కల్పనలే పరమసత్యాలని నీ చేత నమ్మించేవాళ్ళు, నీ చేత పరమ క్రూరచర్యల్ని సైతం పవిత్ర కార్యాల్లాగా చేయించగలరు'- అని అంటాడు వోల్టేర్ అనే ఫ్రెంచ్ రచయిత. 'మనుషులు పరస్పరం ద్వేషించుకోవడానికి తగినంత మతం అనేది ఉంది. కాని ప్రేమించుకోవడానికి చాలినంతగా లేదు" అని అంటాడు ఆంగ్లో ఐరిష్ కవి, రచయిత జోనాథన్ స్విఫ్ట్.

హిందూ కుటుంబాలలో సంస్కృతం, హిందీ, తెలుగు, ఇతర ప్రాంతీయ భాషల్లో కొంచెం ప్రవేశం సంపాదించి, దైవ భావనని అంగీకరిస్తే చాలు. మంచి సంప్రదాయ కుటుంబం అని గుర్తింపు దొరుకుతుంది. ఇంకా కొంచెం ముందుకు వెళ్ళి నాలుగు శ్లోకాలు ఎక్కువ చదివి, దేవుణ్ణి ఆరాధిస్తూ ఉంటే సమాజం అతణ్ణి 'గురువు'గా గుర్తిస్తుంది. ముస్లింల పరిస్థితి దాదాపు అలాగే ఉంది. ఖురాన్‌లో ఉన్న క్రీ.శ. 570-632 నాటి విషయాలు పాటిస్తారు. మహ్మదు ప్రవక్త చెప్పినవి అని అంటారు. అలాగే క్రిస్టియానిటీలో పాస్టర్ మాటలకు వశులై పూనకాలు పూనుతారు. కన్వరి నూనెతో రోగాలు నయం అవుతాయనుకుంటారు. దేవునితో ఒక రాత్రి - శృంగార దేవాలయాలు - స్వస్థత ప్రార్థనలన్నీ నిజమనుకుంటారు. స్త్రీలు మోసపోతున్నారని తెలిసినా తెలివి తెచ్చుకోరు. ఈ మతాలన్నింటిలో దగ్గరి పోలికలు ఉన్నాయి ఎందుకంటే - ఒకప్పుడు అందరూ ఒకటే కాబట్టి! భారతదేశంలోని ముస్లింలు, క్రిస్టియన్లూ చాలా వరకు ఒకప్పుడు హిందువులే. ముస్లిం చక్రవర్తుల పాలన వల్ల, బ్రిటిష్ వారి పాలన వల్ల ఏవో లాభాలకు, రాయితీలకు ఆశ పడి మతం మారిన వారే ఎక్కువ. బౌద్ధం ప్రభావంలో నుంచి బయట పడలేక, హిందువులు తమ దశావతారాలలో బుద్ధుణ్ణి కలిపేసుకున్నారు. ఆ తరువాత జరిగిన పరిణామాలలో బౌద్ధారామాల్ని హిందూ దేవాలయాలుగా మార్చుకోవడం, నిమ్న జాతుల జీవితాలను దుర్భరం చేశారు. ఫలితంగానే వారంతా ఇతర మతాల్ని స్వీకరించారు. తర్వాత కాలంలో హిందూ దేవాలయాల్ని కూలగొట్టి ముస్లిం రాజులు వాటిని మసీదులుగా మార్చుకున్నారు. చరిత్ర పుటల్లో మత ఘర్షణలన్నీ నమోదయ్యే ఉన్నాయి. అజ్ఞాన నేత్రంతో చూస్తే విషయాలు వంకర టింకరగా కనిపిస్తాయి. జ్ఞాననేత్రంతో సమ్యక్ దృష్టితో చూస్తే వాస్తవాలేమిటో అర్థమవుతాయి. అయితే అధ్యయనాలన్నిటి సారాంశం ఒక్కటే - "మతం మనిషిని మనిషిగా ఉండనీయదు" - అని. ❑

# మహిళా చైతన్యమూర్తులు

**సావిత్రిబాయి పూలే, ఫాతిబా బేగం, సుగుణాబాయి**



- యం.రాం ప్రదీప్

భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్య పునాదులు ఇంకా పూర్తిగా పడని రోజులవి. స్వాతంత్ర్య ఉద్యమ ప్రక్రియ ప్రారంభం కాని సమయమది. స్వదేశీరాజులు, నవాబులు తాము పాలించే ప్రాంతాలని బ్రిటీష్‌వారి నుండి ఏ విధంగా కాపాడుకోవాలోనని ఆందోళన చెందుతున్న కాలమది. అటువంటి సమయంలో ప్రజా సంక్షేమం గురించి పట్టించుకునే నాథుడే లేడు. ఇటువంటి పరిస్థితులలో కేవలం మహారాష్ట్రకే కాదు, యావత్ భారతదేశంలోని మహిళా లోకానికి దిశానిర్దేశం చేసి గొప్ప సామాజిక విప్లవకారిణిగా పేరుపొందిన సావిత్రిబాయి పూలే జన్మించారు. ఆమె మహారాష్ట్రలోని సతారా జిల్లా, ఖండాలా తాలూకా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న ఖండోజీ నవ్‌సే పాటిల్, లక్ష్మీబాయి దంపతులకు జన్మించింది.

తొమ్మిదేళ్ళ వయస్సులో మహాత్మా జ్యోతిరావుని వివాహమాడి భర్త సహకారంతో చదువుకొని, తనలాగానే మిగతా మహిళలు చదువుకుంటే సమాజంలో తరతరాలుగా నెలకొన్న సాంఘిక దురాచారాలని రూపుమాపవచ్చని భావించిన ఆమె 1848 మే 12న బహుజనుల కోసం పూనెలోని బుధవార్‌పేటలో తొలి పాఠశాల ప్రారంభించింది. తర్వాత దేశంలోనే మొదట ఉపాధ్యాయురాలిగా చరిత్రలో స్థానం పొందింది. నాలుగేళ్ళలో అనేక అవరోధాలు ఎదుర్కొని, 20 పాఠశాలలు ప్రారంభించి ఉచిత విద్యనందించింది. సావిత్రిబాయి పూలే జీవిత ప్రస్థానంలో ఆమె భర్తతో పాటు మరో ఇద్దరి మహిళల పాత్ర గురించి ప్రస్తావించాల్సిందే. వారిలో ఒకరు ఫాతిమా బేగం షేక్ కాగా మరొకరు సుగుణాబాయి. 2008లో మౌంటెన్ పీక్ పబ్లిషర్స్ వారు 'ఎ ఫర్‌గాటెన్ లిబరేటర్' పేరుతో సావిత్రి జీవిత చరిత్రని ఆంగ్లంలో ప్రచురించారు. ఈ పుస్తకంలో పలు ఆసక్తికర విషయాలున్నాయి. జ్యోతిరావు తన కులం కారణంగా ఐడికి దూరం కావాల్సి వచ్చింది. అయితే పర్షియన్ పండితుడైన గఫార్ బేగ్ మన్షీ, లిజిత్ సాహెబ్ అనే బ్రిటీష్ అధికారి సహాయంతో ఆయన విద్యాభ్యాసాన్ని కొనసాగించడమే కాకుండా తన భార్యని కూడా చదివించాడు. పూలే దంపతులు వివక్షతకు గురైనవారి కోసం మంచినీటి బావిని త్రవ్వించడమే గాకుండా, వారి చదువుకోసం అహిల్యాశ్రమ్ అనే పాఠశాలని ప్రారంభించారు. 1849లో పూలే దంపతులని సంఘ బహిష్కరణ చేశారు. అయినా వీరు ఏ మాత్రం నిరుత్సాహం చెందకుండా తమ కార్యక్రమాలని కొనసాగించారు. ఆఖరికి జ్యోతిబా తండ్రి కూడా పూలే దంపతులని ఇంటికి రానీయలేదు. జ్యోతిబా స్నేహితుడైన ఉస్మాన్ షేక్ వారికి ఆశ్రయం ఇచ్చాడు. ఉస్మాన్ సోదరి ఫాతిబా బేగం షేక్‌తో సావిత్రికి పరిచయం ఏర్పడింది. ఉస్మాన్ ప్రోత్సాహంతో ఫాతిమా ఉన్నత విద్య నభ్యసించింది. సావిత్రి, ఫాతిమాలిద్దరూ 1849లో ఉస్మాన్ నివాసంలోనే ఓ పాఠశాలను ప్రారంభించారు. వీరికి మరో మహిళ సుగుణాబాయి కూడా తన ప్రోత్సాహాన్ని అందించింది. భారతదేశంలో ఇదొక గొప్ప మహిళా ఉద్యమంగా వర్ణించవచ్చు. వీటిని చరిత్రకారులు ఎవ్వరూ రికార్డు చేయకపోవడం విచారకరం. 1852లో సావిత్రీబాయి పూలే మహిళా హక్కుల కోసం 'మహిళా సేవా మండల్'ను ప్రారంభించింది. భ్రూణహత్యలు నియంత్రించడానికి మరో గృహాన్ని ప్రారంభించింది. యశ్వంత్ అనే బాలుడిని దత్తత తీసుకొని విద్యాబుద్ధులు నేర్పింది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడింది. వితంతువుల పునర్వివాహానికి పునాదులు వేసింది. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి రావడంతో తన కుమారుడితో కలిసి చికిత్సకు నడుం బిగించారు. ప్లేగు వ్యాధి ఆమెకు కూడా సోకడంతో 1897 మార్చి 10న మరణించింది.

1997లో భారత ప్రభుత్వం సావిత్రీబాయి పూలే స్మారకార్థం తపాలా స్టాంపు విడుదల చేసింది. భర్త స్థాపించిన సత్యశోధక్ సమాజ్ కూడా ఆమె విజయవంతంగా నిర్వహించింది. ఆమె జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి మహిళా ఉపాధ్యాయులని ఘనంగా సత్కరిస్తోంది. ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా, సంఘ సంస్కర్తగా ఆమె చేసిన సేవలు మరువలేనివి. సావిత్రిబాయి పూలే కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడితే, ఫాతిమా కులం లేని సమాజం కోసం పరితపించింది. వీరిద్దరూ ఆనాటి సమాజంలో వున్న అనేక సాంఘిక రుగ్మతలను రూపుమాప డానికి విశేషమైన కృషిచేశారు. అయినప్పటికీ నేటి సమాజంలో బాల్య వివాహాలు, వరకట్నం, భ్రూణహత్యలు, మహిళలపై లైంగిక వేధింపులు వంటి అసాంఘిక కార్యక్రమాలు ఏదో రూపంలో జరుగుతూనే వున్నాయి. ముఖ్యంగా బహుజన మహిళలపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇటువంటి తరుణంలో వారిని స్ఫూర్తిగా తీసుకొని బహుజనులు, ముస్లిలు ఐక్యంగా పోరాటాలు చేసి తమ హక్కులని సాధించుకోవాల్సిన అవసరం వుంది. ❑

# అక్షరాస్యత అంటే.... ప్రపంచాన్ని చదవడం



- డాక్టర్ సి.కృష్ణమోహనరావు

పశ్చిమగోదావరి జిల్లాలో 'అక్షర మహిళ' కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు దెందులూరు గ్రామంలో జరిగిన మహిళా స్వయం సహాయక సంఘాల సమావేశానికి హాజరయ్యాను. కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో 18 నుంచి 60 ఏళ్ల మధ్య వయసున్న 35 మంది మహిళలు పాల్గొన్నారు. వారిలో అక్షరాస్యులు ఎంతమంది ఉన్నారని అడిగితే మూడో వంతు మంది మాత్రమే చేతులెత్తారు. అంత తక్కువ మంది చదువు కున్నారా అని గ్రూప్ లీడర్‌ను అడిగితే, చాలామంది చదువుకు న్నారు కానీ చేతులెత్తలేదని చెప్పారు. అక్షరాస్యులైనప్పటికీ ఎందుకు చేతులు ఎత్తలేదని అడిగితే, చేతులెత్తితే ఏదైనా రాయమని చెబుతారని, వారు సరిగ్గా రాయగలమనే నమ్మకం లేదని వారు సమాధానమిచ్చారు. ప్రాథమిక పాఠశాలలో ఎంత మంది చదువుకున్నారు అని అడిగితే, దరిదాపు అందరూ కొంతకాలమైనా పాఠశాలకు హాజరయ్యామని చెప్పారు. స్కూల్లో ఏమీ నేర్చుకోలేదని కొందరు, నేర్చుకున్నది చాలావరకు మరిచి పోయామని మరికొందరు అన్నారు. వారి అక్షరాస్యతాస్థాయి అడగగా అక్షరాలు గుర్తుపట్టగలం కాని పదాలు చదవలేమని కొందరు, పదాలు చదవగలం కాని వాక్యాలు చదవలేమని కొందరు, చదవగలంకాని రాయలేమని కొందరు చెప్పారు. ఆ సమావేశంలో వారి ఉద్దేశ్యంలో అక్షరాస్యత అంటే ఏమిటని ప్రశ్నించగా అక్షరాస్యత ఒక నైపుణ్యం అనీ, అక్షరాలు చదవడం రాయడం చేయగలిగే సామర్థ్యం అని కొందరు చెప్పగా, అక్షరా స్యత అనేది సందర్భాన్ని బట్టి, అవసరాలను బట్టి ఉంటుందని కొందరు చెప్పారు. అక్షరాస్యత అనేది అన్యాయాలను ప్రశ్నించే సామర్థ్యం అని మరి కొందరు చెప్పారు. అసలు అక్షరాస్యత అంటే ఏమిటి? దానిలోని వివిధ దృక్పథాలు ఏమిటి? అనే అంశాలు అక్షరాస్యత కార్యక్రమాలకు నిర్వహణకు అతి కీలకమైనవి.



### ఒక నైపుణ్యంగా అక్షరాస్యత

అక్షరాస్యత కార్యక్రమాలు ఎక్కువగా వయోజన విద్యలో భాగంగా నిర్విహిస్తూ ఉంటారు. అందువలనే భారతదేశంలో అక్షరాస్యత కార్యక్రమాలు వయోజన విద్య కార్యక్రమాలు ఒకటిగానే భావిస్తారు. మొదటిగా అక్షరాస్యత అంటే ఏమిటి అనే విషయంలో అనేక వివాదాలు ఉన్నాయి. అక్షరాస్యతను ఏ దృక్పథంలో చూస్తున్నాం అనే దాన్ని బట్టి అక్షరాస్యతను కొంతమంది నైపుణ్యంగాను (skill), కొంతమంది సామాజిక ఆచరణగాను (social practice) నిర్వచించారు. నైపుణ్యంగా భావించేవారు అక్షరాస్యతను బుట్టలు అల్లడం లేదా ముగ్గులు వేయడం వంటి ఒక నైపుణ్యంగా పరిగణిస్తారు. దీనిలో పదాలకు, వాక్యాలకు సంకేత రూపాలను ఇవ్వడం (coding), సంకేత రూపాలను తిరిగి పదాలు వాక్యాలుగా మార్చడం (decoding) ఉంటుంది. వీరి ఉద్దేశంలో అక్షరాస్యత వ్యక్తికి సంబంధించిన ఒక తటస్త అంశం. అక్షరాస్యత నైపుణ్యాన్ని ఏ సమాజంలోనైనా, ఏ రాజకీయ పరిస్థితుల్లోనైనా వర్తించవచ్చు. దీనిలో భావాలకు, సిద్ధాంతాలకు సంబంధం లేదు. నిర్దిష్టస్థాయి నైపుణ్యాలను కలిగి ఉంటే అక్షరాస్యులు గాను, లేని వారిని నిరక్షరాస్యులుగాను పరిగణిస్తారు. ఇది అక్షరాస్యత నైపుణ్యాలు, వాటి పరిధిని అతిగా సులభతరం చేస్తుంది. అక్షరాస్యతను నైపుణ్యంగా చూసినప్పుడు అక్షరాస్యతను కొలవడానికి రెండు విధానాలు అనుసరిస్తున్నారు. ఒకటి అక్షరాస్యత- నిరక్షరాస్యత అనే ద్వంద్వ విభజన (binary) గాను, రెండు నిరంతరాయంగా కొనసాగే (continuum) అంశంగాను చూస్తున్నారు. ద్వంద్వ విభజనలో ఒక వ్యక్తి అక్షరాస్యుడు లేదా నిరక్షరాస్యుడు. ఎవరైనా చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను కలిగి ఉంటే వారు అక్షరాస్యులుగా పరిగణించబడతారు. ఆ నైపుణ్యాలు లేకుంటే వారిని నిరక్షరాస్యులుగా వర్గీకరిస్తారు. దీనిలో మధ్యస్త స్థాయిలు ఉండవు.


దెందులూరు గ్రామ అనుభవాలలో చెప్పినట్లు వివిధ స్థాయిలలోని అక్షరాస్యత కొలవడానికి దీన్లో అవకాశం లేదు. భారతదేశంలో జనాభా గణాంకాలలోనూ, అక్షరాస్యత కార్యక్రమాలలోనూ ద్వంద్వ విభజనే పాటిస్తున్నారు. ఈ విభజన గణాంక ప్రయోజనాల కోసం, విధాన ప్రణాళిక, విద్యాపరమైన అంచనా కోసం ఉపయోగించబడుతుంది. నైపుణ్య కొలమానం లో కొన్నిమార్పులు చేసి యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థలు అక్షరాస్యతను నిరంతరాయ(continuum) అంశంగా గుర్తిస్తున్నాయి. అక్షరాస్యతను వివిధ స్థాయిలు ఉండే ఒక పరిధిగా భావిస్తారు. అక్షరాస్యతను స్థిరమైన ద్వంద్వ భావనగా చూసే బదులు, వ్యక్తులు చాలా ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు వివిధ స్థాయిలలో అక్షరాస్యత నైపుణ్యాలను కలిగి ఉంటారని, అక్షరాస్యత అనేది చదవడం, వ్రాయడం మాత్రమే కాకుండా గ్రహణ శక్తి, విమర్శనాత్మక ఆలోచన, డిజిటల్ అక్షరాస్యత మరియు సాంస్కృతిక అక్షరాస్యత వంటి బహుముఖ నైపుణ్యాలను పరిగణలోకి తీసుకొంటున్నారు.

### సామాజిక కోణంలో అక్షరాస్యత

అక్షరాస్యత ఒక నైపుణ్యం అనే భావనకు భిన్నంగా అక్షరాస్యతను సామాజిక కోణం నుంచి పరిశీలించాలనే వాదం ప్రపంచవ్యాప్తంగా అక్షరాస్యత కార్యక్రమాలను ప్రభావితం చేసింది. ఈ వాదనను బలంగా ప్రవేశపెట్టిన వారిలో బ్రెయిన్ స్ట్రీట్, గ్రాంసీ, ఫ్రెయిరి అతి ముఖ్యులు. వీరు అక్షరాస్యత అనేది శూన్యంలో ఉండదని, ఒక నిర్దిష్ట సమాజంలో నిర్దిష్ట ఆచరణలో భాగంగా ఉంటుందని భావిస్తారు. అక్షరాస్యత అనేది తటస్థ నైపుణ్యం కాదు, అది సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అంశాలతో ముడిపడి ఉంటుంది. అక్షరాస్యత అంటే అక్షరాలు చదవడం కాదు, ప్రపంచాన్ని చదవటం. ఎందుకంటే అక్షరాలు, పదాలు, వాక్యాలు నేర్చుకునేటప్పుడు వాటి సంకేతాలనే కాకుండా వాటిలోని అర్థాలను, భావాలను, ఆచారాలను నేర్చుకుంటాం.

### బ్రెయిన్ స్ట్రీట్

బ్రెయిన్ స్ట్రీట్ అక్షరాస్యతను ఒక సామాజిక ఆచరణగా (social practice) వర్ణిస్తారు. అక్షరాస్యత మన జీవితం లోని సామాజిక, సాంస్కృతిక అంశాలతో ఎలా అనుసంధానించబడిందో నొక్కి చెబుతారు. అక్షరా స్యత అనేది కేవలం చదవడం మరియు రాయడం మాత్రమే కాకుండా నిర్దిష్ట సందర్భాలలో, నిర్దిష్ట సమూహాలలో భాషను ఉపయోగించే, అర్థం చేసు కునే వివిధ మార్గాల గురించి కూడా సూచిస్తుంది. అక్షరాస్యత అనేది వ్యక్తుల సామాజిక చర్యలు, సాంస్కృతిక విలువలు, చారిత్రక నేపథ్యాల ద్వారా రూపొందించబడుతుంది.



విభిన్న సమాజాలు /సమూహాలలో తమ స్వంత ప్రత్యేక అక్షరాస్యత పద్ధతులు, భాషను ఉపయోగించే మార్గాలను కలిగి ఉన్నాయని ఇది గుర్తిస్తుంది. ఉదాహరణకు, పాఠశాల తరగతి గది అక్షరాస్యత అలవాట్లు కార్యాలయంలో అలవాట్లకు, కుటుంబలో అల వాట్లకు భిన్నంగా ఉండవచ్చు. అక్షరాస్యత స్థిరమైనది లేదా సార్వత్రికమైనది కాదు. సమాజం మారుతున్న కొద్దీ అది కాలానుగుణంగా మారుతుంది, పరిణామం చెందు తుంది. అక్షరాస్యత అధికార సంబంధాలు, సామాజిక అసమాన తలచే ప్రభావితమవుతుందని వీరు ప్రతిపాదించారు. వీరి సిద్ధాంతాలు అక్షరాస్యత పరిధిని వ్యక్తి నైపుణ్యం నుండి సామా జిక ఆచరణకు విస్తృతపరచడంలో చాలా ప్రభావం చూపాయి.


### గ్రాంసీ



గ్రాంసీ అక్షరాస్యత గురించి సూటిగా చెప్పకపోయినప్పటికీ, విద్య, వయోజన విద్య గురించి విస్తృతంగా చర్చించారు. గ్రాంసీ భావాలలో అతి ముఖ్యమైంది హెజమనీ. సమాజంలోని ఆధిపత్య వర్గం, విద్యా సంస్థలు, మత సంస్థలు, ప్రజలు రూపొందించుకున్న ఇతర సాంస్కృతిక, సామాజిక సంస్థల ద్వారా తమ వర్గ భావజాలాన్ని ప్రజా సమూహాల లోక జ్ఞానంలోకి చొప్పించడం ద్వారా పౌర సమాజ సమ్మతిని రాబట్టుకొంటుంది. హెజమనీలో భాగంగా పౌరసమాజం లోని వ్యక్తులు, బృందాలు తమ భావాలను అంగీకారంచే విధంగా విద్యను వాడుకుంటుంది. సామాజికీకరణలో భాగంగా ఉన్న పాఠశాల విద్య నుండి వయోజవిద్య వరకు అనేక విద్యా

విధానాలు దీనిలో ఇమిడి ఉన్నాయి. హెజమనీలో ఉండే అన్ని సంబంధాలు విద్యా సంబంధాలని, అందువల్ల వ్యవస్థ మార్పు కోసం జరిగే రాజకీయ పోరాటం విద్యా పోరాటంగా కూడా ఉండాలని అని గ్రాంసీ ఉద్ఘాటించాడు. ఏ విద్య కూడా తటస్థంగా ఉండదు. అది హెజమోనీలో భాగంగా అప్పుడు సమాజంలో ప్రచారంలో ఉన్న పెట్టుబడిదారీ వర్గ భావజాలాన్ని ప్రచారం చేయడానికి, లేదా ఆ భావాలను వ్యతిరేకించడానికి ఉపయోగిస్తారు. గ్రాంసీ విద్య, సాంస్కృతికి చర్యల ద్వారా హెజమనీ వ్యతిరేక చర్యలు పాల్పడ్డానికి, లోకజ్ఞానం నుండి విచక్షణాజ్ఞానం రూపొందడా నికి వయోజన విద్య ఒక వేదికగా ఉపయోగపడుతుందని భావించాడు. ఇక్కడ వయోజన విద్య అంటే వయోజన జీవి తాల్లో ఉపయోగించే నియత, అనియత విద్యకు సంబంధించిన అన్ని అంశాలను పరిగణించాలి. గ్రాంసీ వయోజన విద్యను ప్రగతిశీల విముక్తికరమైన ప్రత్యామ్నాయ ఆధిపత్యం సాధించడా నికి మార్గంగా భావించాడు. ఇది పాలక వర్గాలు, ప్రభుత్వాలు గరిపే విద్య కాదు. కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు తమకు తాము గరపుకొనే వయోజన విద్య. దీనిలో భాగంగా ఆర్గానిక్ మేధావులు (organic intellectuals) అతి కీలక పాత్ర వహిస్తారని, వారి ద్వారా ప్రజల్లో కలిగే మార్పు సామాజిక మార్పుకు దోహదం చేస్తుందని వివరించాడు. సంక్షిప్తంగా చెప్పాలంటే అధిపత్యవర్గ భావ జాలంపై పోరాడకుండా ఒక్క రాజకీయ రంగంలో పోరాటం ద్వారా విప్లవం సాధించడం కష్టం అని. ఈ ఆధిపత్య భావజాల వ్యతిరేక పోరాటానికి వయోజన విద్య దాని విస్తృత అర్థంలో కీలక పాత్ర వహిస్తుందని ప్రతిపాదించాడు.

### ఫాలో ఫ్రైయిరె



ఫాలో ఫ్రైయిరె అక్షరాస్యతకు ఒక కొత్త దృక్కోణాన్ని ఇచ్చారు. అక్షరాస్యత అనేది కేవలం సాంకేతిక నైపుణ్యం మాత్రమే కాకుండా విముక్తి, సాధికారత కోసం ఒక సాధనంగా చూడాలని ప్రతిపాదించారు. విమర్శనాత్మక స్పృహ (critical literacy) అనే భావనను ప్రవేశపెట్టాడు. ఇది అక్షరాస్యత యొక్క సామాజిక, రాజకీయ కోణాలను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పింది. అక్షరాస్యత అభ్యాసకులను వారి సామాజిక పరిస్థితులను విమర్శనాత్మకంగా పరిశీలించడా నికి, అణచివేత వ్యవస్థలను సవాలు చేయడానికి, వారి స్వంత జీవితాలను, సమాజాలను రూపొందించడంలో చురుకుగా పాల్గొనడానికి ప్రోత్సహిస్తుందని ఫాలో ఫ్రైయిరె నమ్మాడు. అధ్యాపకులు అభ్యాసకులు ఒకరి నుంచి ఒకరు నేర్చుకుం టారని, వారు పరస్పరం నేర్చుకునే ప్రక్రియలో బోధన అభ్యాసానికి సంబంధించిన చర్చ, సంభాషణా విధానం అవసరమని ఆయన వాదించారు. అభ్యాసకులలో సంభాషణ, విమర్శనాత్మక ఆలోచన మరియు విమర్శనాత్మక స్పృహను పెంపొందించే అభ్యాస వాతావరణాలను సృష్టించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. అక్షరాస్యత, వయోజన విద్యపై ఆయన రాసిన Pedagogy of the Oppressed, Cultural Action for Freedom వంటి ఆయన పుస్తకాలు అనేక దేశాలలో విప్లవోద్యమాలకు ఒక ఆయుధంగా ఉపయోగపడ్డాయి. అక్షరాస్యతలో ఏ కోణంలో ఉపయోగిస్తున్నారనేది ఆ కార్యక్రమం ఎవరు నిర్వహిస్తున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా పెట్టుబడి దారీ దేశాల్లో నిర్వహించే అక్షరాస్యతా కార్యక్రమాలలో అక్షరాస్యతను ఒక నైపుణ్యంగా నిర్వచిస్తారు. అదే వామపక్షవాదులు, ప్రగతిశీల స్వచ్ఛంద సంస్థలు, సోషలిస్ట్ దేశాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో అక్షరాస్యతను సామాజిక స్పృహ కల్పించడానికి, దోపిడీ అసలు స్వరూపాన్ని అర్థం చేసుకోడానికి, ప్రజలలో చైతన్యం దోహదం చేసేలా రూపొందిస్తారు.

### భారతదేశంలో అక్షరాస్యత భావన

స్వాతంత్ర్యానంతర కాలంలో భారతదేశంలో ప్రజల అక్షరాస్యత స్థాయిలను పెంచడానికి ప్రభుత్వాలు వివిధ పద్ధతులను అవలంభించాయి. పిల్లలకు సార్వత్రిక విద్యతోపాటు వయోజన విద్య కార్యక్రమాలను ప్రారంభించారు. వీటిలో ముఖ్యమైనవి 1950లలో సామాజిక విద్యా కార్యక్రమం, 1960 లలో ప్రారంభించబడిన క్రియాత్మక అక్షరాస్యత కార్యక్రమాలు, 1978లో జాతీయ వయోజన విద్యా కార్యక్రమం, 1988లో సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమం, 2009లో సాక్షర భారత్ కార్యక్రమాలు ముఖ్యమైనవి. ఈ కార్యక్రమాలకు లక్ష్యాలు భిన్నంగా ఉన్నప్పటికీ భావజాలంలో అవన్నీ ఒకే పద్ధతులను అవలంబించారు. భారతదేశంలోని వయోజన విద్యా కార్యక్రమాలు అక్షరాస్యతను వ్యక్తిగత కోణంలో చూశాయి. సామాజిక కోణం, అభ్యాసకుల దృక్పథం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి. జనాభా గణనలో అక్షరాస్యతను నైపుణ్యంగాను, వయోజన అక్షరాస్యత కార్యక్రమాలలో నిర్వహించగల పనులు/సామర్థ్యాలుగా (tasks) పరిగణించబడ్డాయి. వీటన్నిటిలోనూ అక్షరాస్యతను లెక్క కట్టడానికి ద్వంద్వ విభజన పద్ధతి అమలుచేశారు. ఈ సమస్యలు క్షేత్రస్థాయి కార్య నిర్వాహకులు, అభ్యాసకులలో

చాలా గందరగోళాన్ని సృష్టించాయి. అక్షరాస్యతస్థాయి సాధించ డమే అంతిమ లక్ష్యంగా కార్యక్రమాలు రూపొందించారు. నిరంతర విద్యా కార్యక్రమాలను అక్షరాస్యత కార్యక్రమాల్లో అంతర్భాగం చేయలేదు.

అక్షరాస్యత కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలతో అను సంధానం చేయలేదు. దానితో అక్షరాస్యత కార్యక్రమాలు విద్యా శాఖ కార్యక్రమాలుగా మిగిలిపోయాయి. అభ్యాసకులు ఆశించిన అభివృద్ధిని లేదా వృత్తి నైపుణ్యాలను అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా సాధించలేకపోయారు. అక్షరాస్యత అనేది వ్యక్తిగత నైపుణ్యం అనే సాంప్రదాయ మూస భావన నుండి సామాజిక ఆచరణ యొక్క విస్తృత దృక్పథానికి మారాలి. అక్షరాస్యత అనేది అవసరమైన నైపుణ్యాలు, నిర్వహించగల పనులు, సామాజిక ఆచరణలో నిర్వహించగల కార్యకలాపాల పరంగా వ్యక్తిగత మరియు సామాజిక కోణాలను నిర్వచించ బడాలి. అక్షరాస్యతను సాదించిన ఫలితంగా (product) కాకుండా ఒక ప్రక్రియగా (process) చూడాలి. అక్షరాస్యత అనేది అంతిమ ఫలితంగా కాకుండా ఒక ప్రక్రియగా గుర్తించబడిన తర్వాత, అక్షరాస్యులు మరియు నిరక్షరాస్యుల యొక్క ద్వంద్వ వర్గీకరణ విస్మరించబడుతుంది. అక్షరాస్యత నిరంతర అభ్యాస కోణం నుండి వీక్షించబడుతుంది. అక్షరాస్యత కు అభివృద్ధికి మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. వయోజన అక్షరాస్యత కార్యక్రమాల దృష్టి అక్షరాస్యత రేటు పెంపుపై కాకుండా ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచ దానికి అవసరమైన అభివృద్ధి-ఆధారిత అక్షరాస్యతపై దృష్టి పెట్టాలి. అక్షరాస్యత కార్యక్రమాల్లోని పాఠ్యాంశాల భావజాలం పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా ఉన్నాయి. వాటిని విమర్శ నాత్మక దృక్పథంలో ఉండే పాఠ్యాంశాలుగా రూపొందించాలి. మన దేశంలో అక్షరాస్యత కార్యక్రమాలు ప్రధానంగా ప్రభుత్వ కార్యక్రమాలుగా నిర్వహింపబడుతు న్నాయి. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పక్షాలు, సామాజిక సంస్థల భాగస్వామ్యం చాలా పరిమితం. కొన్ని దేశాల్లో ముఖ్యంగా లాటిన్ అమెరికన్ దేశాల్లో ఈ కార్యక్రమాన్ని విప్లవ రాజకీయ పార్టీలు నిర్వహించి మంచి ఫలితాలు సాధించారు. దీనికి క్యూబా మంచి ఉదాహరణ. ఎక్కడైతే ప్రగతిశీల శక్తులు వయోజన విద్యా రంగంలో కృషి చేశాయో ఆ ప్రాంతాల్లో అభ్యుదయ భావాలు ప్రజల్లో ఏర్పడడా నికి దోహదపడ్డాయి. అక్కడ ప్రగతిశీల శక్తుల ప్రభావం దీర్ఘకాలం కొనసాగింది. ఉదాహరణకు చిలి, నికరాగువా వంటి దేశాలు, మన దేశంలో కేరళ వంటి రాష్ట్రాలు తీసుకోవచ్చు. ఈ ప్రాంతాలలో నేటికీ ప్రగతిశీల భావాలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నాయి. అటువంటి కృషి మరింత ఎక్కువగా జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ❑



## సర్వేపల్లి రాధాకృష్ణన్ మాటల్లో..

- చీమను చూసి క్రమశిక్షణ నేర్చుకో, భూమిని చూసి ఓర్పును నేర్చుకో, చెట్టును చూసి ఎదుగుదలను నేర్చుకో, ఉపాధ్యాయుడిని చూసి సుగుణాలు నేర్చుకో.
- మెదడుకు శిక్షణ ఇస్తే చాలదు, హృదయాన్ని సున్నితం చేయాలి, ఆత్మకు క్రమశిక్షణ ఇవ్వాలి, అప్పుడే అది సమగ్ర విద్య అవుతుంది.
- విద్య వ్యక్తిని స్వేచ్ఛా, సృజనాత్మకమైన వ్యక్తిగా తయారు చేయాలి.
- అన్నదానం ఆకలిని తీరిస్తే.. అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది.
- మనిషికి తృప్తి తనకున్న సంపద విషయంలో ఉండొచ్చుగానీ విజ్ఞానం విషయంలో ఉండకూడదు.
- పుస్తకాలు.. సంస్కృతులు, సాంప్రదాయాల మధ్య వంతెనలు నిర్మించే సాధనాలు.
- గ్రంథాలయాల ద్వారా సాహిత్యం నుంచి జీవితంలోకి ప్రవేశిస్తాము.
- మంచిని భోదించే మహనీయులు మండుతున్న కాగడాల వంటి వారు. తాము కాలిపోతు ఇతరులకు వెలుగునందిస్తారు.
- గొప్పదనం బలంలో లేదు, ఆ బలాన్ని వాడుకోవడంలో ఉంది.
- ఉన్నదానితో సంతృప్తి పడడం ఉత్తమం. మనకున్న జ్ఞానం చాలని భావించడం అజ్ఞానం.
- మన అజ్ఞానం గురించి తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం.
- బయట కనిపించే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యం గల వ్యక్తులు ఎంతో ప్రమాదకరం.

పిల్లల చదువు

# చదువు - కొన్ని ఆలోచనలు

- ఎన్.వేణుగోపాల్



**మనందరి జీవితాలలో సహజమైన, అనివార్యమైన భాగంగా మారిపోయిన చదువు గురించి లోతుగా ఆలోచిస్తున్నామా? యథాలాపంగా పాఠశాలకూ కళాశాలకూ వెళ్లి, మన పిల్లలనూ వాళ్ల పిల్లలనూ పంపిస్తూ ఒక నిరంతర ధారను అసంకల్పితంగానే అనాలోచితంగానే కొనసాగిస్తున్నామా? ఊపిరి పీలుస్తున్నా ఆ శ్వాస ప్రక్రియ గురించి తెలుసుకోకుండానే జీవితమంతా గడిపేసినట్టు, లోపల అనంతంగా రక్తచలనం సాగుతున్నా దాని గురించి ఏమీ తెలియకుండానే బతుకు వెళ్లదీసినట్టు, చదువు అనే ప్రక్రియ కూడ తెలియకుండానే సాగిపోతున్నదా?**

కొన్ని దశాబ్దాల కిందనైతే విద్య కొందరికే అందుబాటులో ఉండేది, చదువు గురించి ఆలోచించేవాళ్లు సమాజంలో ఎక్కువ మంది ఉండేవారు కాదు గనుక ఆ పరిస్థితిని ఎంతో కొంత అర్థం చేసుకోవచ్చు. కాని ఇప్పుడు విద్య సమాజం మొత్తానికో, దాదాపు తొంబై శాతం మందికో అందుబాటులోకి వచ్చింది, వస్తున్నది. ఇంకా చదువు అందుబాటులోకి రానివాళ్లలో కూడా చదువు ప్రాధాన్యత తెలిసి వస్తున్నది. కాని అదే సమయంలో చదువు గురించి మౌలిక ఆలోచనలు చేసేవారి సంఖ్య గతంలో కన్నా తగ్గిపోతున్నదేమో అనిపిస్తున్నది. ప్రతి కుటుంబమూ చదువు మీద ఎంతో కాలమూ డబ్బూ ఆలోచనలూ ఖర్చు పెడుతున్నది. ప్రతి కుటుంబం లోనూ దాదాపు అందరూ ఏదో ఒక స్థాయి చదువుకున్నవాళ్లే ఉంటున్నారు. చదువంటే జీవితంలో ఒక తప్పించుకోలేని భాగమనీ, చదువు ద్వారా ఉద్యోగం వస్తుందనీ, ఉద్యోగం మెరుగైన జీవితానికి మార్గమనీ దాదాపు ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు.

కాని చదువంటే ఏమిటి, చదువు ఎందుకు, చదువు మనిషికి ఏం చేస్తుంది, చదువు ఇప్పుడున్నట్టుగా కాకుండా మరొక రకంగా ఉండగలదా, మానవ సమాజ చరిత్రలో చదువు ఎన్నెన్ని రూపాలలో సాగింది, ఇప్పుడున్న రూపాన్ని కూడా మార్చుకోగలిగే అవకాశం ఉందా లాంటి మౌలికమైన ప్రశ్నల గురించి చదువుకుంటున్న, చదువుకున్న వారిలో ఒక్క శాతానికైనా ఆలోచన ఉన్నదా అని అనుమానించే పరిస్థితి ఉంది. విద్యా అధ్యాపన, అధ్యయన కృషి ఒక సామాజిక శాస్త్ర /మానవీయ విద్యాశాఖగా, బిఎడ్, ఎంఎడ్ చదువుల్లో భాగంగా మారిపోయినప్పుడు, ఆ శాఖలో విద్యారంగ చరిత్ర, విద్యా తాత్వికత చదువుకునే అతి కొద్దిమందికి మాత్రమే సంబంధించిన వ్యవహారాలుగా ఈ మౌలిక ప్రశ్నలు మిగిలి పోయాయి. అక్కడ కూడ విద్యా అధ్యయనంలో ఉన్న వేలాది మందిలో ఒకరిద్దరికి తప్ప మౌలిక పరిశోధన చేయాలని, మౌలిక ప్రశ్నలకు జవాబు అన్వేషించాలని ఆలోచనలు ఉన్నట్టు కనబడడం లేదు. లక్షలాది మంది ఉపాధ్యాయులు చదువు గురించి మౌలిక ప్రశ్నలు లేకుండానే చదువు చెపుతున్నారు. కోట్లాది మంది విద్యార్థులు చదువును తమ జీవనోపాధి సాధనంగా మాత్రమే చూస్తున్నారు. కోట్లాది కుటుంబాలు చదువుకు ఉన్న విశాలమైన, లోతైన ప్రతిపత్తిని గుర్తించకుండానే కేవలం ఒక ఉద్యోగ సాధనంగా చూసి తమ పిల్లలను చదువుకు పంపుతున్నాయి. అసలు చదువంటే ఏమిటి? చదువంటే కొన్ని పుస్తకాలలో కొన్ని పాఠాలు బట్టీ కొట్టి, ఏడాది చదువును మూడు గంటల్లో ఎంత జ్ఞాపకం తెచ్చుకోగలవనే కొలబద్ద మీద పరీక్షించి డిగ్రీలు ఇచ్చే ప్రక్రియ మాత్రమేనా? చదువు పట్ల సమాజపు అవగాహన ఎప్పుడూ ఒక్కలాగనే ఉన్నదా, మారుతూ వస్తున్నదా?

నైసర్గిక మానవ జీవిని సామాజిక వ్యక్తిగా తీర్చిదిద్దేది చదువు అని ఒక నిర్వచనం ఉంది. మనిషికి ప్రకృతి పట్ల, సమాజం పట్ల, మనిషి పట్ల అవగాహన కల్పించేదీ, సమాజంలో ఒక భాగంగా మెలగడానికి అవసరమైన చైతన్యమూ ప్రవర్తనా నియమాలు నేర్పేదీ, మనిషిలో సహజంగా ఉన్న వ్యక్తీకరణ శక్తికి పదును పెట్టేదీ చదువు అని స్థూలమైన అర్థం చెప్పుకోవచ్చు. అంటే చదువు అవగాహనలను విస్తరించాలి, నైపుణ్యాలను మెరుగు పరచాలి, వ్యక్తిత్వాన్ని వికసింపజెయ్యాలి, ప్రవర్తనను సంఘ జీవితానికి అనువుగా మార్చాలి. అది పేరు చివర డిగ్రీలు చేరుస్తుందా లేదా, ఉద్యోగం ఇస్తుందా లేదా అనేవి ద్వితీయ ప్రాధాన్యం గల అంశాలు. కాని ఇప్పుడు ఆ ద్వితీయ ప్రాధాన్యతలకే ఏకైక ప్రాధాన్యత వచ్చింది, అసలు లక్ష్యాలు గుర్తింపు లేకుండా పోయాయి. చదువంటే ఇదీ అని నిర్దిష్టమైన అర్థం లేకపోవచ్చు, అది స్థిరపడిన జ్ఞానవ్యవస్థగా వ్యవస్థీకరించబడి ఉండకపోవచ్చు గాని ఇటువంటి చదువు ఆదిమ సమాజంలో కొనసాగింది కాబట్టే అనేక ప్రాకృతిక,

సామాజిక, వ్యక్తిగత అంశాలు మానవజాతి జ్ఞాన భాండాగారంలో చేరాయి. కాని సమాజం అంతరాల సమాజంగా విడిపోయాక ఏ ఒక్క అంశానికీ అందరూ ఆమోదించే, అందరికీ సమానమైన నిర్వచనం ఉండడానికి వీలులేదు. ఒకే దృగ్గోచరాంశం ఆస్తిపర వర్గాలకూ, ఆస్తిహీన వర్గాలకూ, ఆధిపత్య వర్గాలకూ అణచివేతకు గురయ్యే వర్గాలకూ భిన్నంగా కనబడుతుంది. భిన్న ప్రయోజనాలు ఇస్తుంది. సమాజం వర్గాలుగా విడిపోయాక, కుటుంబం, సొంత ఆస్తి ఏర్పడ్డాక, ఆ వర్గ సమాజాన్నీ, కుటుంబాన్నీ, సొంత ఆస్తినీ పరిరక్షించడానికి రాజ్యమూ మతమూ బలపడిన తర్వాత అన్ని సామాజికాంశాలకూ అర్థాలూ లక్ష్యాలూ మారినట్టే చదువుకూ అర్థాలూ లక్ష్యాలూ మారిపోయాయి. మనిషికి మనిషి గురించి, సమాజం గురించి, ప్రకృతి గురించి నేర్పేది చదువు కాకుండాపోయింది. అంతవరకూ గణాలూ గుంపులూ ఆహార సేకరణనైనా, వేటనైనా, పశుపోషణనైనా నైపుణ్యాలుగా చూసి, ఒక తరం నుంచి మరొక తరానికి ఆ నైపుణ్యాలను ప్రవహింపజేశాయి. ఆ నైపుణ్యాలే చదువు. కొత్తగా వచ్చిన వ్యవసాయమూ తొలిరోజుల్లో చదువే. తోటి తెగలతో ఎట్లా సఖ్యత నెరపాలి, అందుకోసం ఎట్లా సుహృద్భావంతో మాట్లాడాలి అనేదీ చదువే, మాట కుదరకపోతే ఏ ఆయుధం ఎట్లా వాడాలి, అవతలి తెగను ఎట్లా ఓడించాలి అనేదీ చదువే. ఆ చదువులన్నీ అప్పటికింకా లిఖిత సంస్కృతులు రాలేదు గనుక నమోదుకు, వ్యవస్థీకరణకు గురై ఉండకపోవచ్చు.

ఏ మొక్క తినడానికి అనువైనది, ఏ మొక్క విషపూరితమైనది, ఏ మొక్క ఏ కాలంలో పుట్టి పెరుగుతుంది, ఎన్ని రోజులకు పూలు పూసి, కాయలు కాస్తుంది, ఒకే రకమైన మొక్కలను ఒక్కచోట పెంచడం ఎట్లా, వానలు ఎప్పుడు పడతాయి వంటి అనేక ప్రకృతి విషయాలు తరతరాలు గుర్తించి, జ్ఞాపకంలోనే నమోదు చేసి, తర్వాతి తరాలకు అందజేయడం బహుశా తొలిరోజుల చదువు. కాని కాలక్రమంలో దున్నడమూ విత్తడమూ నాటడమూ కలుపు తీయడమూ కోత కోయడమూ వంటి చదువులన్నీ, నైపుణ్యాలన్నీ నైపుణ్యాలు కాకుండా పోయాయి. వాటికి చదువూ నైపుణ్యమూ శాస్త్రమూ కళా జ్ఞాపకమూ వంటి గౌరవాలు రద్దయిపోయాయి. ఆకాశంలో ఏ గ్రహాలూ నక్షత్రాలూ ఎక్కడ ఉన్నప్పుడు వాన కురుస్తుందో, ఎక్కడ ఉన్నప్పుడు నాటితే మంచి పంట వస్తుందో చెప్పే పంచాంగమూ జ్యోతిష్యమూ మాత్రమే విద్యలయిపోయాయి. ఆ నాటి వ్యవసాయ సమాజానికి అత్యవసరమైన నైపుణ్యాలెన్నో, నీరు తోడడమూ, పారించడమూ, చెరువులూ కాలువలూ తవ్వడమూ, వడ్రంగమూ, కమ్మరమూ, కుమ్మరమూ, పంట కోతా, తూర్పార పట్టడమూ, పశుపోషణా, చచ్చిన పశువుల శుభ్రమూ వంటి సహస్ర వృత్తుల నైపుణ్యాలు చదువులుగా గుర్తింపు పొందకుండా పోయి, వల్లెవేసే మంత్రోచ్చాటనం మాత్రమే చదువుగా భుజకీర్తి పొందింది. ఆ మంత్రోచ్చాటనం చదువుగా గుర్తింపు పొందడం మాత్రమే కాదు, కొందరి గుత్తాధిపత్యంలోకి పోయింది. దాన్ని వినడం, ఉచ్చరించడం కూడా అత్యధిక సంఖ్యాక శ్రమ జీవులకు నిషిద్ధాలై పోయాయి. అంటే నిజమైన చదువుగా ఉండిన జీవితావసర నైపుణ్యం నుంచి చదువు వేరు కావడం మాత్రమే కాదు, దూరం దూరం జరిగి, నిజమైన చదువును అసింట అసింట అని అస్పృశ్యమూ అనాదృతమూ చేసేసింది. నిజమైన, జీవితావసరమైన చదువుకు చదువు ప్రతిపత్తి లేకుండా చెయ్యడం, జీవితావసరాల ఉత్పత్తితో ఎంతమాత్రమూ సంబంధం లేని వల్లెవేతను చదువుగా నిర్వచించడం, ఆ చదువులోకి కూడ ఎవరికి ప్రవేశం ఉంటుందో, ఎవరికి ఉండదో విధి నిషేధాలు విధించడం భారత సమాజంలో విద్య గురించి తప్పనిసరిగా గుర్తించవలసిన విషయం. ఆ చదువు పద్ధతే కొన్ని వేల ఏళ్లు నిరాటంకంగా కొనసాగిన చరిత్ర మనది.

అలా అత్యధిక సంఖ్యాక ప్రజల జీవితాలకూ చదువుకూ సంబంధం తెగిపోయింది. వారికి తెలిసిన నైపుణ్యాలూ జీవితమూ చదువుకు పనికి రానివైపోయాయి. పాలకవర్గాలకు అవసరమైన విద్యతో వారికి సంబంధం లేకుండా పోయింది. అలా ఆచరణకూ భావనకూ మధ్య, చేతకూ మాటకూ మధ్య, ఉత్పత్తి ప్రక్రియకూ విద్యకూ మధ్య ఉండవలసిన అవిభాజ్య సంబంధాన్ని తెగగొట్టి, విద్య మౌలిక లక్ష్యాన్ని ధ్వంసం చేసిన ఘనచరిత్ర భారత సమాజానిది. అలా చదువు మౌలిక లక్ష్యం భగ్నమైపోయి కాలక్రమంలో చదువుకు అర్థాలే మారిపోయాయి. తమకు అనుకూలమైన నిర్వచనం ఇవ్వడానికి, దాన్నే సమాజం చేత ఒప్పించడానికి ఆయా కాలాల పాలకవర్గాలు ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూ వచ్చాయి.

ఈ సందర్భంలో చదువు గురించి బమ్మెర పోతన భాగవతంలో ఏడవ స్కంధంలో ప్రహ్లాద చరిత్రలో చేసిన ఒక వ్యాఖ్యానం నిశితంగా పరిశీలించదగినది. 'చదవని వాడజ్ఞుండగు, చదివిన సదసద్వివేక చతురత గలుగున్' అని పోతన చదువంటే సదసద్వివేక చతురత – ఏది మంచి ఏది చెడు అని తెలుసుకోగల విజ్ఞత అని నిర్వచించాడు. బాగుంది. కాని ఆ నిర్వచనం ఇచ్చిన సందర్భం ప్రత్యేకంగా గమనించదగినది. రాజుగా హిరణ్యకశిపుడికి ఒక రకమైన చదువు మీద మక్కువ. తన కొడుకు ఆ చదువే చదవాలని కోరిక. రాజగురువైన శుక్రాచార్యుల కొడుకులు చండా మార్కులను ఉపాధ్యాయులుగా నియమించి ఆ చదువు చదువుకొమ్మని చెప్పే

సందర్భంలో హిరణ్యకశిపుడి నోట వెలువడిన మాట అది. మరి కొడుకు ప్రహ్లాదుడికి ఎక్కడ తెలిసిందో గాని హరి నామస్మరణ అనే తండ్రికి గిట్టని చదువు తెలిసింది. అదే చదువుతానని చిత్రహింసలు భరించడానికి కూడ సిద్ధపడ్డాడు. మిగిలిన కథలోకి వెళ్లడానికి ఇది సందర్భం కాదు గాని, ఈ మాత్రం కథను ప్రతీకాత్మకంగా తీసుకుంటే రాజులకు, పాలక వర్గాలకు ఒక విద్య ఉంటుంది. తమ పాలితు లందరూ తాము ఆదేశించే రకమైన విద్యనే నేర్చుకోవాలని కోరిక కూడ ఉంటుంది. అందుకు వారు ఒక ఉపాధ్యాయ, బోధనా వ్యవస్థను రూపొందిస్తారు. పాలితులను హింసించి అయినా సరే ఆ విద్య నేర్పాలని ఆదేశిస్తారు. పాలితులకు ఆ పాలక విద్య నేర్చుకోవలసిన అవసరమూ లేదు, నేర్చుకోవాలనే కోరికా ఉండకపోవచ్చు.

అది ఏడు వందల సంవత్సరాల కింద అక్షర బద్ధమైంది గాని చదువు గురించిన ఈ వర్గ విభజన అంతకు ఎంతో ముందు నుంచి ఉండవచ్చు, ఆ తర్వాత ఇవాళ్టివరకూ కొనసాగుతున్నది. అక్కడి నుంచి చాల దూరం వచ్చామని అనుకుంటున్నాం గాని ఇవాళ్టికీ చదువు ఏమిటో, ఏమి చదువుకోవాలో పాలకవర్గాల భావజాలమే నిర్ణయిస్తున్నది. పాఠ్యపుస్తకాల మీద, పాఠ్యాంశాల మీద పాలకవర్గాల, అప్పటికి అధికారంలో ఉన్న పాలక పక్షాల గుత్తాధికారమే నడుస్తున్నది. మొత్తం మీద చదువంటే సంకుచితమైన నిర్వచనాలు, తప్పుడు నిర్వచనాలు రాజ్యం చేస్తున్నాయి. చదువంటే జీవిత నైపుణ్యాల బోధన, సామాజిక సంపర్కంపై అవగాహన అనే మౌలికాంశం నుంచి చాల దూరం జరిగి, యథాస్థితి సమర్థన అనే పాలకవర్గాల మనుగడ సిద్ధాంతం తయారయింది. ఆ పునాది అవగాహనను తలకిందులు చేసిన తర్వాత, చదువంటే పాలకవర్గాలు, పాలకవర్గ మేధావులు తయారుచేసిన కొన్ని గుళికలను మింగడం మాత్రమే చదువు అనే అర్థం స్థిరపడింది. తర్వాతి కాలంలో ఆ గుళికలను మింగడం కూడ కాదు, నాలుకమీద పెట్టుకుని చప్పరించి వాటి రుచిని యథాతథంగా పునరుక్తం చేయడమే చదువు అయిపోయింది. పాలకవర్గాల సేవలో ఉద్యోగాలూ వృత్తులూ చేయడానికి అవసరమైన చదువే చదువుగా మారిపోయింది.

ఆ క్రమంలో చదువు అనేది వ్యక్తిత్వ వికాసం స్థానం నుంచి ఏదో ఒక పనిముట్టును ఉపయోగించే నైపుణ్యం నేర్చుకోవడం అనే పరిమిత నైపుణ్యం స్థాయికి పడిపోయింది. మెకాలే రోజుల్లో అది కలం అనే సాధనం కావచ్చు, పారిశ్రామికాభివృద్ధి జరుగుతున్న కొద్దీ పెరిగిపోయిన వృత్తివిద్య చదువుల్లో మెకానిక్, ఫిట్టర్, వెల్డర్ వంటి పనిముట్ల వాడకం కావచ్చు, సమాజ పురోగమనం సాగినకొద్దీ ఆ పనిముట్లు ఇంకా సునిశితమూ ఆధునికమూ అయి కంప్యూటర్, డిజిటల్ పరికరాల దాకా వచ్చి ఉండవచ్చు గాని వర్గ సమాజం పొడవునా విద్యకు పాలకవర్గాలు ఇస్తున్న అర్థం మాత్రం ఒకటే – చదువు అంటే మనిషి కొన్ని పనిముట్ల వాడకం నేర్చుకోవడం. అంతేగాని వ్యక్తిగా ఎదగడం కాదు, సామాజిక జీవి కావడం కాదు, సామాజిక చైతన్య వికాసం కాదు, కొత్త ఆలోచనలకు, అన్వేషణలకు సాహసించడం కాదు, సహమానవులందరితో స్నేహ సహకార సంబంధాల స్థాపన కోసం ఆలోచించడం కాదు. అంటే మొత్తంగా చదువుకు ఉన్న వ్యక్తిత్వ వికాసం, సంఘ జీవితం, సదసద్వివేక చతురత అనే విశాల అర్థాలు దిగజారిపోయి, సాంకేతిక నైపుణ్యం అనే కురచ అర్థం మాత్రమే స్థిరపడిపోయింది. పాలకవర్గాలకు కావలసింది సరిగ్గా ఇదే. పాలితులు సొంతంగా ఆలోచించగూడదు. ఆలోచన ప్రశ్నకు, యథాస్థితిని సవాల్ చేయడానికి దారి తీస్తుంది గనుక చదువు ఎట్టి పరిస్థితిలోనూ ఆలోచనను, ప్రశ్నను, సొంత వ్యక్తిత్వాన్ని ప్రోత్సహించేదిగా ఉండగూడదు. అది చెప్పినది విని, చదివి, ముక్కున పెట్టుకు పోయి పరీక్షలు రాసి, జ్ఞాపకశక్తిని మాత్రం అభివృద్ధి చేసుకుని జ్ఞానాన్ని ఏమాత్రం అభివృద్ధి చేసుకోకుండా, ఏదో ఒక నైపుణ్యం నేర్చుకుని, పాలకవర్గ ప్రయోజనాలకు అనువుగా ఆ నైపుణ్యాన్ని వాడుతూ, మానవ సహజ వివేకాన్ని కోల్పోయి ఉండాలి. ఈ సమాజంలో ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి అత్యున్నత విద్య దాకా ప్రతి ఒక్కరి చదువు సారాంశమూ ఇదే. చదువులో అసాధారణమైన ప్రజ్ఞను (అంటే మార్కులను అనే సంకుచిత అర్థంలో), అంతర్జాతీయ ప్రమాణాలను సాధించినవారు కూడ తమ చదువు లక్ష్యమూ సారమూ ఏమిటో తెలియని స్థితిలో ఉన్నారు. వ్యవస్థను ప్రశ్నించే చైతన్యం ఉన్నవాళ్లు కూడ విద్యారంగపు ఈ మౌలిక స్వభావాన్నీ ప్రయోజనాన్నీ ప్రశ్నించకుండా ఉన్నంతకాలం ఈ తలకిందుల చదువు సజావుగానే సాగిపోతుంది.

తెలుగునాట విద్యార్థి ఉద్యమాలు సజీవంగా ఉన్నరోజుల్లో 'శాస్త్రీయ విద్యావిధానం కావాలి' అనే నినాదమూ ఆకాంక్షా ఉండేవి. వాళ్లు అప్పుడు పాఠ్యాంశాలలో హేతువాద, శాస్త్రీయ దృక్పథం ఉండాలనే పరిమిత అర్థంలోనే ఆ నినాదం ఇచ్చారేమో గాని, అసలు విద్యా స్వభావం గురించీ, అధ్యాపన, అధ్యయన సరళి గురించీ మౌలిక ప్రశ్నలకు కూడా ఆ నినాదంలో చోటుంది. ఇప్పటికైనా ఆ విస్తృత చర్చ ప్రారంభం కావాలి. చదువు ఎందుకు, చదువుకూ పాలకవర్గాలకూ సంబంధం ఏమిటి, ప్రజలకూ సమాజానికీ అవసరమైన చదువు స్వభావం ఎలా ఉండాలి వంటి ప్రశ్నల మీద అధ్యయనం, అన్వేషణ, పరిశోధన, చర్చ, ఆదాన ప్రదానాలు కావాలి. ❑

# అమెరికాలో పాఠశాల విద్య

## అక్కడ చదువును అమ్మరు, ఉచితంగా చెబుతారు



- ఆకుల అమరయ్య

- 9వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నాయన్న భయంతో శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్‌లో ఓ విద్యార్థిని నాగావళి నదిలో దూకి ఆత్మహత్య. (2023 ఫిబ్రవరి)
- పదో తరగతి ఫలితాలు వచ్చిన 24 గంటల్లో ప్రాణాలు తీసుకున్న పది మంది పిల్లలు.

**- కన్నవారికి కడుపుకోత (2023 మే 6)**

- అంకుల్.. మీరు జర్నలిస్టు కదా.. ఈ స్కూలు వాళ్లకి చెప్పి ఓ సీటు ఇప్పించండి అంకుల్.. జనవరి రాకుండానే సీట్లు అయ్యి పోయాయంటున్నారు..

**- నా కూతురి ఫ్రెండ్ అభ్యర్థన(2023 జనవరి 5)**

- ఇద్దరు పిల్లల్ని బాచుపల్లిలోని ఓ కార్పొరేట్ స్కూల్లో చేర్పించా. ఒకటి, రెండు తరగతుల్లో చేర్చినందుకు ఏడాదికి కట్టే ఫీజు రూ.3.65 లక్షలు. వచ్చే ఏడాదన్నా మార్చాలండీ.

**- ఓ మిత్రుడి అల్లుడి ఆవేదన**




హక్కుగా దక్కాల్సిన చిన్ననాటి చదువుల చెదకు రుజువులు. అంగడి చదువులకు ఉదాహరణలు. చట్టాలున్నాయి, సర్కారీ బడులున్నాయి. నిర్బంధ విద్యా విధానం ఉంది. అయినా.. ఏమిటీ వైపరీత్యం. ఎందుకీ మానసిక క్షోభ. పరీక్షల ఫలితాలొచ్చిన ప్రతిసారీ మన చదువులపై ఎడతెగని ముచ్చటుంటుంది. వైఫల్యాల ఏకరవు సరేసరి. తీరా చూస్తే జరిగేదేమీ ఉండవు. మళ్లీ పాతబడే, పాత చదువే. నిద్ర పోయే వాళ్లని లేపొచ్చు గాని నటించే వాళ్లని ఏమి చేస్తాం.. లోపమెక్కడుందో విధాన నిర్ణేతలకూ తెలుసు. కొండకచో కన్న వాళ్లకూ తెలుసూ. అయినా రేసూ తప్పడం లేదు. కడుపు కోతకూ అంతం లేదు. ఇక్కడ పుట్టిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో అభివృద్ధి చెందిన అగ్రదేశాలతో ప్రత్యేకించి అమెరికాతో పోలిక తెస్తుంటారు కాని అక్కడి మేలైన విధానాలను ఇక్కడ అమలు చేయడానికి ఇష్టపడరు. ఈమధ్య ఓ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ అనుకుంటా.. అమెరికా ప్రాథమిక విద్యా విధానాన్ని మన దేశంలోనూ అమలు చేస్తే బాగుంటుందన్నారు. అధికారులందరూ వాళ్ల పిల్లల్ని ప్రభుత్వ స్కూళ్లకే పంపాలన్నారు. మంచి సూచనే. అమలు చేసేవాళ్లే లేరు. ఈ నేపథ్యంలో అమెరికాకి మనకీ ఏ మాత్రం పొంతన లేకున్నా నాకు తెలిసిన నాలుగు ముక్కలు రాయాలనిపించింది. అక్కడ ప్రాథమిక విద్య ఎలా ఉందో రేఖామాత్రంగా వివరించే ప్రయత్నమే తప్ప ఇదే సమగ్రం, సంపూర్ణం కాదు. (నేను జర్నలిస్టునే గాని విద్యావేత్తను కాను.)

### ఐక్యరాజ్యసమితి నిర్వచనమేమిటంటే..

ఐక్యరాజ్యసమితి విద్యా విభాగం చెప్పిందాన్ని బట్టి ప్రాథమిక విద్యంటే 5–8 ఏళ్ల మధ్య పిల్లలకు చదవడం, రాయడం, అంకెలు, సంకెలంటే ఏమిటో చెప్పడం, చుట్టుపక్కల ఉండే సంగతులపై తెలివిడి ఉండేలా చేయడం. ఇది 1997 నాటి పరిస్థితి. 2011 నాటికి ఈ తీరు మారింది. చిన్నప్పుడే చదువుకు గట్టి పునాది వేయడంతోపాటు ఇతర విషయాలపై కనీస అవగాహనకు తోడ్పడేలా ప్రాథమిక విద్య ఉండాలని ఐక్య రాజ్యసమితి చెప్పింది. ఇలా చేస్తే పిల్లల మనుగడ బాగుంటుందని యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్స్ ఫండ్(యునిసెఫ్) చెబుతోంది. ప్రాథమిక విద్యను తప్పనిసరి చేస్తే పేదరికాన్ని, పిల్లల మరణాల రేటును తగ్గించవచ్చని, ఆడ మగ అనే తేడాను తగ్గించవచ్చని, చుట్టుపక్కల ఉండే పరిసరాలపై మెలకువను పెంచవచ్చనీ అంటోంది. 5, 8 ఏళ్ల మధ్య పిల్లలు తొందర తొందరగా నేర్చుకుంటారు. ఎదుగుదలలో వేగం ఉంటుందని చెప్పింది. డెవలప్‌మెంటల్ సైకాలజీ విభాగం అధ్యయనంలోనూ ఇదే రుజువైందట. పిల్లలకు ఏమి చెప్పవచ్చో పసిగట్టడానికి ఈ తొలి దశ బడి పనికివస్తుంది.

### ఇక అమెరికా విషయానికొస్తే...

- అమెరికాలో కిండర్ గార్టెన్ (కేజీ) నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు ఉచితం. నిర్బంధం. ఎలిమెంటరీ విద్య మూడు స్థాయిల్లో ఉంది.
- మొదటిది ప్రాథమిక పాఠశాల. ఇందులో కిండర్ గార్టెన్ మొదలు రెండో తరగతి వరకు కచ్చితంగా ఉంటుంది. మరికొన్ని స్కూళ్లలో ఆరో తరగతి వరకు ఉంటుంది.
- రెండోది ఇంటర్మీడియట్ స్కూలు-ఇందులో మూడు, నాలుగు, ఐదు, ఆరు తరగతుల వరకు ఉంటాయి. (3/4-5/6).
- మూడోది మిడిల్ స్కూలు/ జూనియర్ హైస్కూలు-ఇందులో 5, 6, 7, 8, 9 తరగతులు ఉంటాయి. (5/6/7-8/9), ఉన్నత పాఠశాల/ సీనియర్ ఉన్నత పాఠశాలలో (9/10-12 తరగతులు ఉంటాయి.
- ఆ తర్వాతి చదువులన్నీ ఖరీదైన వ్యవహారమే. ఐదేళ్లు నిండిన పిల్లలకే స్కూల్లో అడ్మిషన్ ఉంటుంది. అంతకు ముందు పంపాలనుకుంటే ప్రీ స్కూల్స్ అని ఉంటాయి.

### ప్రీ స్కూల్ అంటే ఏమిటి ?

ప్రీ-కిండర్ గార్డెన్ లేదా జూనియర్ కిండర్ గార్డెన్‌ను ప్రీ స్కూల్ అంటుంటారు. (మన లెక్కలో ప్లే స్కూలు). హెడ్ స్టార్ట్ ప్రోగ్రాం కింద తక్కువ ఆదాయ కుటుంబాల పిల్లల కోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే స్కూల్ ఇది. స్కూలు అంటే బిడియపడే పిల్లలను వీటిల్లో చేర్పిస్తుంటారు. ఇలా చేయడం వల్ల మిగతా పిల్లలతోపాటు పాఠశాలలో మెరుగ్గా రాణించేందుకు సాయపడతాయి. సీట్లు మితంగా ఉంటాయి. అందువల్లనే ఏమో చాలా సేవా సంస్థలు, చర్చిలు కూడా ఈ తరహా స్కూళ్లను నడుపుతుంటాయి. ఈ స్కూళ్లలో చదువుతో పాటు ఆట పాటలు, మోరల్ సైన్స్, యాస, భాష, వాళ్ల పనులు వాళ్లే చేసుకోవడం నేర్పిస్తుంటారు. చాలా మందికి ఈ అవసరం ఉండదు. కానీ విద్యావేత్తలు ప్రోత్సహిస్తుంటారు. నాలుగేళ్లలోపు అమెరికన్ పిల్లలలో 69 శాతం మంది మాత్రమే ప్రీ స్కూల్‌లో చేరారు. ప్రీ స్కూల్ వయస్సు మూడు నుంచి ఐదేళ్లు.

### సెప్టెంబర్ నుంచే విద్యాసంవత్సరం మొదలు

అమెరికన్ విద్యా సంవత్సరం మామూలుగా ఆగస్టు చివర్లో లేదా సెప్టెంబరు మొదట్లో మొదలవుతుంది. సెలవులు ఇవ్వడానికి ముందే అంటే మే నెలాఖరు లేదా జూన్ ప్రారంభం నాటికే ఫలితాలు వస్తాయి. ఒక తరగతి నుంచి మరొక తరగతికి చేరుకుంటారు. ఐదేళ్లు నిండిన పిల్లల మానసిక స్థితి, ఎదుగుదల, పుట్టిన నెల, ఇతర పరిస్థితులను బట్టి వారు ప్రీ-కిండర్ గార్డెన్, కిండర్ గార్డెన్ లేదా ఒకటో తరగతిలో చేర్చుకుంటుంటారు. నవంబర్, డిసెంబర్‌లో పుట్టే పిల్లలైతే ఆరేళ్లు వచ్చే వరకు ఆగాలి. 12వ తరగతి వరకు నయా పైసా ఫీజు లేకుండా ఉచితంగా చదువుకోవచ్చు.

### 87 శాతం మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్లకే..

అమెరికాలోనూ ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లున్నాయి. ఇళ్ల వద్దే చదువు చెప్పించుకునే రీతీ ఉంది. కానీ బడి ఈడు వచ్చిన పిల్లల్లో 87 శాతం మంది ప్రజాధనంతో (పబ్లిక్ ఫండింగ్) నడిచే ప్రభుత్వ స్కూళ్లకే పోతుంటారు. మిగతా వారిలో 10 శాతం మంది ట్యూషన్ ఫీజు, ఫౌండేషన్-నిధులతో కూడిన ప్రైవేట్ స్కూళ్లకు, మిగిలిన మూడు శాతం మంది ఇళ్లల్లోనే చదువుకుంటున్నారు. ప్రతి బడికీ పాలక మండలి, తల్లిదండ్రుల కమిటీలు ఉంటాయి. రాష్ట్ర కళాశాలలు, విశ్వ విద్యాలయాలు వీటిని పర్యవేక్షిస్తాయి. తల్లిదండ్రుల కమిటీలు, స్కూల్ డిస్ట్రిక్ట్ పాలక మండళ్ల సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వాల విద్యా ప్రమాణాలు ఉంటాయి. ప్రామాణిక పరీక్షలూ, గ్రేడ్లు ఉంటాయి.

### అమెరికాలో ఓ విద్యార్థిపై ఖర్చు రూ.12 లక్షలు

ప్రభుత్వ స్కూళ్లకు ఎక్కువ నిధులు రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక సంస్థల(లోకల్ బాడీస్/కమ్యూనిటీలు) నుంచే వస్తాయి. ఫెడరల్ అంటే కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులను ఇస్తుంది. ఇతర దేశాలకంటే అమెరికాలో ఒక్కో విద్యార్థిపై పెట్టే ఖర్చు ఎక్కువని ఆ దేశం చెప్పుకుంటోంది. అమెరికాలో కేజీ నుంచి 12వ తరగతి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు ఏడాదికి 720.9 బిలియన్ డాలర్లను కేటాయిస్తున్నాయి. అంటే ఒక్కో విద్యార్థిపై ఏడాదికి సగటున 14,840 డాలర్లు ఖర్చు చేస్తున్నట్టు అంచనా. మన రూపాయల్లో చెప్పాలంటే సుమారు 12 లక్షల 17 వేలు. మన దేశంలో సగటున ఒక్కో చిన్నారికి కేటాయించిన మొత్తం 8,297 రూపాయలు. రాష్ట్రాలను బట్టి ఈ కేటాయింపుల్లో హెచ్చు తగ్గులున్నాయి. మేఘాలయలో అతి తక్కువగా (రూ.3,792) ఉంటే హిమాచల్‌ప్రదేశ్‌లో అత్యధికంగా (రూ.34,758) ఉంది. అమెరికా విద్యను ప్రపంచంలో 14వ అత్యుత్తమమైనదిగా ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ చెబుతోంది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్(ఓఈసీడీ) ప్రకారం ప్రపంచంలో 31వ స్థానంలో ఉంది. జీడీపీలో 6.2 శాతం నిధులను విద్యపై ఖర్చు చేస్తున్నట్టు అంచనా. అమెరికన్ ఫెడరల్ గవర్నమెంట్ (కేంద్ర ప్రభుత్వం) 7.7% నిధులు, రాష్ట్ర ప్రభుత్వాలు 46.7%, స్థానిక ప్రభుత్వాలు 45.6% నిధులు సమకూరుస్తాయి.

### ప్రైవేటు పాఠశాలలకు నో ఫండింగ్

ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వం నిధులు ఇవ్వదు. సొంత సిలబస్, సొంత సిబ్బంది ఉంటుంది. ఇండిపెండెంట్ రీజినల్

అక్రిడిటేషన్ అధికారులు గుర్తింపు ఇస్తుంటారు. ప్రైవేటు స్కూళ్లను నియంత్రించే ఆంక్షలూ గట్టిగానే ఉన్నాయి.

## స్కూల్ డిస్ట్రిక్ట్స్ విధానమే ప్రధానం

అమెరికాలో స్కూల్ డిస్ట్రిక్ట్స్ చాలా ముఖ్యమైనవి. అన్నీ ప్రభుత్వ స్కూళ్లే అయినా వసతులు, ప్రాంగణం, బోధనా సిబ్బంది, చదువుతోపాటు క్రీడలు, ఇతర సృజనాత్మకతల్లో రాణింపు, పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని బట్టి స్కూళ్ల రేటింగ్ ఉంటుంది. ఈ స్కూళ్లకున్న పేరునుబట్టే ఆయా ప్రాంతాల్లోని ఇళ్ల రేట్లు, అద్దెలు ఉంటాయి. ఉదాహరణకు డాలస్-కొపెల్ స్కూలు డిస్ట్రిక్ట్‌లో ఇళ్ల రేటు ఓ విధంగా ఉంటే ఫ్రిస్కోలో మరోలా ఉంటుంది. ఫ్రిస్కోలో ఉండేవాళ్లు ఆ ప్రాంతంలోని స్కూళ్లకే పిల్లల్ని పంపాలి. వేరేచోట ఉండి ఆ స్కూలుకి పంపాలంటే కుదరదు. ఓ కమ్యూనిటీలో ఎన్ని ఇళ్లు ఉంటాయో వాళ్లకు మాత్రమే ఆ స్కూళ్లలో సీటు ఇస్తారు. ఒకవేళ ఆ స్కూల్లో సీట్లు లేకపోతే ఆ స్కూలు కమిటీ సిఫార్సు మేరకు ఆ ప్రాంతంలోనే ఉన్న మరో స్కూలులో సర్దుబాటు చేస్తారు. సిఫార్సులు, డొనేషన్ల గోల ఉండదు. అటువంటిదేదైనా ఉన్నట్టు రుజువులుంటే ఫిర్యాదు చేయవచ్చు. ఇళ్లు కట్టేటప్పుడే ఎన్ని ఇళ్లు వస్తాయి, ఎంత మంది పిల్లలు ఉండవచ్చు వంటి వాటిని దృష్టిలో పెట్టుకుని స్కూల్ ప్లాన్ చేస్తారు. పిల్లలకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తారు. స్కూల్‌కి కిలోమీటర్ లోపుండే పిల్లలకు ఆ స్కూలు నడిపే బస్ ఎక్కే ఛాన్స్ ఉండదు. ఐదో తరగతి పూర్తయ్యేలోపు ప్రతి పిల్లా పిల్లాడు తనకు నచ్చిన ఏదో ఒక దాన్లో- అది ఆటైనా, పాటైనా, వాయిద్యమైనా, మరేదైనా కళో, వృత్తి నైపుణ్యమైనా- నేర్చుకునేలా శిక్షణ ఇస్తుంటారు. సృజనాత్మకతకు పెద్దపీట వేస్తుంటారు. బాధ్యతాయుతంగా మెలగడం నేర్పిస్తారు. ఇచ్చి పుచ్చుకోవడాలు వంట బట్టిస్తారు.

ఇండియాలో ఓ యూనివర్శిటీకి వీసీగా పని చేసిన ఓ పెద్దాయన కుమార్తె చెప్పినట్టు.. భట్టీ చదువులుండవు. ఏదో ఒక క్రియేటివిటీ, యాక్టివిటీ ఉంటుంది. విషయంపై స్పష్టత ఎక్కువ. ఆత్మ విశ్వాసాన్నీ, దేన్నైనా ప్రశ్నించే తత్వాన్నీ నేర్పిస్తారని ఆమె చెబుతోంది.

## స్కూలు బస్ ఆగితే ఎక్కడి వారక్కడే

ఇక, స్కూలు బస్సు వచ్చి ఆగిందంటే పిల్లలు దిగిపోయేంత వరకు అందరూ ఆగాల్సిందే. ఆ బస్సుకున్న ఎర్రబల్బు వెలుగుతున్నంత సేపూ ఏ కారూ కదలదు. స్కూలు పిల్లలు సైకిళ్లపై పోతున్నా ఆచి తూచి కార్లు నడపాలి. యూనిఫారం ఉండదు. తల్లిదండ్రుల కమిటీలకూ ఎన్నికలు జరుగుతాయి. ఈ పాలక వర్గాలకు పలుకుబడి ఎక్కువే. స్కూళ్లలో ఏదైనా పొరపాటు జరిగిందంటే ముందు ఈ కమిటీలు స్పందిస్తాయి. ఫీజుల గొడవ ఉండదు. కమ్యూనిటీల్లోని జనం కట్టే పన్నుల్లో హీనపక్షంలో మూడో వంతు ఈ స్కూళ్ల అభివృద్ధికి ఖర్చు చేస్తారు.

## డ్రాపౌట్స్ శాతం ఇలా..

ఇండియాలో ప్రాథమిక స్థాయిలో (1 నుండి 5 తరగతులు) డ్రాపౌట్ రేటు 2020-21లో 0.8 శాతం ఉంటే 2021-22 విద్యా సంవత్సరానికి 1.5 శాతానికి పెరిగింది. అప్పర్ ప్రైమరీ స్థాయిలో (6-8 తరగతులు), డ్రాపౌట్ రేటు 2020-21లో 1.9 శాతమైతే 2021-22లో 3 శాతానికి పెరిగింది. అదే అమెరికాలో ఎలిమెంటరీ స్థాయిలో తక్కువగా, 12వ తరగతి దాటిన తర్వాత ఎక్కువగా అంటే 3 శాతానికి పైగా ఉంది. ఈ డ్రాపౌట్‌లో ఎక్కువమంది నల్లజాతీయులు, మెక్సికన్లు ఉన్నారు.

## స్కూళ్ల గొప్పలపై యాడ్స్ ఉండవు

అమెరికాలో స్కూళ్లు, కాలేజీల ప్రమోషన్లకు యాడ్స్ ఇవ్వరు. రిజల్ట్స్ వచ్చినప్పుడు మన టీవీలలో వినబడే 1,1,1,2,5,6,78 ల గోల ఉండదు. గ్రేడింగ్ సిస్టమ్ ఉంది. వీటిని అమెరికా విద్యా విభాగం ఇస్తుంది.

**టెన్త్, ఇంటర్ పరీక్ష ఫలితాలు వస్తున్నాయంటే మన తల్లిదండ్రులు గుండెలను దిటవు చేసుకోవాల్సి ఉంటుంది. ఇవి వచ్చినప్పుడల్లా తెలుగు రాష్ట్రాలలో అనేక విద్యా కుసుమాలు నేలరాలుతుంటాయి. అమెరికా ఈ పరిస్థితిలో లేకున్నా వాళ్ల సమస్యలు వాళ్లకున్నాయి. గన్‌కల్చర్, వివక్షత, మానసిక కుంగుబాటు వంటి సమస్యలతో వాళ్లు సతమతం అవుతున్నారు.**

కిండర్ గార్డెన్ నుంచి 12వ తరగతిలోపు చదవులో కొన్నిసార్లు ఫెయిల్ అయినా, మెరుగైన గ్రేడ్‌లు, స్కోర్‌లు సంపాదించాలనుకున్నా ఇంకో ఏడాదిపాటు మళ్లీ చదువుకునే వీలుంటుంది. హైస్కూల్ గ్రాడ్యుయేట్లలో ఎవరైనా కొంతకాలం చదువు మానేసి ఉద్యోగం చేసుకోవాలనుకున్నా, ఇంకేదైనా చదవాలనుకున్నా, ప్రభుత్వ ఉద్యోగం కోసం శిక్షణ తీసుకోవాలనుకున్నా నిర్భయంగా తీసుకోవచ్చు. ఆ తర్వాత వచ్చి చదువుకోవచ్చు.

## ఈ విద్యా విధానాన్నీ మార్చండి : విద్యావేత్తలు

అమెరికన్ ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఎంతో గొప్పదని చెబుతున్నా విమర్శలూ లేకపోలేదు. ఇండియాలో ఉన్నది లార్డ్ మెకాలే విద్యా విధానం. ఆనాటి బ్రిటీష్ అవసరాల కోసం ఏర్పాటైంది. అమెరికా విద్యా వ్యవస్థ పారిశ్రామిక అవసరాల

కోసం ఏర్పడిందంటారు. పారిశ్రామిక విప్లవానంతర అవసరాల కోసం ఏర్పడిన అమెరికన్ విద్యా వ్యవస్థ ప్రస్తుత ఆధునిక అవసరాలను తీర్చలేకపోయింది. అందువల్లే దీన్ని మార్చాలని ఇప్పుడు అమెరికన్ విద్యా వేత్తలు కోరుతున్నారు. అమెరికన్ పబ్లిక్ ఎడ్యుకేషన్ సిస్టమ్‌ను ప్రభావితం చేస్తున్న 15 అతిపెద్ద వైఫల్యాలను విమర్శకులు ప్రస్తావిస్తుంటుంటారు. అవి - 1.ప్రభుత్వ నిధుల్లో కోత, 2.స్కూళ్లలో కొరవడిన భద్రత, 3.చదువులో టెక్నాలజీతో వచ్చిన ఇబ్బందులు- ఫోన్లు, చాటింగ్, మోసాలు, ప్రతి దానికీ మొబైల్‌పై ఆధారపడే తత్వం, 4.చార్టర్ స్కూళ్లు, వోచర్ ప్రోగ్రామ్స్‌తో తిప్పలు, 5.ఉమ్మడి సిలబస్‌తో ఇబ్బందులు, 6.తరుగుతున్న టీచర్ల వేతనాలు, 7. ఉత్తీర్ణత ప్రమాణీకరణ, 8.స్కూళ్లలో హింస.. వివక్షత, పేదరికం, 9.పబ్లిక్ స్కూళ్లలో పెరుగుతున్న రద్దీ, 10.మానసిక సమస్యలు (ప్రత్యేకించి కళాశాల విద్యార్థుల్లో), 11. తల్లితండ్రుల నిర్లిప్తత, 12. మూతపడుతున్న స్కూళ్లు, 13. కాలం చెల్లిన బోధన పద్ధతులు. వీటిని పరిష్కరించే పనిలో ఫెడరల్, రాష్ట్ర ప్రభుత్వాలు కుస్తీ పడుతున్నాయి.

### చేతల్లో చూపితే మనమూ గ్రేటే..

మన పిల్లలకు ర్యాంకులు, వాళ్ల పిల్లలకు నోబెల్స్ వస్తుంటాయని అమెరికాలో స్థిరపడిన బెంగళూరు వాసి సరదాగా వ్యాఖ్యానించినా నిజం లేకపోలేదు. మనం మార్కులకు, ర్యాంకులకు ఇచ్చిన ప్రాధాన్యత క్రియేటివిటీకి ఇవ్వం. అందువల్లే మన చదువులకు చెదపడితే వాళ్లదేమో అందరికీ నమూనా అయింది. (ఎన్నో లోపాలున్నా) ప్రపంచ వ్యాప్తంగా అనేక కుటుంబాలు తమ పిల్లలకు అమెరికన్ విద్యను ఎందుకు అందించాలని కోరుకుంటున్నాయో చెప్పడం సులువే. అమెరికన్ పాఠశాలల ప్రమాణాలు, చదువు చెప్పడంలో సమతుల్యత ఉంటుంది. స్కూళ్లు ముచ్చట గొలుపుతాయి.

**ఎలిమెంటరీ స్కూల్లోనే ప్రతి పిల్లా పిల్లాడు ఏదో ఒక ప్రత్యేకతను చాటే ప్రయత్నం ఉంటుంది. క్రియేటివిటీ కోసం తాపత్రయపడతాయి. డబ్బున్నోడికో చదువు లేనోడికో చదువు చెప్పే పరిస్థితి లేదు. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు కచ్చితంగా ఉపయోగపడేలా ఆ చదువుంది.**

మిగతా వ్యవహారాలలో అమెరికా ఎంత రోసిపోయినా ప్రాథమిక విద్యకు మాత్రం పెద్దపీటే వేసింది. ప్రాథమిక విద్యను వ్యాపారం కాకుండా చేసింది. అమెరికా అంతా, ఇంతని చెప్పడం కాకుండా ఉచిత నిర్బంధ విద్యావిధానాన్ని పక్కగా అమలు చేస్తే మనమూ యూఎస్ ను మించిపోవచ్చు. దీనికి కావాల్సింది విధాన నిర్ణేతల చిత్తశుద్ధే. ❑



### వివేకానందుడి మాటల్లో..

- విద్య మనిషి జీవితానికి వెలుగునిస్తుంది. అతని వికాసానికి, నడవడికకు అది ఎంతో తోడ్పడుతుంది. మనుషులను తేజోమయులను చేస్తుంది.
- ప్రకృతిని పరిశీలించడం ద్వారా నిజమైన విద్య లభిస్తుంది
- సమాన భావం ఉన్న స్నేహమే కలకాలం నిలబడుతుంది.
- సముద్రం మీద వచ్చే అలల మాదిరిగా కాకుండా సముద్రమంత లోతుగా ఆలోచించు.
- విజ్ఞానం అనేది ఒకరి నుంచి మరొకరికి చేరినపుడే దానికి విలువ. అనంత విజ్ఞానం సంపాదించినా అది నలుగురికీ పంచకపోతే నిష్ప్రయోజనం.
- విద్య మనిషి జీవితానికి వెలుగునిస్తుంది. అతని వికాసానికి, నడవడికకు అది ఎంతో తోడ్పడుతుంది. మనుషులను తేజోమయులను చేస్తుంది.
- టన్ను శాస్త్రజ్ఞానం కన్నా ఔన్స్ అనుభవం గొప్పది.
- డబ్బులో శక్తి లేదు. కానీ మంచితనంలో, పవిత్రతలో శక్తి ఉంటుంది.
- విద్య బాల్యానికి మాత్రమే పరిమితం కాదు. నాకున్న కొద్ది శక్తితో ఇంకా నేర్చుకోవాల్సిన విషయాలెన్నో ఉన్నాయి.
- విజ్ఞానం అనేది ఒకరి నుంచి మరొకరికి చేరినపుడే దానికి విలువ. అనంత విజ్ఞానం సంపాదించినా అది నలుగురికీ పంచకపోతే నిష్ప్రయోజనం.
- మిణుగురు పురుగు ఉన్న కాస్త వెలుతురును, లోకానికి పంచాలని చూస్తుంది. కాబట్టి మనలో ఏ కొద్ది విజ్ఞానం ఉన్నా అది ఇతరులకు పంచినపుడే ప్రయోజనం,సార్థకత.
- ఈ జీవితం క్షణికమైనది, లోకంలోని ఆడంబరాలు క్షణ భంగురాలు. కాని ఇతరుల నిమిత్తం జీవించే వారు మాత్రమే శాశ్వతంగా జీవిస్తారు. తక్కినవారు జీవచ్ఛవాలు.

# పిల్లలు ఎలా ఎదగాలి ?

## సహజంగా.. సమగ్రంగా..



- కె.శాంతారావు

**ఎన పిల్లలు ఎలా ఎదగాలి ? సంతోషంగా ఎదగాలి. ఆరోగ్యంగా ఎదగాలి. సహజంగా ఎదగాలి. సమగ్రంగా ఎదగాలి. అందుకు వ్యవస్థలు, ప్రభుత్వాలు, బాధ్యత తీసుకోవాలి. ప్రతి జాతికి బాల్యమే అందమైన ఉషోదయం. సత్యం శివం సుందరమైన భవిష్యత్. బాల్యంపట్ల నిర్లక్ష్యం వహించే వారి కృషికి అర్థం ఏముంటుంది ? ప్రపంచంలోని ఏ ఖండంలోని బాలలైనా శారీరక ఆరోగ్యంతోను, మానసిక ఆరోగ్యంతోను సామాజిక ఆరోగ్యంతోను, ధార్మిక (తత్వజ్ఞాన) ఆరోగ్యంతోను దృఢంగా ఎదగాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నొక్కి చెబుతున్నది. ప్రస్తుతం మనకు ఉన్న విద్యా వ్యవస్థ అందుకు రహదారి కావడం లేదు. ఎలాగో ఒకసారి పరిశీలించుకుందాం.**



జీవించడం, రక్షణ పొందడం, గుర్తింపు గౌరవం పొందడం ఎలాగో బాలు సమగ్రాభివృద్ధి చెందడం కూడా (ఆల్ రౌండ్ డెవలప్‌మెంట్) బాలల హక్కు అని గ్రహించాలి. ఈ సమగ్రాభివృద్ధిని స్థూలంగా ఎనిమిది భాగాలుగా విభజించి చూసినప్పుడు బాలల వికాసానికి, అభివృద్ధికి పెద్దలుగా మనం వారికి ఎంత అవకాశం ఇవ్వగలుగుతున్నామో అర్థం చేసుకోవచ్చు. పెద్దల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే కాక పౌరులైన ప్రతి ఒక్కరూ ఉంటారని గమనించుకోవచ్చు.

### 1. చదువు జ్ఞానం వేరు

చదువు వేరు. జ్ఞానం వేరు. జ్ఞానం పుట్టినప్పటి నుంచి వస్తుంది. ఇంద్రియాల ద్వారా లభిస్తుంది. చూడడం (కళ్లు), వినడం (చెవులు) మాట్లాడడం-రుచి(నోరు-నాలుక), వాసన చూడడం (ముక్కు), స్పర్శ (చర్మం).. వీటి ద్వారా మనిషికి కలిగే అనుభూతులను మెదడు సమన్వయ పరుస్తుంది. చదువు అనేది అక్షర జ్ఞానం. ఒక విధంగా పరోక్ష జ్ఞానం, ఈ పరోక్ష జ్ఞానం ప్రత్యక్ష జ్ఞానంగా మారి విద్యార్థుల అనుభవంలోకి వచ్చేట్లు పెద్దలు ముఖ్యంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చేయాల్సిన పని. పేదలు, నిరక్షరాస్యులు అయిన తల్లిదండ్రులు ఈ పనులు చేయలేరు. కనుక, చాలామంది తల్లిదండ్రులకు ఈ విషయంలో పరిమితులు ఉంటాయి. కనుక ఉపాధ్యాయులే ఆ ఆ బాధ్యతను భుజాన ఎత్తుకోవాలి. సమాజంలో ఉపాధ్యాయుని అవసరం అందుకే ఏర్పడింది. అందుకు వారి జ్ఞాన మార్గము - వృత్తి నైపుణ్యము దోహదపడతాయి. ఇంత వరకు మన పాఠశాల విద్యా బోధనా పద్ధతి ఉపాధ్యాయుడు (టీచర్) కేంద్రంగానే సాగింది. సాగుతున్నది. ఓ పాఠ్యపుస్తకం ప్రణాళిక ఉంటుంది. తదనుగుణంగా టీచర్ ఆ పాఠాన్ని బోధించాలి. వీలైతే అందుకు బ్లాక్ బోర్డును వినియోగించుకుంటాడు. విద్యార్థులు అదే చదవాలి. అర్థంకాకపోయినా బట్టీయం పట్టాలి. పరీక్షల్లో అవే సమాధానాలు రాయాలి. ఆ ప్రశ్నలు - సమాధానాలు - మార్కుల ఆధారంగానే గ్రేడ్స్ కూడా వచ్చాయి. మార్కుల కోసం ర్యాంకుల కోసమే చదువు అనే పద్ధతిగా మారిపోయింది. కొండకచో కాపీలు కొట్టడం, రాయించడం, షరా మామూలైపోయింది. ప్రశ్నా పత్రాలు లీక్ అవడం ఈ మామూలులో చేరిపోయింది ఇప్పుడు. అందుకే నాణ్యత లేని అవకతవక చదువులు విద్యార్థులకు భారంగా పరిణమించాయి. చివరకు విద్యార్థులు ఆత్మస్థయిర్యం కోల్పోయి ఆత్మహత్యలకు చేరువయ్యే దుస్థితి దాపురించింది. తెలుగు మాతృభాషను మాట్లాడతారు. వింటారు కాని, సక్రమంగా రాయలేరు. చదువలేరు. పది ఇంటర్ డిగ్రీ వచ్చినా ఇదే పరిస్థితి. బాగా చదువుకుని ర్యాంకులు తెచ్చుకున్నా, ఈ విషయంలో నిరక్షరాస్యులతో సమానమైపోతున్నారు. ఈ భాషా పతనానికి ఎవరిని తప్పు పట్టాలి ? భాషను సజీవంగా బ్రతికించుకునేందు కు ఏఏ పనులు ఎలాంటి దశలో చేపట్టాలి ? ఇదంతా తీవ్ర చర్చనీయాంశం అవుతున్నదిప్పుడు. ఏదేని ఓ అంశాన్ని (పాఠ్యాంశాన్ని) చదువుకోవడం, అర్థం చేసుకోవడం, ఆ అంశంపై అవగాహన పెంచుకోవడం, మంచి-

చెడులను తర్కించుకోవడం, అనుభూతి చెందడం, ఆస్వాదించడం, విశ్లేషించడం, ఇవన్నీ చదువులోని వివిధ స్థాయిలు.. దశలు. వీటిని అర్థం చేయించకపోతే విద్యార్థి జడత్వానికి లోనయ్యే ప్రమాదం ఉంటుంది. దాదాపు అందరి అనుభవంలోకి వస్తున్న విషయం ఇదే.

## 2. ఆటలు - క్రీడలు - యోగా - ధ్యానం

చాలా పాఠశాలల్లో ఆట స్థలాలు లేవు. వ్యక్తిగతంలో ఆడే ఆటలు, సమిష్టిగా ఆడే క్రీడలు నుంచి దాదాపు 70 శాతం బాల్యం దూరంగా ఉండిపోవడం అతిశయోక్తి కాదు. ప్రాత: కావేళలోల లేచిస్వచ్ఛమైన స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ ఉషోదయ కాంతుల్లో పరుగులిడడం, అవకాశం లేక కొందరు, అవకాశం ఉండి మరికొందరు ఈ శారీరక ఆరోగ్యానికి దూరం అవుతున్నారు. బద్ధకానికి బానిసలవుతున్నారు. గెలుపు ఓటములను సమంగా చూడడం, భావోద్వేగాల నియంత్రణ, క్రీడా స్ఫూర్తి మొదలైనవి చిన్నప్పటి నుంచి ఆటలు ద్వారానే సాధ్యమవుతుంది. అంతరాలు లేని ఆరోగ్యకర స్నేహం అక్కడి నుంచే చిగురిస్తుంది. యోగా–ధ్యానంతో ఆత్మ విశ్వాసం – స్వీయ నియ క్రమశిక్షణ పెరుగుతాయి. ధ్యానాన్ని ఒక పనిగా పెట్టుకోకుండా, పనిలోనే ధ్యానం పెంచుకునే శ్రద్ధ అలవడుతుంది. బలహీనతలను తనకు తానుగా అధిగమించుకునేందుకు ప్రయత్నం ప్రారంభమవుతుంది.

## 3. పాటలు - సంగీతం - వాద్యం

వినికిడి జ్ఞానం బాగా అబ్బుతుంది. వినదగు నెవ్వరు చెప్పిన.. అన్న రీతిలో ఓర్పు, సహనం, కుదురు అలవడతాయి. శృతి లయలతో తన్ను తాను సరిదిద్దుకోగలడు. శబ్ధ మాధుర్యాన్ని అర్థం చేసుకుంటాడు. చాలా దేశాల్లో విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఏదో ఒక సంగీత వాద్యాన్ని నేర్చుకుంటారు. పాట ఆట వాద్యం ఏకకాలంలో కలగలసి అందరూ భాగస్వామ్యం అయ్యే కోలాటం చెక్క భజన వంటి జానపద కళారూపాలు మనకు కోకొల్లలు.

## 4. కథలు - కవితలు - సాహిత్యం

కథలు సాహిత్యం ద్వారా మానసిక వికాసం అద్భుతంగా పరిణమిస్తుంది. ఊహాశక్తి పెరుగుతుంది. పాత్రలతో మమేకం అవుతారు. పాత్రలో పరకాయ ప్రవేశం కావడం చిన్నప్పటి నుంచి అలవడి, మానసిక వికాసానికి ద్వారాలు తెరుస్తుంది. కవిత్వం, కథలు, వ్యాసరచనా వ్యాసాంగం, జర్నలిజం, ప్రజల్ని చైతన్యపరిచే గొప్ప అంశాలుగా గుర్తెరుగుతారు. ఆ దిశగా ఎదగడం తరతరాలకు భావిసంపద. ఆ ఎదుగుదల వారికే కాదు. యావత్ సమాజానికి ప్రయోజనకరం.

## 5.అభినయం-నాటకం-నాట్యం-ప్రదర్శనా కళలు-ఫిల్మ్:

చెప్తే వినపడుతుంది. చూస్తే కనబడుతుంది. టీవీ, ఫిల్మ్, సెల్‌ఫోన్‌లు ఇంత వరకు పరిమితం. కాని, చేస్తేనే అర్థమవుతుంది. ఇది రంగస్థలం. సజీవమైన ప్రదర్శనా కళ. విజన్ మీడియా పరిధిని అతిక్రమించగలదు. ఏక కాలంలో ఈ ప్రదర్శనా కళలు శరీరం మనస్సును ఉచ్ఛస్థాయిలో నిలపగలవు. కేవలం కాళ్లు, చేతులు కట్టేసుకుని కూర్చునే మాంసపు ముద్దలుగా పిల్లలు మారరు. పిల్లలు తమ స్థాయిని, తమ జీవితాన్ని అనుభవ పూర్వకంగా ఈ ప్రదర్శనా కళలు ద్వారా తెలుసుకోగలరు. వారిదైన సృజనశీలత, ప్రత్యేకత, వ్యక్తిత్వ నైపుణ్యాలు, అన్నింటికీ మించి ఆత్మ స్థయిర్యాన్ని సాధించగలరు. షార్ట్ ఫిల్మ్ మేకింగ్‌నూ చేపట్టగలరు.

## 6. చిత్రలేఖనం, శిల్పం, క్రాఫ్ట్, ఒరిగామి (పేపర్‌వర్క్)

బొమ్మలు గీయడం, రాయడం, వల్ల హస్త నైపుణ్యం ఆలోచనా శక్తి వృద్ధి అవుతాయి. తాము ఆలోచించుకునేదేదో చేతితో గీయడానికి పిల్లలు చిన్నప్పటి నుంచే ఉపక్రమిస్తారు. తద్వారా చేతికి మెదడుకు దృఢమైన బంధం ఏర్పడుతుంది. మనిషికి మాత్రమే ఉండే ప్రత్యేకత ఇది. సంక్లిష్టత నుంచి స్పష్టతకు వచ్చే ఈ రాత గీత ఒ గొప్ప అభివ్యక్తీకరణ సాధనం ఆ తర్వాత పేపరు బొమ్మలు, అట్ట బొమ్మలు, గుడ్డ బొమ్మలు, మట్టి బొమ్మలు, బొమ్మలాటలు, శిల్పాలు, కళా ఖండాలు ఇలా ఎన్ని అయినా సృష్టించవచ్చు.

## 7. శాస్త్ర సాంకేతిక ప్రయోగాలు - పరిశోధనలు

అందరూ పరిశోధకులు – శాస్త్రవేత్తలు కాలేరు. కొందరు అన్వేషణను తపస్సుగా భావిస్తారు. దీక్షగా పనిలో నిమగ్నమైపోతారు. కఠోర పరిశ్రమ చేస్తారు. పరిశోధన అంటేనే పరిశ్రమ. వారి సృజనశీలతను పరిశ్రమను గమనించి ప్రోత్సహించాలి. మనకు ఎన్ని సమస్యలు లేవు. రైతులు, మహిళలు, బాలలు, ఇలా ఎన్నింటిపైనో కిశోర వయసు బాలలకు ప్రాజెక్టు వర్క్‌లు ఇవ్వవచ్చు. అలా సమాజాన్ని, ప్రకృతిని తమదైన కోణంతో అధ్యయనం చేసే సామర్థ్యాన్ని కిశోర బాలలకు అప్పగించాలి. వ్యర్థం నుంచి అర్థం స్ఫురించేలా ప్రయోగాలు చేయించి ప్రదర్శనా శాలలు ఏర్పాటు చేయాలి. క్రియా వంటి బాలోత్సవాలు, పడాల చారిటబుల్ వంటి సంస్థలు ఇలాంటి పనుల్లో ముందుంటున్నాయి.

## 8. పరిసరాల అధ్యయనం :

మన పాఠశాల చుట్టుపక్కల పరిసరాల్లోనే ఎంతో విజ్ఞానం ఉందని అంటాడు గాంధీజీ. పాఠశాల దగ్గరలోని వ్యవసాయం, పాడి పశువులు, తోట పని, చేతి వృత్తులు (కమ్మరి, కుమ్మరి,

నేత) కార్ఖానాలు, పోస్టాఫీజు, బ్యాంకులు అన్నింటితో విద్యార్థికి పరిచయం, ప్రవేశం కల్పించాలి. చివరకు పారిశుధ్యం, సఫాయి పనితో సహా అన్ని పనులు తెలిసి ఉండాలని అంటాడు. ఏ పనీ తక్కువ (నీచం) కాదు. ఆ విధంగా శ్రమ గౌరవం (డిగ్నిటీ ఆఫ్ లేబర్) కచ్చితంగా తెలపాలి. మన పనే మన విజ్ఞానం (అవర్ వర్క్ ఈజ్ అవర్ నాలెడ్జ్) అని వక్కాణిస్తాడు గాంధీజీ. అప్పుడు చేతులకు మెదడుకు హృదయానికి సమన్వయం ఏర్పడుతుంది. గాంధీజీ కనుగొన్న నయీ తాలిం (నూతన విద్య)లోని కీలకాంశం ఇదే. ఈ విధమైన సామాజిక విజ్ఞానం ద్వారా విద్యార్థి చిన్నప్పటి నుంచే శ్రమతో మమేకం అవుతూ శ్రమ జీవులకు దగ్గర అవుతాడని వివరిస్తాడు. శ్రమయేవ జయతే. శ్రమ ద్వారా హక్కులు, సమానత్వం గురించి అనుభవ పూర్వకంగా అర్థం చేసుకోవడం అవుతుంది. ఈ నేపథ్యంలో పరిశీలించినప్పుడు మన విద్యార్థి కేవలం కేరీర్ ఓరెంటేడ్‌గా తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం వచ్చే వ్యక్తిగతలాభ చింతనతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గానో, మరేదో సంపాదనా వనరుగానో, యంత్రంగానో, మార్చడం ఎంత వరకు సమంజసమో ? అందరం ఆలోచించాలి. మనిషిగా తన ఉన్నతిని, విశాలత్వాన్ని బహుళత్వాన్ని కుదించుకోవడం కాదా ? గమనించుకోవాలి.

ప్రపంచంలోనే అతి పెద్ద పాఠశాల విద్యా వ్యవస్థ. మన భారత ప్రపంచంలోనే ఉన్నది. అందుకు మనమెంతో గర్వించాలి. దాదాపు 85 లక్షల మంది ఉపాధ్యాయులతో 25 కోట్ల మంది విద్యార్థులతో మన పాఠశాల విద్యా వ్యవస్థ అలరారుతున్నది. నాణ్యమైన విద్యా బోధనా ప్రక్రియలతో బాలలను సమగ్ర సమ్మిళిత అభివృద్ధి పథం వైపు నడిపించాల్సిన ఆవశ్యకత బాధ్యత ఎంతైనా ఉన్నది. కానీ విషాదం ఏమిటంటే 29 శాతం మంది ప్రాథమిక స్థాయిలో ఇప్పటికీ బడి మానేస్తున్నారు. ప్రపంచ సగటు అక్షరాస్యతా శాతం 86.3 శాతం ఉంటే మన భారత్ అక్షరాస్యతా శాతం 74 మాత్రమేనని యునెస్కో ప్రకటించింది. మరీ ముఖ్యంగా మహిళల్లో అక్షరాస్యతఘోరంగా పడిపోతున్నది. వీరిలో ఎక్కువ శాతం మంది బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీ, దళిత, ఆదివాసీ బిడ్డలని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు.

నూతన జాతీయ విద్యా విధానం - 2020, మూడు నుంచి 18 ఏళ్ల పాఠశాల పిల్లలకు ఒక పక్క నాణ్యమైన విద్యను ఇవ్వాలని అంటూనే మరో పక్క ఆచరణలో అంతరాలు పెంచే విధంగా అమలవుతున్నదని విద్యావేత్తలు విమర్శిస్తున్నారు. చరిత్రను వక్రీకరించడం, సైన్స్‌ను తొలగించడం, అశాస్త్రీయ పాఠ్యాంశాలను చొప్పించడం వీరు గమనిస్తూనే ఉన్నారు. జరిగే నష్టం పట్ల ఆందోళన పడుతున్నారు. ఈ నూతన విద్యా విధానం ఇప్పుడు నాలుగు దశలుగా వర్గీకృతమై ఉన్నది. మొదటి దశ ప్రాథమిక దశ. మూడేళ్ల నుంచి పిల్లలను బడిలో చేర్చుకోవాలి. అంగన్‌వాడీ దశ నుంచి 1, 2 తరగతులు చదివే వరకు ఐదేళుల ఈ దశలో పిల్లలు గడపాలి. రెండో దశ చదువుకు సన్నద్ధ దశ. ఈ దశలో 3, 4, 5 తరగతులు చదవాలి. ఈ మూడేళ్లలో చదువడం రాయడం తప్పక నేర్వాలి. లిఖిత పరీక్షలు కూడా ఉంటాయి. తర్వాత మాధ్యమిక దశ. 6, 7, 8 తరగతులు చదవాలి. ఈ మూడేళ్లల్లో ప్రయోగాత్మక బోధనా పద్ధతుల ద్వారా లెక్కలు, సామాన్య, సాంఘిక శాస్త్రాల తోపాటు కళలు, మానవ శాస్త్రాలు (ఆర్ట్స్ అండ్ హ్యూమానిటీస్) అభ్యసించాలి. ఇక చివరి దశలో నాలుగేళ్లు 9, 10, 11, 12 తరగతులు చదవాలి. అప్పటికి విద్యార్థికి 18 ఏళ్లు వస్తాయి. ఉపాధి మార్గాన్ని ఎంచుకోవచ్చు. ఈ 3 నుంచి 18 ఏళ్లు పిల్లలకు ఇలా విద్యా బోధనా లక్ష్యంగా విద్యా విధానం ఉన్నది. 21వ శతాబ్దం సవాళ్లను ఎదుర్కోవాలంటే ఇలాంటి విద్యా విధానం ఉండాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంటున్నది. మరి అందుకు తగిన నిధులను మాత్రం సమకూర్చడం లేదు. అవసరమైన సహేతుక ఆచరణ ప్రణాళికలు రచించదు. పర్యవేక్షణ లేదు. అందుకే విద్యా హక్కు చట్టం, నూతన జాతీయ విద్యా విధానం, జాతీయ పాఠ్య ప్రణాళిక వ్యవస్థలు పైకి ఎంత తియ్యగా మాట్లాడినప్పటికీ ఆచరణలో విఫలమవుతున్నట్టు లెక్కలు చెబుతున్నాయి.

చాలా మందికి చదువు అందక, అందినా నాణ్యమైన విద్య లేక విషమ ఫలితాలనే చవిచూస్తున్నారు. పరీక్ష తప్పామని, ర్యాంకు రాలేదని, జీవిత వాస్తవం తెలుసుకోలేక ఆత్మహత్యలను ఆశ్రయిస్తున్నారు. భావి పౌరులైన ఈ చిన్నారుల ఆత్మహత్యలను కూడా పాలకులు రైతుల ఆత్మహత్యల మాదిరిగానే కళ్లప్పగించి చోద్యంలా చూసుతన్నారు. విరుగుడుకు ప్రయత్నించడం లేదు. చావులకు బాధ్యత వహించడం లేదు. మొత్తం విద్యా వ్యవస్థనే కార్పొరేట్ బలిపీఠం ఎక్కించేందుకు సిద్ధమవుతున్నది. ఒక పక్క చదువు లేకపోవడం, మరోపక్క పోటీ కార్పొరేట్ రంగం మధ్యలో అరకొర ప్రభుత్వ పాఠశాలలు, కాస్తో కూస్తో నాణ్యంగా లభించే విద్య డొల్లగా మారడం కళ్ల ముందున్న కఠోర వాస్తవం.

ఈ పరిస్థితుల్లో సరైన పాఠశాల విద్యాబోధన స్థితికి పౌరసమాజమే దిక్కయ్యింది. అందువల్ల పిల్లల మీద ప్రేమ ఉన్నవారు తల్లిదండ్రులు, గురువులు, పెద్దలు ఎవరైనా సరే తమ తమ బోధనా పద్ధతుల్లో పెంపకం రీతుల్లో నాణ్యతను పెంచుకుని పిల్లలకు తర్ఫీదునివ్వవల్సిందే. ఏ రంగంలో ఉన్న వారు ఆ రంగంలో పిల్లల సమగ్ర వికాసానికి పాటు పడాల్సిందే. అలా పిల్లలను నిత్యం ఉత్సాహపరుస్తూ పూల బాటలు పరవాల్సిందే. జీవితంపట్ల అంతులేని ప్రేమను కల్పించాల్సిందే. బిడ్డల శిక్షణ పెద్దల దైనందిన జీవితంలో ముఖ్యభాగం కావాల్సిందే. అప్పుడే సత్యం, శివం, సుందరమైన భావి భారతాన్ని నిర్మించుకోగలం. ❑

# బాల్యానికి భరోసా : బ్రిడ్జి కోర్స్ క్యాంపులు



- ఆర్.వెంకట్‌రెడ్డి

**1992 సంవత్సరం కాలంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ తమ కార్యక్రమాలను శంకర్‌పల్లి మండలం రంగారెడ్డి జిల్లాలో మొదలైంది. ఆ కాలంలో అత్యధిక శాతం మంది మొగ పిల్లలు పశువుల కాపారులుగా మేకల కాపరులుగా వ్యవసాయ పనులలో రైతుల వద్ద జీతాలు ఉండేవారు. ఆడ పిల్లలు నాట్లు కలుపులు కోతల పనులలో ఇంటి పనులలో చిన్న పిల్లల్ని ఎత్తుకునే పనిలో బాలికలు ఇలా బాలలందరు ఎప్పుడు బడి మొహం చూడకుండా రేయింబగలు ఎంతో శ్రమ చేస్తూ బాలకార్మికులుగా ఉండేవారు.**

"పిల్లలను పని నుండి విముక్తి చేద్దాం బడిలో చేర్పించుదాం" అనే నినాదానికి మొట్ట మొదటిసారిగా ఆకర్షితులు అయిన వాళ్ళు మొదటి తరానికి చెందిన చదువుకున్న యువతి యువకులు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన జరగాలంటే గ్రామాలలో అసలు ఎంత మంది పిల్లలు బడిలో ఉన్నారు ఎంత మంది పిల్లలు పనిలో ఉన్నారు. ఎంత మంది పిల్లలు బడి మానివేసి పనులలో ఉన్నారు అనే వివరాలు తెలియాలంటే ఇంటి ఇంటికి వెళ్ళి పిల్లల సమాచారం సేకరించిదానికి గ్రామ గ్రామం తిరగడానికి ముందుకు వచ్చారు. ఈ సమాచారాన్ని సేకరించే క్రమంలో ప్రతి ఇంటి వద్ద ప్రతి గ్రామంలో పిల్లల విషయంలో ఒక పెద్ద చర్చ మొదలైంది. ఈ చర్చలు కొన్ని కొన్ని సార్లు ఘర్షణ వాతావరణాకి కూడా దారితీసాయి. పిల్లల వివరాలు రాసుకుపోతున్నారని పిల్లలను ఎత్తుకుపోయేవారని ఒక పుకారు అయితే మరో పక్క చదువులు అన్నం పెడుతాయ మీరే చదువుకుని బలాదూర్‌గా ఊర్లలల్లో తిరుగుతున్నారు. ఇంకా మిగతా పిల్లలను చెడగొట్టడానికా అని తగినంత మంది టీచర్లు లేరని తరగతి గదులు లేవని ఉపాధ్యాయులు సమయానికి రారు వచ్చినా మా పిల్లలకు చదువులు చెప్పరని ఇలా పిల్లల గురించి మొదటి సారిగా సమాజంలో పెద్ద చర్చనే జరిగింది. మాతో పాటు కలిసి వచ్చిన యువకులకు ప్రజల నుండి వచ్చే ప్రశ్నలకు సమాధానం వెతకడం మొదలు పెట్టారు. ఇంత పెద్ద సమస్యకు పరిష్కారం నిజంగా ఎం.వి.ఎఫ్ సంస్థ ఉందా అని నిలదీసి అడిగారు. తీవ్ర చర్చల అనంతరం బాల



కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలన చేయాల్సిందే అని ప్రతినబునారు. అంతే కాకుండా అసలు బాల కార్మికులు అని ఎవరిని ఎలా గుర్తించాలని చర్చ వచ్చినప్పుడు అంతకు ముందు ఉన్న సంకుచిత నిర్వచయణాలకు భిన్నంగా 'బడికెళ్లని పిల్లలందరూ బాలకార్మికులే' అనే నూతన నిర్వచనం తో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విద్య ద్వారానే సాధ్యం అనే దృఢ సంకల్పం తో ముందుకు కదిలారు.

మొదటి తరం యువకులకు విద్య ఆవశ్యకత గురించి కాని "పిల్లలు బడికి పెద్దలు పనికి" అని విషయాన్ని అర్థం చేయించడానికి పెద్ద సిద్ధాంతీకరించ వలసిన పని కలుగలేదువారి అనుభవాలు వారి కుటుంబాల నేపథ్యమే సమస్యను అర్థం చేసుకోవడానికి సహకరించింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఈ యువకులు పాటలు అల్లి పాడగలరు డప్పు వాయించగలరు స్థానిక పౌరాణిక జానపద నృత్యాలను బాలల పక్షాన మలిచి వీది నాటకాలు వేయగల నైపుణ్యత కల వాళ్ళు ఇలా గుంపులు గుంపులుగా గ్రామాలలో పాటలు పడుతూ నాట్యం చేస్తూ "బాల్యం పిల్లల హక్కు" - పిల్లలుండే చోటు పాఠశాలలే" "ఆట పాట పిల్లలది-పని భారం పెద్దలదీ" అలాగే "బడికి పోదాం రండి బీదోళ్ళ పిల్లలం - బ్రతుకులు మార్చాలి రండి బడికెళ్ళి అందరం" అనే నినాదాలతో ప్రతి గ్రామంలో ఇంటి ఇంటికి చేరాయి. ఈ నినాదాలకు ముందుగా బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లల్లో ఉత్సాహం పెరగడం

మొదలైంది. యువకుల దగ్గర బాలకార్మికుల సమాచారాన్ని ఊరి కూడళ్లలో పిల్లల పేర్లను చదివి ఫలానా ఇంట్లో ఉన్న పిల్లలు పనికిపోతున్నారని ఫలానా పిల్లలు ఫలానా రైతు దగ్గర జీతం ఉన్నాడని భయం లేకుండా బహిరంగంగా వెల్లడి చేయడంతో అలజడి మొదలు అయ్యింది. కొంత మంది పేద తల్లులు తమ పిల్లలను బడికి ఎప్పుడు తీసుకుపోతారని అడగడం కొంత మంది తల్లిదండ్రులు పేదరికం కారణంగా బడికి పంపలేమని యజమానులు అయితే పిల్లల పేరు మీద అప్పు ఇచ్చాము వదిలేదే లేదని ఇలా చాలా రకాల చర్చల మధ్యలో నుంచి కొంత మంది పిల్లలు యువకులు ఇచ్చిన ధైర్యంతో ఎక్కడి పని అక్కడే వేసి మేము "బర్ల గాయం గొర్ల గాయం – బడికి మమ్ముల పంపండి" అని పనిలో ఉన్న పిల్లలు కేరింతలు పెట్టిన సంఘటనలు కోకొల్లలు.

ఈ వాతావరణంతో పని మాని బడికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్న పిల్లల జాబితాలు తయారు చేయడం మొదలు పెట్టారు యువకులు. కొంత మంది గ్రామ పెద్దలు కూడా యువకులకు సహకరించడం మొదలు పెట్టారు. తల్లిదండ్రులతో మాట్లాడడం ఒప్పించడం యాజమానులతో ఘర్షణ జరిగినప్పుడు సర్ది చెప్పడం లాంటి పనులలో ఈ కార్యక్రమానికి భాగస్వాములు కావడం మొదలు పెట్టారు. 14 సంవత్సరాల లోపు పిల్లల జాబితాలు సిద్ధం అయ్యాయి. ఉత్సాహమైన వాతావరణం తల్లులు నెత్తికి నూనె పెట్టి చక్కగా తయారు చేసి పిల్లలను బడికి సిద్ధం చేసిన తల్లులు కొందరైతే బడికే పోతామని అలిగి ఇంట్లో చిన్న చిన్న పోరాటాలు గెలిచిన పిల్లలు మరి కొందరైతే పిల్లలైతే ఎట్లయితే అట్లా అయితడాని పని ప్రదేశం నుండి నేరుగా యువకులను కలిసి బడికి వెళ్తామని చెప్పారు. ఇలా పని మాని బడికి సిద్ధమైన పిల్లల జాబితా తో ఒక తరాన్ని పని నుంచి మాన్పించి విద్య వైపు మళ్లించామనే ఒక విజయ గర్వం ఈ యువకులలో కనిపించింది.

ఈ ఉత్సాహం ఎక్కువ రోజులు నిలువ లేదు తయారైనా పిల్లలను బడికి తీసుకుపోయిన కార్యకర్తలకు ఒక చేదు అనుభవం ఎదురైంది. రూల్ ప్రకారం అడ్మిషన్స్ అయిపోయాయని ఆగస్టు నెలతోనే చేరికలు ముగుస్తాయని మళ్ళీ వచ్చే సంవత్సరం వరకు వేచి ఉండాలని ప్రధానోపాధ్యాయుడు చెప్పే సరికి కార్యకర్తలకు చాలా అసహానంకు లోనయ్యారు. ఇంత కష్టపడి అందరిని ఒప్పించి పిల్లలను బడికి తీసుకొస్తే ఇదేమి రూల్స్ పిల్లలకు అనుకూలంగా లేవని అక్కడ ఉన్నవిద్యా అధికారులతో చర్చలు జరిపి ఎలాగో అలాగ ఒక ఒప్పందం కుదిరింది. చిన్న పిల్లలను చేర్పించండి పెద్ద పిల్లలను చేర్చుకోవడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఇష్టమైతే పెద్ద పిల్లలను కూడా ఒకటవ తరగతిలో కూర్చో పెట్టండి అన్నారు. వెంటనే పనిమాని బడికి రావాలనుకున్న వాళ్ళ తోటి మిత్రులు 3 లేదా 4 తరగతులలో చదువుతున్నారు. ససేమిరా కూర్చోము పనికైనా పోతాము కానీ మేము ఒకటవ తరగతిలో కూర్చోము అని తెగేసి చెప్పారు. పిల్లలు పని మాని బడికిలో చేరి భవిష్యత్తును మార్చుకోవడానికి ఉత్సాహం తల్లిదండ్రులు తమ పిల్లలు తమ లాగ నిరక్ష్యరాస్యులు నిస్సహ్యాలుగా ఉండడానికి వీలు లేదని కలోగంజో తాగి పిల్లలను చదువుకే పంపుతామని నిర్ణయం తో ఒక వైపు తమ గ్రామంలోని పిల్లలందరూ పనికి వెళ్ళకుండా చదవడమే మంచిదని ఒప్పుకున్న కొంత మంది పెద్దలకు ఈ పేద పిల్లలను బడిలో చేర్పించడం ఒక పెద్ద సవాల్ గా మారినది. ఈ పరిస్తితి ఏదో ఒక పాఠశాలలో ఒక గ్రామం లో ఎదురుకాలేదు అనేక గ్రామాలలో ఏడే పరిస్తితి అని అర్థం అయ్యింది. ఇంత కాలం బాలకార్మిక వ్యవస్థకు మూల కారణం పెదరికమే అనే వాదన కన్నా కూడా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలో ఏకాభిప్రాయం లేనందు వల్ల మరియు విద్యా వ్యవస్థలలో ఉన్న లొసుగులే ప్రధాన కారణం గా గుర్తించడానికి ఈ అనుభవాలు ముందు ముందు ఈ సమస్యల మీద పనిచేయడానికి చాలా ఉపయోగపడ్డాయి. ఈ సందర్భంగా హెడమాస్టర్ ఒక వెసులుబాటు ఇచ్చారు. ఈ పెద్ద పిల్లలకు ఏమైనా కొంచెం నేర్పించి తీసుకురండి అప్పుడు చూద్దాం అని చెప్పడంతో యువకులలో ఒక ఆశ ఒక ఆవేదన ఒక నిస్సాహయత ఒక వైపు అయితే పని మాని బడికి కదిలిన పిల్లలు పిల్లల తల్లిదండ్రుల పట్టుదల యువకులకు ఉత్సాహన్ని నింపిన ప్రతి ఫలమే బ్రిడ్జి కోర్సు పుట్టుక. దానినే వయసుకు తగ్గ తరగతి అని త్వరగా నేర్చుకునే విద్య అని పునాది అని ఇలా వివిధ ప్రాంతాలలో వివిధ దేశాలలో వివిధ పేర్లతో పిలివబడే బ్రిడ్జి కోర్సు. ఈ యువకుల ఉత్సాహనికి పిల్లల స్పందనను దృష్టిలో పెట్టుకుని ఒక చిన్న ప్రయత్నం మొదలు పెట్టాము. ఈ పిల్లలకు అక్షరాలు రావనే కానీ అనుభవం అవగాహన ఆలోచనలు ఇవన్నీ వారి వయసుకు సరిపోను ఉన్నాయి. పిల్లల ఈ అనుభవాలను ఉపయోగించు కుంటూ త్వరిత గతి లో చదువుకు సిద్ధం చేయడమే బ్రిడ్జి కోర్సు ఉద్దేశ్యము. అంటే ఈ పిల్లలకు వ్యవస్థ విసిరిన సవాల్‌కు విరుగుడే బ్రిడ్జి కోర్సు సమాధానంగా అవతరించింది. ఈ పిల్లలు తమ వయసు పిల్లలతో పాటు తన వయసుకుదగ్గ తరగతులలో బడిలో చేరడానికి ఈ బ్రిడ్జి కోర్సు అవకాశం కలిపిస్తుంది.

పిల్లలను బడికి సిద్ధం చేయడం ఒక ఎత్తు అయితే విద్యా వ్యవస్థను ఈ విధానాన్ని ఒప్పుకునేలా చేయడానికి మరో పెద్ద సవాల్ మా ముందు నిలిచింది. నిష్ణాతులైన శిక్షణ పొందినా ఉపాధ్యాయులు విద్యా అధికారులు బ్రిడ్జికోర్సు సాధ్య సాధ్యలను ప్రశ్నించడం మొదలు పెట్టారు. విద్యార్థులు సంవత్సరం కాలం మా దగ్గర చదివితేనే చదువు సరిగా రావడం లేదు మీరు అసలే బడి మోహం చూడని ఇప్పటి వరకు పనిలో ఉన్న ఈ పిల్లలను తక్కువ సమయంలో ఎలా బోధిస్తున్నారు. మీ శిక్షణ సామాగ్రి ఏమిటి ఎవరు ఈ పిల్లలకు శిక్షణ ఇస్తున్నారు ఇలా పలు

ప్రశ్నలతో బ్రిడ్జి కోర్స్ విధాన్నన్ని ప్రశ్నించడం మొదలైంది. శిక్షణకు సిద్ధమైన వారు అంతా ఉపాధ్యాయ శిక్షణ పొందిన వారు కాదు. కానీ పిల్లలు పనిలో ఉండరాదు బడిలోనే ఉండాలి అని గట్టిగా నమ్మిన కార్యకర్తలు. అలాగే ఈ పిల్లలను పని మానిపించడంలో ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి అందరిని ఒప్పించిన వాళ్ళు. ఆ నిబద్ధతతో ఎలాగైనా బోధించాలనే పట్టుదల నుండి ఎన్నో వినూత్న ప్రయోగాలు చేసి పిల్లలను చదువు పట్ల ఆకర్షితులను చేశారు. పిల్లలకు వచ్చిన నచ్చిన పాటలను గేయాలను పాఠ్య ప్రణాళికలుగా రూపొందించారు. పిల్లలకు వచ్చే పొడుపు కథలు గాథలు ఆ రోజు పాఠాలుగా చెప్పడం అంతే కాదు ఈ పిల్లల పనులకు పోయిన సమయంలో వాళ్ళు చూసిన ప్రకృతి పర్యావనం పిల్లలకు చెప్పడం పెద్ద కష్టం కాలేదు. నేర్చుకోవడంలో పిల్లలు చూపిన ఆసక్తి కి అప్పుడప్పుడు వచ్చి చూసిన ఉపాధ్యాయులు విద్యా అధికారులు బ్రిడ్జి కోర్సు బోధన ప్రక్రియను అంగీకరించడం మొదలు పెట్టారు. కొంత మంది ఉపాధ్యాయులు బ్రిడ్జి కోర్సు పద్ధతులను తమ తరగతి గదులలో ప్రయోగం చేయడం ఆరంభించారు. ఇలా ఈ బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన పిల్లలను వయసుకు తగ్గ తరగతులలో చేర్చుకోవడానికి కావలిసిన కనీస సామర్థ్యలు ఉన్నాయా అని తెలుసుకుని ఆయా తరగతులలో చేర్చుకోవడం ప్రారంభం అయ్యింది. దీనికి గాను జిల్లా అధికారులను సంప్రదించి బ్రిడ్జి కోర్సు పూర్తి చేసిన పిల్లలను బడిలో చేర్చు కోవాలని ఉత్తర్వులు జారీ చేయడం కూడా జరిగింది. బ్రిడ్జి కోర్సు పూర్తి అయిన పిల్లలు "పని మానినం ఇక బడి మాదే " అని కేరింతలు పెడుతూ బడులలో చేరిన పిల్లలు సమాజానికి మేము పనులకు అందుబాటులో లేము అని ఒక సందేశం కూడా ఇచ్చారు.

## బ్రిడ్జి కోర్సు లో ముఖ్యదశలు

**చదువుకు అలవాటు పడటం:** అప్పటి వరకు చదవటం, రాయడం, బడికి వెళ్ళటం అలవాటు లేని పిల్లలకు మొదటగా చదువుకునే వాతావరణం కలుగ జేయటం, దినమంతా చదువుపై కేంద్రీకరించడాన్ని నేర్పడం, పిల్లలు తమ సమయాన్ని చదువు గురించి ఎలా వినియోగించాలో నేర్పడం, ఇదంతా బ్రిడ్జి కోర్సు మొదటి దశలో జరుగుతుంది. అలాగే ఒంటరిగా పనుల్లో, పొలాల్లో బతికిన పిల్లలు తమకంటూ ఏర్పడిన చదువు ప్రపంచంలో ఇమడడానికి ఈ బ్రిడ్జి కోర్సు తోడ్పడుతుంది. యజమానులతో, పెద్దలతో అజమాయిషి సంబంధాల నుండి తోటి పిల్లలతో స్నేహ సంబంధాలు, ఉపాధ్యాయులతో గౌరవ సంబంధాలు అలవర్చు కుంటారు.

**రాయడం, చదవడం నేర్పటం:** పెద్ద వయసు పిల్లలకు చిన్న పిల్లలకంటే సంగ్రహణశక్తి, అవగాహన, ఆలోచనలు ఎక్కువగా ఉంటాయి. కాని పిల్లలు ఈ శక్తులు ఒక క్రమపద్ధతిలో ఉండవు. బ్రిడ్జి కోర్సులో చేసేదేమంటే ఈ శక్తులను పిల్లలు ఒక క్రమపద్ధతిలో ఉపయోగించడం నేర్చుకుంటారు. ఈ పిల్లలు పెద్దగా ఉండటం వల్ల చిన్న పిల్లలకు ఉన్న పద్దతుల్లోనే వీరికి చదువు చెపితే చదువు నిరాశాజనకంగా ఉంటుంది. చదువు ఉత్సాహభరితంగా, భవిష్యత్తు గురించి ఆలోచించే విధంగా, చదివే, రాసే పద్ధతులకు వయసుకు తగ్గట్టు మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దశలో పిల్లలు వారి వయసు ఇచ్చిన అనుభవం రీత్యా వారి వయసుకు తగ్గ స్థాయిలో చదవడం, రాయడం నేర్చుకుంటారు.

**పాఠ్యాంశాలను, పాఠ్యపుస్తకాలను పరిచయం చేయడం:** రెండవ దశలో పిల్లలు చేరిన స్థాయిని బట్టి వారికి వారి వయసుకు తగ్గ చదువుకు తగ్గ పాఠ్యపుస్తకాలను ఈ దశలో పరిచయం చేస్తారు. ఈ దశలో పిల్లలు ప్రభుత్వ పాఠశాల పాఠ్యపుస్తకాలకే కాకుండా, ప్రభుత్వ పాఠశాలలో బోధనా పద్దతులకు కూడా అలవాటు పడతారు. బ్రిడ్జి కోర్సులో ఆడుతూ, పాడుతూ చదువు నేర్చుకునే పిల్లలు ఈ దశలో తరగతుల్లో కూర్చునే పద్దతులకు, ఉపాధ్యాయులతో ప్రవర్తించే విధానానికి, పాఠశాల టైంటేబుల్ కి అలవాటు పడతారు. ఈ దశ అయ్యే సరికి చదువు విషయంలోనే కాకుండా పిల్లలు ప్రవర్తనా విషయంలోకూడా పాఠశాల విద్యార్థులుగా మారతారు. పిల్లల్లో బాలకార్మిక గతానికి విద్యార్ధి భవిష్యత్తుకు, మధ్య వారధి లాంటిదే ఈ బ్రిడ్జి కోర్సు. బ్రిడ్జి కోర్సు పూర్తి అయితే విద్యార్ధి దశలోకి పిల్లలు వంతెన దాటినట్లే.

## విద్యా కార్యకర్త పిల్లల మధ్య సంబంధాలు:

బ్రిడ్జి కోర్సులో ఎంతో కష్టపడి తల్లిదండ్రులను యాజమానులను ఒప్పించి ఈ పిల్లలను పని నుండి బడికి తీసుకొచ్చిన కొంత మంది కార్యకర్తలే విద్యా కార్యకర్తలుగా శిక్షణ పొంది అంకితభావంతో పిల్లకు బోధన చేశారు. పిల్లలకు నేర్పడం ఎంత ముఖ్యమో ఈ కార్యకర్తకు బాగా తెలుసు. పాఠశాలలో మనకున్న అనుభవం ఈ బ్రిడ్జి కోర్సు అనుభవానికి కొంచెం తేడా ఉంది. పాఠశాలలో అయితే పిల్లలు అప్పటికే ఒక క్రమపద్ధతికి అలవాటు పడి ఉంటారు. ఉపాధ్యాయుల నుండి విడడం నేర్చుకొని ఉంటారు. కాని బ్రిడ్జి కోర్సులో పిల్లలు మరో వాతావరణం నుంచి వచ్చి ఉంటారు. అంతకు ముందు వారికి తన తోటి పిల్లలతో కలసి కూర్చునే అవకాశం తక్కువ, ఏకాగ్రతతో వినే అవసరం కూడా గతంలో తక్కువే. పిల్లలతో కలిసి కూర్చోవడాన్ని నేర్చుకోవడమే మొదటి చదువు.

విద్యా కార్యకర్తలు తమ పట్ల చూపే శ్రద్ధ వల్ల పిల్లలు మొదటగా తమపై కార్యకర్తలకు బోధించే హక్కు ఇస్తారు. బ్రిడ్జి కోర్సు అనుభవం పిల్లలకే కాదు విద్యా కార్యకర్తలకు కూడా. ఈ అనుభవం ఇద్దరికీ పాఠాలు నేర్పుతుంది. బ్రిడ్జి కోర్సు వల్ల విద్యా కార్యకర్తలు పిల్లల పట్ల ఉన్న అవగాహన దానంతట అదే కలుగుతుంది.

## బోధనా పద్ధతులు

అప్పటి వరకు బడికి రాని పిల్లలు ఒక్క సారిగా బడిలోకి వచ్చి క్రమ పద్దతుల్లో ఇమడటం కొంచెం కష్టమే. వారు పెరిగిన వాతావరణాన్ని, అనుభవాన్ని, సంస్కృతిని, బోధనా పద్ధతుల్లో కొంచెం చేరిస్తే పిల్లలకు చదువుపట్ల భయంలేకుండా ఉంటుంది. బ్రిడ్జి కోర్సు సమయంలో పాఠ్యాంశాల్లో వారికి అప్పటికే వచ్చిన పాటలు, పద్యాలు, కథలు, కవితలు, సామెతలు, పొడుపు కథలు మొదలైన వాటిని ఉపయోగించుకుని విద్యాబోధన సులభం అవుతుంది. బోధనలో తమకు పరిచయమైన వస్తువులు, విషయాలు వస్తూ ఉండటం మూలంగా పిల్లలకు కూడా తాము చదువుకోగలమన్న నమ్మకం ఏర్పడుతుంది. అలాగే బ్రిడ్జి కోర్సు కోసం వచ్చిన పిల్లలు ఒకచోట కూర్చోవడానికి అలవాటు పడి ఉండరు. కాబట్టి కదిలే తరగతుల కు కూడా సిద్దపడుతారు. అంటే పిల్లల్ని ఒక గుంపుగా గ్రామంలోకి, పొలాల్లోకి తీసుకెళ్ళడం, పరిసరాల గురించి తెలియజెప్పడం వలన పిల్లలు నిరుత్సాహ పడకుండా వుంటారు.

## సమాజం లో బ్రిడ్జికోర్సు ప్రభావం

ప్రజలలో పిల్లల పట్ల ఉన్న ఆలోచనలను చదువు పట్ల ఉన్న అభిప్రాయాలను ఈ బ్రిడ్జికోర్సు మార్చేసింది. మొదటి సారి పిల్లలందరూ బడి బాట పట్టడానికి ఇదొక వేడెక్కిన వాతావరణాన్ని సృష్టించింది. ప్రజలలో బడి సమస్యల పట్ల అవగాహనను సంఘటిత ఆలోచనలను కలిగించింది. పిల్లల చదువును ప్రభావిత చేసినది ఒక అంశం అయితే గ్రామం పై చాలా ప్రభావన్నీ చూపింది. నిన్న మొన్నటి వరకు పొలాల వెంట గేదెల వెంట కలుపుల్లో కోతల్లో పిల్లల్ని ఎత్తుకొని ఇంకా ఎన్నో కనిపించని పనులలో ఉన్న ఈ పిల్లలందరూ ఒక్క సారిగా చదువుకునే ఒక విద్యార్థ సమూహలుగా కనిపించే ఒక అద్భుత దృశ్యాన్ని చూడ గాలిగారు. ఇక పిల్లల తల్లి దండ్రులతే పిల్లల పట్ల పని పిల్లలుగా చూసే మానసిక పరిస్థితి నుండి అందరి పిల్లల లాగే త పిల్లలు కూడా చదువుకు సిద్ద పడడం సాధ్యమే అని గర్వాంగా ను ఇంతకు ముందు పిల్లల పట్ల ఉన్న అవగాహనను సమూలంగా మార్చి వేసింది. ఇది ఒక తరం లో విప్లవత్మక మార్పుకు నాంది అని చెప్పడం లో సందేహాయించ వలసిన అవసరం లేదు. బ్రిడ్జ్ కోర్సు పూర్తి చేసిన పిల్లలు ప్రధాన స్రవంతి లో చేరి మిగతా పిల్లలతో సమానంగా చదువుకోవడం పైగా ఈ పిల్లలు ఆటలలో పాటలలో ముందు వరసలో ఉండి ఉపాధ్యాయుల మన్నలను పొందడం ఉపాధ్యాయ మిత్రులు కొందరు మాతో కలిసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ఉపాధ్యాయులుగా తమ వంతు బాధ్యతను నెరవేర్చడానికి బాల కార్మిక విమోచన వేదిక గా ఏర్పడి ఇతర ఉపాధ్యాయులను ఈ సమస్య పట్ల అవగాహన కల్పించడం బ్రిడ్జి కోర్సు నిర్వహణలో ఒక మైలు రాయి గా చెప్పుకోవచ్చు. బాల కార్మిక వ్యవస్థ కొనసాగడం అంటే ఆ పిల్లలకు పాఠాలు చెప్పే హక్కును కోల్పోతున్నామని పిల్లలందరు బడిలో ఉన్నప్పుడే ఆ హక్కును కలిగి ఉంటామని ఉపాధ్యాయులు ఒక నూతన నిర్వచనానికి ఇచ్చారు. ఈ నేపధ్యంలోనే రాష్ట్ర ప్రభుతం సాంఘిక సంక్షేమ శాఖ వాళ్ళు దళిత గిరిజన పిల్లలను బడికి రప్పించే ప్రణాళికలు వేస్తున్న సమయంలో బ్రిడ్జి కోర్సు దాని ప్రభావం పెద్ద పిల్లలు త్వరిత గతిని నేర్చుకోవడం చూసి బ్యాక్ టు స్కూల్ అనే కార్యక్రమాన్ని ఎండాకాలంలో బాల కార్మికులను బడి మానేసిన పిల్లలను సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ను ఉపయోగించి వేలాది మంది పిల్లలను మళ్ళీ బడికి తీసుకొచ్చారు. అదే సమయంలో దేశ వ్యాప్తంగా పిల్లలను బడికి తీసుకురావడానికి సర్వ శిక్ష అభియాన్ అనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్యక్రమంలో బ్రిడ్జి కోర్సును ఒక ప్రధాన వ్యూహంగా రూపొందించి బ్రిడ్జి కోర్సు కాన్సెప్ట్‌ను దేశవ్యాప్తంగా విస్తరించారు. ఆయా రాష్ట్రాలలో విద్యాశాఖ అధికారులు రంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న బ్రిడ్జి కోర్సులను సందర్శించి అవగాహనతో వెళ్లి తమ రాష్ట్రాలలో అమలు చేశారు. కొన్ని రాష్ట్రాలకు నిర్వహణకు సహాయం చేయడానికి ఎం.వి.ఎఫ్ ప్రతినిధులు వెళ్లడం జరిగింది. ప్రభుత్వ విధానాలలోను కాకుండా స్వచ్ఛంద సంస్థలు కూడా బ్రిడ్జి కోర్సులను దేశవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఆఫ్రికా దేశాలైన యుగండా, ఇతోఫియా, ఘానా, మొరకో, మాలి, ఇవొరీ కోస్ట్ మొదలుగు దేశాలలో కూడా బడి బయట పిల్లలకు బాల కార్మికులకు బ్రిడ్జి కోర్సులు నిర్వహిస్తున్నారు. ఈ బ్రిడ్జి కోర్సులలో చదివిన విద్యార్థులు వేలాది మంది ప్రభుత్వ టీచర్లుగా నర్సులుగా జర్నలిస్టులుగా రీసర్చ్ స్కాలర్లుగా పోలీసులుగా స్థానిక రాజకీయ ప్రజా ప్రతినిధులుగా వ్యాపారస్థులుగా ఇలా ఎన్నో వృత్తులలో చేరి తాము వచ్చిన నేపథ్యాన్ని గుర్తు పెట్టుకుని తమ లాగ పిల్లలు ఎవరు బాల కార్మికులుగా ఉండరాదనీ పిల్లలను చదివించాలని చాలా కృషి చేస్తున్నారని తెలుస్తుంది.

'పిల్లలు పనిలో కాదు బడిలోనే' అనే రాజీ లేని సిద్దాంతం తో మొదలైన ఉద్యమం పనిమాని బడికి సిద్దమైన ఒక చిన్న బాలల సమూహం వేసిన జటిలమైన ప్రశ్న మా తోటి పిల్లలు పై తరగతిలో ఉన్నారు. మేము అదే తరగతిలో కూర్చుంటాము అని విద్యా వ్యవస్థకు విసిరిన సవాల్‌కు జవాబే బ్రిడ్జి కోర్సు. అదే విధంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యమే అని బాల కార్మిక రహిత ప్రాంతాల ఏర్పాటుకు బీజాలు వేసింది. అంతే కాకుండా బాలల పక్షాన వ్యవస్థీకృత మార్పులకు విద్యా హక్కు చట్టంలో వయసుకు తగ్గ తరగతులకు సిద్దం చేయడం పిల్లల ప్రాథమిక హక్కుగా రూపొందించడంతో భారత బాల్యానికి భరోసానిచ్చి బ్రిడ్జి కోర్సును అతి ముఖ్యమైన ప్రక్రియగా గుర్తించాలి. ❑

# ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ



- వి.అప్పారావు

పోయిన విద్యా సంవత్సరం (2022-23) అంతా పాఠశాలల పునర్వ్యవస్థీకరణతో గందరగోళంగా తయారైంది. అలానే గడిచిపోయింది. దానివల్లనేనేమో పదో తరగతి పరీక్ష ఫలితాలు చాలా నిరాశాజనకంగా కనిపించాయి. ఇది విద్య అందించే విషయం మీద కాదు. పాఠశాలల వర్గీకరణ మీద జరిగిన గందరగోళం. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం కాబట్టి ఏ ముఖ్యమైన విద్యా విషయిక మార్పు తీసుకుని రావాలన్నా ఏడాది ముందు నుంచే దానిమీద కసరత్తు జరగాలి. కేవలం ఉన్నత స్థాయిలో వున్న అధికారులు లేక నిపుణులు చేసిన ఆలోచననే ప్రాతిపదికగా తయారు చేసి తుదిరూపు ఇచ్చి దానినే అందరూ తప్పక ఆచరించాలనడం అంత ప్రయోజనకరం కాదు. మంచి ఫలితాలు రావాలంటే అందులో పనిచేస్తున్న పనిచేసి అనుభవాన్ని గడించిన ఇతర ఆలోచనాపరుల మేధావులు అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్లాలి. ఇందుకోసం మండల స్థాయి నుంచి కూడా చర్చ పెట్టి క్రోడీకరించి నిగ్గు తేలిన విషయాలను విద్యార్థులకు అందజేస్తే మంచి ఫలితం ఉంటుంది.

గతంలో విద్యా వ్యవస్థ నిచ్చెన అంగన్వాడీ (పూర్వ ప్రాథమిక) ప్రాథమిక (ఒకటి నుంచి ఐదో తరగతి), ప్రాథమికోన్నత (1 నుంచి ఏడో తరగతి), ఉన్నత పాఠశాల (ఆరు నుంచి పదో తరగతి వరకు) జూనియర్ కాలేజ్ (ఇంటర్ రెండు సంవత్సరాలు), డిగ్రీ (మూడు సంవత్సరాలు) పద్ధతితో సాగింది. గత ఏడాది కొత్త పద్ధతిలో దీనిని ఫౌండేషన్ (రెండు సంవత్సరాల పూర్వ ప్రాథమిక +2 రెండు సంవత్సరాల ప్రాథమిక), హైస్కూల్ (మూడు నుంచి పదో తరగతి వరకు) హైస్కూల్ + (మూడు నుంచి 12వ తరగతి వరకు) ఉంచాలన్నారు. గత కాలంలో వచ్చి కొత్త విద్యా విధానం పాలసీలో ప్రతి కిలో మీటర్‌కు ఒక ప్రాథమిక పాఠశాల నిబంధన పెట్టుకున్నారు. దీని ద్వారా చిన్న పిల్లలకు సౌకర్యవంతంగా ఉంటుందని, దాని ద్వారా డ్రాపౌట్ రేటు తగ్గుతుందని భావించారు. కాని, కొత్త విధానంలో మూడో తరగతి నుంచి ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా 3, 4, 5 తరగతుల వారు సమీప ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సి వచ్చింది. దీనితో ఒక కిలోమీటరు దూరంలో ప్రాథమిక పాఠశాల ఉండాలనే నిబంధన పోయింది. దానితో గ్రామంలో ఉపాధ్యాయుల్లోను వ్యతిరేకత వచ్చింది. దానితో ప్రాభుత్వం వారు అర కిలోమీటరు దూరంలో వున్న ఉన్నత పాఠశాలల్లో 3, 4, 5 తరగతులను విలీనం చేశారు. అలా కాకుండా దూరంగా వున్నచోట్ల ఆ తరగతులను అదే ప్రాథమిక పాఠశాలలోనే ఉంచి దానికి ఫౌండేషన్+ అనే పేరు పెట్టారు. ఇప్పుడు ఆ ఫౌండేషన్ +లో 1, 2 సంవత్సరాల పూర్వ ప్రాథమిక విద్య + ఒకటి నుంచి ఐదో తరగతుల ప్రాథమిక విద్య కలిసిపోయి ఉన్నాయి. అయితే నిజానికి పూర్వ ప్రాథమిక తరగతులు (అంగన్వాడీలు) ఇంకా ఫౌండేషన్ కాని, ఫౌండేషన్ +లో గాని విలీనం కాలేదు. ఉన్నత పాఠశాల్లో కూడా (అనగా మూడు నుంచి పదో తరగతి వసతులు ఉన్న చోట్లనే విలీనం జరిగింది. వసతుల కోసం ప్రతిపాదనలు వెళ్లాయి కాని నిధుల కొరత వల్ల పనులు జరగడం లేదు.


తర్వాత హైస్కూల్+ అనగా మూడు నుంచి 12వ తరగతి వరకు ఉండే విధానం ఒకటి ఉంది. దీనిలో బాలికల కోసం మండలానికి ఒక పాఠశాల తప్పనిసరిగా ఉండాలని నిర్ణయం చేశారు. గతకాలంలో ఉన్న జూనియర్ కళాశాలలు అలానే ఉంటాయి. పై చెప్పిన మార్పులు ఏదీ సరిగా ఆచరణలోకి రాలేదు. దీనికి తోడు మన గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన విధానంలో అందరికీ ఇంగ్లీష్ మీడియం విద్య ఇవ్వాలనే భావంతో ఈ ఏడాది వరకు ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో మాత్రమే ఇచ్చారు. 2023-24లో తొమ్మిదో తరగతికి, 2024-25లో పదో తరగతికి దానిని పెంచుతూ వెళతారు. దీనితో మన రాష్ట్రంలో అన్ని పాఠశాలలు సీబీఎస్‌సీ సిలబస్ ద్వారా ఇంగ్లీష్ మీడియంలోనే విద్య అంది స్తాయి. మాతృభాషాభిమానులు, నిపుణులు, భాషా శాస్త్రవేత్తల అభిప్రాయాలను ఎవరూ లెక్కలోకి తీసుకోకుండా అడిగిన ఉపాధ్యాయ సంఘాల మీదకు ఎదురుదాడి మొదలు పెట్టారు. దానా దీనా మొత్తం విద్యా వ్యవస్థ 'అయ్య వారిని చెయ్యబోతే కోతి అయ్యింది' అన్న చందంగా తయారవుతుం దేమో అనిపిస్తుంది. ఇందులో మళ్లీ కేంద్ర ప్రభుత్వం 5+3+3+4 విధానాన్ని ఈ ఏడాది తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ఇందులో రెండేళ్ల పూర్వ ప్రాథమిక విద్య + మూడేళ్ల ప్రాథమిక విద్యను కలిపి ఫౌండేషన్ గాను, తర్వాత మూడేళ్ల ఫౌండేషన్ + గాను, తర్వాత మూడు సంవత్సరాలను హైస్కూల్ గాను, ఆ పై నాలుగేళ్లను హయ్యర్ సెకండరీగాను చేయాలని చూస్తున్నారు. మొత్తం మీద ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం విధానం, కేంద్ర ప్రభుత్వం 5+3+3+4 విధానం దానిలో మాతృభాషా (మిగతా 43వ పేజీలో)

# ప్రాథమిక విద్య ఏ భాషలో వుండాలి



- విరించి విరివింటి

**ప్రపంచంలో సౌత్ ఏషియా ముప్పై మూడు శాతం స్కూలులో ప్రవేశం పొంది చదువు పూర్తిచేయని వారి (డ్రాపవుట్స్)తో ప్రథమ స్థానంలో ఉంది. ఇందులో పాకిస్థాన్ అత్యధికంగా ముప్పై ఎనిమిది శాతం. మన దేశంలో పరిస్థితి ఇంచుమించు ముప్పై శాతం మీదే ఉంది. ముఖ్యంగా డ్రాపవుట్స్ రెండో తరగతి లోపలే ఎక్కవగా ఉంటున్నాయంటే ఆలోచించవలసిన అవసరం ఉంది. యునెస్కో అంచనా ప్రకారం ప్రాథమిక విద్య మాతృభాషలో జరగకపోవటమే దీనికి కారణమని తేల్చింది.**



ఈ మధ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్కారీ పాఠశాలల్లో తెలుగు మాధ్యమ బోధన తీసివేసి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం లోనే చదువు కొనసాగాలని ఒక ప్రతిపాదన ముందుకు తీసుకువచ్చింది. జీ.వో.332 తీసుకు వచ్చి అన్ని మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియంను రద్దు చేసి ఇంగ్లీషు మీడియం ను ప్రవేశపెట్టారు. దానికి విద్యాశాఖా మంత్రిగారు ఇచ్చిన వివరణ 'ఎంసెట్ ఎంట్రెన్స్‌లో సబ్జెక్ట్ అప్లికేషన్స్ ఉంటాయి. అవి ఇంటర్మీడియేట్ బుక్స్‌లో ఉండవు. ఆ అప్లికేషన్స్ చదవాలంటే రకరకాల బుక్స్ చదవాలి. అవన్నీ ఇంగ్లీషులో ఉంటాయి కాబట్టి పిల్లలకు ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో బోధన జరగాలి' అని. అంత పెద్ద నిర్ణయానికి ఈ చిన్న సమర్థన అది ఏ మాత్రం పొసగని సమర్థన ఎందుకో అర్థం కాలేదు. పైగా రాష్ట్రంలోని మేధావి వర్గంలో ఈ నిర్ణయం పై పెద్దగా వ్యతిరేకత వచ్చినట్టు కనబడలేదు. ఒకటి, రెండు రోజులు ఉపాధ్యాయ సంఘాల నిరసనలు తప్ప, మరే కోణం నుంచీ అభ్యంతరాలూ రాలేదనిపించింది. దీనిపై మేధావి వర్గాల చర్చలు గానీ, పునస్సమీక్షలు గానీ అటు మీడియాలో ఇటు ప్రజల్లో కనిపించలేదు. చర్చలు ఎలాగూ అసెంబ్లీలో జరగవు. ఈ విషయం మీద మాట్లాడాలని ప్రతిపక్షాలు నోరు తెరిచినట్టు అనిపించలేదు. చర్చలు జరగకపోవటం ప్రజాస్వామ్యంలో ఏక పక్ష నిర్ణయాన్ని ఆమోదించటం ప్రజల రాజకీయ సామాజిక చైతన్య రాహిత్యాన్ని సూచిస్తూ ఉంటుంది.

ఒక వైపున తెలుగు మీడియం అనవసరం, ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాభ్యాసం జరగాలి అనే వాదన బలంగా, అర్థవంతంగా ఉంది. డబ్బున్న వారు వారి పిల్లలను ఇంగ్లీషు మీడియంలలో చదివించడం వలన హయ్యర్ ఎడ్యుకేషన్‌లో సులువుగా రాణించగలుగుతున్నారనీ, అదే బీద వారి పిల్లలు తెలుగు మీడియం చదివి, హయ్యర్ ఎడ్యుకేషన్‌లో చతికిల పడుతున్నారనీ, ఇంగ్లీషును డిమాండ్ చేసే ప్రైవేటు సంస్థలలో ప్రవేశం పొందలేకపోతున్నారనీ అందువలన గవర్నమెంటు పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన జరగటం స్వాగతించవలసిన అంశమనీ వారంటారు. మన దేశంలో ధనిక, పేద అంతరాలకు కులాల వెనుకబాటుతనాలూ జోడై ఉంటాయి కనుక, కొన్ని కులాల వారికీ ఈ హయ్యర్ ఎడ్యుకేషన్ అందని ద్రాక్షే అయిందన్నది వాస్తవం. సామాజిక అంతరాలను అడ్రస్ చేసే ఇటువంటి వాదన పూర్తి సమర్థనీయమైనది. పైగా మాతృభాష పరిరక్షించాలని అందుకు విద్యా బోధన మాతృభాషలోనే సాగాలని స్లోగన్లు ఇచ్చేవారు, వారి పిల్లలను మాత్రం ఆంగ్ల మాధ్యమంలో చదివిస్తూండటంతో మాతృభాష పరిరక్షణ కేవలం పేద విద్యార్థులేదేనా అనే సంశయమూ మొదలవుతుంది. అటువంటి వారి హిపోక్రసీనీ దాని వెనుక ఒక మెజారిటీ సెక్షన్ వారిని చదువుల పోటీకి దూరంగా ఉంచే కుట్రనీ ఈ వాదన గుర్తిస్తుంది. అందువలన సర్కారీ

పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన సమాజంలో సమానత్వాన్ని పెంచుతుందనే ఉద్దేశంతో ఈ మార్పును ఈ వాదన స్వాగతిస్తుంది. దీనికి వ్యతిరేకంగా, ఏ మాధ్యమంలో చదవాలన్నది గవర్నమెంటు శాసించటమేమిటని ఇంకో వాదన. విద్యార్థులూ, వారి తల్లిదండ్రులూ తమకు తోచిన మాధ్యమంలో చదువుకునే వెసులుబాటు ఉండాలి తప్ప మొత్తం ఒకటే మాధ్యమం ఉండాలనేది సరైనది కాదు. ఇది బలం లేని వాదనలా అనిపించినా మూలాలకు పోయినపుడు ఎన్నో అంశాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. అంతే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రాథమిక విద్య ఎందులో జరగాలి అనే అంశం మీద రీసెర్చ్ కూడా జరిగింది. రీసెర్చ్‌లో తేలిన అంశాలు క్రమానుగుణంగా ఎలా మార్పు చెందాయో కూడా గమనించవలసి ఉంది. సాధారణంగా చిన్న పిల్లలకు విద్య ఇంటి వద్దే మొదలవుతుంది. పాఠశాల అనేది ఆ విధంగా మొదలైన విద్యను ముందుకు తీసుకెళ్ళే ప్రక్రియలాగా ఉండాలి. విద్య నెరపడం వారి ఆటలో భాగం కావాలే తప్ప చిన్నారుల లేత మనసుల మీద అది భరింపరాని భారం కాకూడదు. ప్రపంచంలో ఈ రోజు రెండు బిలియన్ల (రెండు వందల కోట్లు) చిన్నారులున్నారు (పదిహేనేళ్ల లోపు). వీరు మొత్తం ప్రపంచ జనాభాలో ఇరవై ఏడు శాతం. వీరిలో అట్టడుగు వర్గాలకు చెంది, కనీసం చదువు అందుబాటులో కూడా లేని పిల్లలు దాదాపు ఎనిమిది కోట్లు. అంటే వీరు ఎటువంటి విద్యా సంస్థలల్లో ఇప్పటి వరకు ప్రవేశం పొందని వారు. ఇక స్కూలులో ప్రవేశం పొంది చదువు పూర్తి చేయని వారి శాతం (డ్రాపవుట్స్) ప్రపంచవ్యాప్త డేటా తెలీదుగానీ, ప్రపంచంలో సౌత్ ఏషియా ముప్పై మూడు శాతం డ్రాపవుట్స్‌తో ప్రథమ స్థానంలో ఉంది. ఇందులో పాకిస్థాన్ అత్యధికంగా ముప్పై ఎనిమిది శాతం కాగా, కేవలం బాలికల డ్రాపవుట్ శాతం ఆ దేశంలో అత్యధికంగా నలభై ఒక్క శాతంగా వుంది. మన దేశంలో పరిస్థితి కూడా ఈ డ్రాపవుట్ ఇంచుమించు ముప్పై శాతం మీదే ఉంది. ముఖ్యంగా డ్రాపవుట్స్ రెండవ తరగతి లోపలే ఎక్కువగా ఉంటున్నాయంటే ఆలోచించవలసిన అవసరం ఉంది. యునెస్కో అంచనా ప్రకారం ప్రాథమిక విద్య మాతృభాషలో జరగకపోవటమే దీనికి కారణం. అందుకే 1953 నుంచి యునెస్కో పిల్లలను మాతృభాషలో చదవించటమే ఉత్తమమని నొక్కి వక్కాణించింది. మాతృభాషలో విద్య నెరపటం వలన విద్యాలయాల్లో చేరే అవకాశమూ, చదువులో విజయావకాశమూ పెరుగుతాయి అని యునెస్కో రీసెర్చి చెబుతోంది. ఎందుకంటే చిన్నారులకు మాతృభాషలో విద్య నేర్పడం కేవలం వారి సాంస్కృతిక మూలాంశాన్ని అందించడమే కాక, ఎదగబోయే మనిషిగా విద్య ఒక ఆనందకరమైన అంశంగా తయారవుతుంది. చిన్నలేలేత వయసులో అర్థం కాని తెలియని భాష, దానిని అందుకోలేని అశక్తతా వారిలో తెలియని డిప్రెషన్‌ని స్ట్రెస్‌నీ కలిగిస్తాయి. ఇంటికి వచ్చాక తల్లిదండ్రులు కూడా ఆ చిన్నారుల చదువులో పాత్ర వహించే అవకాశము పెరగటంతో "ఇల్లు-స్కూలు-విద్యార్థి ట్రయాంగిల్" సమర్థవంతంగా పనిచేయడం మొదలవుతుంది. అటువంటి తల్లిదండ్రులు స్కూలులోని గురువులతో సరిగా మాట్లాడగలుగుతున్నారని ఈ స్టడీ చెబుతోంది. యునెస్కో ఉద్దేశాలలో పాఠశాలకు దూరంగా ఉన్న విద్యార్థులను ఎన్రోల్ చేయించటమే కాదు, వారి చదువును కొనసాగించడం కూడా.

ఇక ఇంగ్లీషులో చదివితే కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో సీటు వచ్చేస్తుంది అనుకునే వారు గమనించవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాషలో కాకుండా డామినెంటు భాషలో విద్యను అందించాలని ఉవ్విల్లూరుతున్నారు. వారి సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మధ్య జరిగిన యునెస్కో కాన్ఫరెన్సు గత ముప్పైయేళ్లుగా చేసిన రీసెర్చిని బయటపెట్టింది. భాష నేర్చుకోవడానికి ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్న సూత్రాలను అందించింది. అవేంటో ఇపుడు చూద్దాం.

"సాధారణంగా ఒక విద్యార్థికి మాతృభాషలో పట్టు సాధించడానికి పన్నెండేళ్ళు పడుతుంది. పన్నెండేళ్ళలోపు ఒకవేళ ఆ పిల్లలు మాతృభాష కాక వేరే భాష చదవాలనుకుంటే, మాతృభాషలో విద్యను మాత్రం ఆపేయకూడదు. కొత్తగా నేర్చుకుంటున్న భాష కేవలం అదనపు భాషగా ఉండాలే తప్ప మాతృభాషలోనే చదువు సాగాలి". ఉదాహరణకు తెలుగు మీడియంలో చదివే పిల్లవాడు ఇంగ్లీషును అదనపు భాషగా నేర్చుకుంటాడు. సామాన్య, సాంఘిక, గణిత శాస్త్రాలను తెలుగులోనే నేర్చుకుంటాడు. ఇన్నేళ్లు తెలుగులో చదవటం వలన ఆ భాష మీద పట్టు ఏర్పడుతుంది. "శాస్త్ర విషయాలను మాతృ భాషలో కాక వేరే భాషలో కూలంకషంగా అవగాహన చేసుకోవడానికి ఆ కొత్త భాషను పిల్లలు దాదాపు ఏడేళ్లు చదవాల్సి ఉంటుంది". ఇంతకు ముందు ఉదాహరణే తీసుకుంటే తెలుగు మాధ్యమంలోనే గణితాది శాస్త్రాలకు సంబంధించిన పరిజ్ఞానం పెంచుకోవడం వలన పిల్ల వాడి మీద అదనపు భారం పడదు. ఇపుడు అతడు కొత్తగా ఇంగ్లీషు మాధ్యమంలోకి మారడం వలన, పైన చెప్పిన రీసెర్చి ప్రకారం ఇంగ్లీషు భాషలోని పదాలనూ, అర్థాలనూ, పలికే విధానాన్నీ అవగాహన చేసుకోవడం అదనపు భారం కావడం, ఏడు సంవత్సరాలు కేవలం భాషను అవగతం చేసుకోవడంలోనే గడిచిపోవడం వలన గణితాది శాస్త్రాల మీది అవగాహన పైపైనే ఉండిపోతుంది తప్ప, లోతైన సంపూర్ణావగాహన ఉండదు.

"మాతృభాష మీద పట్టు సాధించిన వారు, చాలా సులువుగా రెండవ భాషను నేర్చుకోగలుగుతున్నారని ప్రపంచ వ్యాప్త స్టడీలు చెబుతున్నాయి. ట్రాన్స్‌లేషన్, ట్రాన్సిషన్ అనే విషయాలను ఈ

సందర్భంగా గుర్తించాలి". చిన్నప్పటి నుండి తెలియని భాషలో చదువే విద్యార్థి ప్రతీ పదాన్నీ, ప్రతీ విషయాన్నీ తన భాషలోకి అనువాదం (ట్రాన్స్‌లేషన్) చేసుకోవాల్సి ఉంటుంది. ఇది సమర్థవంతంగా చేసుకోలేని విద్యార్థుల విషయావగాహన నామ మాత్రంగానే ఉంటుంది. కానీ అలాకాక మాతృభాషలో చదువు కోవడం వలన విషయావగాహన విస్తృతంగా పెంచుకోగలిగిన విద్యార్థి ఇంకో భాషలోకి అదే విషయాన్ని చాలా సులువుగా (ట్రాన్సిషన్) మార్చుకోగలుగుతాడు. ట్రాన్సిషన్, ట్రాన్స్‌లేషన్ అనే ఈ రెండు విషయాలనూ అవగతం చేసుకోకపోవడం వలన ఎప్పుడో పెద్ద అయ్యాక ఇంగ్లీషు మీడియంలోకి మారటం కష్టమేమో అనే అనవసర భయం సృష్టించబడింది. మొన్న విద్యాశాఖా మంత్రిగారి మాటలు దాదాపు ఈ భయాన్ని పిల్లలలో తల్లిదండ్రులలో కలిగించేదిగా వున్నాయి. 'కేవలం ఒక భాషలోనే విద్య గరిపేవారికన్నా..మాతృ భాషలో విద్య నేర్చుకుంటూ ఇతర భాషలను అదనంగా నేర్చుకునే పిల్లల మెదడు చురుకుగా పనిచేస్తుందని గ్రహించడం జరిగింది'. ప్రపంచవ్యాప్తంగా జర్మనీ జపాన్ ఫ్రాన్స్ బ్రిటన్ వంటి దేశాల నుంచే ఎక్కువగా మేధావులు, శాస్త్రజ్ఞులు ఉదయించారు. వారి మాతృభాషలోనే వారి శాస్త్రావగాహన ఉండటమే అందుకు కారణం. పిల్లలను భవిష్యత్తు ఉద్యోగాల కోసం తయారు చేయడమా లేక వారిని శాస్త్రాది విషయావగాహన గల పరిపూర్ణ మానవులుగా చూడగలగటమా అన్నది మనం ఆలోచించాలి. ఏ రకంగా చూసినా మాతృభాషలో విద్య దాని గొప్పదనమూ నిరూపితం అవుతూనే ఉన్నాయన్నది వాస్తవం. ❑

## పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ఒక పరిశీలన

(39వ పేజీ తరువాయి) బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని చూడడం, ఇందుకోసం ఇప్పటికే కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఉన్నత విద్య కూడా మాతృభాషలోనే బోధించే విధానం అమలు జరుగుతున్నత తీరు చూస్తుంటే విద్యతో వివిధ ప్రభుత్వాలు తమకు తోచినట్లుగా మార్పులు చేస్తున్నాయే తప్ప ఉపాధ్యాయు లు, నిపుణుల అభిప్రాయాలను తీసుకున్న దాఖలాలు కనిపిం చడం లేదు. దానితో విద్యార్థులకు మేలు జరగదు. ఉపాధ్యాయు లకు ఇబ్బందికరంగానే ఉంటుంది. మన రాష్ట్రానికి వస్తే ఉపాధ్యాయులందరూ నూటికి నూరు శాతం తెలుగు మాధ్యమం లోనే చదువుకుని వచ్చిన వారే కావడం ఇంగ్లీష్ బోధన వారికి ఇబ్బందిగానే ఉంటుంది. ఎన్నిఓరియంటేషన్ తరగతులు పెట్టినా దానిని ఆచరించాలనే వారు బహు తక్కువగా ఉంటారు. ఏది ఏమైనా విద్యా వ్యవస్థలో మార్పు ఆశించేటప్పుడు తప్పకుండా ఒక సంవత్సరం ముందు నుంచే పూర్తి చర్చలు జరగాలి. అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం చేయాలి. లేకపోతే గందరగోళం తప్పదు. ❑



## అంబేద్కర్ మాటల్లో..

- వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే హీనుడు.
- గట్టి ఇటుకలు భవనాన్ని నిలబెట్టినట్లే విద్యార్థులు సత్ప్రవర్తనతో దేశాన్ని నిలబెట్టుకోవాలి.
- కేవలం పుస్తకాలు చదివి వదిలేస్తే ప్రయోజనం ఏముంది? చెద పురుగులు కూడా పుస్తకాలను నమిలేస్తాయి. అంతమాత్రాన జ్ఞానం వచ్చేసినట్టా.
- స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండీ.. బానిస భావాలు కలిగిన వ్యక్తికన్నా స్వతంత్ర భావాలున్న బానిస వెయ్యి రెట్లు మేలు.
- జీవించేందుకే మనిషి తినాలి. సమాజ సంక్షేమానికై జీవించాలి.
- జీవితంలో విలువలు నేర్పించేదే నిజమైన విద్య..
- తనకు ఇష్టమైన పనిని ఎవరైనా బాగా చేస్తారు. వివేకవంతులు మాత్రమే తాము చేసే పనిని ఇష్టంగా మార్చుకుంటారు.
- నోరులేని మేకలను బలి ఇస్తారు కాని, పులిని కాదు.
- స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం నేర్పించే మతాన్నే ఇష్టపడతాను.
- కులం పునాదులపై ఏమీ సాధించలేరు. ఒక జాతిని నిర్మించలేరు. ఒక నీతిని నిర్మించలేరు.
- మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలి. అందుకే దేవుడు మీద కాని.. మహానుభావుల మీద కాని ఆధారపడవద్దు.
- ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు.. ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం.

# పిల్లలకు మత బోధనలు !

**'ఒక విద్యార్థికి విమర్శనాత్మక, విశ్లేషణాత్మక ఆలోచనలను అభివృద్ధి చేయడమే విద్య యొక్క ముఖ్యమైన అంశం. గీతను బోధించడం వలన అది గ్రంథంలోని పద్యాలను కంఠస్థం చేయడానికి మాత్రమే పరిమితం చేస్తుంది. ఆ విధంగా వల్లెవేసి నేర్చుకునే పద్ధతి చర్చను నిరుత్సాహపరచడమే కాక, హేతువాద దృక్పథాన్ని పక్కదారి పట్టిస్తుంది'.**

ఆరు నుండి పదో తరగతి వరకు భగవద్గీతను తప్పనిసరి బోధనాంశంగా స్టేట్ బోర్డు పాఠశాలల్లో ప్రవేశ పెట్టేందుకు గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసింది. తమ రాష్ట్రంలోనూ భాగవతంలోని 700 పద్యాలను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టే విషయాన్ని పరిశీలిస్తామని కర్ణాటక లోని బీజేపీ ప్రభుత్వం ప్రకటించింది. ఫిబ్రవరి మొదటి వారంలో తమ ప్రాథమిక పాఠశాలల్లోనూ భగవద్గీతను ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడతామని మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ ప్రకటించింది. ఈ ధోరణి పట్ల లౌకికవాదులు ఆందోళన వ్యక్తం చేస్తూ... ఈ చర్య వెనుక ఎజెండా కుట్ర పూరితమైనదిగా ప్రమాదకరమైనదిగా అభివర్ణించారు. గుజరాత్‌లో చేసిన నిర్ణయాన్ని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ఆమోదించినట్లు తెలిసి వారు మరింత ఆందోళనకు గురయ్యారు. గుజరాత్ విద్యా శాఖ మంత్రి జితు వాఘాని ఈ చర్యను సమర్థిస్తూ, భగవద్గీత విలువలను, సూత్రాలను దాని ప్రాధాన్యతలను అన్ని మతాల వారు అంగీకరించారని తెలిపారు. విద్యార్థులలో ఆసక్తిని పెంచే విధంగా గీతను ఆరవ తరగతిలో ప్రవేశ పెడతామనీ, పిల్లలకు భగవద్గీత ప్రాముఖ్యతను, ప్రాథమిక దశలో బోధించి, వారి ఆసక్తిని సజీవంగా ఉంచడానికి శ్లోకాల రూపంలో కథలను ప్రవేశ పెట్టాలని, శ్లోకాలతోపాటు, పాటలు, వ్యాసాలు, నాటికలు, క్విజ్ లాంటి కార్యక్రమాలు రూపొందిస్తామని... అదే విధంగా తొమ్మిదవ తరగతి నుండి ఈ గ్రంథాన్ని అధునాతన స్థాయిలో బోధిస్తామని అసెంబ్లీకి తెలియజేశారు.

జూలై 2020లో విడుదల చేయబడిన నూతన విద్యా విధాన లక్ష్యాల ప్రకారమే ఈ ప్రణాళికను రూపొందించామని ఆ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి తెలిపారు. ఈ విధానం ద్వారా గర్వించదగ్గ సాంప్రదాయాలను చిన్నారులకు నేర్పే ఉద్దేశ్యంతోనే నూతన విద్యా సంవత్సరంలో (జూన్ 2022) ఈ గ్రంథాన్ని ప్రవేశపెట్టే ప్రణాళికను రూపొందించామని గుజరాత్ ప్రభుత్వం అధికారిక సర్క్యులర్ తెలియజేస్తున్నది. భగవద్గీతను నేరుగా అనువదించిన ప్రకారం 'దేవుని గీత'మని అర్థం. ఇది హిందూ గ్రంథాలలో పవిత్రమైనదిగా భావించబడుతూ భాగవతంలోని ఆరవ భాగంలో 23-40 అధ్యాయాలలో వివరించబడింది. ఈ వర్ణన ముఖ్యంగా యుద్ధవీరుడైన అర్జునుని చుట్టూ పరిభ్రమిస్తుంది. యుద్ధ భూమిలో ఎదురుగా కనిపిస్తున్న తన సోదరులను (దాయాదులను) చూసి అతను పడిన సంఘర్షణను గురించి వర్ణిస్తుంది. ఈ నేపథ్యంలో తెరవెనుక శ్రీకృష్ణుని దేవతల అవతారంగా లోక నీతిని అర్జునునికి తెలియజేయడానికి ఉపయోగించుకున్నారు. శ్రీకృష్ణునికి, అర్జునుడికి మధ్య జరిగిన సంభాషణ, జీవిత గమనాన్ని గూర్చి ప్రభోదిస్తుంది.

మొహాలీలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ మరియు రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) సంస్థలలో మానవీయ శాస్త్రాలను, సామాజిక శాస్త్రాలను బోధించిన విశ్రాంత తత్వశాస్త్ర ప్రొఫెసర్ యస్.కె అరుణ్‌మూర్తి పాఠశాల సిలబస్‌లో గీతను ప్రవేశ పెట్టాలనే ఆలోచన గురించి విస్తృతంగా రాశారు. 'ఒక విద్యార్థికి విమర్శనాత్మక, విశ్లేషణాత్మక ఆలోచనలను అభివృద్ధి చేయడమే విద్య యొక్క ముఖ్యమైన అంశం. గీతను బోధించడం వలన అది గ్రంథంలోని పద్యాలను కంఠస్థం చేయడానికి మాత్రమే పరిమితం చేస్తుంది. ఆ విధంగా వల్లె వేసి నేర్చుకునే పద్ధతి చర్చను నిరుత్సాహ పరచడమే కాక, హేతువాద దృక్పథాన్ని పక్కదారి పట్టిస్తుంది' అంటారు. దీనిపై ప్రొఫెసర్ అరుణ్‌మూర్తి మరింత లోతుగా వివరించారు. కృష్ణునికి, అర్జునునికి మధ్య జరిగిన సంభాషణ క్రమంలో గీత అనేకమైన పిడివాద సిద్ధాంతాలను చెప్తుంది. (భగవంతుని చేత చెప్పబడినదిగా) అది ఒక పిడివాద సిద్ధాంతాన్ని, మరొక పిడివాద సిద్ధాంతం ద్వారా సమర్థిస్తుంది. అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ ఉద్దేశపూర్వకంగానే వాటిలో మూడు అంశాలపై వివరణ ఇస్తాడు. దానిలో మొదటిది యుద్ధాన్ని సమర్థించడం, రెండవది చాతుర్వర్ణమని చెప్పబడే నాలుగంచెల కుల వ్యవస్థను సమర్థించడం, మూడవది కర్మ లేదా క్రియ. ఇదే ప్రముఖంగా కర్మ యోగాగా ప్రసిద్ధి చెందింది. ప్రొఫెసర్ అరుణ్‌మూర్తి ఉద్దేశంలో ఈ పిడివాదాలన్నీ పద్య రూపంలో ప్రవేశ పెట్టబడతాయి. అనేకమంది వీటిని విశదీకరిస్తూ

అతిశయోక్తులతో, కపటంతో కూడిన పాండిత్యంతో, ఉపన్యాస ధోరణులతో, గీత వ్యాఖ్యానంగా, వివరణలతో, వ్యాఖ్యానాలతో హింసను, కులాన్ని సమర్థిస్తారని చెప్పారు. కర్మ సిద్ధాంతాన్ని ఉపయోగించి కుల వ్యవస్థను సమర్థిస్తారు. ఉదాహరణకు, అర్జునునికి ఆయుధాలు చేపట్టమని, క్షత్రియునిగా అది అతని కర్తవ్యమని ఉద్బోధించారు. ఒక వ్యక్తి సహజసిద్ధమైన స్వభావాన్ని, గుణాలను, అతని చర్యలను బట్టి కుల భావనను, భిన్న రీతులలో మెలి తిప్పి సమర్థించారు. భగవంతుని వాక్యమని చెప్పబడే ఈ గ్రంథాన్ని చర్చ లేకుండా తప్పుగా అర్థం చేసుకున్నట్లయితే అది భవిష్యత్తులో హింసను, కుల వ్యవస్థను శాశ్వతంగా నిలిపి ఉంచడానికి దోహదం చేస్తుంది.

విద్యకు సంబంధించిన అంశంపై ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో గీత లాంటి గ్రంథాలు జ్ఞానానికి మూలాలుగా పరిగణింపబడతాయి. అవి ప్రశ్నించడానికి వీలు లేని విధంగా ఉంటాయి. అందువల్ల అవసరమైన కనీస చర్చకు గానీ, విశ్లేషణకు గానీ తావుండదు. గీత మత గ్రంథం కాదని, సార్వజనీన స్థాయిగల గ్రంథమని కొందరు వాదించవచ్చు. కానీ, గీత భగవంతుని గూర్చి, ప్రపంచాన్ని గూర్చి, వ్యక్తిగతమైన సంబంధాలకు అతీతమైన విషయాలను గురించి స్పష్టంగా చెపుతూ ఒక మత గ్రంథంగా నిర్దిష్ట అధికారాన్ని చలాయిస్తుంది. అది ఒక చట్టబద్ధమైన మత గ్రంథంగా రూపొందుతుందని చెప్తారు. కాబట్టి, లౌకిక విద్యను కోరుకుంటున్న వాడిగా.. అదీగాక దేవుడు వంటి భావనతో, వ్యక్తిగత, ప్రపంచాన్ని గూర్చి విమర్శనాత్మక భాగస్వామ్యంతో, హేతుబద్ధమైన చర్చకుగానీ, విశ్లేషించడానికి గానీ వీలులేనప్పుడు మతపరమైన గ్రంథాన్ని నేనెందుకు చదవాలని ప్రొఫెసర్ మూర్తి ప్రశ్నిస్తారు.

అహ్మదాబాదులో విద్యా బోధన చేస్తున్న జసూట్ మానవ హక్కుల కార్యకర్త ఫాదర్ సెడ్రిక్ ప్రకాష్ మాట్లాడుతూ.. మత గ్రంథాల నుండి పాఠాలు నేర్చుకునే అభిలాష వున్నట్టయితే, ప్రభుత్వం గీత దగ్గరే ఆగిపోకూడదు. అది ప్రపంచమతానికి సంబంధించిన కోర్సును ప్రవేశ పెట్టాల్సి ఉంటుంది. అన్ని మత విశ్వాసాలలో ఉన్న మంచిని గురించి బోధించాలని అభిప్రాయపడ్డారు. బైబిల్, ఖురాన్, గురుగ్రంథ్ సాహిబ్,




అవెష్టా (జురాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం) నుండి కూడా బోధించాలన్నారు. భారతదేశ బహుళత్వానికి దేశ లౌకిక తత్వాన్ని ప్రతిబింబించే విధంగా ఉండాలన్నారు. ఒకవేళ వారు సమగ్రమైన విద్యను సమకూర్చాలని భావిస్తే నైతిక విలువలతో కూడిన విద్యను, రాజ్యాంగానికి సంబంధించిన విద్యను సమకూర్చవచ్చని చెప్పారు.

ఏ ఫాసిస్టు అయినా మొదట చేసే పని విద్యా విధానంలోకి చొరబడడమేనని.. 2002 నుండి గుజరాత్‌లో మతపరమైన ఘర్షణలను, విభజన రాజకీయాలను గమనిస్తున్న సెడ్రిక్ ప్రకాష్ చెప్తారు. హిందూ నమ్మకాలకు తాము ప్రాముఖ్యత ఇస్తున్నామని హిందువులకు స్పష్టంగా తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే వారు భగవద్గీతను ప్రత్యేకంగా ఎంచుకున్నారు. ప్రజలను విభజించే క్రమాన్ని, కేంద్రీకరణను కొనసాగించడానికి మోసపూరితమైన ఉపాయంతో కూడిన ఆలోచనగా దీనిని గమనించాలి అంటారాయన! ఫాదర్ సెడ్రిక్ ప్రకాష్ అభిప్రాయాలకు.. అహ్మదాబాదులో పనిచేస్తున్న ప్రముఖ ఆర్థిక వేత్త ఇందిరా హిర్వే మద్దతునిచ్చారు. భారతదేశం తనను తాను లౌకిక రాజ్యంగా నిర్వచించుకున్నట్లయితే, పవిత్ర గ్రంథాలన్నిట్లో ఉన్న సూత్రాలను బోధించాలని అభిప్రాయపడ్డారు. మత పరమైన విభజన ప్రస్తుతం సమస్యగా వుంది. హిందువులు ఈ ప్రయత్నాలను సమర్థిస్తారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యావంతుల నుండి వ్యతిరేకత లేకపోవడం మరింత విషాదకరం. ఇది ఒక తప్పుడు ధోరణి. వాస్తవానికి గీతను అనుసరించే, గీతను గౌరవించే తాను ఓ విషయమై భయపడుతున్నానంటున్నారు. వారు బోధించేటప్పుడు హిందూయిజమే ఉన్నతమైన మతమని బోధించినట్లయితే, ప్రస్తుత విభజిత వాతావరణంలో ప్రమాదకరమైనదిగా మారి హాని చేస్తుందని ఆందోళన చెందుతున్నారు. స్పష్టంగా చెప్పాలంటే.. వారి ఉద్దేశంలో హిందూ రాష్ట్రాన్ని నిర్మించడమే. ఈ విషయంలో అత్యున్నత విద్యావంతులు ఆ వైపు మొగ్గు చూపుతున్నారు.

ఈ ప్రభుత్వాలు భగవద్గీతలోని నీతిని, విలువలను బోధించడం లేదని, సమాజానికి, రాజకీయ సందేశం పంపించడం పైనే అవి ఎక్కువ ఆసక్తి చూపుతున్నాయని ముంబాయిలో పనిచేస్తున్న ఇర్ఫాన్ ఇంజనీర్ అంటున్నారు. ఇది హిందూ సమాజమనే సందేశం ఇస్తారన్నారు. గీతలో కొన్ని విలువైన పాఠ్యాంశాలను తప్పని సరిగా బోధించాలని ఆయన అభిప్రాయ పడుతున్నారు. వాస్తవానికి మైనారిటీ సంస్థలు కూడా ప్రపంచ మతాలను గురించి చెప్పాలని అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా హిందూ ఎజెండా అతి వేగంగా వ్యాపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదాహరణకు, స్కూలు పాఠ్య ప్రణాళికలో ఇంతకు ముందు నుండే హిందువులు ఒక ఆధిపత్య సమాజంగా పేర్కొంటూ ఉపవాచకాలలో నెమ్మదిగా పరోక్షంగా జొప్పించారన్నారు.

భగవద్గీత, భారతీయ తత్వశాస్త్రంలో ప్రసిద్ధిగాంచిన ఉపాధ్యాయిని నీమా ముజుందార్, హేతువాదుల వాదనలను పూర్వపక్షం చేస్తూ, 'ఏ సంస్కృతిలోనైనా మానవాళికి అందించగల మంచి ఉంటుంది. మతపరమైన అంశాన్ని పక్కన పెడితే గీత ప్రపంచానికి ఇవ్వగలిగింది చాలా ఉంది. కాకపోతే దానిని బోధించే వారెవరైనా సక్రమంగా బోధించాలనే దానితో నేను అంగీకరిస్తాన'ని తెలిపారు. గీతా బోధనలను నేర్చుకునే విషయంలో గ్రంథాన్ని సవ్యంగా బోధించకపోయినా లేదా తప్పుడు ఆలోచనలతో బోధించినా దానివల్ల మంచి కంటే ఎక్కువ నష్టం జరుగుతుందనేది అధికార యంత్రాంగం సమష్టి అభిప్రాయంగా ఉన్నది. ఈ గ్రంథాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టే విషయంలో సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ❑

('ఫ్రంట్‌లైన్' సౌజన్యంతో)



## రవీంద్రనాథ్ టాగూర్ మాటల్లో..

- నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయుడు మాత్రమే చక్కటి విద్యార్థులను తయారు చేయగలడు.
- నిన్ను నువ్వు తక్కువగా చూసుకోకు.. అది పాపం, ఆత్మహత్య కంటే ఘోరం!
- ప్రేమించే వ్యక్తికి.. దండించే అధికారం కూడా ఉంటుంది.
- భయంతో ఉన్నవాళ్లు ఏదీ సాధించలేరు. కోపం మాటల్లో ఉండాలి. మనసులో కాదు. ప్రేమ మాటల్లోనే కాదు. మనసులో కూడా ఉండాలి.
- ప్రయత్నం చేసి ఓడిపో.. కానీ ప్రయత్నం చెయ్యడంలో మాత్రం ఓడిపోవద్దు.
- ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేస్తే.. విజయం పది అడుగులు ముందుకు వస్తుంది.
- జీవితంలో ప్రతిరోజూ.. క్రితం రోజు కన్నా.. కాస్తో కూస్తో ఎక్కువ విషయాలు నేర్చుకోవాలి.


# పసి పిల్లల చదువుల్లో కాషాయ కషాయం!



-విఠపు బాలసుబ్రహ్మణ్యం

అది ఒక పేద కుటుంబం. దానికి రెండు గేదెలు తప్ప ఏమీ ఉండవు. అయినా అది ఎప్పుడూ సంతోషంగా ఉంటుంది. ఒక రోజు పిల్లలు తిండి లేక మాడుతుండడంతో భార్య ఒక గేదెను అమ్మాల్సిందిగా భర్తకు చెబుతుంది. దీనికి కుటుంబం అంతా సంతోషంగా ఒప్పుకుంటుంది. ఇంటి యజమాని గేదెను మార్కెట్టుకు తీసుకెళ్లి సాయంత్రానికి తిరిగి వస్తాడు. పిల్లలు తండ్రి చుట్టూ మూగుతారు. 'గేదెను అమ్మి గుర్రాన్ని తీసుకున్నాను' అని తండ్రి అనగానే పిల్లలందరూ ఎగిరి గంతేసారు. 'మేం రేపటి నుంచి గుర్రం మీద స్వారీ చేస్తాం' అన్నారు' ఆ గుర్రం గుడ్డిది. అందుకని దాన్ని అమ్మి మేకను కొన్నాను' అన్నాడు తండ్రి. 'భలే! భలే! రేపటి నుంచి మేము మేకపాలు తాగొచ్చు' అని ముచ్చటపడ్డారు పిల్లలు ఇద్దరూ. 'లేదు ఆ మేక బక్కది' అందుకని దాన్ని అమ్మేసి డబ్బులు తీసుకున్నాను' అన్నాడు తండ్రి. దానికి పిల్లలు ఇంకా సంతోషపడ్డారు. 'అట్లయితే ఈ రోజు మేము మంచి భోజనం తింటాం' అని కేరింతలు కొట్టారు. అప్పుడు తండ్రి 'దారిలో ఒక బిచ్చగత్తె కనిపించింది. ఆమె రెండు రోజుల నుంచి తిండి లేక మలమల మాడుతోంది పాపం. చూడలేక ఆ డబ్బును ఆమెకిచ్చేశాను' అన్నాడు తండ్రి. 'అవునా ఎంత మంచి పని చేశావు' అంటూ భార్య, పిల్లలు మహా సంతోషపడ్డారు. ఆ రాత్రికి రాగిజావ తాగి ఆనందంగా నిద్రపోయారు.

నూతన విద్యా విధానం చట్టంగా మారి అమల్లోకి వచ్చాక దీనికి తగ్గ సిలబసును, పాఠ్య గ్రంథాలను రూపొందించడం కోసం విద్యా శాఖ 'నూతన పాఠ్య ప్రణాళికా చట్రం-2023'ను ఈ మధ్య తీసుకొచ్చింది. అందులో నాల్గవ తరగతి పిల్లలకు ఎలాంటి కథ చెప్పాలో, ఎలాంటి విలువలు రాబట్టాలో వివరిస్తూ నమూనాగా చెప్పిన కథ ఇది. ఇలాంటి కథల వల్ల పసి పిల్లలకు చిన్నతనంలోనే నిష్కామ కర్మ అలవడుతుంది. (ఇదొక గొప్ప భారతీయ విలువ) పిల్లల్లో ఊహాశక్తి, తార్కికత ఉత్సుకత పెంపొందుతాయి. నిత్య జీవితంతో విద్యకు ఒక అన్వయం కుదురుతుంది. అన్నిటికంటే మించి జీవితాన్ని గురించి వారికి చిన్న నాడే గొప్ప స్పృహ కలుగుతుంది. ఇదీ ఈ



కథ నుంచి ఈ 'నూతన పాఠ్య ప్రణాళిక' ఆశిస్తున్నది. తొమ్మిదేళ్ల పిల్లలు–మరీ ఈ తరం పేదపిల్లలు ఈ కథను ఎలా స్వీకరిస్తారు? దీనిపై ఎలాంటి ప్రశ్నలు వేస్తారు? వారి జీవిత అనుభవానికి ఇది ఎంత ఉపయోగపడుతుంది? అనే ప్రశ్నలు ఈ విధానకర్తలకు ఎదురు కాలేదు కాబోలు. ఏదైనా ఒక మారుమూల ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి, పిల్లలకీ కథ చెప్పి ఉంటే వాస్తవం తెలిసి వచ్చేది. పేదవాళ్లంతా ఆనందమయ ప్రపంచంలో తేలియాడుతుంటారా? వాళ్ల పిల్లలు తండ్రి ఏం చేసినా, ఏం పోగొట్టుకొని వచ్చినా కేరింతలే కొడతారా? అయినా బిచ్చగాడి ఆకలి తీర్చడానికి పూట గడవని పేదలే లోకంలో మిగిలారా? ఈ ప్రశ్నలు వీరికి ఎదురుకాలేదు. పేదలంతా చేసేది నిష్కామకర్మనీ, వారంతా సంతోష డోలికల్లో విహరిస్తున్నారని దీని రచయితలు గాఢంగా నమ్ముతున్నారు.

## ఆధునిక విద్యా తత్వం ఏం చెబుతోంది?

ఇంతకూ చెప్పొచ్చేదేమంటే ఈ కథ ఎంత కృతకమో, ఎంత దుర్మార్గమో ఈ పాఠ్యప్రణాళికా అంతే కృతకం అంతే దుర్మార్గం! నూతన జాతీయ పాఠ్య ప్రణాళిక 630 పేజీల మహాగ్రంథం. ఇందులో దాదాపు 100 పేజీలు నర్సరీ ప్రాథమిక స్థాయి చిన్న పిల్లల చదువులకే కేటాయించబడ్డాయి. అసలు నూతన విద్యా విధానమే పసిపిల్లల చదువులకు పెద్ద పీట వేసినట్టు కనిపిస్తుంది. మరి ఈ స్థాయి పిల్లల శారీరక మానసిక ఎదుగుదల ఎలా వుంటుంది? వీరు నేర్చుకునే తీరు ఎలాంటిది? వీరితో వ్యవహరించాల్సిన పద్ధతి ఏమిటి? అన్నిటిని మించి ఈ దశలోని పిల్లల ప్రపంచం ఎలాంటిది? వీటిపై జరిగిన ఆధునిక ప్రయోగాలు ఏమిటి? నిర్ధారణలు ఏమిటి? అనుభవాలు ఏమిటి? పిల్లల చదువుల్లోనే కాదు వారి హక్కుల్లోను ముందున్న ఫిన్లాండ్ లాంటి దేశాల్లో ఏం జరుగుతోంది? ఇటు వైపు ఒక్క క్షణం కూడా ఈ పాఠ్య ప్రణాళిక ఆలోచించడానికి ఏమాత్రం సిద్ధపడలేదు. పైగా వీటన్నిటినీ తిరస్కరిస్తోంది. ఇదీ అసలు సమస్య. ఆధునిక మనో విజ్ఞాన శాస్త్రం, శరీర శాస్త్రం పిల్లల వికాసం పై చేసిన మహత్తర పరిశోధనలు, వాటి నిర్ధారణలు మన ముందున్నాయి. శిశువు జ్ఞాన సంపాదనపై వైగోట్ స్కీ ప్రతిపాదించిన "సామాజిక సాంస్కృతిక సిద్ధాంతాన్ని" నేడు ప్రపంచం అంతా అంగీకరిస్తోంది. నేర్చుకోవడం స్వతంత్రం, వ్యక్తిగతం కాదనీ అదొక సామాజిక చర్య అనీ వైగోట్ స్కీ అంటాడు. పిల్లలకు సొంత ప్రపంచం ఉంటుంది. పరిసర సామాజిక అంశాలన్నీ అందులో పొరలు పొరలుగా ఉంటాయి. శిశువు వాటితో నిరంతరం జరిపే చర్యనే నేర్చుకోవడం అంటారు. తొలి దశలో ఇది అత్యంత సహజంగా జరిగిపోతుంది. క్రమంగా బిడ్డ ప్రపంచం విస్తృతం కావడం మొదలవుతుంది. బడిలో జరిగే నియతవిద్య దీనికి కొనసాగింపుగా ఉండాలి. ఈ దశలో మన పెద్దల ప్రపంచపు కృతకనీతులకు, తెచ్చి పెట్టుకున్న ఆకాంక్షలకు చోటుండరాదు. అలాగే నేర్పడం, నేర్చుకోవడం విడివిడిగా ఉండవు. అదొక పరస్పర చర్య. ఈ మొత్తం ప్రక్రియలో శిశువు ప్రధానం. శిశువే కేంద్రం. దీన్నొక ప్రజాస్వామిక విద్యా తాత్వికతగా విద్యావేత్తలందరూ నేడు నమ్ముతున్నారు.

పిల్లల వికాసాన్ని, బోధనాభ్యసనాల్ని అర్థం చేసుకోవాలంటే గొప్ప ప్రజాస్వామిక దృక్పథం కూడా మనకుండాలి. దీని ప్రకారమైతే 'శిశుర్బ్రహ్మ, శిశుర్విష్ణుః' అని మొత్తం తిరగ రాయాల్సి ఉంటుంది. అయితే ఇదేమీ అంత సులభమైన విషయం కాదు. అందుకే దీని కోసం మహా మహా విద్యా తత్వవేత్తలు జీవితాలకు జీవితాల్నే వెచ్చించాల్సి వచ్చింది. దేవిడ్ హాస్కిరో, సుహొమ్లైన్ స్కీ, మాంటిస్సోరి, గిజుభాయి, జాన్ హోల్ట్, సెల్వియాలాంటి ఈ కోవలోని వారిని మనం ఎందరినైనా ఉట్టంకించవచ్చు. ఈ తాత్వికతను ప్రాణప్రదంగా భావించే వారికి మన దేశంలో ఇప్పటికే కొదవేమీ లేదు. ఇంత దూరం ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ఈ నూతన పాఠ్య ప్రణాళిక ఈ ఆధునిక విద్యాతత్వాన్ని మొత్తాన్ని తిరస్కరిస్తుంది. లేదా ఆ వైపుకు మళ్ల కుండా జాగ్రత్త పడుతుంది 'అన్నీ మన వేదాల్లోనే ఉన్నాయిష'లోకి మనల్ని తీసుకెళుతుంది.

## ఇవండీ బిడ్డ ఎదుగుదల దశలు ! అభ్యసన దశలూ!!

కాకపోతే 'బిడ్డ ఎలా దశల వారీగా అభివృద్ధి చెందుతుంది ?' అనేందుకు ఆధారాలుగా అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ అనే మన ప్రాచీన పంచ కోశ వికాసాలను ఎందుకు ముందుకు తెస్తుంది? శరీరం, మెదడు, నాడీ మండలాల అభివృద్ధికి సంబంధించి అద్భుతమైన శాస్త్ర జ్ఞానం అందుబాటులో ఉన్న కాలంలో ఈ పంచ కోశాల్ని ఎలా నిరూపణకు నిలబెట్టగలం ? వీటినాధారంగా చేసుకుని పిల్లల అభివృద్ధిని ఎలా అంచనా వెయ్యగలం? ఇప్పటి వరకు మనం కనీసం వీటిని ఎరగనైనా ఎరుగుదుమా?

నూతన పాఠ్య ప్రణాళిక ఇంతటిదో ఆగదు. పసిపిల్లల అభ్యసన దశల క్రమాన్ని అర్థం చేసుకునేందుకు మన 'పంచాది' అద్భుతంగా పనికొస్తుందని చెప్పుకొస్తుంది. అదితి, బోధ, అభ్యాస, ప్రయోగ, ప్రసారాలనే ఈ ఐదింటిని ఉపాధ్యాయులు ఒంట పట్టించుకోవాలట. (వీటిని జాగ్రత్తగా చూస్తే మన ఉపాధ్యాయ శిక్షణలో వినిపించే పారిభాషికాలని సంస్కృతీకరించి, మార్మీకరించి చెప్పారని తేలిగ్గానే మనం అర్థం చేసుకోవచ్చు). కానీ దీని రూపకర్తలు ఒకసారి జాన్ హోల్ట్ రచించిన 'పిల్లలు ఎలా నేర్చుకుంటారు' అనే గ్రంథం చదివి ఉంటే బాగుండేది! అప్పుడు మనకీ కష్టాలు ఉండేవి కాదు.

## వల్లె వేతనే స్మృతి అంటారట!

ఇందులో పిల్లలు కంఠస్థం చేయడం సరైనదా కాదా అనే చర్చ ఒకచోట ఉంది. గుడ్డి కంఠస్థాన్ని ఇది వ్యతిరేకిస్తుంది.

అంతవరకు బాగానే ఉంది. కానీ జ్ఞాపకం, వల్లవేత ఒకటేనా ? అనే చర్చను అనవసరంగా లేవదీసి, మనకు వేల ఏళ్ల నాటి ధారణా సాంప్రదాయం ఉందనీ, దాన్నే మనం గొప్పగా "స్మృతి" అంటున్నామని చెప్పుకొస్తుంది, మన వల్లెవేత చదువులను చూసి ఒకప్పుడు మాక్స్‌ముల్లర్ లాంటి వారే, ముక్కున వేలేసుకున్నారు. వేలెడంత లేని పిల్లలు వందలాది పద్యాలు ఏకధారగా చెప్పడం చూసి విస్తుపోయారు. కానీ పరిశీలించిన తర్వాత ఇందులో పసేమీ లేదని, ఇదంతా శుద్ధ దండగ వ్యవహారమనీ తేల్చుకున్నారు. ఇప్పుడు కార్పొరేట్ చదువులు వచ్చాక చిలక పలుకుల చదువులకు సర్వామోదం లభించాక ఎంత నష్టం వచ్చిందో ఈ పాఠ్య ప్రణాళిక గుర్తించి ఉంటే బాగుండేది. ఈ ధోరణి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాల్సింది పోయి ప్రాచీన స్మృతి సంప్రదాయాన్ని వత్తాసు తెచ్చుకోవడం మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇక్కడతో ఆగక పసి పిల్లలకు డ్రిల్లింగ్ ఎంత అవసరమో నొక్కి నొక్కి చెప్పడం మరీ దారుణం!

## చదువులన్నీ ఉపనిషత్తుల్లోనే ఉన్నాయిష

పిల్లలు ప్రశ్నించాలి అంటూ ఈ వారసత్వం మనకు ఉపనిషత్తుల కాలం నుంచే ఉందనీ, కఠోపనిషత్తులో చిన్నారి నచికేతుడు "మరణం తర్వాత జీవితం ఉందా? చావే అంతిమమా? అని శివుణ్ణి నిలదీస్తాడని ఈ పాఠ్యప్రణాళిక మరోచోట చెబుతుంది. ఇక ఆది శంకర మండల మిశ్రుల వాగ్వాదాన్ని ఉదాహరణగా చూపుతూ విశ్వాసాన్ని పరీక్షకు పెట్టే ధైర్యం మనకు వారసత్వంగా అబ్బిందనీ, ఈ ప్రశ్నలతోనే మనకు భావనలు (concepts) తెలిసేవని కూడా పేర్కొంది.

పసిపిల్లలు ప్రతి దానిని ప్రశ్నిస్తారు. అలా ప్రశ్నిస్తూనే వాళ్ళు నేర్చుకుంటారు. ఈ మాత్రం చెప్పడానికి కఠోపనిషత్ దాకా పోవాల్సిన అవసరం లేదు. కానీ మన ప్రస్తుత చదువులు ఈ ప్రశ్నల్ని మొగ్గలోనే తుంచేయడం కదా చేస్తున్నది. గలగల వసపోసినట్లు మాట్లాడే పిల్లల్ని, సవాలక్ష సందేహాలతో బడికొచ్చే బుడతల్ని మన చదువులే కదా మూగ మొద్దులుగా మారుస్తున్నది? ఏ వారసత్వం మన చదువుల్లోకి దూరి వీటినిలా మార్చింది? ఇంత పెద్ద మహా గ్రంథంలో ఇంత చిన్న విషయానికి చోటే లేకపోయింది! ఈ పాఠ్య ప్రణాళిక ఆధునిక బోధనా శాస్త్రపు మూలాలన్నీ తైత్తరీయోపనిషత్తులోనే ఉన్నా యంటుంది. ఉపాధ్యాయుడు మొదటి అక్షరం, విద్యార్థి చివరి అక్షరం, జ్ఞానం సంగమ స్థలం, బోధన అనుసంధానం. ఇదట సదరు ఉపనిషత్తు చెప్పిన బోధనా తత్వసారం! ఇంతకూ ఈ ఉపనిషత్తు ప్రకారం విద్యార్థి చివరివాడే అన్నమాట! గురు కేంద్రక విద్యా విధానాన్ని వెనక్కు నెట్టి, ఆధునిక ప్రపంచం ఎంతో ముందుకెళ్లి దశాబ్దాలు కావస్తోంది. మన జాతీయ పాఠ్య ప్రణాళిక మాత్రం తైత్తరీయోపనిషత్తు దగ్గరే చతికిలబడిపోయిం ది. విచిత్రం ఏమంటే 2005లో వచ్చిన జాతీయ పాఠ్య ప్రణాళిక ఈ ఆధునిక శిశు కేంద్రక విద్యా విధానాన్ని నొక్కి మరీ చెప్పింది. ఎప్పటికీ దీన్ని అంగీకరించలేకపోతున్నామని ఎంతో విచారం వ్యక్తం చేసింది. ఇప్పుడేమో 2023 వచ్చేటప్పటికి మళ్లీ మనం మొదటి కొచ్చామన్నమాట!

## భాషా ఛాందసంపై మౌనం

భాషల ఆవశ్యకత మీదా, మన బహుభాషా సంపద మీదా, నర్సరీ స్థాయిలోనే మూడు భాషలు నేర్చుకోవాలి అన్న లక్ష్యం మీదా, ఏకకాలంలోనే భాషా త్రయాన్ని నేర్చుకోగల పిల్లల శక్తి సామర్థ్యాల మీదా ఈ పత్రంలో బోలెడు చర్చ వుంది. మాటిమాటికి మనదేశంలో 19,500 భాషలు, మాండలికాలు ఉన్నాయని వాటిని కాపాడుకోవాలని ఈ పాఠ్య ప్రణాళిక చెప్పుకొస్తుంది. ఇదంతా బాగానే ఉంది. కానీ చెప్పకుండా దాటేసింది ఏమంటే మన భాషా చాందసవాదం గురించి. భాష బోధనలోని మన మొరటు ధోరణుల గురించి. మన ముస్లిం పిల్లలు బడికి వచ్చేటప్పటికి ధారాళంగా ఉర్దూ, తెలుగు మాట్లాడతారు. ఇంటి పరిసర వాతావరణాన్ని బట్టి మూడు భాషలు మాట్లాడ గలిగే పిల్లలు వున్నారు. మరి మన బడిలో ఏళ్ల తరబడి నేర్పినా ఇంగ్లీషు మాట్లాడడం ఎందుకు రావడం లేదు? మాతృభాషలోనూ నాలుగు ముక్కలు మన పిల్లలు ఎందుకు రాయలేకపోతున్నారు? దీనివల్ల స్వీయ అభ్యసనం కొరవడు తోందనీ, తార్కిక, విశ్లేషణా, సృజన శీలతలు అడుగంటి సేవా ధర్మానికి (సేవా రంగానికి) పరిమితం అవుతున్నామని, ఏ నూతన ఆవిష్కరణలూ చెయ్యలేకపోతున్నామని సాక్షాత్తూ ప్రధానమంత్రులే సైన్స్ కాంగ్రెస్‌లలో పలుమార్లు వాపోయారు. పాఠశాల దశలో బోధనాభ్యసనాల్లోని బలహీనత అంతా ఇక్కడే దాగి ఉంది. మరి ఈ పాఠ్య ప్రణాళిక దీనికి చెబుతున్న పరిష్కారం ఏమిటి?

'భాషా గణితం ఎంతో ముఖ్యమైనవని మన తిరువళ్ళువరు ఎప్పుడో చెప్పారు'. 'భాష కేవలం సమాచార ప్రసారానికే కాదని రసాస్వాదన కోసం కూడానని భారతీయులు నమ్ముతారు'. 'భారతీయ సాహిత్యం సుసంపన్నమైనది. ఇది బహుళతలకు ప్రతీక', భారతీయ వ్యాకరణంతో పోల్చగలిగింది ప్రపంచంలో మరెక్కడా లేదు'. ఇలాంటి స్వోత్కర్షలు తప్ప భాషాతత్వాన్ని గురించి, భాషా బోధనా విధానాల గురించి ప్రపంచం ఎంత ముందుకు వెళ్ళిందో, మనం వ్యాకరణాల దగ్గర, గ్రాంధికాల దగ్గర తచ్చాడుతూ భాషల్ని ఎంత కృతకంగా, భారంగా మార్చేసామో మాత్రం ఒప్పుకోదు. దీనికంటే 2005 నాటి పాఠ్య ప్రణాళికే ఎంతో నయం. అందులో మన భాషా బోధనా చాందసం గురించి, భేషజం గురించి చాలా చర్చ ఉంది. ఆరు నెలల్లో ఏ భాషనైనా ధారాళంగా మాట్లాడేలాగా చేయవచ్చునని, దానికి ఆధునిక పద్ధతీ, పరికరాలు ఉన్నాయని అది పేర్కొంది.

మరోచోట ఏముందో ఇప్పుడు చూద్దాం. 'భూమి సూర్యుడి


ప్రకాశం జిల్లా విద్యా చరిత్రలో
శ్రీ సరస్వతి సాధించిన మరో మైలురాయి...
JEE-MAIN 2023 RESULTS
ఆల్ఇండియా స్థాయిలో అద్భుత విజయం
ALL INDIA
4th
RANK
JEE MAIN PAPER-II
YARAMOTHU KARTHIKEYA
APP.NO. : 230310479106
Students favourite college
శ్రీ సరస్వతి
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
IIT & NEET ACADEMY
JUNIOR COLLEGE
OPEN CATEGORIE
ALL INDIA RANK
45th
THUMMA NITHIN REDDY
APP. NO. : 230310472601
OPEN CATEGORIE
ALL INDIA RANK
75th
N. JAYA PRAKASH REDDY
APP. NO. : 230310657801
"ఈ అద్భుత విజయం"
అంకితభావానికి నిదర్శనం... ఉన్నత విద్యా విధానాలకు ప్రతిఫలం...
M.P.C.
IIT - JEE Advance / JEE Mains / EAPCET
Bi.P.C.
NEET / EAPCET
C.E.C & M.E.C
With CA foundation
Sri. A. GANESH REDDY M.Tech.
Director of Sri Saraswathi Groups - Prakasam Dist.
Cell : 9176 16 26 96
Sri. A.G. SANKAR REDDY MBA.
Director of Sri Saraswathi Groups - Prakasam Dist.
Cell : 8143 66 8888
contact for more details
73068 81966, 96761 77136, 80939 51778
Sri. A.V. RAMANA REDDY
CHAIRMAN - SRI SARASWATHI GROUPS
Cell : 98488 79655
బాధ్యతాయుత విద్యా విధానమే మా లక్ష్యం... మీకు విజయాన్ని చేకూర్చటమే మా గమ్యం... "శ్రీ సరస్వతి"
JEE MAIN - 2023
99.07
KANTA VISHNU MADHAV APP.NO. : 230310115493
98.41
THUMMA NITHIN REDDY APP. NO. : 230310472601
98.15
MANNAM AMULYA APP. NO. : 230310398995
EAPCET - 2022
512
S. BHARGAVI 2011R03132
1202
P. GANESH 90874020002
1464
K. PRANEETH REDDY 50679030172
JR. IPE - 2023
1st STATE
466
K. SAI KIRAN 2307136306
465→2
మార్కులు సాధించిన విద్యార్థులు
464→8
మార్కులు సాధించిన విద్యార్థులు
SR. IPE - 2023
987
K. MEGHANA 2307214192
986
D. MARUTHI PRIYA 2307214243
986
G. ANEESHA 2307213834

# KGRL COLLEGE

**Degree & P.G. Courses (AUTONOMOUS)**

Estd : 1975



**Under the Management of The Bhimavaram Education Socity**
**Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram & Approved by AICTE, New Delhi**
**Re - Accredited by NAAC with "B+" Grade**
**Dirusumarru Road, BHIMAVARAM - 534201**

రెండవ బార్డోలీగా పేరు పొందిన భీమవరం పట్టనంలో గత నాలుగున్నర దశాబ్దాలుగా విద్యాసుగంధాలు వెదజల్లుతున్న కళాశాల క.జి.ఆర్.ఎల్. కళాశాల. ర1975 లో డిగ్రీ కళాశాల, 1991లో పి.జి కళాశాల, ది. భీమవరం ఎడ్యూకేషన్ సైసైటీ ఆధ్వ ర్యములో నిర్వహించబడుతూ రాష్ట్రంలోనే అగ్రగామి సంస్థగా విలసిల్లుతున్నది.

కళాశాల సొసైటీ పాలకవర్గ కృషి, పట్టుదల, నిస్వార్థసేవల ఫలితంగా జూనియర్ కళాశాల డిగ్రీ, పి.జి, డి.ఇడి, బి.ఇడి, ఎమ్.ఇడి కళాశా లలు, బి.ఫార్మసి, ఎమ్.ఫార్మసీ కళాశా లలుగా విస్తరించబడి. వేలాది మంది విద్యార్థులను ఉన్నతు లుగా ఉత్తములుగా తీర్చి దిద్దడానికి నిర్విరామంగా కృషి జరుగుతోంది.

కళాశాలల అధ్యాపకుల అర్హత, అనుభవం అంకిత భావాలు విద్యా ర్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడానికి ఎంతగా నో తోడ్పడుతున్నా యి. మారుతున్న కాలానికి, ప్రస్తుత విద్యా విధా నానికి అనుగుణంగా అధునాదన పద్ధతులలో విద్యార్థులకు బోధ న అందిస్తూ మరియు అందరికి ఉద్యోగ, ఉపాధి అవకాశము లు కల్పిస్తున్న ఏకైక విద్యాసంస్థ కె.జి.ఆర్.ఎల్.కళాశాల.







**డిగ్రీ కోర్సులు:**

**B.A** : GESW, G.H.P.
**B.Com** : General (EM) & Computer(EM)
**B.Sc** : M.P.C (EM), B.Z.C.(EM)
M.P.Cs., M.E.Cs.,
Z.C.F., (Fisheries) (EM)

**B.Voc** (Bachelor of Vocation)
Commercial Aquaculture

**పి.జి. కోర్సులు:**

**M.C.A**
**M.B.A**
ICET Code: **KGRL**

M.A. - English
M.Sc - Mathematics, Physics, Organic Chemistry
Bio - Chemistry, Microbiology
Analytical Chemistry, Aquaculture

Ph: (Degree) 08816 - 234438, 235678
Cell: 80748 02955, email:principalkgrl1119@gmail.com
(P.G) 08816 - 231418, Cell: 94403 16378, 94913 75317, 93933 7955------
kgrlpgcouses@gmail.com, Website:kgrlcollege.in








## మా కళాశాల ప్రత్యేకతలు

- అంకితభావం కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం
- సిమిస్టర్ విధానంలో సి.బి.యస్.సి సిలబస్‌తో ఓఎప్పటికప్పుడు పరీక్షలు
- ఆధునిక భవనాలు, సువిశాల ప్రాంగణం
- ఆధునిక టెక్నాలజీతో ఏర్పరచిన ప్రయోగశాల
- జాతీయ, అంతర్జాతీయ జర్నల్, పిరియాడికల్స్, బుక్స్ మరియు జెరాక్స్, ఇంటర్నెట్ సౌకర్యాలతో కూడిన అధునాతన గ్రంధాలయం.
- చదువు పూర్తికాగనే ఉద్యోగాన్వేషణలో విద్యార్థులకు సహాయపడేందుకు ప్లేస్‌మెంట్ సెల్ మరియు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ సౌకర్యం.
- కళాశాల ప్రాంగణములోనే ఉచితంగా కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ క్లాసులు, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సులు
- విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన హాస్టల్స్
- విద్యార్థినులు ప్రగతికి ప్రత్యేకంగా 'ఉమెన్ సెల్' నిర్వహణ
- అర్హులైన విద్యార్థులకు విజర్వేషన్ మరియు ప్రభుత్వ స్కాలర్‌షిప్ / ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం
- క్లాస్ రూమ్ సెమినార్స్‌తో పాటు వివిధ క్రీడలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం
- లలితకళలందు శిక్షణతో పాటు వివిధ యూత్ ఫెస్టివల్స్‌లో పాల్గొనేందుకు ప్రోత్సాహం
- అత్యాధునిక పరికరాలతో జిమ్ సౌకర్యం, ఒత్తిడి తగ్గించేందుకు యోగిలో నిష్ణాతులచే శిక్షణ
- కళాశాల ప్రాంగణంలోనే క్యాంటీన్
- పేద విద్యార్థులకు మరియు మెరిట్ విద్యార్థులకు వివిధ సంస్థలు, పదాన్యుల ద్వారా ఉపకారవేతన సౌకర్యం
- బస్టాండ్, రైల్వేస్టేషన్ మరియు పరిసర గ్రామాల నుండి బస్ సౌకర్యం
- NCC, NSS ద్వారా సమాజాభివృద్ధిలో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు

**AP State Skill Development Corporation ఆధ్వర్యంలో Employbility Skill Center ద్వారా Campus Placements పొందే వకాశం**

కొటికలపూడి గోవిందరావు (చినబాబు), ప్రెసిడెంట్
శ్రీ మెంటే రామ్ మనోహర్, సెక్రటరి & కరస్పాండెంట్
శ్రీ గన్నాబత్తుల శ్రీనివాస్, ట్రెజరర్

డా॥. మెంటే హరినాధ్ బాబు
M.A., Ph.D., HDC
ప్రిన్సిపల్ - డిగ్రీ కళాశాల
సెల్: 80748 02955

ప్రొ॥ తోట రామమూర్తి
MCA., M.Tech., M.Phil., (Ph.D)
డైరెక్టర్ - పి.జి. కోర్సెస్
సెల్: 94403 16378





**Admissions Are Open**

**అడ్మిషన్లు జరుగుచున్నవి**

అప్లికేషన్, ఇతర వివరములకు సంప్రదించండి

# కొటికలపూడి గోవిందరావు ట్యూటరన్ కళాశాల


## డిగ్రీ & పి.జి. కోర్సులు (అటానమస్)

### ది భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ వారిచే నడుపబడుచున్న విద్యాసంస్థ

Estd : 1975

Re Accredited by NAAC with "B+" Grade
చినరుసుమర్రు రోడ్, భీమవరం - 534201

Ph: (Degree) 08816 - 234438, 235678 Cell: 80748 02955, email:principalkgrl1119@gmail.com
(P.G) 08816 - 231418, Cell: 94403 16378, 94913 75317, 93933 79255,
kgrlpgcouses@gmail.com, Website:kgrlcollege.in



IIT
NEET
Foundation
School
ADMISSION
IN PROGRESS
Joyful
Learning
Pre - KG to X Class (E.M)
roots
School of Essential Faculties
TANUKU
(08819) 225988
94408 64017
96523 92277
2023 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక స్థాయిలో నిలిచి,
ఎ.రమ్యశ్రీ - 588 మార్కులు సాధించగా, 580 కి పైగా 7గురు , 570 కి పైగా 15 మంది, 560 కి పైగా
27 మంది, 550 కి పైగా 35 మంది, 500 కి పైగా 94 మంది విద్యార్థులు అద్భుత ఫలితీలు సాసధించారు
మా స్కూల్ ప్రత్యేకతలు
నిపుణులైన అధ్యాపక బృందం
క్రమశిక్షణకు అత్యధిక ప్రాధన్యం
మినరల్ వాటర్ సదుపాయం
నిష్ణాతులైన వ్యక్తిత్వ వికాస నిపుణులచే శిక్షణ
మెంటల్ అబిలిటీ మరియు రీజనింగ్ స్కిల్స్
Seminar, Common Gathering and Quiz నిర్వహణ
6 నుండి 10వ తరగతి వరకు అబాకాస్ ట్రైనింగ్
నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందంచే IIT మరియు NEET ఫౌండేషన్
ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన
Smart Classes లో విద్యాబోధన
విశాలమైన ఆటస్థలం
Director Cum Principal
Name: L.K.Tripathy
Qualification : M.Sc., M.Phil., B.Ed.
Contact: 94408 64017
Director
Name: B.Vidhya Kant
Qualification : M.Sc., B.Ed.
Contact: 98489 23868
Director
Name: N.V.S.S.Sudhakar Varma
Qualification : M.Sc., B.Ed.
Contact: 83745 52277


చుట్టూ తిరుగుతుంది. గాంధీ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడు'. అనేవి విజ్ఞానాలు. మరి వీటికి సాక్ష్యం ఏమిటి? ఇలాంటి సందిగ్ధత వచ్చినప్పుడు ఎలా వ్యవహరించాలో తెలుసుకోవడానికి, విశ్వాసాలు నమ్మకాలు ఎంత నిజమైనవో ఎంత అబద్ధమైనవో తేల్చుకోవడానికి మన ప్రాచీన వారసత్వంలో కొన్ని ప్రమాణాలు ఉన్నాయి. అవి ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన, అనుపలబ్ధి, శబ్ద అనేవి. వీటిని సందర్భానుసారం జాగ్రత్తగా ఉపయోగించుకుంటే ఎలాంటి చిక్కు సమస్యల నుంచైనా సులభంగా బయటపడవచ్చు. గాంధీ గారు స్వాతంత్ర ఉద్యమంలో ఏ పాత్ర పోషించారో తెలుసుకోవడానికి బోలెడు చారిత్రక ఆధారాలున్నాయి. వాటన్నిటిని గాలికి వదిలేసి ఈ ప్రమాణాల మీద ఆధారపడాలనడం పిల్లల్ని ఎక్కడికి తీసుకొని పోవడం కోసం? అయినా గాంధీ గారి మీద ఈ అనుమానం మన పాఠ్య ప్రణాళికకు ఎందుకు వచ్చిందో మొదట తేలాల్సి వుంది. అది వేరే చర్చ అనుకోండి!

**మన బడి ఏమవుతుంది ? మన పిల్లలు ఏమవుతారు ?**

ఈ పాఠ్య ప్రణాళికలో భారతీయ మూలాల గురించి, దానిపై ఆధారపడ్డ విద్య గురించి, విద్యను భారతీయీకరణ చేయడం గురించి, ప్రతి సబ్జెక్టులో ప్రాచీన వారసత్వ విలువల్ని ఎలా మిళితం చేయాలో గురించి పేజీలకు పేజీలే కనిపిస్తాయి. వీటిని శిశు ప్రాయం నుంచే అందించాలని, నూతన విద్యా విధానపు మౌలిక లక్ష్యాలలో ఇదొకటనీ మాటి మాటికి ఇది పేర్కొంటుంది. దీనికి తగ్గట్టు పాఠ్యాంశాలకు బోధనారీతులకు నూతన రూపం ఇవ్వాలని ప్రతిపాదిస్తుంది. దీనికోసం అవసరమైతే సమూల మార్పులు తప్పవని స్పష్టం చేస్తుంది. అయితే కేవలం పాఠాలు చెప్పడం వల్ల భారతీయ విలువలు పిల్లలకు ఒంట బట్టవు. మనం అనుకున్న ఫలితాలు సిద్ధించవు. దీనికి పాఠశాల సంస్కృతిలోనే పెద్ద మార్పు రావాలి. బడి పని విధానమే పూర్తిగా మారిపోవాలి. భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే ఉత్సవాలు, కథలు, గాథలు, సంగీతం, క్రీడలు మన చదువుల్లో అవిభాజ్యం కావాలి. ఉపాధ్యాయుల వైఖరిలో, వారి పని తీరులో పెద్ద మార్పు రావాలి. తరగతి గది స్వరూపం దీనికి అనుగుణంగా మారాలి. ఇవన్నీ జరగాలంటే ప్రస్తుత బడి వనరులు సరిపోవు. సమాజం నుంచి, స్థానికుల నుంచి, ఔత్సాహికుల నుంచి, ఈ రంగాల్లో పనిచేసే సంస్థల నుంచి సహకారం తీసుకోవాలి. మొత్తం సమాజానికి బడి ఒక సాంస్కృతిక కేంద్రంగా మారాలి. ఇలా ఈ పాఠ్య ప్రణాళిక మన పాఠశాలలను ఒక అధికార వ్యవస్థ నుంచి తప్పించి మొత్తం సమాజానికి అప్పజెపుతుంది. దీనివల్ల బడిలోకి ఏ సంస్థలైనా ప్రవేశించవచ్చు ఎలాంటి కార్యక్రమాలనైనా నిర్వహించవచ్చు. ప్రస్తుత రాజకీయ సందర్భంలో ఇది ఎక్కడికి దారి తీస్తుందో చెప్పనక్కర్లేదు. ఇదంతా కేవలం పసిపిల్లల చదువుల గురించి. ఐదో తరగతిలోపు పిల్లలు చదువుల గురించి. ఇక పెద్ద పిల్లల సైన్స్, గణితం, చరిత్ర, పరిసరాల ప్రపంచం లాంటి సబ్జెక్టుల్లో ఇదే తరహా భారతీయీకరణను సాధించడం కోసం ఈ పాఠ్య ప్రణాళిక ఏం చెప్పిందో చూస్తే భయమేస్తుంది.

ఈ చదువులతో మన పిల్లలు ఏమైపోతారోనని, ఇదంతా ఎక్కడికి దారి తీస్తుందోనని చెప్పలేని ఆందోళన కలుగుతోంది. దీన్ని మరో సందర్భంలో చర్చించుకుందాం! ❑

## గాంధీజీ పాఠాల తొలగింపు



కొత్తగా రూపొందించిన 12వ తరగతి పాఠ్య పుస్తకాల నుంచి గతంలో ఉన్న కొన్ని పాఠ్యాంశాలను ఎన్సీఈఆర్టీ తొలగించింది. రాజనీతి శాస్త్రం సబ్జెక్టు నుంచి మహాత్మాగాంధీకి సంబంధించిన కీలక అంశాలను తొలగించింది. హిందూ, ముస్లిం ఐక్యత కోసం గాంధీజీ పరితపించడం, ఆ కారణంగా హిందూ అతివాదులు మహాత్మాగాంధీని ద్వేషించడం, గాంధీ హత్య అనంతరం ఆరెస్సెస్‌పై నిషేధం విధించడం.. మొదలైన అంశాలను NCERT తొలగించింది. 12వ తరగతి రాజనీతి శాస్త్రం పాఠ్య పుస్తకంలోని "స్వాతంత్ర్యం తరువాత భారతదేశంలో రాజకీయాలు అనే చాప్టర్ నుంచి ఈ అంశాలను తొలగించింది. 'మహాత్మా గాంధీ త్యాగం' అనే సబ్ టాపిక్‌ను పూర్తిగా డిలీట్ చేసింది.

"హిందూ ముస్లింల ఐక్యత కోసం గాంధీజీ కృషి చేయడం హిందూ అతివాదులకు నచ్చలేదు. వారు గాంధీజీ ముస్లింలకు, పాకిస్తాన్‌కు అనుకూలంగా ఉన్నట్లు భావించారు. పాకిస్తాన్‌ను ముస్లిం దేశంగా ప్రకటించినట్లుగా, భారతదేశాన్ని హిందూ దేశంగా ప్రకటించాలని వారు ఆశించారు. అందుకు గాంధీజీ అడ్డుగా ఉన్నట్లు భావించారు. అందుకే ఆయనను హతమార్చడానికి పలుమార్లు ప్రయత్నించారు" అని 'మహాత్మాగాంధీ త్యాగం' అనే చాప్టర్‌లోని ఒక పేరాగ్రాఫ్‌లో ఉంది. ఆ పేరాగ్రాఫ్‌ను పూర్తిగా తొలగించారు. గాంధీజీ హత్య అనంతరం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను నిషేధించిన ప్రస్తావనను సిలబస్ నుంచి తొలగించారు. దేశ విభజనకు సంబంధించిన హింస, ఆగ్రహావేశాలు కొంత తగ్గాయి. మత విద్వేషాన్ని ప్రచారం చేస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంస్థలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. వాటిపై నిషేధం విధించింది. దాంతో, కొంత వరకు మత రాజకీయాల ప్రభావం తగ్గింది" అన్న పేరాను ఎన్సీఈఆర్టీ తొలగించింది.

# విద్యా వికాసంతోనే పురోగమనం

-కె.రామ్మోహన్‌రావు

**భవిష్యత్ భారత నిర్మాణానికి పునాదిరాళ్ళు నేటి బాలలు. అందుకే 'నేటి బాలలే రేపటి పౌరులు' అంటారు. మన జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొనే మంత్ర దండం విద్య అని అభివర్ణించవచ్చు. 'అశేష ప్రజానీకంలో విద్య, విజ్ఞానం పెరిగిన మేరకే దేశం ముందుకు సాగుతోంది. మన దేశం ఇప్పటికీ వెనుకబడడానికి కారణం విద్య, విజ్ఞానం కొద్ది మంది గుత్త సొమ్ము కావడమే' అన్నారు స్వామి వివేకానంద. ఉత్తమ పౌర సమాజ నిర్మాణం విద్య ముఖ్య లక్ష్యం. సామాజిక, ఆర్థిక ప్రగతికి తొలిమెట్టు విద్య.**

స్వతంత్ర భారతదేశంలో తొలి విద్యా శాఖామంత్రిగా పని చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజైన నవంబర్ 11న 'జాతీయ విద్యా దినోత్సవా'న్ని 2008 నుంచి పాటిస్తున్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలనే భావనతో ఏఐసీటీఈ, యూజీసీ వంటి అత్యున్నత సంస్థలను ఏర్పాటు చేయడానికి ఆజాద్ ఎంతో కృషి చేశారు. 14 ఏళ్ల వయసు వరకు ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయడాన్ని ఆయన గట్టిగా సమర్థించారు. దేశ సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడే సమగ్ర విద్యావిధాన రూపకల్పనకు పునాదులు వేశారు. కామన్ స్కూల్ సిస్టం, 10+2+3 విద్యా విధాన సూత్రాన్ని నిర్ధారించారు. 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు, 1952లో సెకండరీ విద్యకు ప్రత్యేక కమిషన్‌లు నియమించారు. దేశం గర్వించే విద్యా శాఖ మంత్రిగానే గాక బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సుప్రసిద్ధ రాజనీతిజ్ఞుడిగా, హిందూ, ముస్లింల సమైక్యతా సారధిగా చరిత్రలో ఆజాద్ నిలిచిపోయారు. ఆయనకు మరణానంతరం 'భారతరత్న' పురస్కారంతో కేంద్ర ప్రభుత్వం గౌరవించింది.

ప్రాథమిక విద్య ద్వారా సంస్కృతి, సాహిత్యాలను ప్రోత్సహించడంలో ఆజాద్ కృషి మరువలేనిది. లలిత కళా అకాడమీ, సాహిత్య అకాడమీ వంటి అనేక సాంస్కృతిక సాహిత్య అకాడమీల స్థాపనకు ఆయన కృషిచేశారు. 1947-52 వరకు విద్యా శాఖ మంత్రిగా, 1952-58 వరకు విద్య, ప్రకృతి వనరుల శాస్త్ర సాంకేతిక మంత్రిగా, 1956లో యునెస్కో అధ్యక్షునిగా పనిచేసిన ఆజాద్ అసమానమైన రీతిలో విద్యాభివృద్ధికి కృషి చేశారు. బి.జి.ఖేర్ కమిటీ (1947) సిఫారసుల మేరకు విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లలో 30 శాతం కేటాయింపులను అమలు చేయించారు. విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రలను తప్పని సరిగా నిర్వహించాలని ఆజాద్ సూచించారు. సామాజిక ఆర్థిక వ్యవస్థను పునర్‌నిర్మించాలనే రాజ్యాంగ లక్ష్యాల వెలుగులో ఆజాద్ రూపొందించి అమలు చేసిన విద్యా వ్యవస్థ మార్గదర్శక సూత్రాలను అమలు చేయించుకోవాల్సిన బాధ్యత పౌర సమాజం స్వీకరించాలి. అప్పుడే విద్యలో సమానావకాశాలు ఉంటాయి. విద్యారంగానికి చిరస్మరణీయ సేవలందించిన ఆజాద్ 1958 ఫిబ్రవరి 22న మరణించారు. విద్యాపరమైన వికాసం వల్లనే సామాజిక పురోగమనం సాధ్యమవుతుంది. కానీ మన దేశంలో నేటికీ విద్యా విధానం ఇంకా అసమగ్రంగా ఉందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే జాతీయ సగటు అక్షరాస్యత 73.9 శాతంగానే ఉంది. ప్రపంచంలోని మొత్తం నిరక్షరాస్యుల్లో 37 శాతం మంది మన దేశంలో ఉండడం గమనార్హం. దేశంలోని 28 రాష్ట్రాల్లో అట్టడుగున బిహార్ ఉంటే ఆ తర్వాత స్థానంలో తెలంగాణ దక్కించుకోవడం గమనార్హం. విద్యా హక్కు చట్టం ప్రకారం అందరూ చదువుకోవాలి. అందుకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.



గతంలో దేశవ్యాప్తంగా 610 జిల్లాల్లోని 44 వేలకుపైగా పాఠశాలలకు చెందిన సుమారు 15 లక్షల విద్యార్థుల చదువు సంధ్యల గతిరీతులపై నిర్వహించిన విద్యా విషయక కార్యసిద్ధి అధ్యయన ఫలితాలు ఆందోళనను కలిగించాయట. దేశంలో పరీక్షల వ్యవస్థ సమస్యాత్మకమని నిర్ధారించిన కొఠారి కమిషన్, 1986 నాటి జాతీయ విద్యా విధానం, యశ్‌పాల్ కమిటీ – బాలలపై ఒత్తిడి తగ్గించాలనే ఉద్బోధించాయి. కేవలం మార్కులు, ర్యాంకులనే ప్రతిభకు చిహ్నాలుగా పరిగణించే విధానాలు విద్యార్థులను చాకిరీ యంత్రాలుగా మార్చేస్తున్నాయి. నేటికీ పుస్తకాల బట్టీయానికే ప్రాధాన్యత వుంది. తరగతి గదిలో పిల్లల గ్రహణ శక్తిపరంగా స్థాయీ భేదాలకు తగ్గట్లు బోధన, అభ్యసన సామర్థ్యాల మదింపు భిన్నంగా ఉండాలి. ఒత్తిడి లేని చదువులకు బాటలు పరచాలి. ప్రధాని మోదీ చెప్పినట్లు 'వ్యక్తిని విశ్వ మానవుడిగా తీర్చిదిద్దగలిగేది విద్యే'. అట్టడుగు స్థాయి నుంచే విద్యాబోధన పరిపుష్టమైతే ఉన్నత చదువుల్లోనూ మెరుగుదల సాకారమవుతుంది. (మిగతా 64లో)

# విద్యాహక్కు చట్టం - 2009



- షరీఫ్ అహ్మద్

దేశంలో 6 నుంచి 14 ఏండ్లలోపు ఉన్న బాలలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించటానికి ఉద్దేశించిన చట్టమే Right to Free a-d Compulsory Educatio- Act 2009. ఈ విద్యాహక్కు చట్టం 2009 ఆగస్టు 28న రాష్ట్రపతి ఆమోదం పొందింది. కేంద్ర ప్రభుత్వం 2009 ఆగస్టు 26న ఈ బిల్లును ఆమోదించింది. జమ్ముకశ్మీర్ మినహా దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ చట్టం 2010 ఏప్రిల్ 1న అమల్లోకి వచ్చింది. ఈ చట్టంలో 7 అధ్యాయాలు, 38 సెక్షన్లు, ఒక అనుబంధ షెడ్యూల్ ఉన్నాయి. విద్యాహక్కు చట్టం ముఖ్యాంశాలు.

## అధ్యాయం -1

### సెక్షన్-1

- చట్టంపేరు: ఉచిత నిర్బంధ విద్య బాలల హక్కుచట్టం 2009
- చట్టం పరిధి: జమ్ముకశ్మీర్ మినహా దేశం మొత్తం.
- చట్టం అమలు తేదీ: 2010, ఏప్రిల్ 1

### సెక్షన్-2

- 6 నుంచి 14 ఏండ్ల మధ్య వయసున్నవారు బాలబాలికలు
- ప్రాథమిక విద్య అంటే 1 నుంచి 8 తరగతి వరకు
- క్యాపిటేషన్ ఫీజు అంటే బడి ప్రకటించిన ఫీజు కాకుండా ఇతర రూపాల్లో చెల్లించే చందాలు
- స్థానిక ప్రభుత్వం అంటే నగరపాలక సంస్థ లేదా జిల్లా పరిషత్ లేదా గ్రామ పంచాయతీ

## అధ్యాయం-2

### సెక్షన్-3

- 6 నుంచి 14 ఏండ్లలోపు బాలలందరికీ ఉచిత ప్రాథమిక విద్య పొందే హక్కు ఉంటుంది.
- బాలలు ప్రాథమిక విద్య పూర్తిచేయడానికి ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు.

### సెక్షన్-4

- 6 నుంచి 14 ఏండ్లలోపు వయసున్న పిల్లలు మధ్యలోనే బడి మానివేస్తే వారిని తిరిగి వారి వయసుకు తగిన తరగతిలో చేర్చుకోవాలి.
- వయసుకు తగిన తరగతిలో చేరిన బాలలు తోటి విద్యార్థులతో సమానంగా ఆ తరగతి వరకు కావాల్సిన సామర్థ్యాలను పొందటానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.
- ఈ విధంగా ప్రాథమిక విద్యలో ప్రవేశించిన బాలలు 14 ఏండ్లు నిండినప్పటికీ ఎలిమెంటరీ విద్యను పూర్తిచేసేవరకు ఉచిత విద్యను పొందే హక్కు ఉంది.
- ఆ విద్యార్థులకు శిక్షణ కాలవ్యవధి కనీసం మూడు నెలలు, గరిష్టంగా రెండేండ్లవరకు ఉండవచ్చు.

### సెక్షన్-5

- బడిలో ప్రాథమిక విద్య పూర్తిచేసే సదుపాయం లేకపోతే ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏ ఇతర బడికైనా బదిలీ కోరే హక్కు బాలలకు ఉంటుంది.

## అధ్యాయం-3

### సెక్షన్-6

- ఆర్టీఈ అంశాలు అమలు చేయటానికి పరిసర ప్రాంత పరిధిలో బడి లేకపోతే చట్టం అమల్లోకి వచ్చిన మూడేండ్లలోపు ప్రభుత్వం లేదా స్థానిక సంస్థ బడిని నెలకొల్పాలి.
- 1 నుంచి 5 తరగతుల వరకు కిలోమీటర్ దూరంలోపు పాఠశాలను ఏర్పాటు చేయాలి. 6 నుంచి 8 తరగతుల బాలలకు 3 కి.మీ.లోపు పాఠశాలను ఏర్పాటుచేయాలి.
- తీవ్రమైన వైకల్యంతో బాధపడే బాలలకు రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేయాలి. లేకపోతే ఇంటివద్దే విద్యనందించాలి.

### సెక్షన్-7

- చట్టాన్ని అమలుచేసేందుకు నిధులను సమకూర్చే బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సమానంగా ఉంటుంది.
- రెగ్యులర్ పాఠశాలల్లో బోధించే టీచర్లందరికీ ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు బోధించేందుకు తగిన శిక్షణ ఇవ్వాలి.

### సెక్షన్-8

- ప్రభుత్వ నియంత్రణలో లేని బడిలో పిల్లలను చేర్పించి, ప్రాథమిక విద్యకు పెట్టిన ఖర్చును తిరిగి చెల్లించాలని అడిగే హక్కు విద్యార్థి తల్లిదండ్రులకు ఉండదు.

### సెక్షన్-9

- తమ ఆవాస ప్రాంతాల్లో పుట్టినప్పటి నుంచి 14 ఏండ్లు వచ్చేవరకు పిల్లలందరి రికార్డులను స్థానిక ప్రభుత్వం ఇంటింటి సర్వే ద్వారా నిర్వహించాలి.

### సెక్షన్-10

- 6 నుంచి 14 ఏండ్లలోపు పిల్లలను పరిసర పాఠశాలలో చేర్పించటం ప్రతి తల్లిదండ్రి లేదా సంరక్షకుడి బాధ్యత.

### సెక్షన్-11

- ఆరేండ్లు నిండే వరకు ప్రాథమిక విద్యకు బాలలను సంసిద్ధులను చేయటానికి పూర్వ ప్రాథమిక విద్యలో చేర్పించడం ప్రతి తల్లిదండ్రి లేదా సంరక్షకుడి బాధ్యత.

## అధ్యాయం-4

### సెక్షన్-12

- బడులు ప్రభుత్వ గ్రాంట్లు ఎంతశాతం పొందుతున్నాయో బడిలో చేరిన పిల్లల్లో అంతశాతం మందికి ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి. కనీసం 25 శాతానికి తగ్గకుండా పిల్లలను బడిలో చేర్చుకోవాలి.
- కేంద్రీయ, నవోదయ, సైనిక పాఠశాలలు విద్యార్థుల సంఖ్యలో 25శాతం సీట్లు బలహీనవర్గాలకు, ప్రతికూల పరిస్థితులు ఉన్న పిల్లలకు కేటాయించాలి.

### సెక్షన్-13

- బాల బాలికలను బడిలో చేర్చుకోవటానికి క్యాపిటేషన్ ఫీజు వసూలు చేయరాదు. బడిలో చేర్చుకొనేందుకు ఎలాంటి ఎంపిక పరీక్ష నిర్వహించరాదు. అనుమతి లేకుండా పరీక్ష నిర్వహిస్తే జరిమానా విధిస్తారు.

### సెక్షన్-14

- వయసు ధ్రువీకరణ పత్రం లేదన్న కారణంతో బడిలో ప్రవేశాన్ని తిరస్కరించరాదు.

### సెక్షన్-15

- విద్యాసంవత్సరంలో బడిలో ప్రవేశానికి సాధారణంగా జూన్ 12 నుంచి ఆగస్టు 31వరకు గడువు ఉంటుంది. గడువు తర్వాత ప్రవేశం కోరినా తిరస్కరించకూడదు.

### సెక్షన్-16

- బడిలో ప్రవేశం పొందిన బాలలను ప్రాథమిక విద్య పూర్తయ్యేవరకు బడి నుంచి తొలగించకూడదు.

### సెక్షన్-17

- బాలలను శారీరకంగా గానీ, మానసికంగా గానీ వేధించరాదు. అలాంటి చర్యలకు పాల్పడిన ఉపాధ్యాయులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి.

### సెక్షన్-18

- ప్రభుత్వ గుర్తింపు లేకుండా పాఠశాలలను స్థాపించకూడదు. ఈ నియమాన్ని ఉల్లంఘించినవారు శిక్షార్హులు.

### సెక్షన్-19

- షెడ్యూల్‌లోని నియమాలను పాటించని పాఠశాలలకు గుర్తింపు ఇవ్వకూడదు. ఈ చట్టం అమలుకు ముందే స్థాపించిన పాఠశాలలు చట్టం అమల్లోకి వచ్చిన నాటి నుంచి మూడేండ్లలోపు తమ సొంత ఖర్చులతో షెడ్యూల్‌లోని నిబంధనల మేరకు సౌకర్యాలు కల్పించాలి.

### సెక్షన్-20

- షెడ్యూల్‌లోని నియమాలు, ప్రామాణికాలు తొలగించటం, కొత్తగా చేర్చటం లేదా సవరణ చేయటం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది.

### సెక్షన్-21

- అన్ ఎయిడెడ్ పాఠశాలలు తప్ప ప్రతి పాఠశాలలోనూ స్థానిక ప్రజాప్రతినిధులు, బడిలోని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో బడి యాజమాన్య సంఘాన్ని ఏర్పాటుచేయాలి. కమిటీ మొత్తం సభ్యుల్లో 50 శాతం మహిళలు ఉండాలి. ఈ కమిటీకి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా ఉండాలి.

### సెక్షన్-22

- పాఠశాల యాజమాన్య కమిటీ ఏటా నవంబర్‌లో పాఠశాల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలి.

### సెక్షన్-23

- ఉపాధ్యాయుల నియామకంలో అవసరమైన అర్హతలు, ఉద్యోగ షరతులు, నిబంధనలు కచ్చితంగా పాటించాలి.

### సెక్షన్-24

- ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి. నిర్ధారిత సమయంలో పాఠ్యాంశాలు పూర్తిచేయాలి.

### సెక్షన్-25

- షెడ్యూల్‌లో నిర్ధారించిన విధంగా విద్యార్థులు–

ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

**సెక్షన్-26**

- ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి. మొత్తం టీచర్ పోస్టుల్లో ఖాళీలు పదిశాతానికి మించకుండా చూడాలి.

**సెక్షన్-27**

- జనాభా గణన, ఎన్నికల విధులకు తప్ప ఉపాధ్యాయులను ఏ విద్యేతర పనులకు వినియోగించరాదు.

**సెక్షన్-28**

- ఏ ఉపాధ్యాయుడు కూడా ప్రైవేటు ట్యూషన్స్, ప్రైవేటు బోధన పనులు చేయరాదు.

## అధ్యాయం-5

**సెక్షన్-29**

- బాలల జ్ఞానం, సామర్థ్యం, నైపుణ్యాలు పెంపొందించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పాఠ్యప్రణాళిక, మూల్యాంకన విధానాన్ని నిర్ధారించి పూర్తిచేయాలి.

**సెక్షన్-30**

- ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు బాలలు ఎలాంటి బోర్డు పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు.

## అధ్యాయం-6

**సెక్షన్-31**

- విద్యపై బాలలకు ఉన్న హక్కులను పరిశీలించి, కాపాడే ఏర్పాట్లను సమీక్షించి సమర్థవంతంగా అమలయ్యేందుకు తగిన సూచనలు చేసి బాలల హక్కులను పర్యవేక్షించాలి.

**సెక్షన్-32**

- విద్యాహక్కు చట్టం ఉల్లంఘనకు గురైన పక్షంలో ఎవరైనా స్థానిక ప్రభుత్వానికి ఫిర్యాదు చేయవచ్చు.

**సెక్షన్-33, 34**

- బాలల హక్కుల రక్షణకు జాతీయ, రాష్ట్ర సలహా సంఘాలను ఏర్పాటుచేయాలి.

## అధ్యాయం-7

**సెక్షన్-35**

- చట్టం అమలు కోసం సంబంధిత ప్రభుత్వాలకు మార్గదర్శక సూత్రాలు, ఆదేశాలను కేంద్ర ప్రభుత్వం జారీచేస్తుంది.

**సెక్షన్-36**

- శిక్షార్హమైన నేరాలకు సంబంధిత ప్రభుత్వ ప్రకటన ద్వారా అధీకృతం చేసిన అధికారి ఆమోదం పొందిన తర్వాతే ప్రాసిక్యూషన్ చేపట్టాలి.

**సెక్షన్-37**

- సదుద్దేశంతో చేపట్టిన చర్యలకు రక్షణ కల్పించాలి.

**సెక్షన్-38**

- చట్ట నియమాలు రూపొందించటానికి సంబంధిత ప్రభుత్వానికి అధికారం ఉంటుంది.

## షెడ్యూల్ బడి నియమాలు, ప్రామాణికాలు

### 1 నుంచి 5వ తరగతి వరకు

- 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు
- 61 నుంచి 90 మంది బాలలకు ముగ్గురు
- 91 నుంచి 120 మంది విద్యార్థుల వరకు నలుగురు
- 121 నుంచి 200 వరకు ఐదుగురు ఉపాధ్యాయులు
- 150 మించి విద్యార్థులు ఉంటే ఐదుగురు ఉపాధ్యాయులు, ఒక ప్రధానోపాధ్యాయుడు
- 200 మించి విద్యార్థులు ఉంటే ప్రధానోపాధ్యాయుడు కాకుండా ప్రతి 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి
- 1 నుంచి 5వ తరగతి వరకు విద్యా సంవత్సరంలో 200 పనిదినాలు, 800 బోధనా గంటలు ఉండాలి.

**6 నుంచి 8వ తరగతి వరకు**

- ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కింది అంశాలకు కనీసం ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. 1. విజ్ఞానశాస్త్రం, లెక్కలు, 2. సామాజిక శాస్త్రం 3.భాషలు
- ప్రతి 35మంది విద్యార్థులకు కనీసం ఒక టీచర్ ఉండాలి.
- బడిలో చేర్చుకున్న విద్యార్థుల సంఖ్య 100కు మించితే పూర్తికాల ప్రధానోపాధ్యాయుడితోపాటు 1. చిత్రకళ, 2. ఆరోగ్యం, వ్యాయామ విద్య 3. వృత్తి విద్యలకు పార్ట్‌టైం బోధకులు ఉండాలి.
- 6-8 తరగతులకు 220 పనిదినాలు, 1000 బోధనా గంటలు ఉండాలి.
- ప్రతి టీచర్‌కు ఒక తరగతి గది ఉండాలి
- వారానికి కనీసం బోధన 45 గంటలు ఉండాలి. ❑

# పిల్లల అభ్యసనా సామర్థ్యాలు

## అసర్-2022 నివేదిక



- దూసనపూడి సోమసుందర్

**కరోనా మహమ్మారి కారణంగా పిల్లల అభ్యాసనా సామర్థ్యాలు గణనీయంగా పడిపోయాయని అసర్-2022 నివేదిక వెల్లడించింది. అసర్-2022ను న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ అజయ్ పిరామిల్ 2023 జనవరిలో విడుదల చేశారు. దేశంలో పాఠశాల విద్యారంగంలో విభిన్నధోరణులు వ్యక్తం అవుతున్నాయని అసర్ నివేదిక వివరించింది. యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (అసర్) పేరుతో ప్రథమ్ సంస్థ 2005 నుండి క్రమం తప్పకుండా ప్రతిఏటా దేశవ్యాప్తంగా విద్యాస్థితిగతులపై సర్వే నిర్వహించి నివేదికలను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే.**

ఆ వరుసలోని 17వ నివేదికను జనవరి 18న విడుదల చేశారు. 2022 సంవత్సరపు అసర్ సర్వే దేశంలోని 616 జిల్లాల్లోని 19,060 గ్రామాలలో జరిగింది. దాదాపు 30 వేల మంది వలంటీర్లు సర్వేలో పాలుపంచుకున్నారు. సర్వేలో భాగంగా 7 లక్షల మంది పిల్లల అభ్యాసనా సామర్థ్యాలను పిల్లల ఇళ్ళ దగ్గరే వారు పరీక్షించారు. 17 వేల ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. వాటిలోని మౌలిక సదుపాయాలను, పిల్లల, ఉపాధ్యాయుల హాజరును, బోధనాభ్యసన పద్ధతులను వారు పరిశీలించారు. సర్వేలో సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి ఆసర్-2022 నివేదికను రూపొందించారు. 2015 వరకూ ఏటా అసర్ సర్వేను నిర్వహించారు. ఆ తర్వాత రెండేళ్ళకు ఒకసారి చొప్పున 2016లోనూ ,2018 లోనూ సర్వే నిర్వహించారు. 2020, 2021 సంవత్సరాలలో కరోనా కారణంగా పూర్తిస్థాయి సర్వే సాధ్యం కాలేదు. ఆన్‌లైన్‌లో పరిమితస్థాయి సర్వేలను మాత్రమే చేపట్టారు. 2022 లో తిరిగి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించారు. 2018 నాటి పూర్తిస్థాయి సర్వేనివేదిక తర్వాత ప్రస్తుతనివేదిక వెలువడింది. దాంతో నాలుగేళ్ళ నాటి స్థితిగతులను ప్రస్తుత పరిస్థితులను తులనాత్మకంగా అధ్యయనం చేయడానికి అవకాశం కుదిరింది. పైగా ఈ కాలంలోనే కరోనా మహమ్మారి విరుచుకుపడి విద్యా వాతావర ణాన్ని అతలాకుతలం చేసింది. ఇదే సమయంలో నూతన విద్యా విధానం అమల్లోకి వచ్చింది. బాల విద్య, పూర్వ ప్రాథమిక విద్యపై వీటి ప్రభావాన్ని గమనించడానికి కూడా తాజా నివేదిక తోడ్పడుతుంది.




### మెరుగుపడిన పాఠశాల నమోదు

కరోనా కారణంగా రెండేళ్లపాటు పాఠశాలలు సక్రమంగా పనిచేయలేదనే సంగతి తెలిసిందే. దాంతో దేశవ్యాప్తంగా అన్నిరకాల పాఠశాలల్లోనూ నమోదు పడిపోయింది. కరోనా తగ్గుముఖం పట్టడంతో పాఠశాలలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. 6 -14 వయోవర్గం పిల్లల (ప్రభుత్వ ,ప్రైవేటు కలిపి) పాఠశాల నమోదు 2020 నాటికి జాతీయ స్థాయిలో 97.2 శాతంగా ఉండగా, 2022 కి 98.4 శాతానికి పెరిగింది. గత 15 ఏళ్లలో పాఠశాల నమోదు ఇంత పెద్ద స్థాయిలో ఉండటం ఇదే తొలిసారని అసర్ నివేదిక పేర్కొన్నది. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు 2014 వరకూ ప్రతిఏటా పడిపోతూ వచ్చిన విషయాన్ని గత అసర్ నివేదికలు చూస్తే అవగతం అవుతుంది. జాతీయస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో 6-14 వయోవర్గం పిల్లల నమోదు 2014 నాటికి 64.9 శాతంగా ఉంది. ఆసంఖ్య 2018 లో 65.6 శాతం కాగా 2022 లో 72.9 శాతానికి పెరిగింది. కరోనా తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెరిగిన ధోరణి అన్ని రాష్ట్రాలలోనూ కనిపించిందని అసర్ నివేదిక పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో 6-14 వయోవర్గం పిల్లలు ప్రభుత్వపాఠశాలల్లో చేరినవారు 2018 లో 63.2 శాతం కాగా, 2022లో ఈ సంఖ్య 70.8 శాతానికి పెరిగింది. మన సమాజంలో బాలికా విద్యపై ఉన్న ప్రతికూల భావనలు మెల్లిగా తగ్గుముఖం పట్టాయని అసర్ - 2022 నివేదిక తెలియచేసింది. వారి డ్రాప్ ఔట్ రేటు గణనీయంగా తగ్గుముఖం పట్టిందని తాజా గణాంకాలు చెబుతున్నాయి. జాతీయస్థాయిలో 11-14 వయోవర్గం బాలికల్లో బడి బయట ఉన్నవారి శాతం గతంలో 10.3 శాతం కాగా ప్రస్తుతం ఈ

సంఖ్య 2 శాతానికి తగ్గింది. తెలుగురాష్ట్రాల్లో బాలికావిద్యకు మంచి ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టంగా కనిపించింది. బడిబైటి బాలికల సంఖ్య తెలంగాణాలో 0.5 శాతం కాగా , ఆంధ్రప్రదేశ్ లో 1 శాతంగా ఉంది. జాతీయస్థాయిలో 15-16 వయో వర్గంలో బడిబైటి బాలికల సంఖ్య 2014 వరకూ 20 శాతం వరకూ ఉండేది. 2018లో ఈ సంఖ్య 13.5 శాతంగా ఉండగా 2022 లో 7.9 శాతానికి తగ్గింది.

అదే వయోవర్గం బాలికల్లో తెలంగాణాలో ఇంకా బడిబైట ఉన్నవారు 3 శాతం కాగా ఆంధ్రప్రదేశ్‌లో 2 శాతంగా ఉన్నారు. ప్రీప్రైమరీ పిల్లలనమోదు సైతం గణనీయంగా పెరిగిందని అసర్ - 2022 నివేదిక వెల్లడించింది. 3వ ఏట బాల్యవిద్య కోసం ఏదో ఒక ప్రీ ప్రైమరీ సంస్థలో నమోదు అవుతున్న పిల్లలసంఖ్య జాతీయస్థాయిలో గతంలో 71.2 శాతం కాగా తాజాగా ఈ సంఖ్య 78.3 శాతానికి పెరిగింది. జాతీయ స్థాయిలో అంగన్‌వాడీలలో చేరిన మూడేళ్ళపిల్లలు 2018 లో 57.1 శాతం ఉండగా 2022లో 66.8 శాతానికి పెరిగింది. జాతీయస్థాయిలో అంగన్‌వాడీలలో చేరిన నాలుగేళ్ళపిల్లలు 2018లో 50.5 శాతం ఉండగా 2022లో 61.2 శాతం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీలో చేరిన మూడేళ్ల పిల్లల సంఖ్య గతంలో 71.3 శాతంగా ఉండగా తాజాగా సంఖ్య 80.7 శాతానికి పెరిగింది. అలాగే అంగన్‌వాడీలలో చేరిన నాలుగేళ్ళ పిల్లలు గతంలో 53.4 శాతం ఉండగా తాజాగా ఈ సంఖ్య 68.3 శాతానికి పెరిగింది. డబ్బు చెల్లించి ప్రైవేటు ట్యూషన్లు చెప్పించుకుంటున్న ధోరణి దేశవ్యాప్తంగా పెరుగు తున్నది. పిల్లల చదువులకోసం ఎంతో కొంత సొమ్ము ఖర్చు చేయడానికి తల్లిదండ్రులు వెనకాడటం లేదని అసర్ గణాంకా లు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు తేడా లేకుండా అన్ని రకాల పాఠశాలల పిల్లల్లోనూ ట్యూషన్లు చెప్పించుకునే వారి సంఖ్య జాతీయ స్థాయిలో గతంలో 26.4 శాతం ఉండగా తాజా గా ఆసంఖ్య 30.5 శాతానికి పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో సైతం ట్యూషన్లు చెప్పించుకునే పిల్లలసంఖ్య 14.9 శాతం నుండి 17.9 శాతానికి పెరిగింది. మొత్తం మీద పాఠశాల నమోదు పెరగడం, తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపడం, బడిబయట బాలికల సంఖ్య బాగా తగ్గడం, చిన్న పిల్లలను ఏదో ఒక ప్రీ ప్రైమరీ స్కూల్‌లో చేర్చడం వంటి ధోరణులు దేశవ్యాప్తంగా కన్పిస్తున్నాయని అసర్ -2022 నివేదిక పేర్కొన్నది.

## అటకెక్కిన అభ్యసనం

కరోనా పుణ్యాన పిల్లల చదువులు అటకెక్కాయని, దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ పిల్లల పఠనసామర్థ్యాలు గణనీ యంగా పడిపోయాయని అసర్ - 2022 నివేదిక పేర్కొన్నది. మూడవ తరగతి చదువుతూ 2వ తరగతి పాఠ్యాంశాన్ని చదవగలిగే పిల్లలసంఖ్య జాతీయస్థాయిలో 2018 లో 27.3 శాతంగా ఉండగా 2022 లో 20.5 శాతానికి పడిపోయింది. గతంతో పోలిస్తే పది శాతపు పాయింట్ల కంటే తగ్గిపోయిన రాష్ట్రాలలో కేరళ, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో 2018లోనే ఆసంఖ్య 22.6 శాతంగా ఉండగా 2022లో 10.3 శాతానికి పడిపోయింది. తెలంగాణాలో కూడా 2018లో 18.1 శాతంగా ఉన్న ఈసంఖ్య 2022 లో 5.2 శాతానికి పడిపోయింది. 5వ తరగతి చదువుతూ 2 వ తరగతి పాఠ్యాంశాన్ని చదవగలిగే పిల్లల సంఖ్య తగ్గిపోయింది. జాతీయ స్థాయిలో ఈ పిల్లల సంఖ్య 50.5 శాతం నుండి 42.8 శాతా నికి తగ్గిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంఖ్య 59.7 శాతం నుండి 36.4 శాతానికి, గుజరాత్‌లో 53.8 శాతం నుండి 34.2 శాతానికి, హిమాచల్ ప్రదేశ్‌లో 76.9 శాతం నుండి 61.3 శాతానికి పడిపోయింది. తెలంగాణాలో ఈ సంఖ్య 43.6 శాతం నుండి 31.7 శాతానికి పడిపోయింది. 8వ తరగతి చదువుతూ 5వ తరగతి పాఠ్యాంశాన్ని చదవగలిగే విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. జాతీయస్థాయిలో 2018 లో ఈ సంఖ్య 73 శాతం ఉండగా 2022లో 69.6 శాతానికి తగ్గింది. ఆంధ్రప్రదేశ్ లో ఈసంఖ్య 78.2 శాతం నుండి 66.4 శాతానికి తగ్గిపోయింది. తెలంగాణాలో ఈ సంఖ్య 69.5 శాతం నుండి 61.9 శాతానికి తగ్గింది.

## లెక్కల చిక్కులు

పిల్లల గణిత సామర్థ్యాల పరిస్తితి కూడా అంతంత మాత్రమేనని అసర్ 2022 నివేదిక పేర్కొన్నది. మూడవతరగతి చదువుతూ రెండంకెల తీసివేత చేయగలిగే పిల్లల సంఖ్య జాతీయస్థాయిలో 28.2 శాతం నుండి 25.9 శాతానికి పడి పోయింది. తమిళనాడు, మిజోరాం, హర్యానా వంటి రాష్ట్రాల్లో ఈ తగ్గుదల పది శాతపు పాయింట్ల కంటే ఎక్కువే ఉంది. తెలం గాణలో ఈ సంఖ్య 34.5 శాతం నుండి 28.7 కు తగ్గిపోగా ఆంధ్రప్రదేశ్‌లో 38.4శాతం నుండి 33.7 శాతానికి పడిపో యింది. 5వ తరగతి చదువుతూ చిన్నపాటి భాగహారం చేయ గలిగే పిల్లల సంఖ్య కూడా జాతీయస్థాయిలో 28 శాతం నుండి 25.6 శాతానికి తగ్గింది. ఆంధ్రప్రదేశ్ లో ఈసంఖ్య 39.3 శాతం నుండి 29.6 శాతానికి, తెలంగాణా లో 27.3 శాతం నుండి 22.7 శాతానికి తగ్గిపోయింది. 8వ తరగతి చదువుతూ చిన్న భాగహారం చేయగలిగే విద్యార్థుల సంఖ్య 44.1 శాతం నుండి 44.7 శాతానికి స్వల్పంగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 47.6 శాతం నుండి 51.7 శాతానికి పెరగ్గా, తెలంగాణ లో మాత్రం ఈ సంఖ్య 48.7 శాతం నుండి 44.6 శాతానికి తగ్గింది. ఇంగ్లీషు మీడియం గురించి ప్రభుత్వాలకూ, తల్లి

తండ్రులకు ఎంత మోజు ఉన్నప్పటికీ పిల్లల ఆంగ్ల భాషా సామర్థ్యాలు కూడా అంతంత మాత్రంగా ఉన్నాయనీ అసర్ నివేదిక పేర్కొన్నది. మూడవతరగతి చదువుతూ చిన్నచిన్న పదాలు చదవలేని పిల్లలు జాతీయస్థాయిలో 61.3 శాతం ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వీరి సంఖ్య 57.5 శాతం కాగా తెలంగాణలో వీరు 61 శాతం ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగును బోధనా మాధ్యమంగా తొలగించి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. 8వ తరగతి చదువుతూ ఆంగ్లంలో చిన్నపాటి వాక్యాలు చదవలేని విద్యార్థులు ఆంధ్రప్రదేశ్‌లో 30.2 శాతం ఉండగా తెలంగాణలో వీరి సంఖ్య 36.8 శాతంగా ఉంది. పాఠశాలల్లో మరో ప్రధానమైన సమస్య పిల్లల గైర్హాజరు అని అసర్ పేర్కొన్నది. ఇప్పటికీ జాతీయస్థాయిలో పిల్లల హాజరు 72.9 శాతంగానే కొనసాగుతున్నది. అలాగే 60 మంది కంటే తక్కువమంది విద్యార్థులు ఉన్న పాఠశాలలు దేశంలో దాదాపు 30 శాతంగా ఉన్నాయి. అక్కడ ఒక్కరే ఉపాధ్యాయుడు పనిచేస్తున్నారు. దేశంలో మల్టీగ్రేడ్ తరగతులు ఇంకా పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. 2వ తరగతి పిల్లల్నీ ఇతర తరగతుల పిల్లలతో కలిపి కూచోబెట్టి క్లాసులు నిర్వహించే పాఠశాలలు 65.6 శాతంగా ఉన్నాయి. 4వ తరగతి పిల్లల్ని ఇతర తరగతి పిల్లలతో కలిపి కూచోబెట్టి క్లాసులు నిర్వహించే పాఠశాలలు 58 శాతంగా ఉన్నాయి. మల్టీగ్రేడ్ తరగతుల వల్ల బోధనాభ్యసన ప్రక్రియ తీవ్రంగా దెబ్బతింటుందని తెలిసిన విషయమే. నిజానికీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు గతంతో పోలిస్తే బాగా మెరుగుపడ్డాయని అసర్-2022 నివేదిక పేర్కొన్నది. విద్యుత్ సరఫరా ఉన్న పాఠశాలల సంఖ్య 75 శాతం నుండి 93 శాతానికి, మరుగుదొడ్లు ఉన్న పాఠశాలలు 74 శాతం నుండి 77 శాతానికి, మధ్యాహ్న భోజనం సరఫరా చేసే పాఠశాలల సంఖ్య 87 శాతం నుండి 89.5 శాతానికి పెరిగాయి. కానీ మల్టీ గ్రేడ్ తరగతులు, పిల్లల గైర్హాజరు, పెరుగుతున్న చిన్న పాఠశాలల సంఖ్య వంటి సమస్యలు పరిష్కారం జరిగితే తప్ప విద్యా ప్రమాణాలు నాసిగానే ఉంటాయని అసర్ నివేదిక పేర్కొన్నది. పాఠశాల నమోదులో దేశం సాధించిన విజయం చిన్నదేమీ కాదు. అలాగే గత 15 ఏళ్ళలో అభ్యసనా ప్రమాణాల మెరుగుదల మీద కొంత దృష్టి పెరిగింది. అది నిలకడగా కొనసాగే క్రమంలో కరోనా వచ్చి ప్రయత్నాన్ని దెబ్బ తీసింది. బోధనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే ప్రయత్నం మొదలైనా అనేక పరిమితుల కారణంగా పూర్తిస్థాయిలో అది అమలు జరగడంలేదు. కరోనా అనంతర కాలంలో ప్రభుత్వ పాఠశాలల నమోదు పెరగడం ఒక తాత్కాలిక పరిణామం మాత్రమేనని నిపుణులు అంటున్నారు. అసర్- 2022 నివేదిక విడుదల కార్యక్రమంలో "ప్రథమ్" సహ వ్యవస్థాపకులు డా.మాధవ్ చవాన్, ప్రథమ్ సి.ఇ.వో. డా. రుక్మిణి బెనర్జీ, అసర్ సంచాలకురాలు డా.విల్లిమా వాధ్వ, కేంద్ర విద్యాశాఖ పూర్వకార్యదర్శి బృందా స్వరూప్, ప్రముఖ సామాజిక కార్యకర్తలు శంకర్ మారువాడ్, వీరేందర్, వినీత్ నాయర్, రుక్మిణీ నిలేకనీ తదితరులు మాట్లాడారు. ప్యానల్ చర్చలో పాల్గొన్న ప్రముఖులు అసర్ ప్రయత్నాన్ని అభినందించారు. ❑

# సావర్కర్ బుల్ బుల్ పిట్ట

కర్ణాటకలోని బీజేపీ ప్రభుత్వం పాఠ్యపుస్తకాల పునఃసమీక్షకు కొంతకాలం క్రితం ఆదేశించింది. రోహిత్ చక్రతీర్థ కమిటీ ఈ ఏడాది ఆ బాధ్యతలు చేపట్టింది. 8వ తరగతి కన్నడ టెక్స్ట్ బుక్‌లో గతంలో విజయమాల రాసిన "బ్లడ్ గ్రూప్" అనే పాఠం తీసేసి "కాలవను గెద్దవరు(కాలాన్ని గెలిచినవాళ్లు)" పేరిట సరికొత్త పాఠం ప్రవేశపెట్టింది. స్వయంగా అండమాన్ సెల్యూలర్ జైలును చూసొచ్చిన కేకే గట్టి.. తన అనుభవాలను వివరిస్తూ రాసిన పాఠం అది. వీడీ సావర్కర్ (Vinayak Damodar Savarkar) జీవితంపై స్కూల్ బుక్‌లోని ఈ పాఠం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆ టెక్స్ట్ బుక్ పాఠ్యాంశంలో... "అండమాన్ జైలులో ఉన్న సమయంలో సావర్కర్‌ని జైల్లోని చీకటి గదిలో ఉంచారు. గది లోపల వెనుక గోడ చాలా ఎత్తైనది. అక్కడ ఆకాశం కనపడదు, కాంతి దూరేతంటది రంధ్రం కూడా లేదు. అయితే ఎక్కడి నుంచో బుల్ బుల్ పక్షులు ఎగురుతూ సెల్ లోకి వచ్చేవి. వాటి రెక్కలపై కూర్చొని సావర్కర్ ప్రతిరోజూ మాతృభూమిని చుట్టి వచ్చేవారు"అని ఉంది. సావర్కర్ మీద ముద్రించిన పాఠం అబద్దాలే కాదు పిల్లల్లో మూఢనమ్మకాలు కలిగించే విధంగా ఉందని మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నాటకలోనే కాదు దేశవ్యాప్తంగా మేధావులు ఈ పాఠ్యాంశాన్ని తీసేయాలని డిమాండ్ చేస్తున్నారు.



### కేంద్ర విద్యా శాఖ ప్రచురించిన

# జాతీయ విద్యా విధానం 2020 ఉపోద్ఘాతం

సంపూర్ణ మానవ సామర్థ్యాన్ని సాధించేందుకు, నిష్పాక్షికమైన, న్యాయబద్ధమైన సమాజాన్ని స్థాపించేందుకు, జాతీయ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు విద్యే మౌలికమైనది. భారతదేశ నిరంతర ప్రగతికిబీ అలాగే ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం, సమానత్వం, వైజ్ఞానిక ఉన్నతి, జాతీయ సమైక్యత, సంస్కృతి పరిరక్షణల రీత్యా ప్రపంచ వేదిక మీద నాయకత్వం వహించేందుకు గాను నాణ్యమైన విద్య అందరికీ అందు బాటులో వుండేలా చూడటం చాలా ముఖ్యమైన అంశం. వ్యక్తి, సమాజ, దేశ, ప్రపంచ శ్రేయస్సు కోసం మన దేశ సుసంపన్న సామర్థ్యాలను, వనరులను అభివృద్ధిపరచుకుంటూ ముందుకు వెళ్లేందుకు విశ్వజనీన, సర్వశ్రేష్ట విద్యే ఉత్తమమైన మార్గం. వచ్చే దశాబ్దం నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజన జనాభా వున్న దేశంగా మారుతుంది. వారికి అత్యంత నాణ్యమైన విద్యావకాశాలు కల్పించడం మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తుంది. నిరంతర అభివృద్ధి కోసం భారతదేశం 2015లో రూపొందించుకున్న 2030 ఎజెండా లక్ష్యం-4 (ఎస్ఇజి4)లో ప్రపంచ విద్యాభివృద్ధి ఎజెండా ప్రతిబింబించింది. 2030 నాటికి సమ్మిళిత, నిష్పాక్షిక నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడం, అందరికీ జీవితపర్యంతం నేర్చుకునే అవకా శాలను కల్పించడం దీని ఉద్దేశం. నేర్చుకోవడానికి మద్దతును, ప్రోత్సాహాన్ని అందించే మహత్తరమైన ధ్యేయాన్ని సాధించేందు కుగాను మొత్తం విద్యావ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలి. తద్వారా 2030 ఎజెండాలోని సంక్లిష్టమైన టార్గెట్లను, లక్ష్యాలను, నిలకడతో కూడిన అభివృద్ధి లక్ష్యాలను (సస్టైనబుల్ డెవెలప్మెంట్ గోల్స్-ఎస్డిజి) సాధించవచ్చు. జ్ఞానంలో ప్రపంచమంతా వేగంగా మార్పులకు గురవుతోంది. బిగ్ డాటా, మెషీన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి రంగాలలో వస్తున్న ప్రగతి కారణంగా ప్రపంచవ్యాప్తంగా అంతగా నైపుణ్యం అవసరం లేని ఉద్యోగా లను అనేక యంత్రాలే నిర్వహించ వచ్చు. అయితే ప్రత్యేకించి గణితం, కంప్యూటర్ సైన్స్, డాటా సైన్స్ల విషయంలో మాత్రం విజ్ఞాన శాస్త్రాలు, సామాజిక శాస్త్రా లు, మానవీయ శాస్త్రాలు, బహుశాస్త్ర విషయ సామర్థ్యాలతో కలగలసి నైపుణ్యంతో కూడిన ఉద్యోగాల ఆవశ్యకత చాలా పెరుగుతోంది. వాతావరణ మార్పు, పెరుగుతున్న కాలుష్యం, తరుగుతున్న ప్రకృతి వనరుల కారణంగా ప్రపంచ ఇంధన, నీటి, ఆహార, పారిశుధ్య అవసరాలను ఎలా తీర్చాలి అనే విషయంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తత్ఫలితంగా ముఖ్యంగా జీవశాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతికశాస్త్రం, వ్యవసాయం, వాతావరణ విజ్ఞానం, సామాజిక శాస్త్రం రంగాలలో నూతన నైపుణ్యంతో కూడిన శ్రామిక శక్తి అవసరం ఎక్కువవుతోంది. అంటువ్యాధులు, మహమ్మారులు ప్రబలిపోతున్నందు వల్ల అంటువ్యాధుల యాజమాన్యం విష యంలో పరస్పర సహకారంతో కూడిన పరిశోధనలు, రోగ నిరోధక టీకాలు, పెరుగుతున్న సామాజిక సమస్యలు మొదలైన వాటి కారణంగా బహుశాస్త్ర విషయాలతో కూడిన విద్య ఆవశ్యకత ఎక్కువవుతోంది. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా, ప్రపంచంలోని మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదుగుతున్న క్రమంలో మానవ విజ్ఞాన శాస్త్రాలకు, కళలకు ఎంతో డిమాండ్ ఏర్పడుతోంది.




నిజానికి వేగంగా మారుతున్న ఉపాధి రంగం, ప్రపంచ జీవావరణ వ్యవస్థల వల్ల పిల్లలు కేవలం నేర్చుకుంటే సరిపోదు, ఎలా నేర్చుకోవాలో అనే దానిని కూడా నేర్చుకోవాల్సి వుంటుందనేది అంతకంతకూ స్పష్టమవుతోంది. అందువల్ల విద్య తక్కువ కంటెంట్తో, తార్కికంగా ఎలా ఆలోచించాలి, సమస్యలను ఎలా పరిష్కరించాలి, సృజనాత్మకంగా ఎలా వుండాలి, బహుశాస్త్ర విషయాలను ఎలా అలవర్చుకోవాలి, పరిశోధనాత్మకంగా ఎలా వుండాలి, మారుతున్న

రంగాలలో నూతన వస్తువును ఎలా అవగాహన చేసుకోవాలి, ఎలా అలవర్చుకోవాలి అనే దిశలో ఎక్కువగా ముందుకు సాగాలి. బోధనాశాస్త్రం విద్యను మరింత అనుభవసహితంగా, సమగ్రంగా, సంఘటితంగా, జిజ్ఞాసను రేకెత్తించేదిగా, శోధనాత్మకంగా, నేర్చుకునే వ్యక్తి కేంద్రంగా, చర్చలపై ఆధారపడేదిగా, సులభమయ్యేదిగా అదే సమయంలో ఆనంద దాయకంగా వుండాలి. పాఠ్యప్రణాళికలో నేర్చుకునేవారి అన్ని రకాల సామ ర్థ్యాలను పెంచేందుకుగాను సైన్సు, గణిత శాస్త్రాల తోపాటు ప్రాథమిక కళలు, వృత్తి నైపుణ్యాలు, మానవ విజ్ఞాన శాస్త్రాలు, ఆటలు, క్రీడలు, ఫిటెనెస్, భాషలు, సాహిత్యం, సంస్కృతి, విలువలు మొదలైనవాటిని చేర్చాలి. విద్యను సమగ్ర మైనదిగా, ఉపయుక్తమైనదిగా, నేర్చుకునేవారి అవసరాలను నెరవేర్చేదిగా, అలాగే వారి వ్యక్తిత్వాన్ని పెంపొందించేదిగా, వారిలో నైతిక విలువలు, హేతుబద్ధత, దయ, సంరక్షించే గుణం పెంపొందించేదిగా, అదేసమయంలో వారిని ఉద్యోగాలకోసం యోగ్యులుగా, ఉపయుక్తమైన వారిగా సంసిద్ధుల్ని చేసేదిగా వుండాలి. చదువు నేర్చుకోవడం వల్ల ఒనగూడుతున్న ప్రస్తుత స్థితికీ- అసలు ఏం కావాలి అనే దానికీ మధ్య - ప్రారంభ బాల్య సంరక్షణ, విద్య మొదలుకుని ఉన్నత విద్య వరకు భారీ సంస్కరణలు చేపడుతూ అత్యంత నాణ్యతను, సమానతను, సమగ్రతనూ తీసుకొస్తూ తప్పనిసరిగా ఏ అగాధం లేకుండా చూడాలి. 2040 నాటికి భారతదేశం కోసం సామాజిక, ఆర్థిక నేపథ్యాలతో నిమిత్తం లేకుండా విద్యార్థులందరికీ అత్యంత నాణ్యమైన విద్యను సమానంగా అందుబాటులోకి తెచ్చే విధంగా అమాధ్యమికమైన విద్యావిధానాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలి. 21వ శతాబ్దంలో జాతీయ విద్యావిధానం 2020 తొలి విద్యావిధానం. ఇది మన దేశంలో పెరుగుతున్న అనేక అభివృద్ధి అవసరాలను నెరవేర్చడం దీని లక్ష్యం. ఈ విధానం భారతదేశపు సంప్రదాయాలను, విలువలను ఆధారంగా చేసుకుంటూనే ఎస్‌ఓజి-4 సహా క్రమబద్ధీకరించడం, నిర్వహించడంతోపాటు అభిలషణీయ మైన లక్ష్యాలతో సంస్కరించి పునర్వ్యవస్థీకరించాలని ప్రతిపాదిస్తోంది. జాతీయ విద్యావిధానం ప్రతి వ్యక్తిలోని సృజనాత్మక సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తుంది. విద్య గ్రహణ సామర్థ్యాలను, అక్షరాస్యతకు, సంఖ్యా శాస్త్రానికి సంబంధించిన పునాది సామర్థ్యాలను, విమర్శనాత్మకంగా ఆలోచించడం, సమస్యలను పరిష్కరించడం మొదలైనవి మాత్రమే కాకుండా సామాజిక, నైతిక, భావోద్వేగపూరితమైన సామర్థ్యాలను, మనోవైఖరులను పెంపొందించడం అనే సూత్రం పై కూడా ఆధారపడింది. ప్రాచీన, సనాతన భారతీయ జ్ఞాన పరంపర, ఆలోచన ఈ విద్యావిధానానికి మార్గనిర్దేశనం చేస్తుంది. భారతీయ ఆలోచనాధార జ్ఞానం, తెలివి, సత్యాలను ఎప్పుడూ పరిగణనలోకి తీసుకుంటూ, తాత్వికతను అత్యున్నత మానవ గమ్యంగా చేసుకుంటూ వచ్చింది. ప్రాచీన భారత దేశంలో విద్య లక్ష్యం కేవలం జ్ఞాన సముపార్జనకు తద్వారా ప్రాపంచిక జీవనానికి, లేదా పాఠశాల అనంతర జీవితానికి సంసిద్ధం చేయడం మాత్రమే కాకుండా పరిపూర్ణమైన జ్ఞాన సాధనకు, స్వీయ ముక్తికి ఉద్దేశించబడింది. తక్షశిల, నలంద, విక్రమసింహ, వల్లభి వంటి ప్రపంచస్థాయి విద్యాసంస్థలు బహుశాస్త్ర విషయ బోధనలో, పరిశోధనల్లో అత్యున్నతమైన ప్రమాణాలు నెలకొల్పి వివిధ దేశాల, విభిన్న నేపథ్యాల మేధావులకు, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాయి. భారతీయ విద్యా వ్యవస్థ చరకుడు, శుశ్రూతుడు, ఆర్యభట్ట, వరహమిహిరుడు, భాస్కరాచార్యులు, బ్రహ్మగుప్త, చాణక్యుడు, చక్రపాణి దత్త, మాధవ, పాణిని, పతంజలి, నాగార్జునుడు, గౌతముడు, పింగళ, శంకరదేవ్, మైత్రేయ, గార్గి, తిరువళ్లువార్ వంటి ఎందరో మహత్తర మేధావులను సృష్టించింది. వాళ్లు గణితశాస్త్రం, ఖగోళశాస్త్రం, లోహశోధనశాస్త్రం, వైద్యవిజ్ఞానం, శస్త్రచికిత్స, సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, నౌకా నిర్మాణం, నౌకాయానం, యోగా, లలిత కళలు, చదరంగం వంటి వైవిధ్య భరితమైన అనేక రంగాలలో ప్రపంచ విజ్ఞానాన్ని పరిపుష్టం చేశారు. భారతీయ సంస్కృతి, తాత్వికత ప్రభావం ప్రపంచం మీద అపారంగా వుంది. ప్రపంచ వారసత్వాన్ని సుసంపన్నం చేసిన వీటిని ముందు తరాల కోసం కేవలం సంరక్షించడమే కాకుండా మన విద్యా ద్వారా పరిశోధించి, మెరుగుపరిచి, నూతన వినియోగం లోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత వుంది. విద్యా వ్యవస్థ మౌలిక సంస్కరణల్లో ఉపాధ్యాయుడు తప్పనిసరిగా కేంద్ర బిందువుగా వుండాలి. అన్ని స్థాయిల్లోనూ అత్యంత గౌరవనీయులైనవారిగా, సమాజానికి ఎంతో అవసర మైనవారిగా వారిని ప్రతిష్టించాలి. ఎందుకంటే భావి భారత పౌరులను నిజంగా తీర్చిదిద్దేది వారే. ఉపాధ్యాయులకు సాధికారత కల్పించేందుకు సాధ్యమైన అన్ని చర్యలూ చేపట్టాలి, వారు తమ ఉద్యోగాన్ని సాధ్యమైనంత సమర్థవంతంగా నిర్వహించేలా సహకారం అందించాలి. నూతన విద్యా విధానం - నాణ్యత, జవాబుదారీతనం తాలూకు ప్రాథమిక అంశాలకు చోటు కల్పిస్తూనే, అన్ని స్థాయిల్లో అత్యంత తెలివైనవారు బోధనా వృత్తిలో ప్రవేశించే విధంగా, వారి జీవనోపాధి, గౌరవం, మర్యాద, స్వయం ప్రతిపత్తులకు భరోసా కల్పించాలి.

నూతన విద్యా విధానం చారిత్రకంగా వెనుకపాఠశాలన, అననుకూల పరిస్థితుల్లో వున్న, తక్కువ ప్రాతినిధ్యం వున్న వర్గాలవారిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ విద్యార్థులందరికీ వారు ఏ ప్రాంతంలో నివసిస్తున్నారనేదానితో నిమిత్తం లేకుండా నాణ్యమైన విద్యను అందించాలి. సమానతను, ఆర్థిక, సామాజిక చైతన్యాన్ని, సమతను సాధించేందుకు విద్య ఒక గొప్ప సాధనం. స్వాభావిక అడ్డంకులు ఎలా వున్నా ఇలాంటి వర్గాల విద్యార్థులందరూ ముందుకొచ్చేలా చర్యలు తీసుకోవాలి, వారు విద్యారంగంలో ప్రవేశించి ముందుకు దూసుకుపోయేలా వివిధ

నిర్ధారిత అవకాశాలను కల్పించాలి. దేశ స్థానిక, ప్రాపంచిక అవసరాలను దృష్టిలో పెట్టుకుంటూ, మన మహత్తర వైవిధ్యాన్ని, సంస్కృతిని గౌరవిస్తూ ఈ అంశాలనన్నింటినీ విద్యావిధానంలో చేర్చాలి. జాతి గౌరవం, ఆత్మవిశ్వాసం, స్వీయ అవగాహన, సహకారం, సమగ్రతలకోసం–భారతదేశం గురించిన జ్ఞానాన్ని, దేశ విభిన్న సామాజిక, సాంస్కృతిక అవసరాలు, అసమానమైన దేశ కళా, భాషా, విజ్ఞాన సంప్రదాయాలు, నైతిక విలువల గురించిన జ్ఞానాన్ని యువతరంలో కల్పించడం చాలా కీలకమైన అంశం.

### గత విధానాలు

విద్యకు సంబంధించిన గత విధానాల అమలు ప్రధానంగా అందుబాటు, సమానత్వాల మీదా దృష్టిపెట్టాయి. 1992లో సవరించపాఠశాలన 1986 నాటి విద్యా విధానం (ఎన్పిఇ 1986/92) తాలూకు అసంపూర్ణంగా మిగిలిపోయిన ఎజెండాను ఈ విద్యావిధానంలో చేర్చడం జరిగింది. 1986/92 నాటి గత విధానం తరువాత చోటుచేసుకున్న కీలక పరిణామం పిల్లల నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009, దానిలోని విశ్వజనీన ప్రాథమిక విద్యకు న్యాయపరంగా వున్న అడ్డంకులను తొలగించడం.

### ఈ విధానం సూత్రాలు

ఈ విద్యా విధానం ఉద్దేశం– ఆరోగ్యవంతమైన నైతిక విలువలతోపాటు తార్కికత, కార్యశీలత, కారుణ్యం, సహానుభూతి, ధైర్యం, లాఘవం, శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మక శక్తి వున్న మంచి మనుషులుగా తీర్చిదిద్దడం. మన రాజ్యాంగం ప్రవచించిన సమానత్వం సమ్మిళితత్వం, బహుత్వం వున్న సమాజ నిర్మాణానికి గాను ఉత్పాదకశీలుల్ని, ఉత్తమ పౌరులను తయారుచేయడమే ఈ విధానం ధ్యేయం. ఉత్తమ విద్యా సంస్థ అంటే ఎక్కడైతే ప్రతి విద్యార్థి తనను ఆహ్వానిస్తున్నట్టు, తన పట్ల శ్రద్ధవహిస్తున్నట్టు భావిస్తారో, ఎక్కడైతే సురక్షిత ప్రేరణాత్మక నేర్చుకునే వాతావరణం వుంటుందో, ఎక్కడైతే విస్తృతమైన విద్యావకాశాలను విభిన్న అనుభవాలను అందించడం జరుగుతుందో, ఎక్కడైతే మంచి మౌలిక సదుపాయాలు, తగిన వనరులు విద్యార్థులందరికీ అందుబాటులో వుంటాయో అదే ఉత్తమ విద్యా సంస్థ అవు తుంది. ఈ గుణాలను సాధించడం ప్రతి విద్యా సంస్థ లక్ష్యం కావాలి. అయితే, అదేసమయంలో అన్ని విద్యా సంస్థల మధ్య, విద్యకు సంబంధించిన అన్ని దశల్లో అద్భుతమైన సమన్వయం, పరస్పర సహకారం వుండాలి.

### మొత్తం విద్యా వ్యవస్థకూ, అందులోని ఆయా విద్యా సంస్థలకు మార్గదర్శకమైన మౌలిక సూత్రాలు:

- ప్రతి విద్యార్థిని గుర్తించడం, గమనించడం, వారిలోని ప్రత్యేక సామర్థ్యాలను పరిరక్షించడం సునిశిత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రతి విద్యార్థిని విద్యయిక, విద్యయికేతర రంగాలలో సమగ్రాంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలి.
- విద్యార్థులందరూ 3వ తరగతి కల్లా పునాదిపూర్వక అక్షరాస్యతను, సంఖ్యా జ్ఞానాన్ని సాధించే అంశానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి.
- సరళత్వం – విద్యార్థులకు తాము నేర్చుకునే అంశాలను, మార్గాలను ఎంచుకోగల సామర్థ్యం సిద్ధిస్తుంది. తద్వారా తమ ప్రతిభ, ఆసక్తిని బట్టి తమ జీవన మార్గాన్ని ఎన్నిక చేసుకోగలుగుతారు.
- హానికరమైన ఆధిపత్యాలను, చదువుకు సంబంధించిన విభిన్న అంశాల మధ్య అగాధాలను, నిర్మూలించేందుకు గాను కళలకూ విజ్ఞాన శాస్త్రాలకూ మధ్య, విద్యా– విద్యేతర కార్యక్రమాల మధ్య,
- వృత్తివిద్య విద్యయిక విద్య మొదలైన వాటి మధ్య ఎలాంటి కఠినమైన విభజనలు వుండకూడదు. అన్ని రకాల జ్ఞానాల మధ్య బహు త్వ ప్రపంచం కోసం సమైక్యతను, సమగ్రతను కాపాడేందుకు విజ్ఞాన శాస్త్రాలు, సామాజిక శాస్త్రాలు, కళలు, మానవ శాస్త్రాలు, క్రీడలు అన్నింటిలోనూ బహుశాస్త్ర విషయాలతో ఒక సమగ్ర విద్యను అందించాలి.
- బట్టీ పట్టడం ద్వారా నేర్చుకోవడం, పరీక్షలకోసం నేర్చుకోవడం కాకుండా భావనాత్మకంగా అర్థం చేసుకోవడంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి.
- తార్కికంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని, కొత్త భావనలను ప్రోత్సహించేందుకు గాను సృజనాత్మకత, తార్కిక (విమర్శనాత్మక) ఆలోచన.
- సహానుభూతి, ఇతర్లను గౌరవించడం, పరిశుభ్రత, మర్యాద, ప్రజాస్వామిక స్ఫూర్తి, సేవాభావం, ప్రభుత్వ ఆస్తులపై గౌరవం, శాస్త్రీయ స్పృహ, స్వతంత్రత, బాధ్యతాయుతంగా వుండటం, సమానత్వం, న్యాయం వంటి నైతిక విలువలు, మానవ విలువలు, రాజ్యాంగ విలువలు.
- బహుభాషావిధానాన్ని పెంపొందించడం – బోధనలో, నేర్చుకోవడంలో భాష ప్రాధాన్యత.
- కమ్యూనికేషన్, సహకారం, సామూహిక పని, తిరిగి ఎదగగల సమర్థత వంటి జీవన నైపుణ్యాలు.
- సంవత్సరాంతంలో పరీక్షలు పెట్టి ప్రతిభను నిర్ణయించే ప్రస్తుత విధానం వల్ల తర్ఫీదు(కోచింగ్) సంస్కృతికే మేలు జరుగుతుంది. దాని బదులు నేర్చుకునే స్థాయిని క్రమబద్ధంగా ఎప్పటికప్పుడు అంచనావేయడంపై దృష్టిని కేంద్రీకరించాలి.
- బోధించడానికి, నేర్చుకోడానికి భాషాపరమైన అడ్డంకులు తొలగించడంలో, దివ్యాంగ విద్యార్థులకు అందుబాటును పెంచడంలో, విద్యా ప్రణాళికా రచనలో, యాజమాన్యంలో

సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించడం.

- విద్య ఒక సమకాలిక అంశం అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రంలో, వైవిధ్యతలో అన్నింటిలోనూ వైవిధ్యతనూ స్థానిక సందర్భాన్నీ గౌరవించాలి. ?
- విద్యారంగంలో విద్యార్థులంతా అభివృద్ధి చెందేందుకు విద్యకు సంబంధించిన అన్ని నిర్ణయాలలో పూర్తి సమదృష్టి, సమ్మిళితత్వం మూలస్తంభం.
- బాల సంరక్షణ, చదవు మొదలుకుని పాఠశాల విద్య, ఉన్నత విద్య వరకు అన్ని స్థాయిల విద్యా పాఠ్యప్రణాళికలో సమన్వయం వుండాలి.
- నేర్చుకునే ప్రక్రియలో ఉపాధ్యాయులు, అధ్యాపక వర్గం కేంద్రబిందువులు. వారి నియామకం, వృత్తిపరమైన నిరంతర అభివృద్ధి, సానుకూల పనిపరిస్థితులు, సేవా స్థితిగతులు.
- స్వయం ప్రతిపత్తి, సుపరిపాలన, సాధికారతల ద్వారా కొత్త మార్పును, 'ఔట్ ఆఫ్ ది బాక్స్' ఉన్నతమైన బయటి ఆలోచనలను ప్రోత్సహిస్తూనే విద్యా వ్యవస్థ సమగ్రతను, పారదర్శకతను, వనరుల సామర్థ్యాన్ని పరిరక్షించేందుకుగాను ఆడిట్, బయటి ప్రకటనల ద్వారా 'సరళమైన-సుదృఢమైన' క్రమబద్ధీకరణ రూపురేఖ/చట్రం.
- అసాధారణమైన విద్యకు, అభివృద్ధికి విశిష్టమైన పరిశోధన ఒక ముందస్తు అవసరం.
- నిరంతర పరిశోధన, విద్యారంగ నిపుణుల క్రమబద్ధ అంచనాల ఆధారంగా ప్రగతిని నిరంతరంగా సమీక్షించడం
- భారతదేశ ప్రతిష్టతో పెనవేసుకుని వుండటం, సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన, ప్రాచీన, ఆధునిక సంస్కృతి, జ్ఞాన వ్యవస్థలు, సంప్రదాయాలు.
- విద్య ఒక ప్రజా సేవ. నాణ్యమైన విద్యను పొందడమనేది ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కుగా పరిగణించాలి.
- ఒక బలమైన, సచేతనమైన ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గణనీయమైన పెట్టుబడులు అదేసమయంలో నిజమైన దాతృత్వ ప్రైవేట్ సంస్థలకు, కమ్యూనిటీ భాగస్వామ్యానికి చోటు కల్పించడం, ప్రోత్సహించడం.

### ఈ విధానం దృక్పథం

భారతదేశాన్ని నిలకడగా ఒక సమాన, శక్తివంత జ్ఞాన వ్యవస్థగా మార్చేందుకు ప్రత్యక్షంగా దోహదపడే భారతీయ మౌలికనీతి, విలువలమీద ఆధారపడిన విద్యా వ్యవస్థను రూపొందించాలని ఈ జాతీయ విద్యా విధానం ఆశిస్తోంది. అందరికీ అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తూ, భారతదేశాన్ని ఒక ప్రపంచ విజ్ఞాన మహాశక్తిగా తయారుచేయడం దీని లక్ష్యం. మన విద్యాలయాల పాఠ్యప్రణాళిక, బోధనాశాస్త్రాలు విద్యార్థులలో ప్రాథమిక విధులపట్ల, రాజ్యాంగ విలువలపట్ల గౌరవాన్ని, దేశంపై అంకితభావాన్ని, మారుతున్న ప్రపంచంలో తమ పాత్ర, బాధ్యత గురించిన చైతన్యాన్ని, అవగాహనను పెంపొందించేవిధంగా వుండాలని ఈ విధానం భావిస్తోంది. విద్యార్థులలో భారతీయులమైనందుకు అణువణువునా గర్వపడేతత్వాన్ని, కేవలం ఆలోచనల్లోనే కాకుండా ఆచరణలో, స్ఫూర్తిలో, తెలివిలో, పనుల్లో అది కనిపించేలా, వారి జ్ఞానాన్ని, నైపుణ్యాలను, విలువలనుబీ అలాగే మానవ హక్కులు, నిలకడతో కూడిన ప్రగతి, జీవనం నిమిత్తం బాధ్యతాయుతమైన అంకితభావాన్ని పెంపొందించేవిధంగా వుండాలన్నది, తద్వారా వారు నిజమైన ప్రపంచ పౌరులుగా ఎదిగేందుకు దోహదపడాలన్నది ఈ విద్యావిధానపు దృక్పథం. ❑

## విద్యా వికాసంతోనే పురోగమనం

(54వ పేజీ తరువాయి)

బాలలందరికీ ప్రాథమిక విద్య సక్రమంగా సమకూరితేనే ఆర్థికాభ్యున్నతి ఒనగూడుతుందని, గతంలో ప్రపంచబ్యాంకు, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థలు ఉద్బోధించాయి. పిల్లల ప్రవేశాల శాతం, పాఠశాలలో పెరుగుతున్న ప్రమాణాల పతనం ఆందోళన కలిగిస్తున్నాయి. శక్తివంతమైన సమాజాన్ని నిర్మించ డంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకం. ప్రైవేట్ పాఠశాలల్లో ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ కోర్సుల పేరుతో ఒత్తిడితో కూడిన విద్యా విధానం వల్లే నేటి విద్యార్థులు మనోధైర్యం, ఆత్మ విశ్వా సాన్ని కోల్పోతున్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే క్రమ శిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, పెద్దలపట్ల గౌరవం, పరిసరాల ను శుభ్రంగా ఉంచుకోవటం, సమయం విలువ వంటివి నేర్పించాలి. అప్పుడే విద్యార్థులు చదువుల్లో రాణిస్తారు. ఇటీవల జాతీయ విద్యా విధానంపై కస్తూరి రంగన్ కమిటీ సమర్పించిన నివేదిక ప్రభావం దేశంలో 50 శాతం ప్రజలపై వుంటుందని అంచనా. ప్రాథమిక పాఠశాలస్థాయి నుంచి ఉన్నత విద్య వరకూ కస్తూరి రంగన్ కమిటీ సిఫార్సులు చేసింది. విద్యారంగంపై పెట్టుబడులను లాభాల దృష్టితో చూడరాదని కమిటీ సూచించిం ది. విద్యారంగంలో పెట్టుబడులను పెంచాల్సిన అవసరం ఎంతై నా ఉందని ముసాయిదాలో పేర్కొనడం విశేషం. విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టిన ఖర్చు పదేళ్ళ వ్యవధిలో 10 నుంచి 20 శాతం పెరిగిందని కమిటీ వివరించింది. గడచిన ఐదేళ్లలో విద్యారంగంలో పెట్టుబడులు స్థూల జాతీయోత్పత్తి (జిడిపి)లో 3 శాతమే. కస్తూరి రంగన్ కమిటీ సిఫార్సులు అమ లు జరిగితే విద్యా శాఖకు నూతనోత్తేజం ఖాయం. చదువంటే పిల్లవాడికి గుదిబండగా మారకుండా, నైతిక విలువలు, జీవన నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఉండాలి. అప్పుడే ఆజాద్ కలలు సాకారం అవుతాయి. ❑

జాతీయ విద్యా విధానం 2020

# కేంద్ర విద్యా విధానం పెద్ద వెనకడుగు



- ప్రభాత్ పట్నాయక్

**నూతన విద్యా విధానం వంటి పత్రాలలో మనం కొన్ని గంభీరంగా కనపడే ప్రకటనలకు, కొత్తగా ప్రతిపాదిస్తున్న మార్పులకు తేడా గమనించాలి. 'ప్రజలందరికీ విద్య', 'జీడీపీలో 6 శాతానికి తగ్గకుండా విద్యారంగానికి కేటాయించాలి' వంటివి ఇటువంటి ఉత్తుత్తి ప్రకటనలే. వాటిని సాధించడానికి నిర్దిష్టమైన ప్రతిపాదనలు కానీ, కార్యాచరణ ప్రణాళిక కానీ లేకుండా కేవలం లక్ష్యాలను ప్రకటించడం అంటే గాలి కబుర్లేనని మనం గ్రహించాలి. ఈ సంగతి గమనించ నందు వల్లే కొందరు విద్యా రంగంలో నిపుణులైనప్పటికీ, బీజేపీ ప్రభుత్వం ప్రకటించిన నూతన విద్యా విధానంలో చాలా అంశాలు స్వాగతించదగ్గవి అంటూ స్పందిస్తున్నారు. వాస్తవానికి ఈ విద్యా విధానం పూర్తిగా తిరోగమన దిశలో ఉంది.**

సమ సమాజానికి పునాది వేయవలసిన విద్యా విధాన మౌలిక లక్ష్యం నుంచి వెనకడుగు వేయడమే ఈ నూతన విద్యా విధాన (ఎన్ఈపీ) సారాంశం. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతులను విద్యా రంగానికి దూరం చేయడం ఈ నూతన విధానంలో కనపడే పెద్ద వెనకడుగు. సామాజికంగా వెనకబడిన తరగతుల రక్షణ కోసం రూపొందిన రిజర్వేషన్లు వంటి గ్యారంటీ చర్యల గురించిన ప్రస్తావన ఏదీ ఈ విధాన పత్రంలో మనకు కనిపించదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నేరుగా నిర్వహించే జేఎన్‌యూ వంటి విశ్వవిద్యాలయాల్లో రిజర్వేషన్లను అమలు జరపకుండా ప్రభుత్వమే నీరుగారుస్తున్న తీరు గమనిస్తే ఈ విధానపత్రంలో దళిత, ఒబీసీ తరగతుల విద్యార్థులను విద్యా రంగం నుంచి పక్కకు నెట్టివేసే ధోరణి వెనుక ప్రభుత్వ పాత్ర స్పష్టంగా కానవస్తుంది.

ఎన్ఈపీ ప్రైవేటీకరణను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నది. ఆర్థిక అంశాలతో సహా ఇతర విషయాలలో స్వయం ప్రతిపత్తిని కల్పించాలన్న ప్రతిపాదన సారాంశం ఇదే. అధిక సంఖ్యలో కళాశాలలకు ఈ స్వయం ప్రతిపత్తిని కల్పించాలన్న ప్రతిపాదన అమలు జరిగితే ఆ సంస్థలన్నీ ఇక ముందు అధిక ఫీజులను వసూలు చేయడం ప్రారంభిస్తాయి. దాని ఫలితంగా పేద కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులు, అణగారిన తరగతులకు చెందిన విద్యార్థులు ఈ కళాశాలలలో అడుగుపెట్టే వీలుండదు. అటువంటి పేద విద్యార్థుల కోసం ఉపకార వేతనాలు ఉంటాయి కదా అని ఈ విధానాన్ని సమర్థించే వారు వాదించవచ్చు. ఒకసారి స్వయంప్రతిపత్తి ఇచ్చాక కొందరికి స్కాలర్‌షిప్పులు ఇవ్వడం అంటే ఆ మేరకు తక్కిన విద్యార్థుల నుంచి అదనంగా ఫీజు వసూలు చేయడమే అవుతుంది. అప్పుడు 'మా డబ్బుతో మీరు చదువుతున్నారు' అనే విధంగా కొందరు సంపన్న తరగతుల విద్యార్థులు మరికొందరు విద్యార్థులను చిన్నచూపు చూడటం, వారిని వేరుగా పెట్టడం జరుగుతుంది. విద్యార్థులు అందరిలోనూ ఒక సమభావన నెలకొనాల్సిన విద్యా సంస్థలలో ఇటువంటి చీలికలు అవాంఛనీయ పరిస్థితులకు దారి తీస్తాయి. ప్రజాధనంతో, ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లతో నడిచే విద్యాసంస్థలు లేకుండా చేయాలనేది ఈ నూతన విద్యా విధానపు లక్ష్యంగా ఉంది. అప్పుడే నయా ఉదారవాదం నిర్దేశంచే విద్యా వ్యాపారానికి ప్రాతిపదిక ఏర్పడుతుంది. అందువలన పేద తరగతుల విద్యార్థులు చదువులకు దూరమైనా అవుతారు, లేకపోతే రెండవ తరగతి విద్యార్థులుగా తక్కిన విద్యార్థుల చేత చిన్నచూపు చూడబడుతూ చివరికి ఆ వివక్షను తట్టుకోలేక ఏకంగా చదువు మానేసే స్థితికి నెట్టబడతారు.

ముసాయిదా విద్యా విధానం-2019లో దాతృత్వ స్వభావం లేని ప్రైవేటు విద్యా సంస్థలను ప్రోత్సహించరాదన్న అర్థం వచ్చేలా కొన్ని వాక్యాలున్నాయి. ఇప్పుడు తాజాగా ప్రకటించిన విద్యా విధాన పత్రంలో అటువంటి వాక్యాలన్నీ తొలగించ బడ్డాయి. ఇదొక ఆసక్తి కలిగించే వాస్తవం. అదేవిధంగా ముసాయిదాలో విద్యా హక్కు చట్టానికి సంబంధించిన ప్రస్తావనలు ఏవైతే ఉన్నాయో వాటిని తుది పత్రంలో పూర్తిగా తొలగించారు. మన పరిశీలన ప్రకారం ఈ నూతన విధానం ఫలితంగా పలువురు విద్యార్థులు విద్యారంగం నుంచి వైదొలగే అనివార్య పరిస్థితులు ఏర్పడతాయి. ఇలా వైదొలగడాన్ని 'సర్దుబాటుకు వీలుండే విధానం' అనే మాటలతో కప్పిపుచ్చి మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. ఈ విధానంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సును ప్రతిపాదించారు. దాని వెనుక కారణాలు ఏమిటో స్పష్టతలేదు. ఇటువంటి ప్రతిపాదనే యూపీఏ-2 హయాంలో కపిల్ సిబాల్ చేసినప్పుడు దానికి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మోడీ ప్రభుత్వం తొలివిడత అధికారంలోకి రాగానే స్మతి ఇరానీ విద్యామంత్రిగా ఉండి ఆ ప్రతిపాదనను వెనక్కి తీసుకున్నారు. అప్పుడది కేవలం ఒక్క ఢిల్లీ యూనివర్సిటీకి మాత్రమే పరిమితంగా చేసిన ప్రతిపాదన. దానిని వెనక్కు తీసుకున్న

బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు ఏ కారణాలనూ వివరించకుండానే ఏకంగా దేశం మొత్తానికే ఆ నాలుగేండ్ల డిగ్రీ కోర్సును విస్తరిస్తూ ప్రతిపాదన చేశారు. ఈ కొత్త ప్రతిపాదన ప్రకారం ఏ విద్యార్థి అయినా ఒక ఏడాది లేదా రెండేండ్లు చదివాక ఇక కొనసాగించకుండా మధ్యలోనే ఆగిపోతే అటువంటి వారికి ఒక ఏడాది పూర్తి చేస్తే సర్టిఫికెట్, రెండేండ్లు పూర్తి చేస్తే డిప్లొమా ఇస్తారు. అంటే ఈ నూతన విద్యా విధానం డిగ్రీ చదువును మధ్యలో ఆపివేసి అర్థాంతరంగా వైదొలగడాన్ని అధికారికంగా ప్రోత్సహిస్తున్నదన్న మాట. డ్రాపౌట్లు లేకుండా నివారించడం ఎలా అన్నది వదలిపెట్టి ఆ డ్రాపౌట్లనే చట్టబద్ధం చేయడానికి పూనుకున్నదన్నమాట. ఆ విధంగా ఆగిపోయే వారికి ఓదార్పుగా ఓ సర్టిఫికెట్ గాని, ఓ డిప్లొమా గాని ఇవ్వనున్నారు. ఆ సర్టిఫికెట్లతో వారికెటువంటి ఉద్యోగాలూ వచ్చేది లేదు. పూర్తి కాలం కాలేజీలో చదవకుండా మధ్యలో ఆగిపోయినందు వల్ల వారికి ఎటువంటి విజ్ఞానమూ అదనంగా లభించదు. కాలేజీ జీవితం ద్వారా వారెటువంటి ప్రయోజనకరమైన అనుభవాన్నీ పొందజాలరు. మొత్తంగా చూస్తే ఈ నూతన విద్యా విధానం వలన చాలా మంది అరకొర చదువుతో ఆగిపోడానికి, తాము చదువుకున్నామనే భ్రమలు వారికి కలగడానికి దారితీస్తుంది తప్ప ఆ 'చదువు'వల్ల వారికి ఎటువంటి ప్రయోజనమూ ఒనగూరదు. ఇటువంటివా రంతా అత్యధికులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన తరగతుల నుంచి ఉంటారని మనం స్పష్టంగానే గ్రహించవచ్చు.

స్వాతంత్ర్యం సాధించినప్పుడు మనదేశం అన్ని ప్రాంతాల, అన్ని తరగతుల ప్రజలకూ విద్య అందుబాటులోకి తీసుకుని రావాలన్న లక్ష్యం నిర్దేశించుకుంది. ఆనాటి నూతన చైతన్యానికి ఇది సంకేతం. ఆనాటి లక్ష్యం నుంచి ఇప్పుడీ కొత్త విధానం పూర్తిగా వైదొలగినట్టే. అదే విధంగా ఉపాధి అవకాశాలను కల్పించే కోర్సులన్న పేరుతో ఒకేషనల్ విద్య వైపుగా ఎక్కువ మందిని నెట్టడం ఈ విధానంలో కనపడుతుంది. సాధారణ విద్యను కనీసస్థాయి వరకూ అభ్యసించకుండానే, అందుకు అవసరమైన కాలం ఉమ్మడిగా చదవకుండానే చిన్న పిల్లలను కూడా ఒకేషనల్ విద్యవైపు నెట్టడం బట్టి ఈ ప్రభుత్వం యువతకు విద్యగరపవలసిన తన బాధ్యత నుంచి వైదొలగదలచుకుందని మనకు అర్థం అవుతోంది. కొద్దిపాటి శిక్షణనిచ్చి దానితో సరిపెట్టుకుని ఉపాధి కోసం వేటలో పడమని యువతకు ఈ ప్రభుత్వం సూచిస్తోంది. పాఠశాల విద్యలో తొలి సంవత్సరాలలో పిల్లలు తమ తమ మాతృభాషలలో చదువుకోవాలని, ఆ భాష ఆ రాష్ట్రం యొక్క అధికార భాష కాకున్నా పిల్లలు మాత్రం తమ మాతభాషలోనే చదువుకోవాలని నూతన విద్యా విధానం చెప్తోంది. ఇది మంచిదే (మన రాష్ట్రంలో సవర, కోయ భాషలలో చదువు నేర్పే విధానం కొన్నిచోట్ల అమలులో ఉంది). అయితే ఆ విధంగా చదువుకున్న వారు తర్వాత కాలంలో ఇతరులతోపాటు దీటుగా అధికార భాషా మాధ్యమంలో చదువుకోవాలన్నా, తక్కినవారితో పాటు పోటీ పడగలిగేలా ఉండాలన్నా అందుకు కొన్ని అదనపు చర్యలు అవసరం. అటువంటి వారికి పైచదువులలో రిజర్వేషన్లు కల్పించడం అవసరం. అటువంటి చర్యలేవీ ఈ నూతన విధానంలో ప్రతిపాదించలేదు. దీని ఫలితంగా తమ తమ మాతృభాషల్లో (అధికార భాష కాని స్థానిక భాషల్లో–కోయ, సవర వగైరా) చదువుకునే పిల్లలు ఇక ఆ స్థాయిని దాటిపై చదువులు నేర్చుకోలేని దుస్థితిలో పడిపోతారు. ప్రాథమిక స్థాయితోనే వారి చదువులు ముగిసిపోతాయి.

నూతన విద్యా విధానం ఆ విధంగా విద్యా రంగంలో ఉన్నత తరగతుల విద్యార్థులకు తక్కిన వారికి మధ్య ఒక చీలికను తీసుకువస్తుంది. ఇది ఏమాత్రమూ సహించరాని విషయం. ఇంతటితో ఆగక, ఆ చీలికను సమర్థించే తాత్విక దృక్పథాన్ని కూడా ఈ నూతన విధానం ముందుకు తెచ్చి ప్రజలు ఈ చీలికలను ఆమోదించేటట్టు వారిని ప్రభావితం చేస్తుంది. 'భారతీయత' ఒక గర్వించదగ్గ వారసత్వం అని ప్రతీ విద్యార్థీ భావించే విధంగా చేయాలన్నది ఒక లక్ష్యంగా ప్రకటించారు. అయితే మన సంస్కృతిలో వారసత్వంగా మనకు అత్యంత అమానవీయమైన అంటరానితనం అనేది సంక్రమించింది. ఇటువంటి అంశాల పట్ల ఎవరైనా ఏవిధంగా గర్వపడగలరు? అందుకే సిలబస్ నుంచి అటువంటి వాస్తవిక అంశాలను మరుగుపరిచి మన భారతీయ వారసత్వాన్ని 'అందంగా కనపడేలా' సవరించనున్నారు.

'నిష్కామ కర్మ' అనేది మనకు సంక్రమించిన ఇంకొక తాత్విక వారసత్వం. వ్యక్తిగతంగా ఎవరికి వారు ఈ దష్టిని అలవరచుకోవడం అనేది వారి ఇష్టం. కాని దానినే విద్యార్థులకు ఒక సిలబస్‌లో భాగంగా బోధిస్తే అది అనివార్యంగా దోపిడీని కప్పిపుచ్చేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. ఈ 'నిష్కామకర్మ' భావన తలకెక్కిన కుర్రవాడు తన తండ్రి గనుక జీతం పెంచమని సమ్మె చేస్తే ఆ సమ్మెను ఎట్టి పరిస్థితిలోనూ బలరచదువిద్య యొక్క ప్రయోజనం ఇప్పుడున్న ప్రపంచంకన్నా మెరుగైన ప్రపంచాన్ని రూపొందించుకోవడం. అలా జరగాలంటే ఇప్పుడున్న ప్రపంచంలోని పరిస్థితుల పట్ల విద్యార్థులకు అసంతప్తి కలగాలి. అప్పుడే వారు దానిని మెరుగుపరిచేందుకు సిద్ధమౌతారు. అలా గాక, ఇప్పుడున్న పరిస్థితుల పట్ల, మరీ చెప్పాలంటే ఇంకా పాతకాలం నాటి పరిస్థితుల పట్ల సంతప్తిని కలిగించి సర్దుబాటు ధోరణిని ప్రోత్సహిస్తే అటువంటి విద్యా విధానం ఒక తిరోగమన దిశ వైపే మనల్ని నడిపిస్తుంది. ఈ నూతన విద్యా విధానం అటువంటిదే. ఈ విద్యావిధానంలో

విద్యార్థులకు వారి ప్రాథమిక హక్కుల గురించి ఏమీ బోధించరు. కేవలం వారి ప్రాథమిక విధుల గురించి మాత్రమే బోధిస్తారు. ఈ విధాన పత్రం మొత్తం మీద 'లంగివుండడం' అనే స్వభావాన్ని విద్యార్థులకు ఎక్కించడమనేదే అంతర్లీన సూత్రంగా ఉంది. ఉన్నత తరగతులకు చెందిన విద్యార్థులేమో అధికార పదవులు పొంది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆదేశాలకు లంగి వుంటూ వ్యవహరిస్తారు. అటువంటి అవకాశాలేవీ అందుబాటులోకి రాని వెనుకబడిన సామాజిక, ఆర్థిక తరగతుల విద్యార్థులంతా ఈ వ్యవస్థకు లంగి పడివుండే శ్రామికవర్గంలో చేరుతారు. ఇంకోపక్క నానాటికీ ఉద్యోగావకాశాలు తగ్గిపోతుండడంతో అలా లంగి పడివుండే స్వభావమూ పెరుగుతుంది. ఈ పరిస్థితుల్ని ఎదిరించి పోరాడే మేథోపరమైన శక్తియుక్తులూ సన్నగిల్లుతాయి. ఇదే ఈ నూతన విధాన రూపకర్తల అసలు లక్ష్యం. మన దేశానికేగాదు, ఏదేశానికీ బత్తిగా పనికిరాని విధానం ఇది.

'సర్దుబాటుకు వీలుండే విధానం', 'అందరికీ అవకాశాలు', 'విద్యార్థులపై భారం తగ్గించడం' వంటి పదాల మాటున వాటికి పూర్తి వ్యతిరేకదిశలో ఫలితాలు వచ్చే విధానాలను తీసుకు వస్తున్నారు. ఎక్కువమంది విద్యకు దూరమవడమే గాక, అలాదూరం కావడానికి వారు సర్దుకుపోయే విధంగా తయారు చేయబడతారు. ఇంకోవైపు నుంచి చూస్తే ఈ విధానం ఇంకా బాగా అర్థమౌతుంది. ఇప్పటి పెట్టుబడిదారీ వ్యవస్థకు ఒకే మూసలో పోసిన చదువు నేర్పడం అవసరం. అదే భూస్వామ్య సమాజంలోనైతే ఎక్కడి వారక్కడే పనుల్లో కుదురుకునేవారు. తమ స్వస్థలాలను వదిలిపెట్టడం అరుదు. కానీ ఇప్పుడు పెట్టుబడిదారీ వ్యవస్థకు ఏ ప్రాంతానికి చెందినవాడైనా ప్రపంచంలో ఎక్కడికైనా పోయి పనిచేయడానికి సిద్ధపడే కార్మికులు కావాలి. అందుకే ప్రపంచమంతటా ఒకే విద్యా విధానం ఉండాలన్న నినాదాన్ని పెట్టుబడిదారులు ముందుకు తెస్తున్నారు (మన పాలకులు మనకు ప్రపంచ స్థాయి విద్యను నేర్పుతామంటూ చెప్పి విద్యావ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారు) కానీ స్వతంత్ర భారతదేశం కోరుకున్నది ఈ తరహా విధానం కాదు. ఆయా ప్రాంతాల, తరగతుల ప్రత్యేకతలను, అసమానతలను గ్రహించి వాటిని అధిగమించేందుకు అవసరమైన సామర్థ్యాన్ని పొందగలగాలి. కానీ నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడికి ఏమేరకు అవసరమో ఆ మేరకు మాత్రమే చదువు నేర్పి, తన దోపిడీని ఎల్లకాలమూ కొనసాగించడానికి వీలుగా ఎలాంటి ప్రతిఘటనా లేని పరిస్థితులను నెలకొల్పడం విద్యా విధాన లక్ష్యంగా ఉంటుంది. ఏయే హక్కులను, అవకాశాలను నిరాకరిస్తున్నదో, ఏయే అంశాలలో ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోజూస్తున్నదో పరిశీలిస్తే అప్పుడు ఈ నూతన విద్యా విధానం అసలు రంగు ఏమిటో బోధపడుతుంది. ❑

## బనారస్ వర్సిటీలో 'భూత వైద్యం' కోర్సు

దెయ్యం పట్టుకుంది.. దయ్యాలను చూశా.. అని చెప్పడం మనం చూస్తూనే ఉంటాం. ఇలాంటి వారిని మానసిక రోగులుగా పరిగణిస్తాం. ఇలాంటి వారిలో దయ్యాలను వదిలిస్తామంటూ కొందరు మూఢ నమ్మకాలను పాటిస్తున్నారు. అయితే.. ఇలా ప్రవర్తించే వారికి ఎలా చికిత్స అందించాలి? వారిలో మానసిక ప్రశాంతత ఎలా నెలకొల్పాలి? అన్న అంశాలు నేర్పించేందుకు బనారస్ హిందూ వర్సిటీ కీలక నిర్ణయం తీసుకుంది. భూత వైద్యం పేరుతో ఆరు నెలల సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ జనవరి నుంచి కోర్సు ప్రారంభం కానుంది. వర్సిటీలో ఆయుర్వేద కోర్సును బోధిస్తున్న అధ్యాపకులే ఈ కోర్సును బోధించనున్నారు.



## ఎన్‌సీఆర్‌టీ తాజా తొలగింపులు

తాజాగా విడుదలైన ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల్లో మరిన్ని చాప్టర్లను తీసేశారు. పీరియాడిక్ టేబుల్ గురించి చాప్టర్‌ను తీసేసినట్లు తెలుస్తోంది. సైన్స్ పాఠ్య పుస్తకం నుంచి పర్యావ రణ సమతుల్యత, ఇంధనం గురించి అధ్యాయాలను తొలగించారు. ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం సవాళ్లు, రాజకీయ పార్టీలు లాంటి అధ్యాయాలను కొత్త బుక్స్ నుంచి పూర్తిగా తీసేశారు.

# విద్యను పేదలకు దూరం చేయడమే మోడీ లక్ష్యం



- కె.ఎస్.లక్ష్మణరావు

**పేదలకు విద్యను దూరం చేయడమే ప్రధాన లక్ష్యంగా మోడీ ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తెచ్చిందని కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు విమర్శించారు. సంస్కరణల ముసుగులో విద్యా రంగాన్ని మరింతగా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు పూనుకుంటున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానం వల్ల కలిగే నష్టాలు ఆయన మాటల్లో..**

**ప్రశ్న : నూతన విద్యా విధానం తేవడంలో మోడీ ప్రభుత్వం అజెండా ఏమిటి?**

జవాబు : ప్రాథమిక విద్య నుంచి ఉన్నత స్థాయి విద్య వరకు ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేయడంతో పేదలకు విద్యను దూరం చేయాలనేది ప్రధాన అజెండా. దీనిని అమలు చేసేందుకు నూతన విద్యా విధానాన్ని తెరపైకి తెచ్చారు. దీనిని ప్రతి ఒక్కరు గమనించాలి.

**ప్ర : నూతన విద్యా విధానంలో కీలక అంశాలు ఏమిటి.?**

జ : కేంద్ర ప్రభుత్వం 2020 జూలై 29న నూతన విద్యా విధానాన్ని ప్రకటించింది. దీనిని ఎన్ఇపి 2020 అంటారు. చరిత్రలో చూస్తే భారతదేశంలో 30 ఏళ్లకు ఒకమారు విద్యా విధానంలో మార్పులు చోటు చేసుకోవడం మనం చూస్తాం. 1948లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సిఫార్సుల ఆధారం గాను, 1966లో కొఠారి కమిషన్ నివేదిక ఆధారంగాను, 1986లో ప్రధాని రాజీవ్ గాంధీ హయాంలో మరోమారు విద్యా విధానం ప్రకటించారు. ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరి రంగన్ అధ్యక్షతన మోడీ ప్రభుత్వం ఒక కమిటీ వేశారు. దాని ఆధారంగా విద్యా విధానాన్ని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఏ విద్యా విధానమైనా కొన్ని మౌలిక లక్షణాలను కలిగి ఉంటుంది. గతంలో వచ్చిన వాటిల్లో ఇది కనిపిస్తుంది. కానీ మోడీ ప్రభుత్వంలో వచ్చిన దానిలో అలాంటివి లేవు. ఇది కేవలం 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఎలా సాధించాలి. నైపుణ్యాలను ఎలా పెంచాలని మాత్రమే ఈ విధానంలో పేర్కొంది. ఇది చాలా దుర్మార్గమైన విషయం. ఎందువల్ల అంటే విద్యా విధానం కూడా రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలి. అయితే మోడీ ప్రకటించిన దానిలో ఎలాంటి రాజ్యాంగ లక్ష్యాలను పేర్కొనలేదు.

**ప్ర : రాజ్యాంగ లక్ష్యాలు ఏమి ఉండాలని భావిస్తున్నారు.?**

జ : సమాఖ్య విధానం, లౌకిక విధానం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ఆర్థిక, సామాజి, రాజకీయ న్యాయం, మరి ముఖ్యంగా సామాజిక న్యాయం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత అనేవి రాజ్యాంగ లక్ష్యాలు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితుల్లో సమాఖ్య విధానాన్ని, లౌకిక విధానాన్ని కాపాడుకోవడం, తద్వారా సామాజిక న్యాయాన్ని సాధించడం అనేవి చాలా ముఖ్యమైన అంశాలు. ఇవి విద్యారంగ లక్ష్యాలుగా ఉండాలి. విచిత్రం ఏమిటంటే నూతన విద్యా విధానంలో వీటికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. దీన్ని ముక్తకంఠంతో ప్రతి ఒక్కరూ ఖండించాలి. రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా మాత్రమే విద్యా విధానం ఉండాలి.

**ప్ర : ఈ విధానంలో ప్రమాదకర అంశాలు ఏమిటి.?**

జ : నూతన విద్యా విధానాన్ని స్థూలంగా పరిశీలిస్తే అంతర్లీనంగా మూడు 'సి'లు కనిపిస్తాయి. ఒకటి సెంట్రలైజేషన్ (కేంద్రీకరణ), రెండోది కమర్శలైజేషన్ (వ్యాపారీకరణ), మూడోది కమ్యునలైజేషన్(కాషాయీకరణ). ఈ మూడు భావాలు అంతర్లీనంగా కనిపిస్తాయి. వీటిని కాస్త లోతుగా ఆలోచిస్తే.. మొదటి సి..సెంట్రలైజేషన్.. అంటే నూతన విద్యా విధానం ద్వారా విద్యా రంగంపైన కేంద్రం తమ ఆదిపత్యాన్ని పెంచుకోవాలనేది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. వాస్తవంగా విద్యా అనే అంశం రాజ్యాంగం రాసినప్పుడు రాష్ట్ర జాబితాలో ఉంది. 1976లో దీనిని ఉమ్మడి జాబితాలోకి మార్చారు. దీనిపైనా నాడు వ్యతిరేకించాం. ప్రస్తుతం విద్యా రంగాన్ని తన ఆధిపత్యంలోకి తెచ్చుకునేందుకు మోడీ ప్రభుత్వం ఆరాట పడు తోంది. దానిలో భాగంగానే నూతన విద్యా విధానంలో కేంద్రం ఆధిక్యత ఉండే విధంగా అంశాలను చొప్పించడం జరిగింది.

**ప్ర : వ్యాపారీకరణను ఎలా అర్థం చేసుకోవాలి.?**

జ : 65 పేజీల విద్యా విధానం డాక్యుమెంటన్‌ను పరిశీలిస్తే ఎక్కడా ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నట్లు మోడీ ప్రభుత్వం చెప్పలేదు. ఇది లేకపోగా ప్రైవేటు సంస్థలు కొనసాగాలి, లాభాపేక్ష లేకుండా స్వార్థరహితంగా పని చేయాలనే సూక్తి

ముక్తావళిని వెల్లడించింది. గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్ నేపథ్యం లో కార్పొరేట్ విద్యాసంస్థలు డామినేట్ చేస్తున్న పరిస్థితుల్లో ప్రైవేటీకరణ వద్దంటే ఆగేది కాదు. ఈ నేపథ్యంలో ప్రైవేటు, కార్పొరేటు విద్యా రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశాన్ని కేంద్రం స్పష్టం చేసింది.

**ప్ర : విద్యను కాషాయీకరణ చేయనున్నారా.?**

జ : మోడీ అసలు అజెండా ఇది. విద్యా విధానం ముసుగులో కాషాయీ కరణ చేయనున్నారు. మత తత్వానికి దారి తీసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. యోగా విద్యను ప్రోత్సహించడం, సంస్కృతానికి పెద్ద పీట వేయడం, పాఠ్యాంశాల్లో పెద్ద ఎత్తున మార్పులు తేవాలనేది స్పష్టంగా పేర్కొన్నారు. తద్వారా మతతత్వాన్ని పెంచాలనేది వీరి ఎత్తుగడగా చెప్పొచ్చు. ఇలాంటి అశాస్త్రీయమైన పద ంది. మేధ్ధాతిలో నూతన విద్యా విధానం ఉంది కాబట్టే దేశ వ్యాప్తంగా దీనిపై వ్యతిరేకత వస్తో వులు, విద్యా వేత్తలు, అభ్యుదయ వాదులు దీనిని వ్యతిరేకిస్తున్నారు.

**ప్ర : ప్రీప్రైమరీ విద్యను మోడీ ప్రభుత్వం ఎలా నిర్వహిస్తోంది ?**

జ : పాఠశాల విద్యకు సంబంధించి ఒక ప్రధాన మార్పును కేంద్రం సూచించింది. ఆ మార్పు ఏమిటంటే.. గత 30 ఏళ్లుగా భారతదేశంలో 10 ప్లస్ 2 ప్లస్3 అనే విధానం కొనసాగు తోంది. దీనికి విరుద్ధంగా మోడీ ప్రభుత్వం 5 ప్లస్, 3 ప్లస్, 3 ప్లస్4 విధానాన్ని ప్రకటించింది. అంటే ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ విద్యారంగంలోకి తీసుకొని రావడంతో పాటు ఇంటం (ప్లస్ టు)ను పాఠశాల విద్యలో ఉండాలని చెప్పారు. అయితే ఈ రెండింటినీ ఆహ్వానిస్తాం. ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ప్రభుత్వ విద్యారంగంలో ఉండాలని ఎప్పటి నుంచో కోరుతున్నాం. కానీ సమస్య ఏమిటంటే ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌ను నెరవేర్చడానికి ఒక నిర్దిష్టమైన వ్యవస్థను ఈ నూతన విద్యా విధానం ప్రతిపాదించ లేదు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌ను నెరవేరుస్తామని కేంద్రం చెబుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల లక్ష్యాలు వేరు. వాటి ప్రధానమైన విధి పిల్లలకు, తల్లులకు పోష క ఆహార్ని అందించడం. మాల్ న్యూట్రిషన్ లేకుండా చేయడం. ఇలాంటి బృహత్తర విధులు నిర్వహిస్తున్న కేంద్రాలకు ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్ నిర్వహణను అప్పగించడం శాస్త్రీయ మైంది కాదు. అందువల్ల దీనిని వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది.

**ప్ర : ప్రీప్రైమరీ వ్యవస్థను ఎలా బలోపేతం చేయాలి ?**

జ : ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌ను విద్యలో భాగం చేసి, దాని నిర్వహణ కోసం ప్రత్యేకమైన వ్యవస్థను అభివృద్ధి చేయాలి. ట్రైన్డ్ టీచర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అలా లేకుండా చేస్తే అది నిర్థిష్టంగా నడిచే అవకాశం లేదు. 5ప్లస్, 3ప్లస్, 3ప్లస్4 విధానాన్ని అమలు చేయాలి. ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌ను విద్యా రంగంలో భాగం చేయాలంటే జాతీయ విద్యా హక్కు చట్టాన్ని సవరణ చేయాలి ఉంటుంది. జాతీయ విద్యా హక్కు చట్టం ప్రకారం 6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలకు చదువు చెప్పాలని నిర్థేశిస్తోంది. కానీ మోడీ ప్రభుత్వం 3 నుంచి 18 ఏళ్లలోపు వారికి చెప్పాలంటోంది. దీనికి అనుగుణంగా జాతీయ విద్యా హక్కు చట్టాన్ని పార్లమెంట్‌లో సవరణ చేసి ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌ను నిర్వహించేందుకు ప్రత్యేకమైన వ్యవస్థను, సుశిక్షితులైన ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలి. అప్పుడు మాత్రమే అది విజయవంతంగా నడిచే అవకాశం ఉంటుంది. ఆ రకంగా కేంద్రం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

**ప్ర : ఉన్నత విద్యా రంగంలో ఎలాంటి మార్పులు తేనున్నారు.?**

జ : ఉన్నత విద్యా రంగానికి సంబంధించి అనేక మార్పులు సూచిస్తోంది. ఈ మార్పులు ప్రైవేటీకరణకు దారితీసే విధంగా ఉన్నాయి. ఉదాహరణకు.. ఉన్నత విద్యారంగానికి నిధులు ఇచ్చేందుకు గతంలో యూజీసీ, ఏఐసీటీఈ (ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) ఏర్పాటు చేశారు. 60 ఏళ్లుగా ఉన్నత విద్యారంగాభివృద్ధికి వీటి ద్వారా నిధులు సమ కూర్చేవారు. యూనివర్శిటీలు, కళాశాలలకు కావలసిన నిధులు సమకూర్చే వారు. కానీ నూతన విద్యా విధానం ప్రకారం వీటిని రద్దు చేసి హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయను న్నారు. దీని లక్ష్యం యూనివర్శిటీలు, కళాశాలలకు నిధులు ఇవ్వడం కాదు. కేవలం నియంత్రణ మాత్రమే. అంటే ఉన్నత విద్యా రంగం ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ, కార్పొరేటీక రణ అయిపోయింది. దీనిని ఇంకా పెద్ద ఎత్తున చేయడానికి యూజిసి, ఏఐసిటిఇలను రద్దు చేసి హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడానికి సన్నద్ధం అవుతున్నారు.

**ప్ర : యూనివర్శిటీల అనుబంధ కళాశాలలపై ప్రభావం ఎలా ఉండబోతోంది.?**

జ : ఇన్నాళ్లుగా కొనసాగుతున్న అఫిలియేటింగ్ కళాశాలల వ్యవస్థకు పెద్ద ఎత్తున ప్రమాదం ఉంది. నూతన విదానం ప్రకారం ఈ కళాశాలలన్నీ అటానమస్‌గా మారిపోనున్నాయి. ఇది వ్యాపారీకరణ ప్రోత్సహించే అవకాశం ఉంది.

**ప్ర : ప్రతి జిల్లాలో ఏర్పాటు కానున్న మల్టీ డిసిప్లెయినరీ యూనివర్శిటీల పరిస్థితి ఏలా ఉండబోతోంది.?**

జ : విషయం మంచిదే అయినప్పటికీ ఏ రంగంలో ఏర్పాటు చేస్తారు, ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా?, ప్రైవేటు రంగంలో ఏర్పాటు చేస్తారనే విషయాలను స్పష్టంగా చెప్పలేదు. డీమ్డ్ యూనివర్శిటీల సంగతి ఇప్పటికే చూశాం. అవి విద్యను ఎలా వ్యాపారీకరణ చేసాయో అందరికీ తెలిసిందే. వీటిని కూడా ఈ విధంగా ఏర్పాటు చేస్తే ప్రమాదం పొంచి ఉన్నట్టే.

**ప్ర : ఈ మార్పుల వల్ల ఉన్నత విద్యలో రిజర్వేషన్‌లు ఉంటాయా ?**

జ : ప్రైవేటు విద్యా రంగం ఎంత పెరిగితే అంత త్వరగా రిజర్వేషన్లు తగ్గిపోతాయి. అంటే పెద్ద ఎత్తున సామాజిక న్యాయం తగ్గిపోయే ప్రమాదం ఉంది.

**ప్ర : రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందా ?**

జ : తప్పకుండా ఉంది. కానీ మోడీ ప్రభుత్వం అలా చేయలేదు. విద్యా రంగంలో మార్పులు చేర్పులు చేయాలనుకున్నప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించాలి. వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. కానీ 2020 లో నూతన విద్యా విధానం ప్రకటించినప్పుడు మోడీ ప్రభుత్వం రాష్ట్రాలతో సంప్రదించలేదు. దేశ ప్రజలు కరోనాతో ఇబ్బందులు పడుతున్న సమయంలో దీనిని ప్రకటించేశారు. అంటే రాష్ట్రాల సమ్మతి లేకుండానే, రాష్ట్రాలతో చర్చల్లేకుండానే నూతన విద్యా విధానాన్ని ప్రకటించడం అనేది సమాఖ్య స్ఫూర్తికే విరుద్ధం. దీనిని కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలు తీవ్రంగా ఖండించాయి. వ్యతిరేకించాయి. మోడీ తెచ్చిన నూతన విద్యా విధానాన్ని అమలు చేయబోమని కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు స్పష్టం చేశాయి. అయితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అలాంటి ప్రకటనలు ఇంత వరకు చేయలేదు.

**ప్ర : మోడీ ప్రకటించని అంశాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శలున్నాయి. మీరేమంటారు.?**

జ : వైసీపీ ప్రభుత్వం వ్యతిరేకించకపోగా నూతన విద్యా విధానంలో మోడీ ప్రకటించిన అంశాలను అమలు చేసేందుకు ప్రయత్నించడం గమనార్హం. ఉదాహరణకు 5ప్లస్, 3ప్లస్, 3ప్లస్ 4 విధానం మోడీ చెప్పింది. ప్రాథమిక విద్యను రద్దు చేయాలని కానీ, విలీనం చేయలని కానీ, ప్రాథమిక విద్యను విభజన చేయాలని కానీ కేంద్రం ఎక్కడా పేర్కొనలేదు. కానీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మెమో నంబర్ 172ను విడుదల చేసింది. దీని ప్రకారం ప్రాథమిక పాఠశాలలు (1 నుంచి 5వ తరగతి వరకు) ను విడదీసి, 3,4,5వ తరగతులను సమీపంలోని హైస్కూల్‌లో కలుపుతామని, 1,2వ తరగతులతో వైఎస్‌ఆర్ ఫౌండేషన్ స్కూల్స్ లేదా వైఎస్‌ఆర్ శాటిలైట్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 34 వేల ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. 1 నుంచి 5వ తరగతి పాఠ శాలలు లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. దీనిపై చర్చించాలని గతంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం, ఇప్పుడు చేస్తున్నాం.

**ప్ర : రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రైవేటు దిశగా అడుగులేసే విధంగా ఉందంటారా ?**

జ : అలాగే ఉంది. 1 నుంచి 5వ తరగతి పిల్లల మానసిక స్థితి వేరుగా ఉంటుంది. 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల పిల్లల మానసిక స్థితి వేరుగా ఉంటుంది. వీటిని పరిగణనలోకి తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం చేసే విద్యా సంస్కరణలలో ప్రైవేటీకరణకు దారితీసే విధంగా ఉండకూడదు. దానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆ బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తరగతుల విలీనం వంటి నిర్ణయాలు ప్రైవేటీకరణకు దారితీసే విధంగా ఉంటున్నాయి. మోడీ విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కూడా చర్చించలేదు. ఈ రెండు ప్రభుత్వాలు మోడీ విద్యా విధానాన్ని అధ్యయనం చేయాలి.

**ప్ర : మోడీ విద్యా విధానం ఎలాంటి ప్రభావం చూపనుంది ?**

జ : ప్రపంచవ్యాప్తంగా ఏ దేశంలోనైనా ఏ రాష్ట్రంలోనైనా వారు అనుసరించే విద్యావిధానం ప్రభావం ఆ సమాజంపై దీర్ఘకాలికంగా కనిపిస్తుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారుచేస్తుంది. మన దేశంలో పరిశీలిస్తే 1950 నుంచి 1990 వరకు విద్యారంగం ప్రభుత్వ రంగంలోనే కొనసాగింది. దీంతో అనేక మంది పేద విద్యార్థులు చదువుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చదువుకునేందుకు మంచి అవకాశం దొరికింది. తద్వారా వారు ఉన్నత స్థానానికి వెళ్లేందుకు దోహదపడింది. ఇదంతా మన కళ్లముందు కనిపిస్తున్న సత్యం. కానీ 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చిన తర్వాత ఆ ప్రభావం విద్యారంగంపై పడింది. దీనివల్ల 30ఏళ్ళుగా విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు గురైంది. దీనివల్ల విద్య పేద వర్గాలకు దూరమైంది. సామాజిక న్యాయం కొరవడింది. ఇది వాస్తవం. నూతన విద్యా విధానంలో ఈ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ దోపిడీ పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉంది. దీంతో విద్య పేదలకు అందుబాటులోకి లేకపోతుంది. దీంతో సామాజిక, ఆర్థిక న్యాయం లోపిస్తుంది.


**ప్ర : అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎందుకు వ్యతిరేకించడం లేదు.?**

జ : వామపక్ష పార్టీలు మినహాయిస్తే తక్కిన రాజకీయ పార్టీలు దీనిని వ్యతిరేకించకపోవడం దురదృష్టకరం. రాజకీయ విధానాలు వేరు, విద్యా విధానం వేరు. ప్రజలకు ఉపయోగపడే విద్య విధానం పట్ల పార్టీలకు అతీతంగా ఆలోచనలు చేయాలి. కానీ విద్యా విధానంపై ఒక సమగ్ర అవగాహన లేకపోవడం దురదృష్టకరం. కాంగ్రెస్‌తో సహా టీడీపీ, వైసీపీ పార్టీలన్నీ నూతనం విద్యా విధానం పట్ల సమగ్ర దృక్పథం కలిగి ఉండకపోవడం విచారకరం. కారణం ఏమిటంటే వీరందరూ మోడీ నూతన విద్యా విధానాన్ని బలపరిచే పనిలో ఉన్నారు. ఇది అన్యాయం. రాజకీయ పార్టీలన్నీ విద్య పట్ల తమ విధానాలను సమీక్షించుకోవాలి. ❑

# డార్విన్ సిద్ధాంతం తొలగింపు అశాస్త్రీయం


-డాక్టర్ ఏ.వేణుగోపాల్‌రెడ్డి

సిలబస్ రేషనలైజేషన్ పేరిట జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ) పదవ తరగతి జీవశాస్త్ర పుస్తకాల నుంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించింది. విద్యార్థులపై సిలబస్ భారాన్ని తగ్గించే పేరిట అత్యంత ముఖ్యమైన చాప్టర్‌ను తొలగించడం గర్హనీయం. జీవుల పరిణామం, నూతన జీవుల ఆవిర్భావం, జన్యు శాస్త్రం మొదలైన వాటికి జీవ పరిణామ సిద్ధాంతం ఆయువుపట్టు. 2018లో అప్పటి మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి సత్యపాల్‌సింగ్ డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ సిద్ధాంతాన్ని తొలగించాలని కోరారు. నాటి ఆయన కోరికను ఎన్‌సీఈఆర్‌టీ ప్రస్తుతం తీర్చినట్టున్నది. అనేక దేశాలలో ఛాందసవాదులు డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సృష్టివాదులు ఈ సిద్ధాంతానికి బద్ధ వ్యతిరేకం. సౌదీ అరేబియా, ఒమన్, అల్జీరియా, మొరాకో వంటి దేశాలలో డార్విన్ సిద్ధాం తాన్ని నిషేధించారు. సెకండరీ స్కూల్ సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతం తొలగించడం తిరోగమన చర్య. బాల్యదశలో నేర్చుకోవలసిన ముఖ్యమైన సిద్ధాంతాన్ని సిలబస్ నుండి తొలగించ డం వల్ల జీవుల పరిణామం గూర్చి విద్యార్థులు అవగాహన కల్పించుకోలేరు. మానవాళి మనుగడకు సవాలుగా నిలుస్తున్న అనేక సమస్య లకు జీవ పరిణామ సిద్ధాంతం సమాధానం చూపిస్తుంది. కరోనా లాంటి అనేక మహమ్మారిలు ముస్ముందు వచ్చే అవకాశం ఉన్నది. వాటి అంచనా జీవపరిణామ సిద్ధాంతం ఆధారంగానే జరుగుతుంది. ఇప్పటికే భారత దేశంలో సైన్స్ బోధన చాలా లోపభూయిష్టముగా ఉన్నది. సాంప్రదాయ విద్య, నైతిక విద్య పేరుతో శాస్త్రీయంగా నిరూపితమైన అంశాలను మరుగున పడేయడం దురదృష్టకరం.




డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడాన్ని శాస్త్రవేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విద్యావేత్తలు, శాస్త్రవేత్తల సమూహం బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ ఎన్‌సీఈఆర్‌టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బహిరంగ లేఖ రాసింది. జీవపరిణామ సిద్ధాంతం జీవుల పరిణామ క్రమాన్ని విద్యార్థులకు విశదీకరించడంలో కీలక భూమిక పోషిస్తుంది. డార్విన్ సిద్ధాంతం విద్యార్థులలో సునిశిత పరిశీలన, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందిస్తుంది. డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడాన్ని శాస్త్రీయ దృక్పథం కలిగిన వారందరూ ఖండించాలి. ఈ తొలగింపును అడ్డుకోకపోతే భవిష్యత్తులో అనేక అంశాలను ఇదే విధంగా తొలగించి మళ్ళీ మనల్ని మధ్య యుగాలకు తీసుకుపోయే ప్రమాదం ఉన్నది. చిన్నవయసు నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించాలంటే అనేక పరిశోధనల అనంతరం నిరూపితమై న సిద్ధాంతాలు ఖచ్చితంగా సిలబస్‌లో ఉండేలా చూడాలి. మూఢనమ్మకాలు, అశాస్త్రీయ అంశాలు సిలబస్‌లో చొప్పిస్తే భవిష్యత్‌లో సైన్స్ రంగంలో పరిశోధనలు మందగిస్తాయి. శాస్త్ర పరిశోధన రంగంలో ఇప్పటికే మనం ఎంతో వెనుకబడి ఉన్నాం. ఇలాంటి నిర్ణయాల వల్ల మరింత వెనుకబడిపోతాం. వెంటనే ఈ తొలగింపు నిర్ణయాన్ని మార్చుకుని డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని తిరిగి సిలబస్‌లో చేర్చాలి. ❑

# మనుధర్మం పునరుద్ధరణే లక్ష్యం



- రమేష్ పట్నాయక్

మనుధర్మాన్ని పునరుద్ధరించడమే 'జాతీయ విద్యావిధానం 2020' లక్ష్యం 2020 జూలై 29వ తేదీన కేంద్రప్రభుత్వం 'జాతీయ విద్యావిధానం 2020' ని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ విధానాన్ని రూపొందించడంలో పార్లమెంటును ప్రభుత్వం పూర్తిగా ప్రక్కన పెట్టింది. రెండు దశాబ్దాలకు విద్యారంగాన్ని మార్గదర్శనం చేయడానికి అని రూపొందించబడిన విధానాన్ని అభివృద్ధి చేసే ప్రక్రియలో పార్లమెంటును ప్రక్కన పెట్టడం గత 70 ఏళ్ళ చరిత్రలో ఇదే ప్రథమం. పార్లమెంటును ప్రక్కన పెట్టడాన్ని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్, వామపక్ష పార్టీలు మరియు మేథావులు విమర్శించారు. ముందుగా సుబ్రమణియన్ కమిటీ నివేదిక, తరువాత కస్తూరి రంగన్ కమిటీ నివేదికలను బుట్టదాఖలు చేసిన తరువాత చివరిగా జూలై 29న కేంద్ర మంత్రి వర్గం 66 పేజీల 'విధాన పత్రాన్ని ఆమోదించింది. ప్రజల ముందు ముసాయిదా చర్చకు పెట్టడం వారి అభిప్రాయాలను పంపమని చెప్పడం వాటిని పట్టించుకోక పోవడం, కమిటీలు వేయడం వాటి నివేదికలను పట్టించుకోకపోవడం ఈ మొత్తం ప్రక్రియ యొక్క లక్షణంగా రుజువైంది. విధాన పత్రం ముసాయిదాలపై రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను గాని విద్యపై కేంద్ర సలహా సంఘం అభిప్రాయాన్ని గాని తీసుకున్న దాఖలాలు లేవు, చివరికి పార్లమెంటును కూడా తప్పించి ప్రభుత్వం ముందుగా రూపొందించుకున్న విధానాన్ని ప్రకటించింది. విద్యావిధాన రూపకల్పనలో ఇంత ఆధిపత్య ధోరణి గతంలో ఏనాడూ లేదు. విధాన రూపకల్పనలోనే ప్రజాస్వామిక విధానాలను పాటించనప్పుడు విధానం ప్రజల పక్షాన ఉంటుందని ఎలా భావించగలం.

ఈ 'జాతీయ విద్యా విధానం 2020' ఏ విలువలపై ఆధారపడి రూపొందించబడిందనే అంశాలపై చర్చించడం అవసరం. ఈ విధానం స్వాతంత్ర్యోద్యమంలో ముందుకు వచ్చి, భారత రాజ్యాంగలో రూపుదిద్దుకున్న స్వేచ్ఛ, సమానత్వం, సమాన అవకాశాలు, సహోదరత్వం, వైవిధ్యంలో ఐక్యత, ఫెడరలిజం, సామ్యవాదం, లౌకిక వాదం, శాస్త్రీయ దృక్పథం మొదలగు సామాజిక విలువలపై ఆధారపడి ఉందా లేదా అనేది చూడాలి. మరొక రకంగా చెప్పాలంటే ఈ విధానం ఏ భావజాల మూలాలపై నిర్మించబడిందనే విషయం పరిశీలించాలి. అయితే ముందుగా కొన్ని ప్రాథమిక విషయాలను చూద్దాం.

సమానత్వమూ లేదు, సామాజిక న్యాయమూ లేదు:

ఈ విధానం విద్యావ్యాపారానికి ఇంతవరకు ఉన్న అన్ని నిబంధనలను తొలగిస్తుంది. కార్పోరేటు విద్యాసంస్థలు తమ ఇష్టారాజ్యంగా విద్యలో వ్యాపారం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. మధ్య తరగతివారికి కూడా విద్య దూరమయ్యే పరిస్థితి వస్తుంది. లేదా తమ సంతానం విద్య కొరకు సర్వం త్యాగం చేయవలసిన పరిస్థితి. పేద కుటుంబాల్లో త్యాగం చేయడానికి కూడా ఏమీ ఉండదని వేరుగా చెప్పనవసరం లేదు. ఈ విధానం పాఠశాల విద్యను కూడా గ్యారంటీ చేయటం లేదు. 14వ ఏట వరకు బాలబాలికలందరూ పాఠశాలల్లోనే ఉండాలని 'విద్యాహక్కు చట్టం 2009' నిర్దేశిస్తుంది. ఈ విధానం ఆ హక్కును కూడా నీరుకారుస్తుంది. పాఠశాల విద్యకు దూరం అవుతున్నవారికి పాఠశాలకు తీసుకురావడంపై జాతీయ విద్యావిధానానికి ఏమాత్రం శ్రద్ధ లేదు. ఈ అంశంపై విధాన పత్రం పేర్కొన్న సందర్భంలో (పేరా 3.5), 'వివిధ కారణాల వలన బడుగు బలహీన వర్గాల వారు పాఠశాల విద్యకు కూడా దూరం అవుతున్నారని వారికి అనియత మార్గాల్లో విద్య అందించాలని' పేర్కొనడం జరిగింది. అంటే ఇప్పటి నుంచి వారికి పాఠశాల ప్రవేశం గ్యారంటీ కాదన్న మాట. మరొక విషయం, ఈ విధానం పాఠశాల విద్యలో వృత్తి విద్యలు ప్రవేశపెడుతుంది. అయితే, వృత్తి విద్యలు అందరికీ తప్పని సరికాదు. విద్యార్థులు వృత్తి విద్యలు గాని, లేదా అకడమిక్ కోర్సులు గాని ఎంచుకోవచ్చు. అంటే అకడమిక్ కోర్సులు ఐచ్ఛికం చేయబడ్డాయి. దీని ఫలితంగా భవిష్యత్లో ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ కోర్సులు తగ్గిపోతూ 'పాటరీ, కార్పెంటరీ' వంటి వృత్తి విద్యలు వస్తాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళేవారికి అవే అందుబాటులో ఉంటాయి. ఇంకా పరీక్షలు కూడా రెండు స్థాయిల్లో ఉంటాయి. ఎంచుకునే అవకాశం విద్యార్థికి ఇవ్వబడుతుంది. అసమానతులు ఉన్న సమాజంలో ఎంచుకునే అవకాశం ఎప్పుడూ పేదవారు తక్కువ స్థాయి కోర్సులు ఎంచుకోవడానికే దారి తీస్తాయి. ఉన్నత స్థాయి పరీక్షలు రాసినవారికే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరే అర్హత ఉంటుందని విధాన పత్రం స్పష్టంగా పేర్కొంది. ఇవన్నీ నమ్మడం చాలా కష్టం. మత ప్రాతిపదికన పౌరసత్వం బిల్లు వస్తుందని ఎప్పుడైనా ఊహించామా? నమ్మలేని పాఠకుడు 66 పేజీల ప్రభుత్వ విధాన పత్రం చదవటం మంచిది. పాఠశాల

ప్రవేశాల్లో, కోర్సుల్లో, చివరికి పరీక్షల్లో వివక్ష. అత్యధిక బాల బాలికలను పాఠశాలకు దూరం చేయటానికి, పాఠశాలకు వచ్చినా వృత్తి విద్యలకు పరిమితం చేయటానికి, అకడమిక్ కోర్సుల్లో చేరినా తక్కువ స్థాయి పరీక్ష ఆశ చూపి ఉన్నత విద్యావకాశాలను నిరాకరించటానికి ఈ విధానం రూపొందించబడింది. పేదలకు, సామాజికంగా వెనుక ఉంచబడిన వారికి విద్యను నిరాకరించటానికే కాక వారికి వృత్తి విద్యలు నేర్పి వారిని కుల వ్యవస్థకు బానిసలను చేయటానికి ఈ విధానం రూపొందించబడించి, సంఘ్ పరివార్ వారు భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని తీసుకురాదలచుకున్న విషయం మన గమనంలో ఉంటే అన్నీ అర్థమవుతాయి.

### మనుధర్మాన్ని పునరుద్ధరించడమే 'జాతీయ విద్యా విధానం 2020' లక్ష్యం

2020 జూలై 29న కేంద్ర ప్రభుత్వం 'జాతీయ విద్యావిధానం 2020'ని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ విధానాన్ని రూపొందించడంలో పార్లమెంటును ప్రభుత్వం పూర్తిగా ప్రక్కన పెట్టింది. రెండు దశాబ్దాలకు విద్యారంగాన్ని మార్గ దర్శనం చేయడానికి అని రూపొందించబడిన విధానాన్ని అభివృద్ధి చేసే ప్రక్రియలో పార్లమెంటును ప్రక్కన పెట్టడం గత 70 ఏళ్ళ చరిత్రలో ఇదే ప్రథమం. పార్లమెంటును ప్రక్కన పెట్టడాన్ని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్, వామపక్ష పార్టీలు మరియు మేధావులు విమర్శించారు. ముందుగా సుబ్రమణియన్ కమిటీ నివేదిక, తరువాత కస్తూరి రంగన్ కమిటీ నివేదికలను బుట్టదాఖలు చేసిన తరువాత చివరిగా జూలై 29న కేంద్ర మంత్రి వర్గం 66 పేజీల 'విధాన పత్రాన్ని ఆమోదించింది. ప్రజల ముందు ముసాయిదా చర్చకు పెట్టడం వారి అభిప్రాయాలను పంపమని చెప్పడం వాటిని పట్టించుకోక పోవడం, కమిటీలు వేయడం వాటి నివేదికలను పట్టించుకోకపోవడం ఈ మొత్తం ప్రక్రియ యొక్క లక్షణంగా రుజువైంది. విధాన పత్రం ముసాయిదాలపై రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను గాని విద్యపై కేంద్ర సలహా సంఘం అభిప్రాయాన్ని గాని తీసుకున్న దాఖలాలు లేవు, చివరికి పార్లమెంటును కూడా తప్పించి ప్రభుత్వం ముందుగా రూపొందించుకున్న విధానాన్ని ప్రకటించింది. విద్యావిధాన రూపకల్పనలో ఇంత ఆధిపత్య ధోరణి గతంలో ఏనాడూ లేదు. విధాన రూపకల్పనలోనే ప్రజాస్వామిక విధానాలను పాటించనప్పుడు విధానం ప్రజల పక్షాన ఉంటుందని ఎలా భావించగలం. ఈ 'జాతీయ విద్యా విధానం 2020' ఏ విలువలపై ఆధారపడి రూపొందించబడిందనే అంశాలపై చర్చించడం అవసరం. ఈ విధానం స్వాతంత్ర్యోద్యమంలో ముందుకు వచ్చి, భారత రాజ్యాంగంలో రూపుదిద్దుకున్న స్వేచ్ఛ, సమానత్వం, సమాన అవకాశాలు, సహోదరత్వం, వైవిధ్యంలో ఐక్యత, ఫెడరలిజం, సామ్యవాదం, లౌకిక వాదం, శాస్త్రీయ దృక్పథం మొదలగు సామాజిక విలువలపై ఆధారపడి ఉందా లేదా అనేది చూడాలి. మరొక రకంగా చెప్పాలంటే ఈ విధానం ఏ భావజాల మూలాలపై నిర్మించబడిందనే విషయం పరిశీలించాలి. అయితే ముందుగా కొన్ని ప్రాథమిక విషయాలను చూద్దాం.

### సమానత్వమూ లేదు, సామాజిక న్యాయమూ లేదు:

ఈ విధానం విద్యావ్యాపారానికి ఇంతవరకు ఉన్న అన్ని నిబంధనలను తొలగిస్తుంది. కార్పోరేటు విద్యాసంస్థలు తమ ఇష్టారాజ్యంగా విద్యలో వ్యాపారం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. మధ్య తరగతివారికి కూడా విద్య దూరమయ్యే పరిస్థితి వస్తుంది. లేదా తమ సంతానం విద్య కొరకు సర్వం త్యాగం చేయవలసిన పరిస్థితి. పేద కుటుంబాల్లో త్యాగం చేయడానికి కూడా ఏమీ ఉండదని వేరుగా చెప్పనవసరం లేదు. ఈ విధానం పాఠశాల విద్యను కూడా గ్యారంటీ చేయటం లేదు. 14వ ఏట వరకు బాలబాలికలందరూ పాఠశాలల్లోనే ఉండాలని 'విద్యాహక్కు చట్టం 2009' నిర్దేశిస్తుంది. ఈ విధానం ఆ హక్కును కూడా నీరుకారుస్తుంది. పాఠశాల విద్యకు దూరం అవుతున్నవారికి పాఠశాలకు తీసుకురావడంపై జాతీయ విద్యావిధానానికి ఏమాత్రం శ్రద్ధ లేదు. ఈ అంశంపై విధాన పత్రం పేర్కొన్న సందర్భంలో (పేరా 3.5), 'వివిధ కారణాల వలన బడుగు బలహీన వర్గాల వారు పాఠశాల విద్యకు కూడా దూరం అవుతున్నారని వారికి అనియత మార్గాల్లో విద్య అందించాలని' పేర్కొనడం జరిగింది. అంటే ఇప్పటి నుంచి వారికి పాఠశాల ప్రవేశం గ్యారంటీ కాదన్న మాట. మరొక విషయం, ఈ విధానం పాఠశాల విద్యలో వృత్తి విద్యలు ప్రవేశపెడుతుంది. అయితే, వృత్తి విద్యలు అందరికీ తప్పని సరికాదు. విద్యార్థులు వృత్తి విద్యలు గాని, లేదా అకడమిక్ కోర్సులు గాని ఎంచుకోవచ్చు. అంటే అకడమిక్ కోర్సులు ఐచ్ఛికం చేయబడ్డాయి. దీని ఫలితంగా భవిష్యత్తో ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ కోర్సులు తగ్గిపోతూ 'పాటరీ, కార్పెంటరీ' వంటి వృత్తి విద్యలు వస్తాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళేవారికి అవే అందుబాటులో ఉంటాయి. ఇంకా పరీక్షలు కూడా రెండు స్థాయిల్లో ఉంటాయి. ఎంచుకునే అవకాశం విద్యార్థికి ఇవ్వబడుతుంది.

అసమానతలు ఉన్న సమాజంలో ఎంచుకునే అవకాశం ఎప్పుడూ పేదవారు తక్కువ స్థాయి కోర్సులు ఎంచుకోవడానికే దారి తీస్తాయి. ఉన్నత స్థాయి పరీక్షలు రాసినవారికే ఉన్నత విద్యా కోర్సుల్లో చేరే అర్హత ఉంటుందని విధాన పత్రం స్పష్టంగా పేర్కొంది. ఇవన్నీ నమ్మడం చాలా కష్టం. మత ప్రాతిపదికన పౌరసత్వం బిల్లు వస్తుందని ఎప్పుడైనా ఊహించామా? నమ్మలేని పాఠకుడు 66 పేజీల ప్రభుత్వ విధాన పత్రం చదవటం మంచిది. పాఠశాల ప్రవేశాల్లో, కోర్సుల్లో, చివరికి పరీక్షల్లో వివక్ష. అత్యధిక బాలబాలికలను పాఠశాలకు దూరం చేయటానికి, పాఠశాలకు వచ్చినా వృత్తివిద్యలకు పరిమితం

చేయటానికి, అకడమిక్ కోర్సుల్లో చేరినా తక్కువ స్థాయి పరీక్ష ఆశ చూపి ఉన్నత విద్యావకాశాలను నిరాకరించటానికి ఈ విధానం రూపొందించబడింది. పేదలకు, సామాజికంగా వెనుక ఉంచబడిన వారికి విద్యను నిరాకరించటానికే కాక వారికి వృత్తివిద్యలు నేర్పి వారిని కుల వ్యవస్థకు బానిసలను చేయటానికి ఈ విధానం రూపొందించబడించి. సంఘ్ పరివార్ వారు భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మాన్ని తీసుకురాదలచుకున్న విషయం మన గమనంలో ఉంటే అన్నీ అర్థమవుతాయి.

## రాజ్యాంగ విలువలకు తిలోదకాలు

ప్రధానమైన విషయమేమంటే 66 పేజీలున్న విధాన పత్రంలో రాజ్యాంగ పీఠికలో పొందుపరచిన సామ్యవాదం, లౌకికవాదం అనే విలువలకు స్థానం దొరక లేదు. నివేదిక మొత్తం ఎక్కడ వెదికినా ఆ పదాలు కనిపించవు. రాజ్యాంగ విలువలు అని శీర్షిక పెట్టిన దగ్గర కూడా వీటిని పేర్కొనలేదు. ఇది ఎంతమాత్రమూ పొరపాటుగా జరిగిన విషయం కాదు. ఈ భావాలు భారతీయం కాదని ఆర్.యస్.యస్ ప్రచారం చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ పదాలు ఎమర్జన్సీ కాలంలో 42 వరాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికలో చేర్చబడిన మాట వాస్తవమే. రాజ్యాంగ కర్తలు ప్రజాస్వామ్యం అన్న మాటలోనే లౌకికవాదం మరియు సామ్యవాదం అన్న భావాలకు ప్రాతిపదికలున్నాయని భావించారు. అందుకే వాటిని పీఠికలో అప్పుడు చేర్చలేదు. అమలు జరిగినా అమలు జరక్కపోయినా ఆ భావనలు ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు ఇంకా రాజ్యాంగం యొక్క ఇతర విభాగాలలో వివిధ రూపాలలో ఉన్నాయి. సుప్రీం కోర్టు కూడా ఒక తీర్పులో మన రాజ్యాంగ పరివ్యాప్తంగా సెక్యులరిజం, సోషలిజం అనే భావాలు అవ్యక్తంగా ఉన్నాయని చెప్పింది. మరి 42 వరాజ్యాంగ సవరణ ద్వారా 1976లో ఆ పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చటం అవసరమై ఉండిందా లేదా అన్నది ఇప్పుడు చర్చనీయాంశం కాదు. కాని వాటిని ఇప్పుడు తొలగించడం అంటే ప్రజాస్వామ్యం అన్న భావనలో సామ్యవాదం మరియు లౌకికవాదం అంతర్భాగం కాదని తెగేసి చెప్పటమౌతుంది. అది రాజ్యాంగ కర్తల దృక్పథాన్ని పూర్తిగా తిరస్కరించటమవుతుంది. లౌకిక వాదం, సామ్యవాదం అనే పదాలు రాజ్యాంగంలో ఉన్నా విద్యావిధాన పత్రంలో వాటిని తొలగించటం పాలకుల పెత్తందారీ తనానికి ఋజువు కాదా? సామ్యవాదం, లౌకికవాదం అన్న పదాలు విధాన పత్రంలో లేకపోవడం వల్ల అన్ని సామాజిక ఆర్థిక వర్గాలకు సమాన అవకాశాల భావనకు, మత నమ్మకాలపై ఆధారపడి, భాషా సాంస్కృతిక వైవిధ్యాలపై ఆధారపడి ఎవరూ నిరాదరణకు గురికాకూడదనే భావనకు, మూఢ నమ్మకాలను మరియు మత దురభిమానాన్ని విద్యద్వారా ప్రచారం చేయకూడదన్న దృక్పథానికి ముప్పు రాగలదు. విధాన పత్రం 4.28 విభాగంలో మానవ మరియు రాజ్యాంగ విలువలు అనే మాట వాడి బ్రాకెట్లో వివరాలు రాశారు. అయితే అక్కడ కూడా సామ్యవాదం మరియు లౌకిక వాదం అన్న పదాలకు చోటు దొరకలేదు. కాగా అక్కడ నిష్కామ కర్మ వంటి మత భావాలకు స్థానం దొరికింది. ఈ విధాన పత్రం మత భావాలపై ఆధారపడి తయారయిందని వేరుగా చెప్పనవసరం లేదు.

## సాంస్కృతిక ప్రతిఘాత విప్లవం

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి, విస్తరించాలి మరియు విద్యా ప్రక్రియ పొడవునా విద్యార్థుల్లో అట్టి విలువల స్ఫూర్తి నింపాలని విధాన పత్రంలో పదేపదే పేర్కొన్నారు. పైపైన చూసినప్పుడు ఇందులో ఎటువంటి తప్పు కనిపించదు. అయితే భారత దేశ సంస్కృతి అంటే ఏమిటి అన్న ప్రశ్న వేసుకుని పరిశీలించినప్పుడు విషయం స్పష్టమవుతుంది. భారతదేశ సంస్కృతి గురించే కాదు ఏ జాతి లేదా ఏ దేశ సంస్కృతి గురించి వివరించుకున్నా సంస్కృతి అనేది ఒక జడ పదార్థం కాదని తెలుస్తుంది. యురోపియన్ సంస్కృతిని మనం తీసుకున్నా భూమి చుట్టూ సూర్యుడు కాదు సూర్యుడు చుట్టూ భూమి తిరుగుతుందని చెప్పినందుకు బ్రూనోను అక్కడ చర్చి సజీవ దహనం చేసింది. ఆ కుసంస్కృతి నుంచి యూరోపియన్ సమాజం దీర్ఘకాల పునరుజ్జీవనోద్యమం ద్వారా బయట పడింది. భారతీయ సమాజం స్వాతంత్ర్యోద్యమానికి ముందు జరిగిన సంస్కరణోద్యమం ద్వారా సతీసహగమనం, బాల్య వివాహాలు, అంటరానితనం, కుల ఆధిపత్యం వంటి వాటి నుండి బయట పడడానికి ప్రయత్నించింది. అయితే స్వాతంత్ర్య పోరాటం సాంస్కృతికోద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళటానికి బదులు భూస్వామ్య సంస్కృతితో రాజీ పడింది. కాబట్టి జరగవలసినంత సంస్కరణ జరగలేదు. ఏదేమైనా మహాత్మా జ్యోతీ భాయి పూలే, సావిత్రీ భాయి పూలే, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, బాబా సాహెబ్ అంబేద్కర్, కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, రఘుపతి వెంకటరత్నం నాయుడు, చిలకమర్తి, భాగ్యరెడ్డి వర్మ, శ్యామ్ సుందర్, వెంకట్ రావు, సుబ్రహ్మణ్య భారతి, పెరియార్, నారాయణ గురు వంటి ఎంతో మంది సంస్కరణోద్యమ కారులు నిర్మించిన ఉద్యమాల వల్ల కొంత మార్పు వచ్చింది. వీరికంటే ముందు వేమన వంటి వారు తెలుగునాట సంఘ సంస్కరణ కొరకు కృషి చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఇక్కడ ప్రధానమైన విషయమేమంటే అటు యూరోప్లో గాని ఇటు భారత్లో గాని తమ సంస్కృతిని సంస్కరణోద్యమానికి దూరంగా పరిగణించడమంటే సంస్కరణోద్యమానికి పూర్వం ఉండిన సంస్కృతిలో చీకటి పార్శ్వాలకు తిరోగమనం

చేయడమే. ఈ విధాన పత్రం భారతీయ సంస్కృతి అని రాసింది గాని భారదేశంలో జరిగిన సంస్కరణోద్యమం గురించి రాయలేదు.

వేల సంవత్సరాల ఈ దేశ సంస్కృతిలో అనేక వెలుగు రేఖలున్నాయి అలాగే వెలుగు రేఖలూ ఉన్నాయి. ఈ వైరుధ్యాన్ని విధాన పత్రం గుర్తించలేదు. ఆవిధంగా సంస్కృతిలో చీకటి కోణాలకే ప్రాచుర్యం కల్పించే అవకాశాన్ని పాలక శక్తులు కల్పించుకున్నాయి. నిజానికి విద్యను ఒక ప్రగతిశీల మార్పును కలిగించే ప్రక్రియగా భావిస్తారు. కాని ఈ విధాన పత్రం విద్యను ఒక మార్పుకు వ్యతిరేకమైన ప్రక్రియగా, 'ప్రిజర్వేటివ్ ఏజంట్ గా' పరిగణించింది. సంస్కరణోద్యమం వలన మనదేశ సంస్కృతిలో కొన్ని అభివృద్ధికరమైన మార్పులు వచ్చాయి. ఈ విధానం సతీసహగమనాన్ని భారత దేశ సంస్కృతిగా భావిస్తుందా లేకా సతీ సహగమనం రద్దు కొరకు జరిగిన పోరాటాన్ని భారతదేశ సాంస్కృతిక వికాసంగా భావిస్తుందా అన్నదే సమస్య. ఏదేని ఒక సంస్కృతి ఆంతరంగికంగా ఘర్షణలో ఉంటుంది. అంటే ఒకే జనసమూహంలో పాలకుల, ప్రజల సంస్కృల మధ్య ఘర్షణ ఉంటుంది. అలాగే సంస్కృతి కాలంతో మారుతుంది. ఇంకా, సంస్కృతి వివిధ భాషా సాంస్కృతిక ప్రజా సమూహాల మధ్య వైవిధ్యం చెందుతుంది, పరస్పరంగా ప్రభావితమువుతుంది. ఇటువంటి వైవిధ్యం, పరస్పర ప్రభావం, ఘర్షణ, మార్పుల గురించి చెప్పకుండా భారతీయ సంస్కృతి గురించి మాట్లాడటం అంటే ఒకానొక కాలంలో, ఒకానొక ప్రాంతంలో, ఒకానొక వర్గం యొక్క సంస్కృతి గురించి మాట్లాడటం. అంటే బ్రాహ్మణీయ మరియు పితృస్వామ్య కాలం నాటి పాలక వర్గాల, ఆధిపత్య కులాల సంస్కృతి గురించి విధాన పత్రం ప్రస్తావిస్తుందని అర్థమవుతుంది. వారు వైవిధ్యభరితమైన చలనశీలమైన భారతీయ సంస్కృతిలో ఉన్న శ్రమణ, బౌద్ధ, జైన, చార్వాక, ద్రవిడ, శాక్త, క్రైస్తవ, ఇస్లాం, శిఖు వైవిధ్యాలనే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న భాషా సంస్కృతులను, గిరి జన సంస్కృతులను రద్దుచేస్తున్నారు. వారు మన సాంస్కృతిక సంపదను రద్దుచేస్తున్నారు. ఇక వారు చెప్పిన రాజదండం సంస్కృతి స్త్రీలకు, దళితులకు మరియు మైనారిటీలకు మాత్రమే వ్యతిరేకమైంది కాదు, అది ప్రజాస్వామ్య విలువలకు ప్రజాస్వామిక హక్కులకే వ్యతిరేకమైందని గ్రహించాలి. ఏ దేశంలోనైనా మత రాజ్యం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనది. పాకిస్తాన్ స్వాతంత్ర్యానంతరం వెనువెంటనే మత రాజ్యంగా మారిపోయింది కాగా నేడు సంఘ పరివార్ భారతదేశంలో కార్పోరేట్ ప్రయోజనాలతో కలగలిసిన ఒక మతోన్మాద, మనువాద ఫాసిస్టు రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నిస్తున్నది.

## 'జాతీయ విద్యావిధానం 2020' ఫాసిజానికి ఒక బ్లూప్రింట్

సమానత్వానికి వ్యతిరేకంగా డబ్బున్నవారికే విద్యను రిజర్వేచేస్తూ విద్యావ్యాపారీకరణ, సామాజిక న్యాయానికి, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సరికొత్త వివక్షలు, ఫెడరలిజానికి వ్యతిరేకంగా అధికార కేంద్రీకరణ, నియమబద్ధ పాలనకు వ్యతిరేకంగా పాలకుల ఇష్టారాజ్యం, ప్రజాస్వామ్యం, లౌకికవాద విలువలకు వ్యతిరేకంగా మతోన్మాదం, మనువాదం ఈ విధానం యొక్క మౌలికాంశాలు. ఈ విధానం మెజరిటీ సామాజిక వర్గాలకు ఉన్నత విద్య నిరాకరించడమే గాక, ఎవరికైతే విద్య అందుతుందో అది నిజానికి వ్యక్తికి వికాశాన్ని మరియు సమాజానికి ప్రగతిని కలిగించేదిగా ఉండదు. సమాజంలో ఉండే వివక్షను ఈ నివేదిక గుర్తించనే లేదు. విద్యను మార్పు తెచ్చేది (ట్రాన్స్ఫర్మేటివ్ ప్రోసెస్) గా చెపుతారు కాగా ఈ విధానం విద్య ప్రాచీన సాంస్కృతీ సాంప్రదాయాలను పరిరక్షించే (ప్రిజర్వ్ చేసే) ప్రక్రియగా చెబుతూ చరిత్రలో చీకటి కోణాలను పునరుద్ధరించటానికి ప్రయత్నిస్తుంది. ప్రాచీన సంస్కృతిలో ఉండిన వెలుగు రేఖలు ఈ పత్రంలో ఎక్కడా కనిపించవు. గౌతమ బుద్ధుడు, జైన మహావీరుడు వంటి వారి పేర్లు కూడా కనిపించవు. స్వాతంత్ర పోరాటం గురించిగాని లేదా అంతకుముందే ప్రారంభ సంస్కరణోద్యమం గురించి గాని ఈ విధానం ఎటువంటి ప్రస్తావన చేయదు. ఈ విధాన పత్రం ప్రాచీన సంస్కృతి ముసుగులో వర్ణ వివక్ష మరియు పితృస్వామిక సంస్కృతి అయిన మనువాదాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తుంది. ఈ విధానం అమలు అయితే విద్యావ్యాసాంగం ఒక ఫాసిస్టు ప్రక్రియగా మారిపోతుంది. జర్మనీ ఫాసిస్టులు తల వంచని విశ్వవిద్యాలయాలను మూసివేశారు కాగా, భారత దేశంలో ఫాసిస్టు శక్తులు విశ్వవిద్యాలయాలను ఫాసిస్టు భావజాల కేంద్రాలుగా మార్చుకుంటున్నాయి. ఈ విధానం మతోన్మాద, మనువాద ఫ్యాసిజానికి ఒక బ్లూ ప్రింటు.

## ముక్తాయింపు

మొదటిగా ప్రజావ్యతిరేక జాతీయ విద్యా విధానం 2020ని రద్దుచేయాలి. విద్యావ్యాపారాన్ని అన్ని రూపాలలో రద్దుచేస్తూ రాజ్యాంగానికి సవరణ చేయాలి. విద్యను రాష్ట్రాల జాబితాకు తిరిగి మార్చాలి. కేంద్రం రాష్ట్రాలకు ఫినాన్స్ కమిషన్ ద్వారా విద్యారంగానికి ప్రత్యేకంగా నిధులందించాలి. రాష్ట్రాలు రాష్ట్ర ప్రజల ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువుల పునాదిపై రూపొందించుకోవాలి. కె.జి నుండి పిజి వరకు మరియు పరిశోధనాస్థాయి వరకు ఉచిత, సమ న్యాయంపై ఆధారపడి సమాన మరియు ఉన్నత ప్రమాణాలుగల కామన్ విద్యను అందించాలి. అందులో భాగంగా కామన్ పాఠశాల విధానాన్ని నెయిబర్హుడ్ పద్ధతిలో నిర్వహించాలి. భారతీయ సంస్కృతి పేరుతో వర్ణవివక్ష, పురుషాధిక్య సంస్కృతిని సమాజంపై రుద్దడం మానుకోవాలి. దేశవ్యాప్తంగా జరిగిన సంస్కరణోద్యమ లక్ష్యాలను విద్య కొనసాగించి సమాజంలో ప్రగతిశీల మార్పులకు మార్గం వేయాలి. శాస్త్రీయ, లౌకికవాద, స్వతంత్ర మరియు ప్రజాతంత్ర విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి. మానవీయ విలువులను పెంపొందించే విద్యా విధానాన్ని ఏర్పాటు చేయాలి. ❑

# నూతన విద్యా విధానం చెప్పే సంస్కృతి



- కాత్యాయనీ విద్మహే

నూతన విద్యా విధానం పేరుతో విద్యా రంగాన్ని తిరోగమనం వైపు మళ్లించే ప్రయత్నం జరుగుతోందనీ, మరో వైపు కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పే విధానాలు అమలు చేస్తున్నారనీ అంటున్నారు కాత్యాయనీ విద్మహే

2015లో భారతదేశం మరొక పదిహేనేళ్ల వరకు సుస్థిర అభివృద్ధి దిశగా 2030 ఎజెండాను ప్రకటించింది. ఇంతకంటే శ్రేష్టమైన, మరింత స్థిర అభివృద్ధి భవితను అందరికీ వాగ్దానం చేస్తూ 2015లో యూనైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ రూపొందించిన ఎజెండాకు అనుగుణంగా భారతదేశం చేసిన ప్రకటన ఇది. సుస్థిర అభివృద్ధి సాధనకు నిర్దేశిత లక్ష్యాలు 17 ఉన్నాయి. వాటిలో నాలుగు చాలా కీలకమైనవి. అవి 1) పేదరికం లేకుండాపోవడం, 2) ఆకలి అనే మాటే లేకుండా పోవడం, 3) మంచి ఆరోగ్యం, 4) గుణాత్మక విద్య. ఈ నాలుగింటి మధ్య కార్యకారణ సంబంధం గమనించదగినది. పేదరికం ఆకలికి, అనారోగ్యానికి కారణమవుతుంది. అప్పుడిక గుణాత్మక విద్య గగన కుసుమమే అవుతుంది. పేదరికం పోతే ఆకలి సమస్య ఉండదు, అనారోగ్యమూ ఉండదు. అప్పుడు మాత్రమే గుణాత్మక విద్య అందరికీ అందుబాటులోకి వస్తుంది. సామాజికంగా, ఆర్థికంగా పైస్థాయికి ఎదగడాన్ని విద్య సాధ్యం చేస్తుంది. పేదరికం నుండి బయటపడడానికి ఇదే మార్గం దీనికి అనుగుణంగానే 2020 నూతన విద్యావిధానం జూలై 29న ప్రకటించింది. 2019 మార్చ్ కస్తూరి రంగరాజన్ చైర్‌పర్సన్‌గా వున్న కమిటీ జాతీయ విద్యావిధానం ముసాయిదాను ప్రవేశపెట్టడం, అందులోని అప్రజాస్వామిక, అభివృద్ధి నిరోధక ధోరణులను విమర్శకు పెడుతూ పెద్ద ఎత్తున చర్చ జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే అవేవీ పరిగణనలోకి తీసుకోకుండానే, పార్లమెంట్ పెట్టకుండానే చర్చ లేకుండానే మంత్రిమండలి ఆమోదంతో 'జాతీయ విద్యావిధానం 2020' ని ప్రకటించి కేంద్ర ప్రభుత్వం 'తాంబూలాలు ఇచ్చేశాను తన్నుకు చావండి' అంటున్నది. ఇది 65 పుటల విధాన ప్రకటన. ఇందులో నాలుగు భాగాలు ఉన్నాయి. మొదటి భాగంలో పాఠశాల విద్య గురించి, రెండవ భాగంలో ఉన్నత విద్య గురించి, మూడవ భాగంలో దృష్టి పెట్టవలసిన ఇతర కీలకాంశాల గురించి, నాల్గవ భాగంలో అమలు చేసే పద్ధతి గురించి ఉంది. ఈ నూతన విద్యావిధానం ప్రారంభంలోనే అందరికీ విద్య అందుబాటులోకి రావడం అనేది దేశాన్ని ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా అభివృద్ధి చేయడంలో కీలకమైనదిగా పేర్కొంది. అంతర్జాతీయంగా నాయకత్వస్థాయి ఏయే అంశాలతో ముడిపడి లభిస్తుందో చెప్పిన వాటిలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయం, సమానత్వం, శాస్త్రీయ పురోగతి, జాతీయ సమైక్యతలతో పాటు సాంస్కృతిక పరిరక్షణ ఉంది. అక్కడి నుండి 65 పుటలు పూర్తయేటప్పటికి సంస్కృతి అనే మాట, దాని సారభూతమైన తాత్పర్యం అనేకమార్లు ప్రస్తావనకు వచ్చాయి. పాఠ్య ప్రణాళికలో సైన్స్, గణితానికి అదనంగా ప్రాథమిక కళలు, చేతి వృత్తులు, ఆటలు, శారీరక దారుఢ్యం, భాష, సాహిత్యం మొదలైన వాటితోపాటు సంస్కృతి, విలువలు చేర్చాలని ఈ నూతన విద్యా విధానం పేర్కొన్నది. అందువల్ల నూతన విద్యా విధానం ప్రబోధించే, ప్రోత్సహించే సంస్కృతి స్వరూప స్వభావాలు ఏమిటో పరిశీలించడం అవసరం.

ఈ నూతన విద్యావిధానం 2020 'ప్రాచీనమూ శాశ్వతమూ అయిన భారతీయ జ్ఞానానికి సంబంధించిన సంపద్వంతమైన వారసత్వం వెలుగులో రూపొందించబడినట్లుగా చెప్పడమే దాని సంస్కృతి పునాదిని సూచిస్తుంది. జ్ఞానం, దర్శనం, సత్యం భారతీయ తత్వశాస్త్రంలో ప్రధానం అని, భారతదేశపు విద్యా లక్ష్యం కేవలం లౌకిక జీవితానికి సంబంధించిన జ్ఞాన సముపార్జన మాత్రమే కాదు, బడికి అవతల తనను తాను తెలుసుకోవడానికి తనను తాను విముక్తం చేసుకోవడానికి సంబంధించినది అని, ప్రపంచం మీద బలమైన ప్రభావాన్ని చూపిన ఘనమైన భారతీయ సంస్కృతీ వారసత్వాన్ని పరిరక్షించుకోవడం, పరిశోధించడం అభివృద్ధి చేయడం విద్య ద్వారానే సాధ్యం అని ఉపోద్ఘాతంలో పేర్కొన్న అంశాలను గమనిస్తే భారతీయ సంస్కృతి పునాదిగా ఈ విద్యా విధాన నిర్మాణం జరిగిందన్నది స్పష్టం. భారతదేశంలో విద్యకు భారతీయ సంస్కృతి ప్రాతిపదిక కావడం సహజమే కదా అనిపించవచ్చు. అయితే భారతదేశ సంస్కృతి అంతా ఏక ఖండంగా ఉందా? అన్నది ప్రశ్న.

భారతదేశపు సంస్కృతి మాత్రమే కాదు.. అసలు ఏ దేశ సంస్కృతి అయినా ప్రాచీనమైనదే. మనుషులు ప్రకృతిని అర్థం చేసుకొంటూ, ప్రకృతితో సంభాషణ చేస్తూ, సంఘర్షిస్తూ, ప్రకృతిని తమ జీవికకు వనరుగా గుర్తించి, మానవ శ్రమతో

దానికి విలువను సమకూరుస్తూ వచ్చిన క్రమంలో కొన్ని వేల, లక్షల సంవత్సరాల మీద రూపొందింది సంస్కృతి. ఆ మేరకు అది ప్రాచీనమే కానీ అది శాశ్వతం అనడం సత్యదూరం. సంస్కృతి, భౌగోళిక స్థితిగతులను, పర్యావరణ ప్రత్యేకతలను, మారుతున్న ఉత్పత్తి విధానాలను, సామాజిక మానవ సంబంధాలను బట్టి నిత్యం మార్పుకు లోనవుతుంటుంది. ధర్మం, న్యాయం, దయ మొదలైన విలువల స్వభావంలోనూ దానిని బట్టి కొత్త రంగులు చేరుతుంటాయి. భిన్న ప్రాంతాల, భిన్న మానవ సమూహాల సంపర్కంలో సంస్కృతి వైవిధ్య భరితంగా భాసిస్తుంటుంది. అందువల్ల సంస్కృతి అంటే ఏ కాలపు, ఏ ప్రాంతపు ఏ ప్రత్యేక అనుభవాలు కలిగిన మానవ సమూహపు సంస్కృతి అని ప్రశ్నించుకోవలసి ఉంటుంది. అప్పుడు 'భారతీయ జ్ఞానానికి సంబంధించిన సంపద్వంతమైన వారసత్వం' అంటే అది ఏ కాలానిది? ఏ ప్రాంతానిది? ఏ భాషా భాషీయులది? ఏ ఆర్థిక, సామాజిక వర్గాలది అన్న సందేహాలు రాక మానవు. వాటికి సమాధానంగానే సంపద్వంతమైన సంస్కృతిలో భిన్నత్వం, బహుళత్వం ఉంటాయని, వాటిపట్ల గౌరవంతో ఈ విద్యావిధానం ఉంటుందని చెప్పక తప్పలేదు.

భారతదేశం వేల సంవత్సరాల కాలం మీద కళలు, సాహిత్యం, ఆచారాలు, సంప్రదాయాలు మొదలైన రూపాలలో అభివృద్ధి చెందిన అపారమైన సంస్కృతీ సంపదకు నిధి అని, భారతీయ సంస్కృతీ పరిరక్షణ, ప్రబోధం దేశ సమైక్యతకు, ఆర్థిక రంగానికే కాదు, వ్యక్తి వికాసానికి కూడా అవసరమేనని చెప్తూ విద్యలో దానికి అనితర ప్రాధాన్యతను పదేపదే పేర్కొన్నది ఈ నూతన విద్యావిధానం. సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన భారతీయ సంస్కృతిని ప్రత్యక్ష అనుభవం నుండి తెలుసుకోవడానికి విద్యార్థులను భిన్న ప్రాంతాల పర్యటనకు తీసుకువెళ్లాలని, అందుకు ఒక వంద పర్యాటక క్షేత్రాలను గుర్తించాలని చెప్పిన సందర్భంలోనూ 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' భావన ప్రస్తావనకు వచ్చింది. (22.12) అలాగే ఇందులో భాషల బోధన, అధ్యయనాలు గురించి చెప్పే సందర్భంలో ప్రస్తావనకు వచ్చిన 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' భావన భిన్నత్వాలను, బహుళత్వాలను రద్దు చేసే ఆధిపత్య సంస్కృతీ ప్రతిధ్వని తప్ప మరొకటి కాదు.

భారతీయత (ఇండియన్ నెస్) అనే మాటను పదేపదే వాడడం, భారతీయత (ఇండియన్ నెస్) గర్వించదగిన అంశంగా, ఆలోచనలోనే కాదు, స్ఫూర్తిలో, మేధలో, బుద్ధిలో, చర్యలో, జ్ఞానాభివృద్ధిలో, నైపుణ్యాలను, విలువలను ఏర్పరచుకోవడంలో నిత్యం నిరంతరం వ్యక్తం కావలసిన అంశంగా చెప్పడం చిన్నాచితకా సమూహాల సంస్కృతిని మింగేసి, మెజారిటీ వర్గపు సంస్కృతిని ఉత్పన్నం చేసి ఏకజాతి విధానానికి దారితీసేదే. ప్రతి పాఠశాల విద్యార్థి 'ఏక్ భారత్ శ్రేష్ట భారత్' భావన దృష్ట్యా భారతీయ భాషలలో సరదాగా ఒక ప్రాజెక్ట్ చేయాలని అందువల్ల ప్రధాన భారతీయ భాషల ఉచ్చారణ, వర్ణమాల, లిపి, సాధారణ వ్యాకరణ నిర్మాణం, పదజాల సంస్కృత మూలాలు, వాటి పరస్పర సంబంధాలు, భేదాలు తెలుసుకోవడం సాధ్యం అవుతుందని, తద్వారా భాషకు ఉన్న శక్తి అర్థం అవుతుందని చెప్తూనే సంస్కృతం గురించి 'అదొక జ్ఞాన వ్యవస్థ' అని ప్రత్యేక పూనికతో చెప్పడం, సంస్కృతాన్ని పాఠశాల విద్యలో ఒక ఐచ్చిక విషయంగా ప్రవేశ పెట్టడం ద్వారా ప్రధాన స్రవంతిలోకి తేవాలి అని చెప్పడం, సంస్కృత విద్యాలయాల ప్రస్తావన మొదలైనవన్నీ విద్య కాషాయీకరణ ప్రమాదాన్ని శంకింప చేసేవే.

విద్య పిల్లలకు ఏది చేయడం మంచిదో తెలియ చెప్పగలగాలి అని పేర్కొంటూ ఈ నూతన విద్యా విధానం ఆ సందర్భంలో ప్రాథమిక నైతిక తర్కం, సంప్రదాయ భారతీయ విలువలు, మానవ రాజ్యాంగ విలువలు విద్యార్థులలో అభివృద్ధి పరచాలని చెప్పింది. అవేమిటో పెద్ద జాబితా కూడా ఇచ్చింది. అవి–సేవ, అహింస, స్వచ్ఛత, సత్యం, నిష్కామకర్మ, శాంతి, త్యాగం, సహనం, భిన్నత్వం, బహుత్వం, సరైన ప్రవర్తన, సహాయం, పరోపకారం, మర్యాద, క్షమ, సానుభూతి, బాధ్యత, పెద్దలపట్ల, పర్యావరణం పట్ల గౌరవం, సమైక్యత, స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వం, జండర్ సెన్సిటివిటీ మొదలైనవి. పంచతంత్ర కథలు, జాతక కథలు, హితోపదేశం వంటివి చదవడం వల్ల ఇవన్నీ తెలుస్తాయి అని కూడా చెప్పింది. ఇదంతా విలువల ప్రాతిపదికన విద్య అందించడం అన్న లక్ష్యానికి అనుగుణ మైనవి. నీతి, విలువలు అనేవి నిరపేక్ష అంశాలేమీ కాదు. ఆ అవగాహన లేకపోతే నీతి, విలువలు అనేవి సామాజిక, ఆర్థిక నేపథ్యాలతో, అవసరాలతో సంబంధంలేని వ్యక్తిగత అంశాలుగా తీర్పుకు గురవుతుంటాయి. అధికారవర్గ ప్రయోజనాలకు అను కూలంగా నిర్వచనాలు మారిపోతుంటాయి. ప్రచారంలోకి వస్తాయి. విద్య కాషాయీకరణ గురించిన అనుమాన మూలం అదే. ఈ నూతన విద్యావిధానం ఆరవ తరగతి నుండి అండర్ గ్రాడ్యుయేషన్ వరకు భారతీయ భాషా సాహిత్య కళా సాంస్కృతిక విషయాల అధ్యయనానికి విస్తృత ప్రాధాన్యతను ఇచ్చి చర్చించింది. సంస్కృతంతోపాటు పాళీ ప్రాకృత పర్షియన్ భాషలు, ప్రపంచ జ్ఞానం కోసం విదేశీ భాషలు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని, ఆరవ తరగతి నుండి పన్నెండవ తరగతి లోపల రెండేళ్లు భాష నేర్చుకొనే అవకాశం ఉండాలని చెప్పింది. సంస్కృతిని సుసంపన్నం చేయడానికైనా జాతీయ సమైక్యతను పెంచడానికైనా భారతీయ యువతకు తమ దేశానికి చెందిన విశాల భాషా సంపద గురించి, సాహిత్యం గురించి తెలిసి ఉండాలన్న అభిప్రాయం కూడా ఇందులో వ్యక్తం అయింది. పాఠాల బోధనలో కళలకు, సంస్కృతికి

సంబంధించిన దృక్కోణం ఉండాలని ఇది విద్యకు, సంస్కృతికి మధ్య బంధాన్ని దృఢతరం చేస్తుందని కూడా చెప్పడం జరిగింది. విద్యకు ఎటువంటి సంస్కృతితో బంధం దృఢతరం కానున్నది అన్నది ఇక్కడ కలిగే ఒక ప్రశ్న. సనాతనం, సంప్రదాయం వంటి మాటలు సంస్కృతికి విశేషణాలుగా సూచితమైన సందర్భాలు ఆ సంస్కృతి నేటి కాలపు ఆధునిక శాస్త్రీయ ప్రజాస్వామిక సంస్కృతి కాకుండా పోతుందేమోనన్న అనుమానాన్ని రేకెత్తించడం సహజం. ఆ క్రమంలోనే భాషల అధ్యయనాలకు, ప్రత్యేకించి సంస్కృత భాషా అధ్యయనానికి ప్రాధాన్యత ఇయ్యడం, పాఠశాల స్థాయిలోనే త్రిభాషా సూత్రం కింద సంస్కృతాన్ని తప్పనిసరి చేసి ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావాలన్న యోచన చేయడం (22.15) ప్రాచీన సాహిత్య అధ్యయన పరిశోధనల అవసరాన్ని నొక్కి చెప్పడం మొదలైనవి. వాటి వెనుక బ్రాహ్మణీయ చరిత్ర నిర్మాణ, ప్రచారాల రహస్య ఎజెండా దాగి ఉన్నదనుకోవడానికి వీలిస్తున్నాయి.

దేశీయ భాషా సాహిత్యాల ఉద్ధరణ పట్ల నిజమైన అభినివేశం ఉందనే అనుకున్నా ఇది ప్రధానమైన లిఖిత భాషలకు చెందినదే కానీ, లిపిలేని అనేక తెగల భాషలు ఈ పరిధిలోకి రావు. ఆ రకంగా వేల కొద్ది అల్ప సంఖ్యాకుల భాషలు ఉపాంతీకరణకు గురవుతాయి. ఆయా భాషా భాషీయులు ఉన్నత విద్యకు, ఉద్యోగ పరికల్పనకు అవకాశాలు నిరాకరింపబడతాయి. పాఠశాల, కళాశాల స్థాయి విద్యా వ్యవస్థలో కొంచెం కొంచెంగా ప్రభుత్వ విధానాల వల్ల, విద్య ప్రవేటీకరణ వల్ల ఉపాంతీకరణకు గురైన ఆ లిఖిత భాషా సాహిత్యాల ఉద్ధరణకైనా ఈ నాటికి ఈ నూతన విద్యావిధానంలో ఇంత ప్రాధాన్యత లభించినందుకు సంతోషించవలసిందే. కానీ, వీటిని వాస్తవీకరించ గలిగిన ప్రణాళిక గురించిన చిన్న సూచనయినా ఇందులో లేదు. దీనికి అనుకూలంగా కోర్సుల రూపకల్పన ఎలా ఉంటుంది? పాఠ్య విషయాలు ఏముంటాయి? నిర్ణయాధికారం ఎవరిది? ఉద్యోగ పరికల్పనలో వీటికి ఉన్న ప్రమేయం ఏమిటి? మొదలైన ప్రశ్నలకు సమాధానం లేదు. భారతీయ భాషా జ్ఞానం వ్యక్తి ఉద్యోగార్హతలలో ఒకటిగా చేయాలన్నారు. అందువల్ల అదనంగా ఒరిగేది ఎమన్నా ఉన్నదా? భారతీయ భాషా జ్ఞానం అవసరం ఉన్న ఉద్యోగాలు పెరగకుండా అందువల్ల సమకూరే ప్రయోజనం ఉంటుందా? – అన్నీ ప్రశ్నలే.

బడులలో భాషా సాహిత్య బోధనకు ఉపాధ్యాయులను అధిక సంఖ్యలో రిక్రూట్ చేసుకోవడం జరుగుతుందని కూడా ఇందులో ఇంకొకమాట ఉంది. శాస్త్ర సాంకేతిక విషయాలు, గణితం మొదలైన మార్కెట్ డిమాండ్ గల అంశాలతో కూడిన కోర్సులకు ప్రాధాన్యతనిచ్చి, తద్వారా విద్యను లాభసాటి వ్యాపారంగా చేసుకొన్న ప్రైవేటు విద్యాలయాలు, కళాశాలలు భాషా సాహిత్య అధ్యాపకులను మూడు నెలలకో, నాలుగు నెలలకో కాంట్రాక్టు పద్ధతిన కుదుర్చుకొంటున్న సమయంలో, ఒక్కొక్కసారి ఆ కాంట్రాక్టు పద్ధతి ఏర్పాటు కూడా లేకుండా భాషా సాహిత్యాలలో అధికారిక అర్హతలేని ఎవరో ఒకరి చేత చెప్పించినట్లు చేసి పబ్బం గడుపుకొంటున్న సమయంలో ఆ సమస్య ఉన్నదన్న స్పృహ లేకుండా భాషా సాహిత్య అధ్యయనాలకు, అధ్యయనం చేసిన వాళ్లకు మంచికాలం వస్తున్నదన్నట్లు కల్పించిన ఒక మాయావరణం ఈ నూతన విద్యా విధానంలో కనబడుతుంది. విద్యార్థులకు ఆసక్తి కలిగించి, చదివి ఆనందించగల పుస్తకాలను పాఠశాల లైబ్రరీల ద్వారా, ప్రజా గ్రంథాలయాల ద్వారా అందుబాటులో ఉండేట్లు చూడాలని, తద్వారా 'చదివే సంస్కృతి'ని దేశమంతా పెంచాలి అని చెప్పిన విషయం కూడా పబ్లిక్ లైబ్రరీ వ్యవస్థను ఇప్పటికే ధ్వంసం చేసిన విషయాన్ని పూర్తిగా విస్మరించినదే.

ఉన్నత విద్యను మరింతగా సంపూర్ణమూ, బహుజ్ఞాన విషయ సంభరితమూ చేయడం ఈ విద్యావిధానం లక్ష్యం. నలంద, తక్షశిల మొదలైన విశ్వ విద్యాలయాల కాలం నుండే ఉనికిలో ఉన్న సుదీర్ఘ సంప్రదాయ చరిత్ర కలిగిన అధ్యయన పద్ధతి ఇది అని, లెక్కలు, సైన్స్, వైద్యం, వృత్తి విద్యలు, వ్యక్తీకరణ నైపుణ్యాలతో సహా సంగీతం, నాట్యం మొదలైన అరవై నాలుగు కళల జ్ఞానాన్ని ఒకే జ్ఞానంలో భాగంగా బాణభట్టు కాదంబరి పేర్కొన్నది అని, ఈ సంప్రదాయాన్ని భారతీయ విద్యా విధానంలోకి తిరిగి తీసుకొని రావలసిన అవసరం ఉందని 21వ శతాబ్దానికి అది సరిగ్గా సరిపోతుందని పేర్కొనడం జరిగింది. (11.1)

సాహిత్యం చరిత్ర నిర్మాణంలో ఒక మూలవనరే అయినప్పటికీ, అది కల్పనా ప్రధానమైనది కనుక అందులో చెప్పినదానిని ఇతర భౌతిక చారిత్రక ఆధారాలతో సరిపోల్చి సత్య నిర్ధారణ చేయవలసి ఉంటుందని చరిత్రకారులు చెప్తారు. కానీ సాహిత్యాన్ని దానంతట అది చరిత్రగా పరిగణిస్తే ఆ మేరకు అది ఎంత వాస్తవమో, ఎంత కల్పనో తెలియకుండా పోతుంది. కాల్పనిక ఊహలు చరిత్రగా చలామణిలోకి వచ్చే ప్రమాదం ఉంది. తక్షశిల, నలంద మొదలైన విశ్వ విద్యాలయాల జ్ఞాన వారసత్వం అది ఎంత గొప్పదైనా రెండు వేల సంవత్సరాల కాలం మీద వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాలతో నిమిత్తం లేకుండా 21వ శతాబ్దికి కాలపు అవసరాల కోసం అదే నమూనాను తిరిగి తీసుకురావడం అంటే అది విద్యా వ్యవస్థలో హిందూ బ్రాహ్మణీయ సంస్కృతి పునరుద్ధరణకు దారితీసే ప్రమాదం లేకపోలేదు.

అదీగాక బహుముఖాలైన జ్ఞాన విషయాల పరస్పర సంబంధం గురించిన అవగాహన ప్రాచీన భారతానికే పరిమితమైనది కాదు. ప్రాచీన గ్రీకు నుండి ప్రపంచమంతటా

ఇది ఉంది. జ్ఞానాన్వేషణ మొదటి దశలో ప్రాపంచిక అనుభవ విస్తరణ క్రమం అది. అరిస్టాటిల్ రాజ్యం నుంచి కళల వరకు రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, ఆదిభౌతిక శాస్త్రం, వృక్ష జంతు శాస్త్రాలు, మనస్తత్వ శాస్త్రం, తర్కం, భాషా శాస్త్రం, సంగీతం, సౌందర్య శాస్త్రం మొదలైనవి అనేకం చర్చించిన విషయం తెలిసిందే. తరువాతి కాలాలలో అవి ప్రత్యేక శాస్త్రాలుగా అభివృద్ధి చెంది దూరం జరిగాయి. మళ్లీ మార్క్స్, ఏంగెల్స్ వచ్చాక వీటన్నిటి మధ్య ఉన్న ఆంతర గతితార్కిక సంబంధం చర్చలోకి వచ్చాయన్నది చరిత్ర.

ప్రపంచమంతటా 'లిబరల్ ఆర్ట్స్' ప్రాధాన్యతను గుర్తించడంలో పని చేస్తున్నది సాహిత్యం, కళలు, సంస్కృతిపై ప్రేమ అనుకుంటే అది పొరపాటు. వేగవంతమవుతున్న కార్పొరేట్ ఆర్థికవ్యవస్థలో ప్రతివ్యక్తి తన జీవిత కాలంలో అయిదారు ఉద్యోగాలైనా మారాల్సి ఉంటుందట. అందువల్ల ప్రతిసారీ వాళ్లు తమను తాము నిరూపించుకొంటూ నిలబడడానికి ఇంజనీర్లుగా, సాంకేతిక నిపుణులుగా, ఆర్థికవేత్తలుగా, వైద్యులుగా వాళ్లకు ఉన్న విషయ పరిజ్ఞానం ఒక్కటే సరిపోదు. దానిని శక్తివంతంగా, తర్కబద్ధంగా, విమర్శనాత్మకంగా వ్యక్తీకరించడానికి, అమలు చేయడానికి, అభివృద్ధిలోకి రావడానికి కావలసిన ఒక సమగ్ర అవగాహనను, వ్యక్తిత్వాన్ని లిబరల్ ఆర్ట్స్ అధ్యయనం ఇస్తుందని కార్పొరేట్ ఆర్థిక వ్యవస్థ చేస్తున్న ప్రచారం. అంటే సాహిత్యం, కళలు, సామాజిక శాస్త్రాలు ఇక ముందు కార్పొరేట్ వర్గ ప్రయోజనాలకు అనుబంధ విద్యలే తప్ప, స్వతంత్ర అస్తిత్వంతో ఉండవు. సాహిత్యం సామాజిక శాస్త్రాల అధ్యయనమే అవసరం లేదని, విశ్వవిద్యాలయాలలో ఆయా విభాగాలు వాటంతట అవి కృశించి, నశించి పోవడానికి వాతావరణాన్ని సృష్టించిన వ్యాపార సంస్కృతికి కొమ్ము కాస్తున్న ప్రభుత్వాలే ఈనాడు విద్యారంగంలో కార్పొరేట్ ప్రయోజనాలకు అనుగుణమైన అంతర్జాతీయ వైఖరులను అమలు చేయటానికే 'బహుళ కళా జ్ఞానం' అన్న భావన ముందుకు తెచ్చింది. ఈ విద్యావిధానం భారతీయ పునాదుల నుండి తవ్వితీసి పదును పెట్టడం పనిలో పనిగా జరిగిపోతూ దేశీయ అధికారవర్గ ప్రయోజనాలు నెరవేరడం అదనం.

గుణాత్మక విద్య ద్వారా ప్రపంచంలోనే అత్యున్నత జ్ఞానశక్తి (గ్లోబల్ నాలెడ్జ్ సూపర్ పవర్)గా దేశాన్ని అవతరింపచేయడం ఈ నూతన విద్యా విధానానికి అంతిమ గమ్యం. విద్య, ఆరోగ్యం, జీవన ప్రమాణాలు ప్రాతిపదికగా ప్రపంచ దేశాల మానవాభివృద్ధి సూచికలో అన్నిటా దిగువ స్థానాలతో సంతృప్తి పడిన దేశాన్ని అత్యున్నత జ్ఞానశక్తిగా అవతరింప చేయడం ఎలా సాధ్యమో ఎవరు చెప్పాలి? ఈ జ్ఞాన ఆధిక్యత దృష్టి దేశంలో జ్ఞాన వైవిధ్యాన్ని అణగదొక్కి ఒకే రకమైన జ్ఞానాన్ని సర్వోత్కృష్టమైనదిగా, శ్రేష్ఠమైనదిగా స్థాపించే ఫాసిస్ట్ సంస్కృతిని పరివ్యాప్తి చేసే ప్రమాదమే ముందు ఉన్నది. సామాజిక న్యాయం, సమానత్వం సాధించడానికి ఉన్న ఏకైక గొప్ప సాధనం విద్య అని ఈ నూతన విద్యావిధానం 2020 పేర్కొంటున్నది. 2040 నాటికి సామాజిక, ఆర్థిక నేపథ్యాలతో సంబంధం లేకుండా అందరికీ అత్యున్నత గుణాత్మక విద్యకు సమాన అవకాశాలు సాధించడం గురించి వాగ్దానం కూడా చేసింది. కానీ జాగ్రత్తగా గమనిస్తే ఇవి శూన్య హస్తాలు చూపే శుష్క ప్రియాలు మాత్రమే అని సులభంగా అర్థం అవుతుంది.

పాఠశాల విద్యలో ప్రధాన సమస్య అర్థాంతరంగా పిల్లలు చదువు మానేసి వెళ్లిపోవడం. 2017-18 సంవత్సరంలో జరిగిన హౌస్ హోల్డ్ సర్వే ప్రకారం ఆరేళ్ల వయసు నుండి పదహారు ఏళ్ల మధ్య వయసు పిల్లలు 3.22 కోట్ల మంది బడి బయట ఉన్నారని తేలింది. దానిని ప్రస్తావిస్తూ వాళ్లను సాధ్యమైనంత త్వరగా బడిలోకి తీసుకురావడం, ఇకముందు బడి ఎవరూ వదలకుండా చూడడం, 2030 నాటికి వంద శాతం పిల్లలు పాఠశాలలో చేరేట్లు చేయడం అవసరం అన్న గుర్తింపు నుండి పాఠశాల విద్యలో అర్థాంతరంగా చదువులు ఆపేసే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించడం, అన్ని స్థాయిలలో అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకురావడం ఈ విద్యా విధానంలో ఒక ప్రధాన లక్ష్యంగా పేర్కొనబడింది. లక్ష్య సాధనకు ఉన్న రెండు మార్గాలలో ఒకటి భద్రతా యుతమైన, సమర్థవంతమైన మౌలిక సదుపాయాల పరికల్పన, సుశిక్షితులైన అధ్యాపకుల నియామకంతోపాటు రవాణా సౌకర్యం, వసతి సౌకర్యం మొదలైనవి కల్పించడం. అయితే రెండవది బడికి అవతల ఉన్న పిల్లలను సుశిక్షితులైన టీచర్లు సామాజిక కార్యకర్తల ద్వారా గుర్తించి, అవగాహన కల్పించి బడికి తీసుకురావడం. అసలు అంతంత మంది పిల్లలు బడి వదిలెయ్యడానికి మూలకారణమైన పేదరికం, అందువల్ల బాల్యంలోనే కుటుంబ అవసరాలకు ఆదాయం తేగల ఏదో ఒక పనిలో కుదరవలసి రావడం, తాగివచ్చే తండ్రుల వల్ల ఇంట్లో ఏర్పడే హింసాత్మక, సంఘర్షణాత్మక వాతావరణంలో మనసు చెదిరి చదవలేకపోవడం వంటి అంశాల ఉనికినే పట్టించుకోకుండా నిర్ధారించిన మార్గాలు ఈ రెండూ. మౌలిక నిర్మాణాలు సదుపాయాలు, గుణాత్మకతకు హామీ కీలకాంశం అయినప్పుడు విద్యార్థులు బడికి రావడంలో ఆసక్తిని కోల్పోరని చెప్పడంలో అదే కనబడుతుంది. అయితే ఈ మార్గాలలో చేయ వలసిన పనికి ఉండే అవకాశం ఎంత? ఆచరణలో చిత్తశుద్ధి ఎంత? అన్నది మరొక అంశం.

ఇంతా చెప్పి అందరికీ ప్రత్యేకించి సామాజిక, ఆర్థిక అననుకూలతలలో ఉన్న సమూహాలకు చదువుకునే అవకాశాలు కల్పించడానికి పాఠశాల విద్య బహుముఖ మార్గాలలో విశాలం

కావలసి ఉంటుందని అంటూ అందుకు ఫార్మల్, నాన్ ఫార్మల్ విద్యా విధానాలను సిఫారసు చేసింది ఈ నూతన విద్యా విధానం 2020. భౌతికంగా బడికి హాజరుకాలేని వాళ్ల కోసం ఓపెన్ స్కూల్స్, దూరవిద్య కోర్సులను కొనసాగించాలని చెప్పడాన్ని బట్టి అసమానతల కొనసాగింపే ఈ విద్యా విధానంలో మార్గదర్శక సూత్రం అన్నది స్పష్టం. బడికి వెళ్లలేని వాళ్లు అంటే పేద వర్గాల, పనిచేయక గడవని వర్గాల పిల్లలే. వాళ్లు దళిత, బహుజన, ఆదివాసీ పిల్లలే అయి ఉంటారు. ప్రత్యేకించి ఆడ పిల్లలు అయి ఉంటారు. బడికి వెళ్లగలిగిన వాళ్లకు అందుబాటులోకి వచ్చే అవకాశాలతో పోలిస్తే జీవన పోరాటం మధ్య ఓపెన్ స్కూల్ ద్వారానో, దూరవిద్య ద్వారానో విద్య పొందే వాళ్లకు అందివచ్చే అవకాశాలు తక్కువగానే ఉంటాయి. సమాన అవకాశాలు అన్న రాజ్యాంగ విలువ వాళ్ల విషయంలో నిరాకరణకు గురైనట్లే. బడులలో దళిత, ఆదివాసీ, బహుజన ఆడపిల్లల చేరికలో ఇప్పటికే వున్న గ్యాప్ పూరించకపోగా మరింత పెంచటానికే ఇది ఉపయోగపడుతుంది. ఆ రకంగా అసమ సంస్కృతికి ఈ విద్యా విధానం రాస్తాను మరింత విశాలం చేసేదిగా ఉంది.

ఇంతా చెప్పి అందరికీ ప్రత్యేకించి సామాజిక, ఆర్థిక అననుకూలతలలో ఉన్న సమూహాలకు చదువుకొనే అవకాశాలు ఈ విద్యా విధానంలో కీలకమైన మార్గదర్శకాలలో ఒకటి సారళ్యం (ఫ్లెక్సిబిలిటీ). కార్పొరేట్ ఆర్థిక సంస్కరణలను, మార్పులను ఆహ్వానించే మేధావి వర్గపు ప్రతినిధిగా థామస్ ఫ్రైడ్ మాన్ అభివృద్ధి చేసిన భావన ప్రకారం త్వరత్వరగా మారుతున్న ఉద్యోగ పరికల్పన రంగం స్వభావాన్ని బట్టి ఏదో ఒకటి నేర్చుకోవడం కాదు, నేర్చుకోవడం ఎట్లాగో జీవితాంతం నేర్చుకొంటూనే ఉండాలి. అందుకనే ఈ నూతన విద్యా విధానం ఏమి నేర్చుకోవాలో, ఏ జీవిత మార్గాన్ని ఎంచుకోవాలో ఎవరికి వాళ్లే నిర్ణయించుకొనే అవకాశం ఉండాలని, ఉంటుందని పేర్కొన్నది. ఈ ఎంపిక స్వేచ్ఛ విద్యార్థులను సాధికారులను చేస్తుందని ఈ విధానంలో చెప్పబడింది. ఉదారవాదం, సంస్కరణ వాదం వంటి మాటలు తమ అసలు సారం కోల్పోయి, పెట్టుబడి సంస్కృతిలో ఎటువంటి కొత్త అర్థాలను మోస్తున్నాయో మనకందరికీ తెలిసిందే. ఇక్కడ సారళ్యం, స్వేచ్ఛ, సాధికారత అన్న మాటలు ఆ వరుసలోవే.

మాధ్యమిక పాఠశాల విద్య నుండే విద్యార్థులకు తమ తమ అధ్యయన మార్గాలను, జీవిత విధానాలను తామే నిర్ణయించుకొనే అవకాశం ఇస్తుందట ఈ సారళ్యం. మాధ్యమిక విద్య అంటే ఆరు నుండి ఎనిమిదవ తరగతి వరకు. ఆ తరగతులలో ఉండే పిల్లలు పదకొండు నుండి పదమూడేళ్ల వయసు వాళ్లయి ఉంటారు. ఫిజికల్ ఎడ్యుకేషన్, కళలు, సంస్కృతి, వృత్తి విద్య నైపుణ్యాలు మొదలైన వాటిలో దేనినో ఒకదానిని ఎంచుకొనే వివేకం కానీ, అవకాశం కానీ వాళ్లకు ఉంటాయా? శ్రామికులైన తల్లిదండ్రులు ఎదుర్కొనే అవసరాల ఒత్తిడి వాళ్ల ఎంపికను నియంత్రించేదిగా ఉండడమే తరచు జరిగేది. అటువంటప్పుడు వడ్రంగం, కమ్మరం, కుమ్మరం, ఎలక్ట్రిక్ మొదలైన వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇప్పించడానికే తల్లిదండ్రుల మొగ్గు ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగ పరికల్పనతో పనిలేకుండా విద్యార్థులు స్వతంత్రంగా జీవికను ఏర్పరచుకొనే వీలు కల్పించే వృత్తి విద్యా కోర్సులు అసంఘటిత రంగాన్ని విస్తరింపచేస్తాయి. అదే సమయంలో విదేశీ పెట్టుబడులకు చౌకగా నైపుణ్యం లేని లేదా కాస్త నైపుణ్యం గల చౌక శ్రామికులను అందుబాటులోకి తెచ్చే పని జరిగిపోతుంది. దానితోపాటు ఈ అసంఘటిత రంగ శ్రమ శక్తికి కేవలం ఏడు శాతంగా ఉండే ఉన్నత శ్రేణి ఉద్యోగ రంగానికి మధ్య అంతులేని వ్యత్యాసం విస్తరిస్తూనే ఉంటుంది. ఆ రకంగా చూసినప్పుడు సారంలో దీని పునాది అసమ సంస్కృతి అని, అస్తిత్వంలో ఉన్న నిచ్చెన మెట్ల వ్యవస్థను అది మళ్లీ మళ్లీ ఉత్పత్తి చేస్తూనే ఉంటుంది అని స్పష్టం అవుతుంది.

'సారళ్యం' మరో ముఖం ప్రవేశ నిష్క్రమణల ఐచ్ఛికత. దీని ప్రకారం 10వ తరగతిలో బడి మాని వృత్తి విద్య కోర్సులలో చేరవచ్చు. తనకు ఇష్టమైన కోర్సులతో ఉన్న మూడు లేదా నాలుగేళ్ల డిగ్రీ కోర్సులలో చేరినవాళ్లు మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం – అలా ఎప్పుడైనా చదువు మానేసి వెళ్లిపోవడానికి ద్వారాలు ఉంటాయి. ఎప్పుడు నిష్క్రమించినా అప్పటి వరకు పూర్తి చేసిన కోర్సులకు గాను సర్టిఫికెట్స్ ఇస్తారు. డ్రాప్ అవుట్ రేటును తగ్గించాలని ఒకచోట చెపుతూ జారిపోవడానికి అనేక ద్వారాలు ఉన్నాయని చెప్పడం ఒక వైరుధ్యం. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం – అలా వాళ్లు నాలుగేళ్ల కోర్సులో మూడుసార్లు నిష్క్రమించడానికి ద్వారాలు ఉంటాయి (11.9). ఎవరు ఎప్పుడు నిష్క్రమిస్తారు? ఎవరు చివరి వరకూ కొనసాగుతారు అన్నది ఆర్థిక, సామాజిక వెసులుబాట్ల సాపేక్షతలోనే జరుగుతుందని వేరే చెప్పనక్కరలేదు. సమానత్వం, సామాజిక న్యాయం సాధించడానికి ఏకైక మహత్తర సాధనం విద్య అని చెప్పిన ఈ నూతన విద్యావిధానం 2020 అసమానత్వం నుండి అసమానత్వానికి జరిగే సామాజిక గమనాన్ని కొత్త పదజాలంతో అలంకరిస్తుంది. అంతే.

'సారళ్యం'లో మరొక పార్శ్వం ఆన్లైన్ డిస్టెన్స్ లెర్నింగ్. కాలేజీ, విశ్వ విద్యాలయం వంటి విద్యా సంస్థలతో ప్రత్యక్ష సంబంధం అవసరం లేకుండా అంతర్జాల సాంకేతికత ఆధారంగా చదువుకొనే అవకాశం కల్పించే దూర విద్య. సృజనాత్మక శక్తులను వికసింపచేసే విధంగా పాఠ్య ప్రణాళికలు పరీక్షా విధానాలు రూపొందించడంతోపాటు గుణాత్మక తరగతి గది

నుండి అత్యంత విశాల సమగ్ర విద్యా సంస్థల వరకు జరగవలసిన నిర్మాణాల గురించి మాట్లాడే సందర్భంలో ఈ నూతన విద్యా విధానం సామాజిక, ఆర్థిక సౌలభ్యాలు లేని వర్గాల విద్యార్థుల గురించి ఆలోచించకపోలేదు. వాళ్లు ఉన్నత విద్యలోకి ప్రవేశించడానికి, విజయవంతంగా చదువులు పూర్తి చేసుకోవడానికి కాలేజీలు, విశ్వవిద్యాలయాలు ఉత్తమశ్రేణి సహాయక కేంద్రాలు ఏర్పాటుచేసి తోడ్పడాలని చెప్పింది. అయినా ఎక్కువ మందికి గుణాత్మక ఉన్నత విద్యను అందుబాటులోకి తెచ్చే సహజ మార్గం 'ఆన్లైన్ డిస్టెన్స్ లెర్నింగ్' (12.5) అని పేర్కొనడం గమనిస్తే రాబోయే బహుళ జ్ఞాన కేంద్రాలుగా ఉండే విశాల విద్యా సంస్థలు ఎవరి కోసమో సులభంగానే అర్థం అవుతుంది. అయితే ఈ లెర్నింగ్ అనేది ఇప్పటికే మార్కెట్ సరుకుగా స్థిరపడింది. 2015 జనవరిలో ప్రణాళికా సంఘాన్ని రద్దు చేస్తూ యూనియన్ క్యాబినెట్ చేసిన తీర్మానాన్ని అనుసరించి ప్రధానమంత్రి చైర్‌పర్సన్‌గా ఏర్పడిన సంస్థ. ది నేషనల్ ఇనిస్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫర్మింగ్ ఇండియా (ఎన్ఐటీఐ అయోగ్) దేశంలో జరగవలసిన మార్పుకు విద్య ఒక మాధ్యమం కనుక దానిని డిజిటల్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌గా మార్చడానికి 2017 నుండే భారత ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయత్నాలు ప్రారంభించింది. అందుకు 'స్వయం దీక్ష' వంటి సాంకేతిక వేదికలను ఏర్పాటుచేసింది. విద్యను మార్కెట్ సరుకుగా మార్చడం అనే ప్రక్రియ దీనితో మరింత ఊపందుకున్నది. 2019 నివేదిక ప్రకారం 2018 నాటికి ఆన్‌లైన్ విద్యా వ్యాపారం 39 బిలియన్ రూపాయలలో ఉన్నదని, 2024 నాటికి అది 360 బిలియన్లకు చేరవచ్చని తెలుస్తున్నది. కోవిడ్ విపత్తు వలన ఆన్‌లైన్ పద్ధతే పాఠశాలలకు, కళాశాలలకు, విశ్వ విద్యాలయాలకు అనివార్యమైన పరిస్థితులలో ఈ వ్యాపారానికి ఆమోదం లభించినట్లయింది. నూతన విద్యా విధానం దానిని వ్యవస్థీకృతం చేయడానికి సంకల్పించింది. కొవిడ్ విపత్తు అలా ఉండగానే మద్యం షాపులను తెరవడానికి త్వరపడిన ప్రభుత్వాలు పాఠశాలలు, కళాశాలలు తెరవడం గురించి ఏ మాత్రం ఆలోచించకపోవడం ఈ మార్కెట్ దృష్టి వల్లనే కావాలి.

ఈ మార్కెట్లో ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, ఇరవై నాలుగు గంటల ఇంటర్నెట్ సౌకర్యం గల వినియోగదారులకు మాత్రమే విద్య అందుబాటులోకి వస్తుంది. కానీ, దేశంలో ఎనిమిది శాతం మందికి మాత్రమే ఇవి అందుబాటులో ఉన్నాయి. అందులోనూ ఆడ పిల్లల శాతం మరీ తక్కువ. అటువంటప్పుడు మిగిలిన అత్యధిక సంఖ్యాకులైన యువత, ప్రత్యేకించి ఆడ పిల్లలు చదువుకు పరాయీకరింపబడడం తథ్యం. కోవిడ్ విపత్తులో పాఠశాల, కళాశాల విద్య స్తంభించి ఆన్‌లైన్‌లో విద్యాబోధన జరుగుతుంటే తమ పిల్లలకు మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి తల్లిదండ్రులకు పిల్లలకు స్మార్ట్ ఫోన్లు, ఐపాడ్లు, ల్యాప్‌ట్యాప్‌లు, నిరంతర నెట్ సౌకర్యం సమకూర్చడం మోయరాని బరువవుతున్న సంగతి, కొత్త అవసరాలకు తగ్గట్టు అవి అందుబాటులోకి రానప్పుడు విద్యార్థులు నిరాశా, నిస్పృహలకు గురికావడం, ఆత్మహత్యలకు తలపడడం వర్తమానంలో మనం చూస్తున్నదే. ఈ పరిస్థితులలో సాంకేతికత వేదికగా విద్యను అందరికీ అందుబాటులోకి తేవచ్చు అని చెబుతున్న నూతన విద్యా విధానం నేతి బీరకాయలో నేతి సామెత చందంగానే ఉంటుందని వేరే చెప్పనక్కరలేదు. ఇది అస్తిత్వంలో ఉన్న సామాజిక, ఆర్థిక అసమానతలను ఏ స్థాయిలో పెంచుకుంటూ పోతుందో తలచుకొంటే భవిష్యత్తు చీకటి చిత్రపటమే.

విద్య వ్యాపారీకరణను అదుపు చేయడం, అణచివేయడం, ఆపు చేయడం ఈ నూతన విద్యా విధానంలో కీలక ప్రాధాన్యాంశంగా ప్రత్యేకమైన ఉపశీర్షిక కింద చెప్పబడింది. (18.12) అయితే ఇది అసలు ఉద్దేశం అందుకు వ్యతిరేకమైనది. పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు అన్ని దశలలోను విద్య ప్రైవేటీకరణను వేగవంతం చేసే ప్రక్రియ ప్రముఖంగా కనబడుతుంది. రేషనలైజేషన్ ఆఫ్ స్కూల్స్ ప్రక్రియలో ఇప్పటికే దేశమంతటా విద్యార్థులు తగిన సంఖ్యలో లేని బడులను నడపడం ఆర్థికంగా బరువు అన్న కారణంతో కొన్ని బడులను కలిపి ఒకటిగా చేయడం, కొన్నిటిని మూసివేయడం జరుగుతూనే ఉన్నది. అలా మూసివేయబడిన పాఠశాలలు ఒక్కొక్క రాష్ట్రంలో వేల సంఖ్యలో ఉన్నాయి. దానికి తోడు స్కూల్ కాంప్లెక్సుల ఏర్పాటును ముందుకు తెచ్చింది ఈ నూతన విద్యా విధానం. వనరుల వినియోగంలో సామూహిక సంస్కృతిని పెంచడానికి, ముఖ్యంగా టీచర్ల నైపుణ్యాలను అన్ని పాఠశాలలకు వినియోగపడేట్లు చేయడానికి అనేక పాఠశాలలతో ఒకే పెద్ద ఆవరణ అభివృద్ధి చేయడం ఉపయోగకరం అని పేర్కొన్నది. అధ్యాపకులు బడిలో రోజూ వేరు వేరు తరగతులకు వెళ్లి పాఠాలు చెప్పినట్టుగా ఇప్పుడిక ఒకే ఆవరణలో ఉన్న వేరు వేరు పాఠశాలలో పాఠాలు చెప్పాల్సి ఉంటుందన్న మాట. ఈ రకంగా 'టీచర్ షేరింగ్' అనే భావనను బలంగా ముందుకు తెచ్చింది. ఉపాధ్యాయులను వివిధ పాఠశాలలు తమ వాటాకు తగినట్లు వాడుకుంటారన్నమాట. ఇది అధ్యాపకుల మీద ఉమ్మడి యాజమాన్యపు బరువును పెంచడంతోపాటు వాళ్ల ఆత్మగౌరవ, వృత్తి గౌరవ తాకట్టులను కూడా కోరుతుంది. ఈ స్కూల్ కాంప్లెక్స్‌ల కోసం అధ్యాపకుల నియామకాన్ని హైరింగ్ అనే మాటతో పేర్కొనడం జరిగింది. ఆ మాటలోనే తాత్కాలికత అనే అర్థం ఉంది. ఉద్యోగ భద్రత సన్నగిల్లుతుంది. హైరింగ్ అన్నప్పుడు ఎప్పుడు పడితే అప్పుడు ఫైరింగ్ అవకాశాలు దానిని అంటిపెట్టుకొని ఉంటాయి.

'గురుబ్రహ్మా, గురుర్విష్ణు, గురుదేవో మహేశ్వర... సంస్కృతిని సౌకర్యవంతంగా పక్కకు పెట్టిందన్నమాట ప్రాచీన సంస్కృతి గురించి ఎంతో మాట్లాడిన ఈ నూతన విద్యావిధానం.

ఓ వైపు ప్రభుత్వ విద్యా సంస్థలను వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చర్యలు ఉంటాయని చెబుతుంది ఈ విద్యా విధానం. అదే సమయంలో స్కూల్ కాంప్లెక్స్‌లు, క్లస్టర్ల ఏర్పాటులోని ప్రయోజనాలను ఏకరువు పెడుతూ అది పాఠశాలల మధ్య సహకారాన్ని, సానుకూల సమ్మిళిత సహ ఉత్తేజాన్ని పెంపొందిస్తుందని చెబుతూ ఒక ప్రభుత్వ పాఠశాలకు, ఒక ప్రైవేట్ పాఠశాలకు మధ్య ఇటువంటి బంధాన్ని ఏర్పాటు చేయవచ్చని పరస్పరం వనరులను పంచుకోవడానికి, ప్రైవేట్ పాఠశాలల ఉత్తమ సంప్రదాయాలను స్వీకరించడానికి ఉపయోగపడుతుందని చెప్పడం పెద్ద వైరుధ్యంగా కనబడుతుంది. లాభాపేక్షగల తోడేలు వంటి విద్యా వ్యాపార వర్గానికి మేక పిల్ల వంటి సంక్షేమ రంగానికి చెందిన ప్రభుత్వ విద్యా సంస్థలకు మధ్య స్నేహం, సహకారం అంతిమంగా ప్రభుత్వ విద్యను బలహీనపరిచి, జబ్బు పరిచి చంపేసేది తప్ప మరొకటికాదు. ప్రజా విద్యా వ్యవస్థ ఒక శక్తివంతమైన ప్రజాస్వామ్య సమాజానికి పునాది అని చెబుతూనే, అదే సమయంలో ప్రైవేట్/దాతృత్వ పాఠశాల రంగాన్ని ప్రోత్సహించాలి అని చెప్పడం ఈ నూతన విద్యా విధాన స్వభావాన్ని స్పష్టం చేస్తుంది.

ఉన్నత విద్యలోనూ ఇదే ధోరణి. ఉన్నత విద్యా రంగంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ముక్కలు ముక్కలుగా దేశమంతటా విస్తరించిన ఉన్నత విద్యాసంస్థలను మల్టీ డిసిప్లినరీ అండర్ గ్రాడ్యుయేట్ కాలేజీలుగా, పెద్ద పెద్ద ఇంటర్ డిసిప్లినరీ విశ్వ విద్యాలయాలుగా, ఉన్నత విద్యా సంస్థల కేంద్రాలుగా పరివర్తింపచేయడం నూతన విద్యావిధానం-2020 ప్రధాన లక్ష్యం. విశ్వ విద్యాలయాలను పరిశోధన ప్రధానమైనవి, బోధన ప్రధానమైనవి అని రెండుగా వర్గీకరించింది. నైపుణ్య శిక్షణలు వృత్తి విద్యా కోర్సులు నిర్వహిస్తూ డిగ్రీలు ఇచ్చే సంస్థలు మూడవ రకం. పెద్ద మల్టీ డిసిప్లినరీ విశ్వ విద్యాలయాలు పరిశోధన ప్రధానమైనవి కానీ, బోధనా ప్రధానమైనవి కానీ నలంద, తక్షశిలా, వల్లభి మొదలైన సంప్రదాయ భారతీయ విద్యాసంస్థల వారసత్వం నుండి అభివృద్ధి చేయవలసినవి అని కూడా పేర్కొన్నది. ప్రైవేట్ రంగంలో ఈ విధమైన సంస్థల అభివృద్ధి, దూర విద్య కోర్సులు, బహుళ నిష్క్రమణ ఎంపికలు మామూలే. ప్రపంచ ప్రమాణాలు సాధించటం లక్ష్యంగా మల్టీ డిసిప్లినరీ విద్య కోసం మోడల్ పబ్లిక్ విశ్వ విద్యాలయాల ఏర్పాటు ప్రస్తావన ఉంది. అయితే దీనితోపాటు ప్రస్తావించబడిన అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడం, దేశీయ విద్యార్థులు తమ డిగ్రీలో కొన్ని కోర్సులను విదేశాలలో పూర్తి చేసే ఒప్పందాలు, అధిక నాణ్యత గల విదేశీ సంస్థలతో విద్యార్థుల అధ్యాపకుల మార్పిడి, పరిశోధన, బోధన విషయాలలో సహకారం మొదలైన అంశాలు ప్రపంచ సంపన్న వర్గపు మల్టీ డిసిప్లినరీ విశ్వ విద్యాలయాల ఏర్పాటుకు రహదారి ఏర్పరుస్తున్నాయి. ప్రపంచ ప్రముఖ విశ్వ విద్యాలయాలను గుర్తించి వాటిలో ఉన్నవారు భారతదేశంలో పనిచేయడానికి చట్టబద్ధత కల్పించడం విదేశీ పెట్టుబడిని విద్యారంగంలోకి ఆహ్వానించడమే. విద్యను వ్యాపారంగా వ్యవస్థీకరించడమే.అధ్యాపకులకు, సంస్థలకు సర్వ స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం దానికి అనుబంధమే. స్వతంత్ర ప్రతిపత్తి అంటే ఆర్థిక స్వతంత్ర ప్రతిపత్తే. అర్థ బలం ఉన్న వ్యక్తులు, శక్తులు, సంస్థలు తమ క్యాంపస్‌లను తాము నిర్మించుకొంటూ, నిర్వహించుకొంటూ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పెట్టి విదేశాల నుండి అధ్యాపకులను పిలిపించుకొంటూ, ఆదాయం పెంచు కొంటూ పోతుంటే ప్రభుత్వం విద్యారంగం మీద పెట్టే వ్యయాన్ని తగ్గించుకొంటూ పోతుంది. ప్రైవేట్ యూనివర్సిటీలకు, విదేశీ విశ్వవిద్యాలయాలకు లభిస్తున్న అనుమతులు మనం చూస్తూనే ఉన్నాం. వాటి మీద ప్రభుత్వాలకు ఉండబోయే నియంత్రణ 'లైట్'గానే ఉంటుందని ఈ పాలసీ పేర్కొన్నది. బట్ టైట్ అనే మాటలను చేర్చిందనుకోండి. అవి కంటితుడుపు మాటలని ఎవరికి తెలియదు. వ్యక్తులు నడిపే సంస్థలకు నష్టదాయకం కాకుండా గరిష్ఠంగా వసూలు చేయదగిన ఫీజును నిర్దేశించడం జరుగుతుందని చెప్పడంలో ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల సాధికారత గురించిన శ్రద్ధ గమనించవచ్చు. ఇప్పుడిక సాధికారత, స్వయం ప్రతిపత్తి సంస్కృతి (10.12) అంటే విద్యా వ్యాపారీకరణ క్రమాన్ని వేగవంతం చేయడమే. అందువల్ల ఇది విద్యారంగాన్ని పెట్టుబడి సంస్క ృతికి, కార్పొరేట్ సంస్కృతికి లోబరచే విధానం. ఆ వ్యవస్థల ప్రయోజనాల కోసం పనిచేసే ఉద్యోగ వ్యవస్థను ఉత్పత్తి చేసే కేంద్రం. సామాజిక, ఆర్థిక, మానసిక, శారీరక సౌష్ఠవంలో తేడాలు ఎన్ని ఉన్నా, అందరికీ సమానంగా విద్య అని సూత్రప్రాయంగా అంగీకరించినా ఈ విద్యా విధానం అంతిమ గమ్యంలో అందరూ లేరు. గమనం ఆ దిశనే సూచిస్తున్నది. ఇది అసమానతలను మరింత తీవ్రతరం చేసే సామ్రాజ్యవాద సంస్కృతినే ప్రతిఫలిస్తున్నది. ఈ నూతన విద్యావిధానం 2020లో ప్రవేశ పెట్టిన 'స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్' అనే మాట చటుక్కున ప్రత్యేక ఆర్థిక మండలుల చట్టాన్ని గుర్తుకు తెస్తుంది. విద్యారంగాన్ని ఆశ్రయించి ఆర్థిక సంపదను రాజకీయ, సామాజిక, సాంస్కృతిక సంపదగా మార్చడానికి జరు గుతున్న అంతర్జాతీయ కుట్రలో భాగంగా వచ్చిన ఈ నూతన విద్యావిధానం భారతీయమైనది అనుకుంటే పొరపాటే. ఆ పేరు మీద ప్రపంచ పెట్టుబడికి భారతీయ విద్యారంగాన్ని తాంబూ లంలో పెట్టి అప్పజెప్పడమే జరిగేది. తస్మాత్‌జాగ్రత్త. ❑

చరిత్ర పుస్తకాలు

# చరిత్ర పాఠ్య పుస్తకాల్లో మార్పులు!



- రొమిల్లా థాపర్

అనువాదం : రాఘవశర్మ

**పాఠ్యాంశాలను తగ్గించడం కోసం పేజీలకు పేజీలు, చాప్టర్లకు చాప్టర్లు తొలగించడం అతి పెద్ద తెలివి తక్కువపని. పాఠ్యాంశాలను తొలగించాలనుకునే ఎన్‌సీఈఆర్‌టి ఆలోచన వెనుక అసలు ఉద్దేశం వేరే ఉంది. ఆరు నుంచి పన్నెండవ తరగతి వరకు ఎన్‌సీఈఆర్‌టి ప్రచురించిన భారత చరిత్ర పాఠ్యాంశాల్లో కొన్ని భాగాల తొలగింపు అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. చరిత్ర పాఠ్య పుస్తకాల్లో ముఖ్యమైన కొన్ని చారిత్రక సంఘటనలను, భాగాలను తొలగించడం, పైన జరిగిన చర్చలో ధర్మాగ్రహం వ్యక్తమైంది.**

ప్రస్తుత విద్యా విధానంలో ఒక వైరిభావాన్ని ఎదుర్కోవలసి వస్తోంది. ఈ వివాదాల్లోని మూడు కోణాల గురించి వ్యాఖ్యానించదలుచుకున్నాను. విద్యకు పాఠ్య పుస్తకాలు ఎందుకు కీలకం? భారత చరిత్ర పాఠ్య పుస్తకాల్లో తొలుత ఉన్న ధోరణిని ఏకపక్షంగా ఎందుకు తొలగించారు ? ఇలా చేయడం వల్ల ఏం ప్రయోజనం.

### పాఠ్యపుస్తకాల ప్రాముఖ్యత

పాఠ్య పుస్తకాలు కనీసం మూడు పనులు చేస్తాయి. ఒక అంశానికి సంబంధించిన మౌలిక సమాచారాన్ని ఒకే దగ్గరకు తీసుకొస్తాయి. అక్కడి నుంచి వాటి ప్రాధాన్యత ప్రకారం స్థాయిలేర్పడతాయి. కింది తరగతుల్లో తేలికగా ఉండి, పై తరగతులకు వెళ్ళిన కొద్దీ వాటి స్థాయి పెరుగుతుంది. దీన్ని పునరావృతంగా భావించనవసరం లేదు. చరిత్రను ఈ రెండు దశల్లో ఉన్న తేడాను ఎలా చూస్తారో పరిశీలిద్దాం. ఆయా అంశాల్లో విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంచుకోవడానికి వారు ప్రశ్నించేలా మంచి పాఠ్య పుస్తకాలు ప్రోత్సహిస్తాయి. జ్ఞానాన్ని పెంచుకోవడానికి ప్రశ్నలు వేయడం, ఏ అంశంలోనైనాసరే



ఏ ప్రశ్నలున్నాయో అన్వేషించడం అవసరం. విద్య అనేది ఆదర్శంగా ప్రోత్సహించడానికే ఉన్నది. ఉపాధ్యాయుడు ఒక అంశాన్ని బోధించడానికి, మన సమాజంలో, సంస్కృతిలో ఆ అంశం ప్రాముఖ్యత ఏమిటో వివరించడానికి పాఠ్యపుస్తకం తోడ్పడుతుంది. జెస్యూట్ (రోమన్ క్యాథిక్ ప్రచారకులు), ఆర్ఎస్ఎస్ వంటి సంస్థల సభ్యులుగా తయారయ్యే పౌరులకు ఏం చెప్పాలి, ఎలా చెప్పాలనేది చాలా ముఖ్యం. పాఠ్య పుస్తకాలు చాలా ముఖ్యమైనవిగా పరిగణించాలి. ఎన్‌సీఈఆర్‌టి ఒకటి, రెండు సెట్ల పుస్తకాలు రాసినప్పుడు అలాంటి దృష్టిని కల్పిస్తుంది. పాఠ్య పుస్తకాల్లో కోత విధించి, తొలగించేస్తే ఆ పుస్తకాల ప్రాథమిక లక్ష్యం విద్య కాదని అర్థమైపోతుంది. కోత విధించగా మిగిలిన పాఠ్యాంశాలను బోధించేటప్పుడు ఏ రకంగానూ ప్రశ్నించడానికి వీలు లేకుండా పౌరులను తయారు చేస్తాయి. విద్యను కేవలం అకారాధిక క్రమంలో నేర్చుకోవడం, ప్రాథమికంగా చదువుకోవడం కాదు. ఉన్నదానికి అతీతంగా ఆలోచించేలా ప్రోత్సహించాలి. ఇప్పుడు చేస్తున్న ఆర్థిక కేటాయింపులకు మరికొంత పెంచాలి. మనం నివసించే ప్రపంచాన్ని అర్థం చేసుకునేలా ప్రశ్నించడానికి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలి. ఈ క్రమంలో చరిత్ర కీలక పాత్రను నిర్వహిస్తుంది.

### 'హేతుబద్ధీకరణ' ఏమిటి?

కొనసాగుతున్న సంఘటనలపై చరిత్ర ఆధారపడి ఉంటుంది. దానిలో చాలా భాగాన్ని తొలగించడం వల్ల ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో గందరగోళం నెలకొంటుంది. మధ్య యుగాలలో ఉన్న "ముస్లింల చరిత్ర"ను మినహాయించి, ప్రాచీన కాలం నుంచి క్రీస్తు తరువాత రెండవ సహస్రాబ్దిలోకి ఎగిరి గంతేస్తే అంతులేని గందరగోళం ఏర్పడుతుంది. సంఘటనల ప్రభావాన్ని చర్చించేటప్పుడు మధ్యలో ఉన్న ఖాళీలు అడ్డుపడతాయి. వివిధ చర్యల మధ్య ఉన్న సంబంధాలను చర్చించడానికి చేసిన తొలగింపులు కీలకమైన చర్చను రద్దు చేస్తుంది. హంతకుడి ప్రస్తావన లేకుండా గాంధీజీ హత్య గురించి, హంతకుడి ఉద్దేశ్యం ఏమిటి, ఈ సంఘటన జరిగిన తరువాత రాజకీయ పరిణామాలేమిటన్న విషయం నిజంగా ఎవరైనా చర్చించగలరా? తారీకులను పేర్కొంటూ సంఘటనలను గుదిగుచ్చడం చరిత్రకాదు. ఒక సంఘటనను చారిత్రకంగా అర్థం చేసుకోవడానికి దాని సందర్భాన్ని చర్చించడం చాలా కీలకం. ఒక ప్రత్యేకమైన సందర్భంలో ఒక ప్రత్యేకమైన మతస్థులే ధ్యేయంగా ఇంత పెద్ద సంఖ్యలో ఎందుకు హత్యలు చేశారన్న దానిపై చర్చించేటప్పుడు ఇది అన్వయమవుతుంది. గుజరాత్‌లో 2002లో జరిగిన మారణ కాండను ఎన్‌సీఈఆర్‌టి మినహాయించినట్టు పాఠ్య పుస్తకాల్లో కొన్ని భాగాలను తొలగించడం ద్వారా అలాంటి చర్యలను ఖాళీగా వదలలేము.

ఇలాంటి సంఘటనలు సామాజిక జ్ఞాపకాల్లో, ప్రజల్లోను, నిశ్శబ్దంగా నైనా సజీవంగా ఉంటాయి. అవి ఇతర పుస్తకాల్లో చర్చనీయాంశమై మర్చిపోలేనివవుతాయి. అది రాజకీయ ఖైదీల జైలు (రష్యాలో) గులగ్‌గా తయారవుతుంది. అఖిల భారత స్థాయిలో పాఠ్యపుస్తకాల్లో ఎన్‌సీఈఆర్‌టి తీసుకొచ్చిన మార్పుల ప్రకటనలో గందరగోళం చోటుచేసుకుంది. ఇందులో రెండు విషయాలు ఇమిడి ఉన్నాయి. అయోమయంలో ఉండిపోయిన వారి ప్రయోజనం ఏమిటో స్పష్టంగా లేదు. వాళ్ళు చెప్పే 'హేతుబద్ధీకరణ' అర్థం ఏమిటనేది మొదటిది. పాఠశాల పాఠ్య పుస్తకాల్లో, ముఖ్యంగా 11, 12వ తరగతి పాఠ్య పుస్తకాల్లో వాక్యాలు, భాగాలు, చాప్టర్లు తొలగించడాన్ని ఎలా సమర్థిం చుకుంటారన్నది రెండవది. గాంధీజీని ఒక బ్రాహ్మణుడు హత్య చేశాడన్న విషయం తొలగించడం అనేది కరోనా కాలంలో చదువుల భారాన్ని తగ్గించడానికి ఎలా ఉపయోగపడుతుంది? రాస్తున్నది హేతుబద్ధంగా ఉందనడానికి కొలబద్ద ఏమిటంటే, రాసింది హేతుబద్ధంగా, తార్కికంగా వివరించేటట్టు రాయడం. ప్రస్తుతం ఉన్న పాఠ్యాంశాల నుంచి ఎందుకు తొలగిస్తున్నారో కారణాలు వివరించడమే కాకుండా, ఆ దృక్పథం నుంచే వివరించగలగాలి. పాఠ్యాంశం నుంచి తొలగింపునకు తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగానో, సాధారణంగానో, ఏమీ పట్టనట్టో ఉండకూడదు. తమ ఇష్టానుసారం స్పష్టమైన తమ సైద్ధాంతాన్ని నిర్ణయించేలా ఉండకూడదు. హేతుబద్ధత అంటే చేసిన మార్పులను న్యాయబద్ధంగా వివరించేటట్టుండాలి. పాఠ్యాంశం లో వాక్యాలు, పారాగ్రాఫ్లు, భాగాలు తొలగించడమే హేతు బద్ధీకరణ కాదు. దానికంటే హేతుబద్ధంగా ఏమి పెట్టామో తెలపాలి. పాఠ్యాంశాలను తగ్గించడమే హేతుబద్ధత అనే గందరగోళంలో ఎన్‌సీఈఆర్‌టి ఉండిపోయింది. పాఠ్యపుస్తకాల్లో చాలా భాగాల్లో కోత విధించడం ద్వారా ఇప్పుడు విద్యార్థులు తక్కువగా చదవవచ్చని అంటారు? హేతుబద్ధత అంటే పాఠ్యాం శాల్లో కోత విధించడం, కత్తిరించడం, తొలగించడం, ఎన్ సీఈఆర్‌టి చేసింది ఇదే. కరోనా వల్ల ఏర్పడిన ఇబ్బందులను అధిగమించడానికి ఇలా చేశామని చెప్పడం చాలా హాస్యా స్పదం. పాఠ్యాంశాలను ఉన్నవి ఉన్నట్టు వదిలేయడమే మంచి ది. తొలగించిన భాగాలు పరిశీలించలేదని చెపుతున్నారు. ఆ పాఠ్యాంశాలన్నీ విద్యార్థులు చదివినవే. కోవిడ్ ప్రభావం తరువాతైనా ఆ తొలగించిన పాఠ్యాంశాలను పునరుద్ధరించ వలసింది. ప్రశ్నించడం నేర్చుకుంటున్న తెలివిగల 12వ తరగతి విద్యార్థులకైనా చరిత్ర పాఠాలు చెక్కు చెదరకుండా అట్టిపెట్టి ఉండవలసింది. తార్కికంగా, హేతుబద్ధంగా ఈ పనిచేయలేదని

స్పష్టమవుతోంది. పాఠ్యాంశాల్లో మార్పులు చేయడానికి కరోనా కారణం కాదని స్పష్టమవుతోంది. ఆ సిద్ధాంతంతోనే చరిత్ర పాఠాలు చెప్పాలనే పట్టుదలతో, వాటిని అదుపులో పెట్టుకోవాలనే తమ సిద్ధాంతానికి తగినట్టుగా మార్పులు చేశారు. ఆ పేరాలు, వాక్యాలు ఎందుకు తొలగించవలసి వచ్చిందో హేతుబద్ధంగా వివరించడం ద్వారా తొలగింపులకు న్యాయం చేకూర్చవచ్చు. తొలగించినవి గమనిస్తే ఉద్దేశపూర్వకంగా చేసినట్టు స్పష్టమవుతోంది. చాలా మంది లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్‌సీఈఆర్‌టి నుంచి తగిన సమాధానం లేదు. అనుమానం లేదు, వాళ్ళ పథకం సుస్పష్టం. వారి బృంద నిపుణులే రాసి ఎన్‌సీఈఆర్‌టి 3వ సెట్‌ను అచ్చువేస్తారు. గతంలో జరిగిన ఏదైనా సంఘటనను 12వ తరగతి చరిత్ర పాఠ్య పుస్తకంలో ప్రస్థావనకు వస్తే, కేవలం ఏ విషయం పేర్కొన్నారన్న దానికి పరిమితం కాకుండా, ఆ సంఘటన ఎప్పుడు జరిగింది, ఏం జరిగింది, ఎలా జరిగింది, ఎందుకు జరిగిందనేది చర్చించాలి. క్రీస్తు శకం 600-1800 మధ్య, 600 సంవత్సరాల మధ్యయుగాల చరిత్రలో తగ్గించేసింది కేవలం 300 సంవత్సరాల చరిత్ర కాదు. చరిత్రలో అది ప్రధాన భాగం. దీర్ఘ కాలచరిత్రలో ముఖ్యమైన సంఘటనలను ఎంపిక చేసుకుని, చర్చించి, దానికి తక్కువ ప్రాధాన్యత ఇచ్చి, స్థలాన్ని తగ్గించేశారు. మరొక రకంగా చెప్పాలంటే, ఏవైతే ఆలోచింప చేసేవో అలాంటి చెప్పుకోదగ్గ సంఘటనలనే తీసేశారు. పేజీలను, చాప్టర్లను తగ్గించడాన్ని తెలివి తక్కువదిగా అభివర్ణిస్తున్నారు. తొలగించడానికి ఎన్‌సీఈఆర్‌టి వివరించే కారణాలు ఆమోదింపచేసేలా లేవు.పాఠ్య ప్రణాళికలో చరిత్ర ప్రమాణాలను పెంచేలా వారి ఉద్దేశ్యం లేదు. పాఠ్యాంశాల్లో భాగాల తొలగింపు ఎలా ఉందంటే, వారు ఎంపిక చేసిన చరిత్రలో వారు చెప్పేవే చదవాలనేట్టుగా ఉంది.

## పాఠ్య పుస్తకాల పుట్టుక

మరొక గందరగోళం కూడా ఉంది. ఎన్‌సీఈఆర్‌టి పాఠ్య పుస్తకాలను తొలుత రొమిల్లా థాపర్, అర్జున్‌దేవ్, ఆర్.ఎస్.శర్మ, సతీష్ చందర్, బిపిన్ చంద్ర 1960-70 మధ్య రాశారు. మొరార్జీదేశాయ్ ప్రధానిగా ఉన్నప్పుడు ఈ పుస్తకాలను నిషేధించాలని భావించారు. కానీ, ఆ పనిచేయడానికి ముందే ఆయన ప్రభుత్వం పడిపోయింది. బీజేపీ ప్రభుత్వం విధించిన కొన్ని నిబంధనల్లో ఈ చరిత్రకారులను అంగీకరించలేదు. వీరు మార్క్సిస్టులు, వామపక్షవాదులని, చరిత్రను వక్రీకరించారని ఆరోపిస్తూ ఒత్తిడి చేశారు. అందరూ నవ్వుకునేలా ఊహాజనితమైన వాటితో చరిత్రను రచించదలుచుకున్నారు. నూతన చరిత్ర పుస్తకాల రచనకు 1999లో బీజేపీ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సంఘ్ పరివార్ రాజకీయాలకు అనుకూలంగా చరిత్ర రచనకు కొంతమంది చరిత్రకారులు సిద్ధమయ్యారు. బీజేపీ ప్రభుత్వం 2004లో అధికారానికి రాకపోవడంతో ఇది అమలుకాలేదు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీఏ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చాక, అప్పుడున్న పాఠ్యగ్రంథాలు 40 ఏళ్ళ క్రితం నాటివని, వాటిని తిరిగి రాయించాలని నిర్ణయించింది. కొత్త పాఠ్య పుస్తకాల్లో రెండవ సెట్‌ను చరిత్రకారులు రాశారు. వీరు గతంలో ఎన్‌సీఈఆర్‌టికి రాయలేదు. కొత్త దృక్పథంతో రాసిన వీరిని వృత్తిపరమైన చరిత్రకారులు ఎంపిక చేశారు. వారిపైన మార్క్సిస్టులు అని ముద్ర వేయలేదు. వీరు రాసిన చరిత్ర రెండవ సెట్ కూడా ప్రస్తుత ప్రభుత్వం ఆమోదించలేదు సరికదా, ప్రస్తుత ప్రభుత్వం ఆమోదించని ఈ చరిత్రకారులపైన దాడి మొదలు పెట్టారు. ఈ చరిత్రకారులు రాసిన పుస్తకాలు రెండు దశాబ్దాలుగా మూలన పడేసి ఉన్నాయి. రెండవ సెట్ రచయితల పేర్లు తెలియకపోయినప్పటికీ, తొలి రచయితలు ఈ వ్యతిరేక ప్రచారానికి గురవ్వాల్సి వచ్చింది. ప్రభుత్వాలు మారడం, పాఠ్య పుస్తకాలు మారడం మధ్య ఉన్న సంబంధంపైన అనేక చలోక్తులు పుట్టుకొచ్చాయి. ప్రభుత్వం మారితే పాఠ్య పుస్తకాలు మారిపోతాయి. పాఠ్య పుస్తకాల రచనా విభాగం అనేది ప్రభుత్వ ఆధీనంలో ఉండకూడదని, సంబంధిత విభాగంలోని ప్రసిద్ధ నిపుణుల చేతిలో ఉండాలని మాలో కొందరు యూపీఏ ప్రభుత్వానికి 2005లో గట్టిగా లేఖ రాశారు. పాఠ్య పుస్తకాల రచనకు ప్రసిద్ధమైన నిపుణులను ఎంపిక చేయాలని కోరారు. ఈ రోజు ఎంపిక చేసిన నిపుణులకంటే గతంలో ఎంపిక చేసిన నిపుణులు తమ తమ విభాగాల్లో చాలా ప్రసిద్ధులు. వివిధ విభాగాల్లో ప్రత్యేక అధ్యయనాలు పెరిగాయి కనుక శిక్షణకు నిపుణుల అవసరం ఎంతైనా ఉంది. ఆయా విభాగాల్లో తగిన విధంగా శిక్షణ పొందని, బోధనా పద్ధతులు తెలియని వారి చేతికి పాఠ్య పుస్తకాల రచనను అప్పగించరాదు. మేం రాసిన లేఖలకు, వాటిని గురించి గుర్తు చేసే వాటికి స్పందన లేదు. ప్రతి ఒక్కటీ యువతరానికి బోధించడం కాకుండా, మన చుట్టూ ఉన్న ప్రపంచం గురించి ఎలా ఆలోచించాలి, ఎలా ప్రశ్నించాలో నేర్పించడం ద్వారా వారి మనసులను చూరగొంటాం కనుక మా విజ్ఞప్తిని ఏ రాజకీయ పార్టీ ఆమోదించదు. స్వతంత్రంగా పౌరులు ఆలోచించి ప్రశ్నించడం నేర్చుకుంటే, అధికారంలో ఉన్న వారు సమాధానం చెప్పాల్సి వస్తుంది. ఈ ధోరణిని పూర్తిగా తుడిచిపెట్టేశారు. విద్య కేవలం మత సంబంధమైన ప్రశ్నోత్తరాల గ్రంథం(కాటేచిజం)గా తయారైంది. యువతరం సొంతంగా ప్రశ్నించడాన్ని, ఆలోచించడాన్ని ఇది నేర్పదు.

## పేరుకు కరోనా, ఉద్దేశ్యం వేరే!?

కరోనా సమయంలో విద్యార్థులకు పాఠ్యాంశాల భారాన్ని తగ్గించడం కోసమే సిలబస్ కొంతమేర తొలగించామని ఎన్సీఈఆర్టీ బహిరంగంగా ప్రకటించింది. ఆరవ తరగతి నుంచి

పదవ తరగతి వరకు ఉన్న పాఠ్యాంశాల్లో పునరుక్తిని తొలగించవచ్చనే ఆలోచన వచ్చినా, అది పునరుక్తి కాదు. కొన్ని పాఠ్యాంశాలను తొలగించడానికి కరోనా కారణమని చెప్పడం ఏ విధంగానూ సరికాదు. ముఖ్యంగా ఆ పాఠ్యాంశాలనే ఎందుకు తొలగించారో సంజాయిషీ చెప్పుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ తెలుసుకోవడం చాలా ముఖ్యం. తొలగించిన పాఠ్యాంశాల జాబితా ఉన్న చిన్ని పుస్తకాన్ని గమనించినట్టయితే, విద్యార్థుల పైన మోపిన భారం ఉద్దేశ్యం స్పష్టమవుతోంది. పాఠ్యాంశాల తొలగింపు ఉద్దేశ్యం, చరిత్రపైన వ్యాఖ్యానం అధికారంలో ఉన్నవారి ఆమోదం పొందినవే కనుక, దాని ఉద్దేశ్యం సుస్పష్టం. తొలగింపులు ఏకపక్షంగా జరిగాయని అనేకమంది ప్రముఖ చరిత్ర కారులంటున్నారు. ఒకవేళ పాఠ్యాంశాలను తగ్గించినట్టయితే, దాన్ని పునర్నిర్మించాలి కానీ, శాశ్వతంగా నరికేయకూడదు. భారతదేశ చరిత్రపై పన్నెండవ తరగతి పాఠ్య పుస్తకాల్లో రెండు భాగాలున్నాయి. మొదటి భాగంలో ఏ మార్పులు లేవు. రెండవ భాగంలో 30 పేజీలను పూర్తిగా తొలగించారు. ఈ తొలగించినవన్నీ పదహారు, పదిహేడవ శతాబ్దాల నాట రాజులు, వారి వృత్తాంతాలు మొఘల్ న్యాయస్థానాల విశిష్టత. ఆ చిన్న పుస్తకంలోని ప్రతి పేజీలో "పన్నెండవ తరగతి పాఠ్య పుస్తకంలో హేతుబద్ధీకరించిన జాబితా" అని రాసి ఉంది. మొఘల్ చరిత్ర తన పూర్వ వైభవాన్ని చరిత్రలో కోల్పోయేటట్టు చేయడం కోసమే ఒక చాప్టర్ అంతా తీసేశారు. మొఘల్ చరిత్ర ముస్లిం పరిపాలనలోనే శిఖరాయమానమైందని గతంలో అభివర్ణించారు. మొగల్ చరిత్ర ద్వారా ముస్లింల చరిత్ర గొప్పదనాన్ని తగ్గించకపోయినట్టయితే, దాన్ని తుడిచి వేయకపోయినట్టయితే, కనీసం పక్కకు పెట్టాలన్నది వారి ఉద్దేశ్యం. చరిత్ర గురించి మిడిమిడి జ్ఞానం ఉన్న వారు కానీ, అసలు చరిత్ర గురించి తెలియని వారు కానీ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారు. వారు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా పదహారు, పదిహేడవ శతాబ్దాల కాలం అపారమైన రెండు సంస్కృతుల రూపాలుగా, ఆర్థిక రంగాలుగా, సామాజిక వర్గాలుగా ఉన్నాయన్నది వాస్తవం. హిందూ, జైన వ్యాపారులు అరబ్బు వ్యాపారులతో వాణిజ్యం నెరపడం వల్ల వాణిజ్య ఆర్థిక వ్యవస్థ చాలా సుసంపన్నమైంది. భూ యజమానులు, వ్యాపారుల మధ్య అనుబంధం ఆర్థిక వ్యవస్థను ఆకట్టుకునేలా చేసింది. భారత, విదేశీ వాస్తు శైలి సమ్మిళితంతో అద్భుతమైన నిర్మాణాలు వెలిశాయి. చక్రవర్తి ఆస్థానాలు, సామంతుల ఆ స్థానాలు కళాకృతుల తయారీ కేంద్రాలుగా తయారయ్యాయి. ఆనాటి జీవన పరిస్థితులను ప్రతిబింబించే సూక్ష్మచిత్రాలు, అందంగా తయారు చేసిన లెక్కలేనన్ని పుస్తకాలు ఆ రోజుల్లో లభించేవి.

### ఆ రోజుల్లో 'లవ్ జిహాదీ'లు లేవు.

రాజపుత్ర స్త్రీలు, ముస్లిం పురుషులు పెళ్ళిళ్ళు చేసుకునేవారు. మొఘల్ సామ్రాజ్య పరిపాలనా వ్యవహారాల్లో కచ్వాహ్ రాజపుత్రులు ప్రధానపాత్ర పోషించారు. వీళ్ళు ఎలా పరిపాలించారు, ఇతర పాలకులు ఎలా పరిపాలించారన్న విషయం నేటి భారతీయులు తెలుసుకోవద్దా?

### సూఫీ, భక్తి ఉద్యమాల సుసంపన్నం

ఆ కాలంలోనే హిందూ విశ్వాసాల్లో, ఆరాధనల్లో అపారంగా ప్రభావితం చేసే ఆలోచనలు మొదలయ్యాయి. మత అన్వేషణల్లో భక్తి ఉద్యమం హిందూ మతాన్ని సుసంపన్నం చేసింది. ఆ రోజుల్లోనే యోగులు, సూఫీలు తమ తమ ఆలోచనలను పరస్పరం ఇచ్చి పుచ్చుకుని, ఆ ఆలోచనలను హిందీ సహా అనేక ప్రాంతాయ భాషల్లో నిక్షిప్తం చేశారు. వలస పాలనకు ముందు వివిధ రంగాల్లో మేధోపరమైన జీవితం అభివృద్ధి చెందింది. కృష్ణుడిపైన భక్తితో హిందూ, ముస్లింలు కూర్చిన అనేక పాటలు ఇప్పటికీ పాడుకుంటున్నారు. వైద్య శాస్త్రంలో, గణిత శాస్త్రంలో, ఖగోళ శాస్త్రంలో చాలా అధ్యయనాలు జరిగడమే కాదు, జ్ఞానాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు. ఇవి విద్యా కేంద్రాలకు వ్యాపించడమేకాక, సంస్కృతిపైన ఒక బలమైన ముద్ర వేశాయి.

### వీటన్నిటినీ చెరిపేయాలా?

సామాజిక న్యాయంపైన భారతదేశం తన ప్రభావాన్ని చూపింది. బైట నుంచి వచ్చిన దిగువ కులాల వారిపైన కూడా ధర్మశాస్త్రాలు వర్తింపచేశారు. ఆవరణ, అస్పృశ్యత ప్రభావం ఇతర మతాలపైన పడింది. ముస్లింలలో పాస్మంద, సిక్కుల్లో మజాహబిస్లను తక్కువ కులాల వారిగా పరిగణించారు. అల్లా దృష్టిలో అందరూ సమానమని ఇస్లాం బోధించినప్పటికీ, షరియత్ చట్టం సామాజిక దూరాన్ని అమలుచేసింది. ఒకే మతానికి చెందిన వారైనప్పటికీ, రెండు సహస్రాబ్దుల వరకు ఈ వర్గాల వారు ఆ విధానాలకు బాధితులయ్యారు. ఈ విషయాలన్నిటినీ ప్రస్తుత పాఠ్య పుస్తకాల్లోంచి తొలగించేశారు. ఈ వాస్తవాలకు బదులు అవకాశం ఉన్నప్పుడల్లా హిందువులను ముస్లింలే బాధించారని చెప్పడం పరిపాటైంది. ఆ ప్రకటనలేవీ వాస్తవాల ఆధారంగా లేవు.

### మేధో వ్యతిరేక ఆధిపత్య వాదం

భారతదేశ చరిత్రను 1817లో రాసిన జేమ్స్ మిల్ అనే వలసవాద రచయిత ఉద్దేశ్య పూర్వకంగా ద్విజాతి సిద్ధాంతం ప్రతిపాదించాడు. భారతదేశంలో వలసవాద రచనలకు ఇది మూలంగా ఆమోదించారు. వలసవాద జాతీయ చరిత్రకారుల్లో

కొందరు దీన్ని అంగీకరించలేదు. మరి కొందరు ఇది సరైన సిద్ధాంతమని, తమ తాత్వికతకు పునాది అని, మత జాతీయ వాదులు పాకిస్థాన్‌ను సృష్టించినట్టయితే, హిందూ రాష్ట్రం ఏర్పడవచ్చని భావించారు. దీనికి పాకిస్థాన్‌లో అధిక సంఖ్యాకులైన ముస్లింలు పాలకులవడం, భారతదేశంలో అధిక సంఖ్యాకులైన హిందువుల పాలకులవడం అవసరం. మెకాలే వారసులుగా వచ్చిన మతపరమైన జాతీయవాదుల వాదనలను, వారు రాసిన తప్పుడు చరిత్రను పరిశీలించి, హేతుబద్ధంగా ఆలోచించే వారు దాన్ని తిరస్కరించారు. ఈ మత జాతీయ వాదులు హిందూ, ముస్లిం అనే ద్విజాతి సిద్ధాంతాన్ని వలసవాద అధికారం నుంచి స్వీకరించిందే. ఈ పోరాటం చరిత్ర రచనలో ప్రతిబింబించింది. 'అధిక సంఖ్యాక' సిద్ధాంతం హిందూ పరిపాలన, ముస్లిం పరిపాలన అధిపత్యానికి దారితీసింది. చరిత్ర రచనలో కాని, ఇతర సామాజిక శాస్త్రాల రచనలో కాని అనుసరించే ఈ విధానం కానీ, కొన్ని భాగాలను తొలగించడం కానీ, ప్రమాదకరమైనవి గానే భావిస్తాం. పద్ధతుల మూలాలు భారతీయ మేధోరంగంలో ఎక్కడున్నాయో మనం అన్వేషించాలి. భారతీయ శాస్త్రవేత్తలు తమ పరిశోధనకు చరిత్ర మూలమని అంటున్నారు. చరిత్రను అన్వేషించే పద్ధతులను పరిశీలించకుండా, విమర్శనాత్మకంగా విచారించకుండా రాసిన చరిత్రను ఈ శాస్త్రవేత్తలు నమ్మడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. సాక్ష్యాల ఆధారంగా రాసిన వృత్తిపరమైన చరిత్రకారులను ఈ శాస్త్రవేత్తలు వక్రీకరించిన చరిత్ర అని, వామపక్షవాదులు, మార్క్సిస్టులు తమ ఇష్టానుసారం రాసిందని కొట్టేస్తున్నారు. చరిత్రను విస్మరించి, ఊహాజనితాలను, కల్పితాలను వారు ఆనందంగా వల్లె వేస్తున్నారు. చరిత్ర రచనా పద్ధతులు అనేవి శాస్త్రీయ పద్ధతులను, విశ్లేషణ నుంచి వచ్చాయనే విషయాన్ని తెలుసుకోవడానికి వారు ఒక్క నిమిషం కూడా కేటాయించరు.

ఇతర అంశాల్లోను ఎన్‌సీఈఆర్‌టీ ఇలాగే పాఠ్యాంశాలను తొలగిస్తోంది. అనేక అంశాల్లో ఉపయోగపడే డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించింది. తొలగించే ముందు చర్చించిన దాఖలా లేదు. చరిత్రలో వివాదం చేసినట్టు ఇదేమీ వామపక్ష ఉదారవాదానికి, హిందూత్వానికి సంబంధించిన సమస్య కాదు. అనేక అంశాలపైన ఈ మౌలికమైన సిద్ధాంతం ఆధారపడింది. మేధోపరమైన ఆలోచనకు, కారణాలకు పునాది అయిన సూత్రాలను ఎన్‌సీఈఆర్‌టీ ఇలా తొలగించుకుంటూ పోతే, ఇక విద్యలో 1 నుంచి 10 వరకు గల అంకెలలో ఏది కూడా మిగిలేటట్టు లేదు. అధికారంతో మేధోవాదానికి వ్యతిరేక వాదాన్ని ఆచరిస్తున్నారని స్పష్టమవుతోంది. దీన్నే విస్తృతంగా ప్రదర్శిస్తుంటే చరిత్ర పుస్తకాలు కూడా ఉండకుండా పోతాయి. ప్రజా జీవితంలో ఉండేవారు నిర్మొహమాటంగా తప్పుడు ప్రకటనలను తప్పుడువని చెప్పినప్పుడే మేధావులు, మేధోపరమమైన ఆలోచనలు నిలబడతాయి. మేధోవ్యతిరేక కాలంలో మనం జీవిస్తున్నాం. ఒక పద్ధతి ప్రకారం పాఠ్యాంశాలను తొలగించడం వల్ల ఈ పుస్తకాలను ఉపయోగించే తరంలో ఏం సాధించదలుచుకున్నారని మనను మనం ప్రశ్నించుకోవాలి. విద్య భారత దేశ సరిహద్దుల మధ్యే ఉన్నట్టయితే ఏమైనా జరగవచ్చు. భారతీయులు మాత్రమే విద్యాపరంగా తిరస్కరణకు గురవుతారు. కేవలం శాస్త్ర విజ్ఞానంలోనే కాదు, మానవీయ శాస్త్రాలలో కూడా జ్ఞానం చాలా వేగంగా పెరుగుతోంది. ఈ ప్రపంచంలో మనం జీవిస్తుంటే, జీవించాలని భావిస్తుంటే, చదువుకున్న భారతీయులు దీన్ని పరిరక్షించుకోవాలని భావిస్తే, ఖాళీలు ఏర్పడిన చరిత్రను చదువుకోవడం ద్వారా, కేవలం భారత సమాజాన్ని తెలుసుకోవడం ద్వారా ఒక అర్థవంతమైన పద్ధతి ద్వారా వివరించడం సాధ్యం కాదు. మానవీయ శాస్త్ర పరిణామంలో చరిత్ర అనేది ఒక గౌరవనీయమైంది. మన జీవితాలను నిర్మించుకోవడానికి ఉపయోగించే జ్ఞానంపైన దృక్పథం స్పష్టత ఆధారపడి ఉంటుంది. గతించిన భారత చరిత్రపైన పలు పరిశోధన కేంద్రాల్లో చాలా మంది మేధావులు, మన చరిత్ర పుస్తకాల్లో తొలగించిన వాటిపైన ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో అధ్యయనం కొనసాగుతుంది. విశ్లేషించడానికి కొత్త పద్ధతులు ఉంటాయి. సరికొత్త జ్ఞానంతో భారతదేశాన్ని అర్థం చేసుకోవచ్చు. భారతదేశం తప్ప మిగతా అన్నిచోట్లా వీటన్నిటినీ భారతదేశ చరిత్రలో కొనసాగుతాయి. భారత దేశ చరిత్రలో తొలగించిన ఆ భాగాల గురించి భారత దేశంలో ఉన్న మనకు తెలియదు. ఇతర దేశాల్లో భారతదేశ చరిత్ర, సంస్కృతి అధ్యయనంలో భాగంగా మతం, వంశాలకతీతంగా భారత దేశం, అది సాధించిన విజయాలను అధ్యయనం చేయగలుగుతాం. గతించిన భారతదేశం గురించే కాకుండా, దానితో ముడిపడి ఉన్న ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న తాజా సంఘటనల గురించి విశ్వ విద్యాలయాల్లో, గ్రంథాలయాల్లో, వస్తు ప్రదర్శనశాలల్లో అధ్యయనాలు జరుగుతుంటాయి. భారతదేశ చరిత్రలోనే కాదు, మానవాళి సాధించిన విజయాల చరిత్రలో కూడా గౌరవప్రదమైన స్థానం ఉంటుంది. భారతదేశ చరిత్రలో భాగంగా, ప్రపంచంలో ఇతర చరిత్రలో భాగంగా ఆ ప్రభావాలు ఏవీ మనం పట్టించుకోకుండా వదిలేస్తాం. ఒకప్పుడు మనం గుర్తించిన సంస్కృతే, మనం ఎంతో సేవ చేసినదే, మనం ఇచ్చి పుచ్చుకున్నదే గత కాలంలో మనం సృష్టించుకున్న భారతీయ సంస్కృతి. ❑

**('మన తెలంగాణ సౌజన్యంతో)**


# లౌకికత్వాన్ని నిరాకరిస్తున్న చరిత్ర కొత్త సిలబస్

- కొప్పర్తి వెంకటరమణమూర్తి



యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ ఇటీవల దేశవ్యాపితంగా అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో Learning Outcomes based Curriculum Frameworkను ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా ఇతర అధ్యయన అంశాలతో బాటు చరిత్ర లో కూడా కొత్త సిలబస్ ను ప్రవేశపెట్టడంతో చరిత్ర మత పూరితం కావడం మళ్లీ మొదలైంది. నిజానికది ఆగిపోయిందెప్పుడూ లేదు. మొదటి ఎన్‌డియే ప్రభుత్వంలో మొదలైన ఈ కార్యక్రమం తీవ్ర ప్రతిఘటనల మధ్య కేంద్రంలో ప్రభుత్వం మారినపుడల్లా వెనుకపట్టు పట్టినా బిజెపి పాలిత రాష్ట్రాల్లో కొనసాగుతూనే వచ్చింది. ఇన్నేళ్లుగా సిలబస్ విషయం లో కేవలం మార్గదర్శకాలను మాత్రమే విడుదల చేసి వివరాలను విశ్వ విద్యాలయాలకే వదిలివేసిన యూజిసి ఇప్పుడు దేశమంతా అనుసరించాల్సిన పూర్తి సిలబస్‌ని అన్ని అధ్యయన అంశాలతో పాటు చరిత్రకు నిర్ధారించి విడుదల చేసింది. 2021లో విడుదల చేసిన ముసాయిదా సిలబస్ మీద అభిప్రాయాల్ని ఆహ్వానించింది. కానీ అందిన అభిప్రాయాల మదింపు ఏమిటో తెలియరాలేదు. అయితే సిలబస్ ను ఖరారు చేసినట్లు మాత్రం తెలుస్తోంది.

జాతి ఆత్మను తెలుసుకోవడానికి ముఖ్య సాధనం చరిత్ర అధ్యయనమేననీ, ప్రపంచీకరణ నేపథ్యంలో నిరంతరం విస్తరిస్తున్న చరిత్ర పరిధుల్లో జాతి చరిత్రను గుర్తించాలనీ, వైరుధ్యాలనూ వాదప్రతివాదాలను సంలీనం చేసుకుని జాతి గతానికి ఉన్న ప్రవాహశీలతను ఒడిసి పట్టుకోవాలని ఈ అగ్రశ్రేణి సంస్థ ప్రవేశికలో సంకల్పం చెప్పుకుంది. కానీ, ప్రాథమిక ఆధారాలకన్నా వాటిని ఉటంకిస్తున్న చరిత్రకారుని ప్రాధాన్యత పెరిగిందనీ, వాస్తవాల పట్ల ఉన్న ఈ తిరస్కారం ప్రాథమిక ఆధారాలను ప్రాథమిక సాక్ష్యాలతో సంధాన పరచడంలో విఫలమైందని వాపోయింది. అందుకు విరుగుడుగా తరగతి గది ప్రశ్నలతో, కార్యకారణ సంబంధ విచారణతో, సమస్యలను నిర్వచించుకోవడంతో, వాటి ఊహా పరిష్కారాలను పరీక్షకు పెట్టడంతో, అందివచ్చిన సమాచారాన్ని వ్యాఖ్యానించి నిర్ధారణలు చేసుకోవడంతో ప్రతిధ్వనించాలని అభిలషించింది. శకలాలుగా లభించడం చరిత్ర లక్షణం అంటూ చరిత్రకారుడు ఎంత ప్రయత్నించినా ఆధారాల లభ్యతలోనూ వాటి విశ్వసనీయతలోనూ ఉండే అసంపూర్ణత వల్ల, వాటిని వ్యాఖ్యానించే దృష్టి కోణాన్ని ఎంపిక చేసుకోవడంలో ఉండే పాక్షికత వల్ల అతడు ఒక సంఘటనను అసమగ్రంగానే చూడగలగుతాడనీ పేర్కొంటూ ఆ విధానం చరిత్రకారుణ్ణి నిర్వచించడానికి సరిపోతుందేమో కానీ మొత్తంగా మన లాంటి ఒక జాతి చరిత్రను నిర్వచించజాలదని అని అన్నది. ఒక దేశ



చరిత్ర సమగ్ర దృక్పథం నుంచి చూడబడాలే తప్ప ఏదో ఒక 'కేంద్రిత' కోణం (centric form) నుంచి కాదని అంటూ జవాబులు లేని ప్రశ్నలను వదలి వేయడంలో కన్నా అవసరమైన ప్రశ్నలను ఎంపిక చేసుకోవడంలోనే చరిత్రకారుడు క్లిష్టతను ఎదుర్కొంటాడు అని అభిప్రాయపడింది. గతకాలపు మానవుల కార్యకలాపాలు ఏదో ఒక ప్రాంతం మీద కాక మొత్తంగా దేశంలో అనంతర పరిణామాల మీద చూపిన ప్రభావాన్ని విమర్శనాత్మకమైన అధ్యయనం ద్వారా మాత్రమే చరిత్రగా పునర్నిర్మించాలని వ్యాఖ్యానించింది. ఆ దిశగా అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థిలో ఉండే భవిష్యత్ చరిత్రకారునికి అవగాహన కలిగించే ప్రయత్నమే ఈ సిలబస్ అని అనింది.

శాస్త్రీయంగా ఉదాత్తంగా కనిపిస్తున్న ఈ లక్ష్యాలతో రూపొందించిన సిలబస్‌ను చూస్తే పాక్షిక దృష్టి మిష తో పూర్వ సిలబస్ నీ చరిత్ర రచనా విధానాన్ని ఖండించిన ఈ అపెక్స్ కమీషన్ అటువంటి లోపంతోనే ఈ సిలబస్‌నూ నిర్ణయించినట్టు అర్థమౌతుంది. చరిత్రలో కేంద్రిత కోణాన్నినిరాకరిస్తూనే మతతత్వ కోణంలో చరిత్ర అధ్యయనాన్ని కేంద్రితం చేసింది. అందుకు తగినట్టు, చరిత్రని జ్ఞానశాస్త్రం(epistemology) గా కూడా అభివర్ణించి వాస్తవ నిర్ధారణలో హేతువు ఒక్కటే కాదు, విశ్వాసం పాత్ర కూడా ఉంటుందని చెప్పకనే చెప్పింది.

ఇంతకు ముందు ఎప్పుడూ లేని Idea of Bharath (భారత్ భావన) అనే కొత్త పేపర్‌ను ప్రవేశపెట్టడంతో సిలబస్ మొదలైంది. ప్రారంభంలోనే భారతీయ ఆధ్యాత్మిక ధార్మిక సాంస్కృతిక శాస్త్ర ఆర్థిక మూలాల మీద విద్యార్థికి అవగాహన కల్పించాలనే సంకల్పంతో చేసిన ప్రయత్నమిది. ప్రయత్నం మంచిదే. కానీ అత్యంత ఆధునికం అని అనుకుంటున్న భారత్ అనే భావన అత్యంత ప్రాచీనకాలంలోనే ఏర్పడిందనే అవగాహన కలిగిస్తుందీ ప్రయత్నం. నిజానికిది కలిగిస్తున్నది భారత్ భావన కాదు. హిందూ భావన. హిందూ అనే పదాన్ని భారత్ కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం ద్వారా అనంతర కాలంలో దేశంలోకి ప్రవేశించిన వారిని విదేశీయులుగా ముద్ర వేసే అవకాశాన్ని మిగిల్చుకుంది ఈ సిలబస్. భరత ఖండం, భరత వర్షం, భరత జాతి అనే పదాల అర్థాలు, సరిహద్దులూ కాలానుగుణం గా మారుతూ వచ్చాయని భారత్ అనే భావన బహుళ జాతి సమ్మేళన ఫలితమని గుర్తించ నిరాకరిస్తున్నదిది.

మూడవ పేపర్‌లోనే రెండు కీలకాంశాల మీద వివాదాన్ని కొనసాగించే ప్రయత్నం జరిగింది. ఇప్పటివరకూ ఉన్న సింధు నాగరికతను సింధు-సరస్వతి నాగరికతగా మార్చి సింధు, సరస్వతి, వేద నాగరికతల మధ్య నాగరికత అవిభాజ్యంగా కొనసాగిందని నమ్మించే విధంగా సిలబస్ నిర్మాణం జరిగింది. ఎండిపోయిన సరస్వతి నది ప్రవాహ ఛాయను గుర్తించి, తవ్వి, నదిని మళ్లీ ప్రవహింప చెయ్యడంలో తప్పు లేదు కానీ, సింధు నదితోపాటు నాగరికత వికసించిన ముఖ్య ప్రాంతాలన్నీ పాకిస్తాన్‌లో ఉండి పోయాయనే కినుకతో సరస్వతి పేరుతో దేశంలో ఒక సమాంతర ప్రత్యామ్నాయ నాగరికతను సృష్టించడం సాధ్యం కాకపోవచ్చు. అది ఎట్లా ఉన్నా అది కొనసాగి ఆర్య లేదా వేద నాగరికతలో విలీనమైందని నిర్ధారించే ప్రయత్నం చెయ్యడం అవాస్తవం, అచారిత్రకం అవుతుంది. దీన్ని కొనసాగించి ఆర్యుల జన్మభూమి భారతదేశమే నంటూ భారతదేశం మీద అర్యదండయాత్రలను లేదా వలసలను మిథ్యా వాదంగా కొట్టి పారవేసే రెండు శీర్షికలను ప్రవేశపెట్టింది. దీనికంతా హిందూ సంస్కృతికి మూల ధాతువులైన ఆర్యులు కూడా విదేశీయులేననీ, వారు కూడా దండెత్తి వచ్చిన వారేనని అంగీకరిస్తే తరువాతి కాలంలో వచ్చిన అరబ్బులను, తురుష్కులను, ఆఫ్ఘనులను, మొఘలులను కూడా దేశీయులుగా అంగీకరించవలసి వస్తుందనే భయమే కారణం. ఇతిహాసాలూ, వాటి కాలమూ చారిత్రకతల మీద ఉన్న అధ్యాయం కృత ద్వాపర త్రేతా యుగ విభజన చేసిన సంప్రదాయ వాఙ్మయ ఆధారంగా లక్షల సంవత్సరాల వెనుకకు తీసుకు వెళ్లి అక్కడ వదలివేసే ప్రయత్నమే. రామాయణ భారతాలు లక్షలాది యేళ్ల క్రితం సంభవించి, రాముడు వేలాది సంవత్సరాలు పరిపాలించి, అప్పటికే దేవతలు విమానాల్లో ఆకాశ యానాలు చేయడం నిజమైతే, రాతి రాగి యుగాల్ని నదీతీర నాగరికతల్ని, కుమ్మరిచక్రాన్ని తీసుకెళ్లి ఎక్కడ పాతి పెట్టాలీ? వేదాలను ఉపనిషత్తులనూ శృతి స్మృతి పురాణాలను చరిత్రకు వాఙ్మయ ఆధారాలుగా గుర్తించడం సబబే కానీ ఈ సిలబస్ దేశపు మొట్టమొదటి లౌకిక గ్రంథం అయిన కౌటిల్యుడి అర్థశాస్త్రాన్ని ఆధారంగా ప్రస్తావించకపోవడాన్ని ఏమనాలో తెలియదు. ఏడవదిగా నిర్ణయించబడిన 1206-1707 మధ్య భారతదేశం పేపర్ చాలా వివాదాలకు చోటిస్తోంది. సాధారణంగా 'ముస్లిం యుగం'గా పిలువబడే ఈ మధ్యయుగ పాఠ్య ప్రణాళికలో ముస్లిం పాలకులు, ముస్లిం రాజ్యాలు అనే మతపరమైన గుర్తింపు నివ్వకుండా ఆఫ్ఘనులు, మొఘలులు అనే జాతినామాలను వాడడం అభినందనీయమే. అయితే కొన్ని రోజుల పాటు మాత్రమే ఢిల్లీని చేజిక్కించుకున్న హేము విక్రమాదిత్యకు దక్కిన చోటు అతన్ని ఓడించి దాదాపు అర్థశతాబ్దం పాలించి మహా చక్రవర్తి అనిపించుకున్న అక్బర్ కు దొరకలేదు. రాణాప్రతాప సింహుడికి ఈ సిలబస్‌లో బెర్త్ దొరికింది. కానీ షేర్‌షా, షాజహాన్ లాంటి హేమాహేమీలు స్థానం కోల్పోయారు. అంటే వీళ్లందరి చరిత్ర పూర్తిగా తొలగించబడిందని అర్థం కాదు. వీరి పాలనా కాలం చరిత్ర అధ్యయనంలో భాగమే అయ్యింది కానీ, వీరి పేర్లకు సిలబస్‌లో స్థలం దొరకలేదు. వీరిని ఎదిరించిన హిందూ వీరుల పేర్లు ప్రముఖ స్థానం పొందాయి. మతసహన ప్రతీక అయిన అక్బర్‌కు దొరకనిచోటు మత విద్వేషి అని పేరున్న ఔరంగజేబ్‌కు దొరకడంలో లోగుట్టు మనకు ఇట్టే తెలిసిపోతుంది. మధ్యయుగాల్లో జరిగిన

దేవాలయ విధ్వంసానికీ, మతాంతీకరణకు చిహ్నంగా చూపడానికి ఔరంగజేబ్ అవసరమైనట్లుంది. అందుకే సిలబస్‌లో పెద్ద పెద్ద అక్షరాల్లో దర్శనమిచ్చాడు. శివాజీ హిందూ రాజ్య స్థాపనను వ్యతిరేకించడానికి ఒక ప్రతినాయకుడు కావాలి కాబట్టి 'జేబ్'కు పెద్ద పీటే దక్కింది. 1526లో కాబూల్ నుంచి వచ్చి ఢిల్లీని చేజిక్కించుకున్న బాబర్ ఆగమనం invasion (దండయాత్ర) కాదనీ, expansion (విస్తరణ) అనీ వ్యాఖ్యానిస్తున్న కాలంలో ఈ సిలబస్ దాన్ని మళ్లీ invasionగానే పేర్కొంది. అంతే కాదు, హిందూ సంస్కృతి, ముస్లిం సంస్కృతి అనే రెండు వేర్వేరు ఉపశీర్షికలను ఉంచిన సిలబస్ ఆ రెండిటి సమ్మేళనం లోంచే మహత్తరమైన భారతీయ సంస్కృతి పుట్టిందనే ముగింపుకు రాలేకపోయింది. తరువాతి పేపర్‌లో 1857 తిరుగుబాటు అని పిలుస్తున్న సంఘటనను ప్రథమ స్వాతంత్ర సమరంగా చేర్చింది. సావర్కార్ అభివర్ణించిన కారణం చేతనే అట్లా పిలవడానికి అభ్యంతరం ఉండనక్కర్లేదు కానీ, ఉపశ్రేణీ చరిత్రకారులు 1855లో జరిగిన సంతాల్ గిరిజన తిరుగుబాటుని ప్రథమ స్వాంతంత్ర్య సమరంగా ముందుకు తెస్తున్న నేపథ్యంలో అది చర్చనీయాంశమే. పదో పేపరైన భారత జాతీయోద్యమం పాక్షిక దృష్టికి మినహాయింపు కాలేదు. ప్రారంభంలోనే జాతీయ భావం ఆవిర్భవించడానికి కారణాలు అనే ఉపశీర్షిక ఉంది. భారత్ భావన పేపర్‌లో భారత్ అనే భావన అనాదిగా అవిచ్ఛిన్నంగా ఉందని ప్రతిపాదిస్తున్న సిలబస్ మళ్లీ 19వ శతాబ్దంలో పుట్టిందని అంగీకరించడమేవిటనే ప్రశ్నకు జవాబుండదు. ఈ పేపర్‌లో నిర్ణయించిన సిలబస్‌కు ఒక అంతస్సూత్రం ఉన్నట్లు కనిపించదు. ఇది చదివే విద్యార్థికి తను ప్రపంచంలోనే తొలిసారి జరిగిన ఒక మహత్తర అహింసాయుత ప్రజాస్వామిక ఉద్యమాన్ని అధ్యయనం చేస్తున్న భావన కలగదు. ఉద్యమానికి చోదక శక్తి అయిన భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం కన్నా దేశాన్ని చీల్చిన ముస్లిం లీగ్ ఆవిర్భావమే ఇక్కడ ప్రాముఖ్యం సంతరించుకుంది. నౌరోజీ, రానడే, గోఖలే, తిలక్‌లు నిలబడడానికే అవకాశం లేని చోట హిందు మహాసభ బాధ్యుడైన మాలవ్యకు చక్కటి ఆసనం దొరికింది. కిసాన్ సభ నాయకులైన ఎన్‌జి రంగా, సహజానంద సరస్వతుల మధ్య తూగిన త్రాసు సహజానంద వైపే మొగ్గింది. ఉపశీర్షికలోనైనా గాంధీ ఉన్నందుకు సంతోషించవలసిందే. 1942–47 మధ్య మత తత్వానికి స్థలం దొరికింది కానీ పాఠంగా దాని నిర్వహణ ఎలా ఉండబోతోందో ఊహించడం కష్టం కాదు. గిరిజన, రైతు, ట్రేడ్ యూనియన్, వామపక్ష ఉద్యమాలకు సముచిత స్థానమే దొరికింది కానీ మహిళల దళితుల ఊసు లేదు. గాంధీ రాజకీయ ఉద్యమానికి సమాంతరంగా నడిపిన హరిజనోద్ధరణ, మద్యపాన నిషేధం వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలకు చోటు దొరకాలనుకోవడం అత్యాశే అవుతుంది కానీ, స్వామి దయానంద సరస్వతి స్వామి వివేకానంద వంటి అస్మదీయుల పాత్ర ఉన్న 18, 19 శతాబ్దాల నాటి సాంస్కృతిక పునరుజ్జీవనానికి కాల దోషం పట్టడం అత్యంత ఆశ్చర్యకరం. పునరుజ్జీవనం అంటే మళ్లీ జీవం పోసుకోవడం. మళ్లీ పోసుకోవాలి అంటే ఒకప్పుడు జీవించి తర్వాత మరణించి ఉండాలి. ఏ దశలోనైనా సరే మరణించిందని అంగీకరించడానికి సిద్ధంగా లేకపోవడమే ఆ అంశం చేర్చకపోవడానికి కారణమా? సతీసహగమనాన్ని నిషేధింప జేసినందుకు రాజా రామమోహనరాయ్‌నీ, తొలి వితంతు వివాహం జరిపించినందుకు ఈశ్వరచంద్ర విద్యాసాగర్‌నీ బలిపీఠం ఎక్కించినట్లేనా ? ఇప్పుడిప్పుడే జాతీయస్థాయి చరిత్ర గ్రంథాల్లో చోటు సంపాదించుకుంటున్న మన వీరేశలింగం చిరునామా ఇక లేనట్లే కదా ! సిలబస్ సంగతి అటుంచి ఆసక్తి అభినివేశం ఉన్న విద్యార్థులు అధ్యయనం చెయ్యడానికి వీలుగా పఠనీయ గ్రంథాల పట్టిక నిచ్చే సంప్రదాయాన్ని సిలబస్ కమిటీ ఏకపక్షం చేసుకుంది. ఆర్ యస్ శర్మ, ఇర్ఫాన్ హబిబ్ వంటి వామపక్ష చరిత్రకారుల పుస్తకాలకు ప్రాతినిధ్యమే లేకపోగా రొమిలా థాపర్ పుస్తకాల్లో ఒక్కటే చదవతగ్గదిగా తేల్చబడింది. రంజిత్ గుహ వంటి ఉపశ్రేణీ చరిత్రకారుల పుస్తకాలు ఒకటి, రెండు పట్టికలో చేరగలిగాయి. మతతత్వ స్వరూపాన్ని బట్ట బయలు చేసిన లౌకిక చరిత్రకారుడు బిపన్‌చంద్ర ఈ లిస్టులో స్వాతంత్ర్యోద్యమ నాయకుడు బిపిన్ చంద్రపాల్‌గా మారిపోయాడు. ఇక మజుందార్, రాయ్ చౌదరి, నీలకంఠ శాస్త్రి, జాదూనాథ్ సర్కార్ వంటి జాతీయ చరిత్రకారులు అందలమెక్కారు. అయితే ప్రాచీన చరిత్ర ను చర్చిస్తున్న విభాగంలో హిందీ మాధ్యమ పుస్తకాలను గుప్పించడం కనిపిస్తుంది. అవి అర్థం చేసుకోలేని హిందీయేతర భాషా విద్యార్థులు ఏం చెయ్యాలో తెలియదు.

ఒక దేశ చరిత్రను నిర్మించుకోవడం అంటే ఆ దేశ వ్యక్తిత్వాన్ని నిర్మించడమే. పుట్టిన ప్రదేశమూ,పరిసరాలు, ఆర్థిక సామాజిక స్థితిగతులతో పాటు ఒక వ్యక్తి వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో ఆత్మ సౌందర్యం ముఖ్యపాత్ర వహిస్తుంది. అట్లే, దేశ భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, నదీనదాలు, అడవులు, కొండలతో పాటు అక్కడి మనుషుల సామూహిక వ్యక్తిత్వం ఒక దేశపు ఆత్మను నిర్మిస్తుంది. ఏ వ్యక్తిత్వమైనా మంచి చెడుల మిశ్రమంగా ఉంటుంది. వ్యక్తి లోని ఉదాత్తతే ఒక మనిషిని మనిషిని చేస్తుంది. దేశాన్ని దేశం చేసేది అదే. నీగ్రిటోలు, ఆస్ట్రోలాయిడ్‌లు అనే మూల వాసులకు మధ్యధరా తీరం నుంచి వచ్చిన ద్రావిడులు, మధ్య ఆసియా నుంచి వచ్చిన ఆర్యులు కలవడంతో రూపొందడం ఆరంభమైన భారత జాతి పారశీకుల్ని, గ్రీకుల్ని, అరబ్బుల్ని, తురుష్కుల్ని, ఆఫ్ఘన్‌లనీ, యూరోపియన్‌లనీ కలుపుకుని ఒక అపురూపమైన జాతిగా పరిణామం చెందింది. బహుళత్వమే భారత దేశపు వ్యక్తిత్వం. అదే రాజ్యాంగంలో లౌకికత్వంగా రూపుకట్టింది. ఒక జాతి జన్మించదు, రూపొందుతుంది అన్నది అర్థం చేసుకుంటే ఒక దేశ చరిత్రను శిలాసదృశం చేసే ఇటువంటి ప్రయత్నాలకు కాలం చెల్లుతుంది. ❑

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)

విద్యాలయ గణాంకాలు

# ఆంధ్రా - తెలంగాణాలో విద్యాలయాలు

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని విద్యా సంస్థల వివరాలు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యకు, విద్యాలయాలకు పుట్టినిల్లు. ఇక్కడ 3 కేంద్రీయ విశ్వ విద్యాలయాలు, 20 స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, 25 రాష్ట్ర విశ్వ విద్యాలయాలు, నాలుగు డీమ్డ్ విశ్వ విద్యాలయాలు, ఐదు ప్రైవేట్ విశ్వ విద్యాలయాలు ఉన్నాయి.**

### కేంద్రీయ విశ్వ విద్యాలయాలు

- సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అనంతపురం - 2018 - జనరల్
- సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, విజయనగరం - 2019 - జనరల్
- జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి - 1961 - సంస్కృతం

### కేంద్ర సంస్థలు (స్వయంప్రతిపత్తి గల సంస్థలు)

- అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ, మంగళగిరి - 2018 - ఆరోగ్య సంరక్షణ
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, విశాఖపట్నం - 2015 - మేనేజ్మెంట్
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, తిరుపతి - 2015 - టెక్నాలజీ
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ - కర్నూలు - 2015 - టెక్నాలజీ
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, శ్రీసిటీ - 2013 - టెక్నాలజీ
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ, విశాఖపట్నం - 2016 - హైడ్రోకార్బన్‌లో R&D
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, తిరుపతి - 2015- సైన్స్
- ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ, విశాఖపట్నం - 2008 - నావల్ ఆర్కిటెక్చర్
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్, తాడేపల్లిగూడెం - 2015 - టెక్నాలజీ
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ, విశాఖపట్నం - 2015 - జనరల్
- స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడ - 2008 - ప్లానింగ్ - ఆర్కిటెక్చర్
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, విజయవాడ - 2015 - డిజైన్
- ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్, తిరుపతి - 2016 - BBA-కలినరీ
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్, కాకినాడ (ప్రారంభించలేదు) - 2018 - ప్యాకేజింగ్
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, కాకినాడ(ప్రారంభించలేదు) - 2018 - MBA-IB
- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, విజయవాడ - 2016 - డిజాస్టర్ మేనేజ్‌మెంట్
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్-నెల్లూరు-2016-ట్రావెల్ మేనేజ్‌మెంట్
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ, నెల్లూరు (ప్రారంభించలేదు) - 2015 - ఓషన్ టెక్నాలజీ
- సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, రాజమహేంద్రవరం - 1947 - టుబాకో రీసెర్చ్
- నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ పరోక్ష పన్నులు మరియు నార్కోటిక్స్, హిందూపూర్-2015-కస్టమ్స్&నార్కోటిక్స్

### రాష్ట్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు

- ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం, రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా
- డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వ విద్యాలయము, శ్రీకాకుళం
- జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం - గురజాడ, విజయనగరం
- ఆంధ్ర విశ్వవిద్యాలయం - విశాఖపట్నం
- దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయము - సబ్బవరం
- డా॥వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం - తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా
- జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, (జేఎన్‌టీయూకే) కాకినాడ.

- కృష్ణా విశ్వవిద్యాలయం - మచిలీపట్నం
- ఎన్టీఆర్ ఆరోగ్య శాస్త్ర విశ్వ విద్యాలయం - విజయవాడ
- ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం గుంటూరు జిల్లా
- ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
- ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
- విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం, నెల్లూరు
- రాయలసీమ విశ్వ విద్యాలయం, కర్నూలు జిల్లా.
- డా॥ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం, కర్నూలు
- శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం
- జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, అనంతపురం
- సత్యసాయి విశ్వవిద్యాలయం, పుట్టపర్తి
- యోగి వేమన విశ్వ విద్యాలయం
- రాజీవ్‌గాంధీ విశ్వ విద్యాలయం- ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కడప
- డా॥వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ, కడప జిల్లా
- ద్రవిడ విశ్వ విద్యాలయం, కుప్పం
- శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి
- శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, తిరుపతి
- శ్రీ వెంకటేశ్వర వేదశాస్త్ర విశ్వవిద్యాలయం, తిరుపతి
- శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, తిరుపతి
- శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, తిరుపతి

### డీమ్డ్ యూనివర్సిటీలు

- గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజిమెంటు (GITAM),విశాఖపట్నం-1980 (2007 డీమ్డ్ హోదా) - సాంకేతికత, నిర్వహణ
- కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్, గుంటూరు 1980 (2009)- సాంకేతికత
- శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్, పుట్టపర్తి - 1981 (1981) - జనరల్
- విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ & రీసెర్చ్, గుంటూరు - 1997 (2009) - సాంకేతికత
- మోహన్‌బాబు యూనివర్సిటీ, తిరుపతి - 2022 (2022) సాంకేతిక, నిర్వహణ

### ప్రైవేట్ యూనివర్సిటీలు

- క్రియా విశ్వ విద్యాలయం, శ్రీసిటీ 2018 లిబరల్ ఎడ్యుకేషన్
- ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, అమరావతి - 2017 సైన్స్, టెక్నాలజీ మరియు లిబరల్ ఆర్ట్స్
- VIT-AP విశ్వవిద్యాలయం, అమరావతి - 2017 - టెక్నాలజీ
- సెంచూరియన్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, విజయనగరం-2017-టెక్నాలజీ & నిర్వహణ
- B.E.S.T ఇన్నోవేషన్ యూనివర్సిటీ, అనంతపురం - 2019 - సైన్స్ & టెక్నాలజీ

## తెలంగాణలో విద్యా సంస్థలు

- ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
- జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
- కాకతీయ విశ్వ విద్యాలయం, వరంగల్.
- కాళోజి నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం, వరంగల్.
- నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం, హైదరాబాదు.
- తెలుగు విశ్వ విద్యాలయం, హైదరాబాదు.
- శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్.
- మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్గొండ.
- పాలమురు విశ్వవిద్యాలయం, మహబూబ్‌నగర్.
- తెలంగాణ విశ్వ విద్యాలయం, నిజామాబాదు.
- జామియా నిజామియా ఇస్లామిక్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

### కేంద్ర విశ్వవిద్యాలయాలు

- హైదరాబాద్ విశ్వవిద్యాలయం
- ఆంగ్ల, విదేశీ భాషల విశ్వవిద్యాలయం
- మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం

### ప్రధాన విద్యా, పరిశోధనా సంస్థలు

- సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్, నిజామియా అబ్జర్వేటరీ క్యాంపస్, బేగంపేట, హైదరాబాదు
- ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ సెమీ-ఆరిడ్ ట్రాపిక్స్ (ఇక్రిసాట్), హైదరాబాదు
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదు
- బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, హైదరాబాద్
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్
- ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హైదరాబాద్

- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, హైదరాబాద్
- టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, హైదరాబాద్
- టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, హైదరాబాదు
- జాతీయ పౌష్టికాహార పరిశోధన సంస్థ (ఎన్.ఐ.ఎన్), తార్నాక, హైదరాబాదు
- ఎలక్ట్రానిక్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్), హైదరాబాదు
- సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ), హైదరాబాదు
- ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ), హైదరాబాదు
- సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ (సిడిఎఫ్డి), హైదరాబాదు
- జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ (ఎన్.జి.ఆర్.ఐ.), హైదరాబాదు
- భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.వో.), హైదరాబాదు
- డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ (డిఎంఆర్ఎల్), హైదరాబాదు
- అణు ఇంధన సముదాయం (ఎన్ఎఫ్సి)
- నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఎన్.ఏ.ఏ.ఆర్.ఎం), ఐసిఏఆర్, హైదరాబాదు
- డైరెక్టరేట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (డిఆర్ఆర్), ఐసిఏఆర్, హైదరాబాదు
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్
- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, హైదరాబాదు

## వైద్య కళాశాలలు, పరిశోధన సంస్థలు

- ఉస్మానియా వైద్య కళాశాల, కోటి, హైదరాబాదు
- గాంధీ వైద్య కళాశాల, ముషీరాబాద్, సికింద్రాబాద్
- నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్) (నిమ్స్), హైదరాబాదు
- కాకతీయ వైద్య కళాశాల, వరంగల్
- నిజామాబాదు ప్రభుత్వ వైద్య కళాశాల, నిజామాబాదు
- రాజీవ్‌గాంధీ వైద్య విజ్ఞాన సంస్థ (రిమ్స్), ఆదిలాబాద్
- మమతా వైద్య కళాశాల, గిరిప్రసాద్ నగర్, ఖమ్మం
- దక్కన్ వైద్య కళాశాల, హైదరాబాదు
- షాదన్ వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాదు
- మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల, మహబూబ్‌నగర్
- మెడిసిటి వైద్య విజ్ఞాన సంస్థ, మేడ్చల్
- ప్రభుత్వ నిజామియా టిబ్బి కళాశాల (హైదరాబాదు) ❑

| 1947 నాడు | | 2022 నేడు |
|---|---|---|
| రూ.1.38 కోట్లు | విద్యకు కేంద్ర బడ్జెట్ | రూ.1.04 లక్షల కోట్లు |
| 12% | అక్షరాస్యత | 77.70% |
| 39.50 లక్షలు (పాఠశాల, ఉన్నతవిద్య కలిపి) | విద్యార్థుల సంఖ్య | 30.29 కోట్లు |
| 2,41,369 | గ్రాడ్యుయేట్లు | 9.86 కోట్లు (2011 జనాభా లెక్కల ప్రకారం) |
| 150 | పరిశోధకులు | 2.02 లక్షలు (పరిశోధక విద్యార్థులు) |
| 2.10 లక్షలు | పాఠశాలలు | 15,09,136 |
| 498 | కళాశాలలు | 42,343 |
| 20 | యూనివర్సిటీలు | 1,055 |
| 1.24 లక్షలు | పాఠశాల ఉపాధ్యాయులు | 96.96 లక్షలు |
| 33 | ఇంజినీరింగ్ కళాశాలలు | 3,010 |
| 3 (౧౯౬౦ నాటికి) | ఐఐటీలు | 23 |
| 28 | వైద్య కళాశాలలు | 604 |
| 1,000 | మెడికల్ సీట్లు | 1,18,316 |

TABLE- 18.8

DISTRICT-WISE AND MANAGEMENT-WISE TOTAL SCHOOLS DURING THE YEAR 2020-21

| Sl. No. | District/ Management | No. of Schools | Enrolment | | | Teachers | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | Boys | Girls | Total | Men | Women | Total |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 1. | SRIKAKULAM | | | | | | | |
| i. | Central Government | 2 | 716 | 610 | 1,326 | 20 | 6 | 26 |
| ii. | State Government | 366 | 23,487 | 31,384 | 54,871 | 1,113 | 883 | 1,996 |
| iii. | MPP / ZPP | 2,807 | 1,06,895 | 1,05,058 | 2,11,953 | 6,814 | 3,642 | 10,456 |
| iv. | Municipal | 86 | 5,805 | 6,099 | 11,904 | 207 | 234 | 441 |
| v. | Private Aided | 18 | 432 | 511 | 943 | 19 | 14 | 33 |
| vi. | Private Un-aided | 524 | 60,072 | 41,954 | 1,02,026 | 2,099 | 2,370 | 4,469 |
| | Total | 3,803 | 1,97,407 | 1,85,616 | 3,83,023 | 10,272 | 7,149 | 17,421 |
| 2. | VIZIANAGARAM | | | | | | | |
| i. | Central Government | 3 | 866 | 647 | 1,513 | 60 | 14 | 74 |
| ii. | State Government | 549 | 23,579 | 31,936 | 55,515 | 900 | 934 | 1,834 |
| iii. | MPP / ZPP | 2,073 | 81,450 | 77,798 | 1,59,248 | 4,934 | 2,769 | 7,703 |
| iv. | Municipal | 111 | 7,275 | 6,670 | 13,945 | 310 | 291 | 601 |
| v. | Private Aided | 68 | 2,107 | 3,082 | 5,189 | 90 | 66 | 156 |
| vi. | Private Un-aided | 520 | 45,899 | 34,088 | 79,987 | 1,745 | 2,276 | 4,021 |
| | Total | 3,324 | 1,61,176 | 1,54,221 | 3,15,397 | 8,039 | 6,350 | 14,389 |
| 3. | VISAKHAPATNAM | | | | | | | |
| i. | Central Government | 10 | 5,561 | 5,471 | 11,032 | 125 | 130 | 255 |
| ii. | State Government | 1,028 | 44,098 | 51,690 | 95,788 | 1,924 | 1,220 | 3,144 |
| iii. | MPP / ZPP | 2,871 | 1,16,495 | 1,13,749 | 2,30,244 | 5,141 | 4,340 | 9,481 |
| iv. | Municipal | 147 | 13,912 | 14,049 | 27,961 | 376 | 564 | 940 |
| v. | Private Aided | 73 | 5,585 | 7,357 | 12,942 | 122 | 193 | 315 |
| vi. | Private Un-aided | 1,274 | 1,76,888 | 1,44,262 | 3,21,150 | 3,371 | 7,606 | 10,977 |
| | Total | 5,403 | 3,62,539 | 3,36,578 | 6,99,117 | 11,059 | 14,053 | 25,112 |
| 4. | EAST GODAVARI | | | | | | | |
| i. | Central Government | 4 | 904 | 780 | 1,684 | 26 | 18 | 44 |
| ii. | State Government | 520 | 25,313 | 28,008 | 53,321 | 1,094 | 853 | 1,947 |
| iii. | MPP / ZPP | 3,470 | 1,76,366 | 1,79,040 | 3,55,406 | 8,063 | 5,971 | 14,034 |
| iv. | Municipal | 282 | 25,325 | 24,489 | 49,814 | 666 | 964 | 1,630 |
| v. | Private Aided | 127 | 8,080 | 9,756 | 17,836 | 228 | 225 | 453 |
| vi. | Private Un-aided | 1,535 | 1,51,328 | 1,26,041 | 2,77,369 | 4,205 | 7,345 | 11,550 |
| | Total | 5,938 | 3,87,316 | 3,68,114 | 7,55,430 | 14,282 | 15,376 | 29,658 |
| 5. | WEST GODAVARI | | | | | | | |
| i. | Central Government | 2 | 446 | 372 | 818 | 22 | 12 | 34 |
| ii. | State Government | 181 | 11,591 | 12,632 | 24,223 | 476 | 493 | 969 |
| iii. | MPP / ZPP | 2,659 | 1,32,329 | 1,32,337 | 2,64,666 | 5,842 | 4,880 | 10,722 |
| iv. | Municipal | 205 | 13,605 | 15,165 | 28,770 | 526 | 696 | 1,222 |
| v. | Private Aided | 238 | 7,919 | 8,989 | 16,908 | 264 | 281 | 545 |
| vi. | Private Un-aided | 1,058 | 1,17,118 | 96,865 | 2,13,983 | 3,035 | 5,541 | 8,576 |
| | Total | 4,343 | 2,83,008 | 2,66,360 | 5,49,368 | 10,165 | 11,903 | 22,068 |

TABLE- 18.8

DISTRICT-WISE AND MANAGEMENT-WISE TOTAL SCHOOLS DURING THE YEAR 2020-21

| Sl. No. | District/ Management | No.of Schools | Enrolment | | | Teachers | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | Boys | Girls | Total | Men | Women | Total |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 6. | KRISHNA | | | | | | | |
| i. | Central Government | 4 | 1,733 | 1,547 | 3,280 | 35 | 15 | 50 |
| ii. | State Government | 64 | 7,883 | 11,344 | 19,227 | 184 | 346 | 530 |
| iii. | MPP / ZPP | 2,463 | 1,15,381 | 1,13,211 | 2,28,592 | 4,972 | 5,258 | 10,230 |
| iv. | Municipal | 181 | 18,591 | 18,953 | 37,544 | 442 | 841 | 1,283 |
| v. | Private Aided | 411 | 15,766 | 17,120 | 32,886 | 385 | 671 | 1,056 |
| vi. | Private Un-aided | 1,267 | 1,68,461 | 1,37,999 | 3,06,460 | 3,399 | 7,208 | 10,607 |
| | Total | 4,390 | 3,27,815 | 3,00,174 | 6,27,989 | 9,417 | 14,339 | 23,756 |
| 7. | GUNTUR | | | | | | | |
| i. | Central Government | 6 | 1,817 | 1,502 | 3,319 | 58 | 22 | 80 |
| ii. | State Government | 149 | 15,154 | 20,703 | 35,857 | 444 | 668 | 1,112 |
| iii. | MPP / ZPP | 2,848 | 1,51,213 | 1,45,226 | 2,96,439 | 6,015 | 5,623 | 11,638 |
| iv. | Municipal | 281 | 22,779 | 22,841 | 45,620 | 658 | 979 | 1,637 |
| v. | Private Aided | 320 | 15,630 | 17,575 | 33,205 | 472 | 498 | 970 |
| vi. | Private Un-aided | 1,226 | 1,64,478 | 1,30,024 | 2,94,502 | 3,932 | 7,902 | 11,834 |
| | Total | 4,830 | 3,71,071 | 3,37,871 | 7,08,942 | 11,579 | 15,692 | 27,271 |
| 8. | PRAKASAM | | | | | | | |
| i. | Central Government | 5 | 1,415 | 1,092 | 2,507 | 59 | 23 | 82 |
| ii. | State Government | 189 | 17,925 | 27,698 | 45,623 | 540 | 772 | 1,312 |
| iii. | MPP / ZPP | 2,996 | 1,38,066 | 1,31,934 | 2,70,000 | 6,788 | 4,617 | 11,405 |
| iv. | Municipal | 53 | 4,734 | 5,387 | 10,121 | 139 | 151 | 290 |
| v. | Private Aided | 233 | 11,034 | 10,551 | 21,585 | 578 | 243 | 821 |
| vi. | Private Un-aided | 866 | 89,540 | 65,642 | 1,55,182 | 2,782 | 3,770 | 6,552 |
| | Total | 4,342 | 2,62,714 | 2,42,304 | 5,05,018 | 10,886 | 9,576 | 20,462 |
| 9. | S.P.S.NELLORE | | | | | | | |
| i. | Central Government | 7 | 1,487 | 1,215 | 2,702 | 88 | 39 | 127 |
| ii. | State Government | 109 | 13,521 | 18,238 | 31,759 | 405 | 570 | 975 |
| iii. | MPP / ZPP | 3,106 | 1,04,353 | 1,01,476 | 2,05,829 | 5,999 | 4,189 | 10,188 |
| iv. | Municipal | 107 | 12,075 | 11,649 | 23,724 | 259 | 346 | 605 |
| v. | Private Aided | 98 | 4,385 | 4,363 | 8,748 | 171 | 147 | 318 |
| vi. | Private Un-aided | 993 | 77,812 | 61,546 | 1,39,358 | 2,485 | 3,759 | 6,244 |
| | Total | 4,420 | 2,13,633 | 1,98,487 | 4,12,120 | 9,407 | 9,050 | 18,457 |
| 10. | Y.S.R | | | | | | | |
| i. | Central Government | 3 | 858 | 656 | 1,514 | 35 | 9 | 44 |
| ii. | State Government | 98 | 11,671 | 21,422 | 33,093 | 341 | 548 | 889 |
| iii. | MPP / ZPP | 3,025 | 1,01,625 | 1,01,170 | 2,02,795 | 5,861 | 3,750 | 9,611 |
| iv. | Municipal | 85 | 8,484 | 8,045 | 16,529 | 219 | 279 | 498 |
| v. | Private Aided | 136 | 8,176 | 7,208 | 15,384 | 315 | 214 | 529 |
| vi. | Private Un-aided | 1,138 | 1,11,871 | 83,696 | 1,95,567 | 3,575 | 4,200 | 7,775 |
| | Total | 4,485 | 2,42,685 | 2,22,197 | 4,64,882 | 10,346 | 9,000 | 19,346 |

TABLE- 18.8 (Concld.)

DISTRICT-WISE AND MANAGEMENT-WISE TOTAL SCHOOLS DURING THE YEAR 2020-21

| Sl. No. | District/ Management | No.of Schools | Enrolment | | | Teachers | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | Boys | Girls | Total | Men | Women | Total |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) |
| 11. | KURNOOL | | | | | | | |
| i. | Central Government | 2 | 735 | 555 | 1,290 | 21 | 9 | 30 |
| ii. | State Government | 230 | 28,022 | 41,124 | 69,146 | 775 | 1,334 | 2,109 |
| iii. | MPP / ZPP | 2,413 | 1,78,018 | 1,74,525 | 3,52,543 | 6,348 | 4,692 | 11,040 |
| iv. | Municipal | 141 | 13,534 | 12,653 | 26,187 | 339 | 449 | 788 |
| v. | Private Aided | 156 | 9,143 | 9,335 | 18,478 | 377 | 168 | 545 |
| vi. | Private Un-aided | 1,383 | 158,689 | 1,10,300 | 2,68,989 | 4,207 | 5,895 | 10,102 |
| | Total | 4,325 | 3,88,141 | 3,48,492 | 7,36,633 | 12,067 | 12,547 | 24,614 |
| 12. | ANANTHAPURAMU | | | | | | | |
| i. | Central Government | 7 | 1,108 | 932 | 2,040 | 43 | 21 | 64 |
| ii. | State Government | 160 | 23,179 | 34,456 | 57,635 | 660 | 1,067 | 1,727 |
| iii. | MPP / ZPP | 3,396 | 1,56,352 | 1,45,348 | 3,01,700 | 8,173 | 5,798 | 13,971 |
| iv. | Municipal | 256 | 21,743 | 21,630 | 43,373 | 531 | 819 | 1,350 |
| v. | Private Aided | 40 | 2,333 | 2,986 | 5,319 | 43 | 62 | 105 |
| vi. | Private Un-aided | 1,191 | 1,27,125 | 93,407 | 2,20,532 | 3,431 | 4,702 | 8,133 |
| | Total | 5,050 | 3,31,840 | 2,98,759 | 6,30,599 | 12,881 | 12,469 | 25,350 |
| 13. | CHITTOOR | | | | | | | |
| i. | Central Government | 5 | 1,630 | 1,295 | 2,925 | 35 | 26 | 61 |
| ii. | State Government | 163 | 19,286 | 26,062 | 45,348 | 597 | 763 | 1,360 |
| iii. | MPP / ZPP | 4,521 | 1,52,077 | 1,46,749 | 2,98,826 | 8,129 | 6,528 | 14,657 |
| iv. | Municipal | 155 | 13,618 | 12,913 | 26,531 | 295 | 639 | 934 |
| v. | Private Aided | 54 | 3,509 | 3,914 | 7,423 | 81 | 132 | 213 |
| vi. | Private Un-aided | 1,266 | 1,16,386 | 90,066 | 2,06,452 | 3,231 | 5,421 | 8,652 |
| | Total | 6,164 | 3,06,506 | 2,80,999 | 5,87,505 | 12,368 | 13,509 | 25,877 |
| ANDHRA PRADESH | | | | | | | | |
| i. | Central Government | 60 | 19,276 | 16,674 | 35,950 | 627 | 344 | 971 |
| ii. | State Government | 3,806 | 2,64,709 | 3,56,697 | 6,21,406 | 9,453 | 10,451 | 19,904 |
| iii. | MPP / ZPP | 38,648 | 17,10,620 | 16,67,621 | 33,78,241 | 83,079 | 62,057 | 1,45,136 |
| iv. | Municipal | 2,090 | 1,81,480 | 1,80,543 | 3,62,023 | 4,967 | 7,252 | 12,219 |
| v. | Private Aided | 1,972 | 94,099 | 1,02,747 | 1,96,846 | 3,145 | 2,914 | 6,059 |
| vi. | Private Un-aided | 14,241 | 15,65,667 | 12,15,890 | 27,81,557 | 41,497 | 67,995 | 1,09,492 |
| | Total | 60,817 | 38,35,851 | 35,40,172 | 73,76,023 | 1,42,768 | 1,51,013 | 2,93,781 |

Note: Private Un-Aided includes Unrecognised, Madarasas and others.

Source: Commissioner of School Education, Andhra Pradesh, Ibrahimpatnam,Vijayawada.



Homely Hostels
for Empowering Dreams
Coaching for IIT JEE, NEET, BITSAT. etc.,
7 year integrated coaching by Super senior faculty.
3 year IIT FOUNDATION COURSE (6th to 8th).
4 year advanced SPAA Programme (9th to 12th).
Competitive training for different Olympiads.
Expert guided study sessions.
Hostels with
Vast Green Campuses.
Multi Cuisine Organic Food.
Integrated Dairy Farm for Fresh and Rich Milk.
Sports Coaches as Care Takers.
Citizenship training for Self Reliance.
Bouquet of activities keeping Students away from Mobiles.
Words in Focus and Book reviews for Language Building.
English Enrichment Program for Admission into International Universities.
Educative National & International Tours.
Workshops with Top International Academicians.
Paper Presentations in National and International Seminars.
Clubs for
Music, Art, Dance, Sculpture, Craft, Theatre Arts. Event Management, Media & Eco Friends, Cookery.
Affiliations with International Bodies in various fields.
Interactions with International personalities from various walks of life.
Experiential Learning through State of the art labs & Atal Tinkering Labs.
Premier sports training @ Cricket, Table Tennis, Throw ball, Volleyball, Basketball, Football, Hand ball, Kho-Kho, Swimming, Athletics, Skating, Gymnastics, Rope, Skipping etc.,
Synergy Table Tennis Academy, ACA Cricket Academy
Self discipline through NCC & YOGA
think CBSE.. think SRI PRAKASH
SPECTACULAR Results in CBSE-X 2023
P.SOWMYA H.T.No.: 20126599
98%
Above 90% 44
Above 80% 131
Pass 100%
SUBJECT WISE HIGHEST MARKS
Maths 100 Science 95
Telugu 99 English 99
Hindi 99 Social 100
97.4% A.S.D.MAHALAXMI
96.6% B.KEERTHANA
96.4% K.HEMANTH
96.2% 95.8% 95.8% 95.8% 95.4%
95% 94.8% 94.8% 94.8% 94.6%
94.4% 94.2% 94.2% 94.2% 93.8%
93.6% 93.6% 93.6% 93.2% 93.2%
92.6% 92.6% 92.6% 92.4% 92.2%
92% 92% 91.8% 91.4% 91.2%
91.2% 91% 91% 90.8% 90.6%
90.4% 90.4% 90.2% 90.2% 90%
and many more...
CBSE +2
PRATYASHA PRADHAN 92.8% BIPC
NANDI SURYA CHARAN 92% MPC
First Class 88%
Pass 100%
IIT-JEE MAINS'23
17 Students qualified for JEE Advanced
N.S.CHARAN
ALL INDIA 61st RANK
X State 592/600 G.S.R.SANTOSHI
X State 590/600 P.B.PRANAYA
XII State 990/1000 CH.J.AKHILA
XI State 465/470 R.B.S.T.VARSHINI
House'tel available
@ SPSS, Peddapuram
Parents can take advantage of House'tel facility where your ward will be dropped at your home every 2 weeks*.
Only for students of Kakinada, Ramachandrapuram, Anaparthi, Mandapeta, Pithapuram, Kathipudi, Rajahmundry, Kovvur, Jangareddigudem.
the modern gurukul
@ Peddapuram
* Sprawling 10 acre Residential Campus
* Exclusive Table Tennis & Cricket Academies
* Multi Utility Sports Complex
* AC Hostel & Dining Hall
@ Kakinada
* Ambient 2 acre AC Campus
* Interactive Intelligent Panels in every Class
* Multi Utility Sports Complex
* 1/2 Olympic sized Swimming Pool
SRI PRAKASH SYNERGY SCHOOL
Indian roots - International standards
www.spss.edu.in
Play School to XII (CBSE)
@ Payakaraopeta
* Sprawling 50 acre Residential Campus
* 8 acre Multi-Sport Play Ground
* Own Dairy and Organic Vegetable Farms
* Exclusive Voluminous Library
@ Rajahmundry
* Sprawling 12 acre Residential Campus
* Organic Vegetable Farm
* Lush Green Football field
* Science Park & ATL Lab
SRI PRAKASH VIDYANIKETAN
www.sriprakash.org
Play School to XII (STATE / CBSE)
TUNI 9295044333
PAYAKARAOPETA 9246693833
ANNAVARAM 9291144333
PEDDAPURAM 9247739333
KAKINADA 9032616333
RAJAHMUNDRY 9246423333

# రవీంద్ర పారిశ్రామిక శిక్షణా సంస్థ (I.T.I)

బస్టాండ్ వద్ద, పైడిపర్రు, తణుకు - 534 211

శిక్షణ ఇచ్చు కోర్సులు : ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్

గత 42 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ఉత్తమ ఫలితాలతోపాటు ఉపాధి కల్పిస్తున్న సంస్థ







## ఆదర్శ(EM) స్కూల్ సజ్జాపురం, తణుకు - 534211

L.K.G. To 10th CLASS.

ద నెస్ట్ ప్లే స్కూల్ రామకృష్ణా మఠం వద్ద, సజ్జాపురం, తణుకు - 534211





శ్రీ బసవా వీరవెంకట సత్య రామకృష్ణారావు (బసవా రామకృష్ణ) & శ్రీమతి శ్రీ దేవి

సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, ఉపాధ్యక్షులు పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ

Ex. AMC Chairman & Muncipal Counsilor, Tanuku

# రాజవల్లి రాధారమణ్
# లయన్స్ కంటి ఆసుపత్రి

OUR MISSION-YOUR VISION

**(పాలకొల్లు లయన్స్ క్లబ్ వారి సేవా సంస్థ)**

రాజీవ్ నగర్, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా. ఫోన్స్: 08814-222879 / 229193

## మా వద్ద లభించే సేవలు

- అన్నిరకముల కంటి సమస్యలకూ ఉత్తమ వైద్యం
- కుట్లు లేకుండా కంటి శుక్లాలు (కేటరాక్ట్) ఆపరేషన్స్
- గ్లాకోమా (నీటికాసులు)
- కొయ్యకండ (Pterygium) ఆపరేషన్స్
- డయాబెటిక్ రెటినోపతికి గ్రీన్ లేజర్ చికిత్స మరియు Intra Vitreal Injection
- శుక్లం ఆపరేషన్ తర్వాత ఏర్పడే పొర PCO (Posterior Capsular Opacity) ని తొలగించడం



## ప్రత్యేకతలు / సౌకర్యాలు

- ప్రశాంతమైన వాతావరణంలో 3 అంతస్థుల విశాలమైన భవనం
- అవుట్ పేషంట్స్ కోసం విశాలమైన జనరల్, స్పెషల్ వెయిటింగ్ హాల్స్
- ఇన్ పేషంట్స్ కోసం విశాలమైన జనరల్ వార్డులు, స్పెషల్ రూమ్స్
- ప్రతి వార్డుకీ అనుబంధంగా ప్రత్యేక కన్సల్టేషన్ రూమ్‌లు, వైద్య పరికరాలు
- విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న అధునాతన యంత్ర పరికరాలు
- ఎ.సి. ఆపరేషన్ థియేటర్స్ - అనుభవజ్ఞులైన, అంకితభావం గల వైద్య నిపుణులచే శస్త్రచికిత్సలు
- ఆపరేషన్ అనంతరం ప్రతి పేషంట్ స్థితిగతులపై వ్యక్తిగత పర్యవేక్షణ
- అవసరమైన అన్నిరకాల మందులతో అందుబాటులో ఫార్మసీ
- సరసమైన ధరలకు నమ్మకమైన, నాణ్యత గల కళ్లజోళ్లు
- అవుట్ పేషంట్స్ కోసం ఆసుపత్రి నుంచి బస్‌స్టాండ్‌కి ఉచిత రవాణా సౌకర్యం
- ఆపరేషన్ పేషంట్స్ కోసం సమీప గ్రామాల నుంచి ఉచిత బస్ సౌకర్యం

## వివిధ పరీక్షల కోసం అధునాతన యంత్రాలు

**OCT** (Optical Coherence Tomography)

ఫండస్ కెమెరా

గ్రీన్ లేజర్

విజువల్ ఫీల్డ్ ఎనలైజర్

ఫ్యాకోమెషీన్ (Phaco Emulsifier)

**NCT** (Non Contact Tonometer)

**Zeiss** మైక్రోస్కోప్

**Slit Lamp Bio-Microscopy**

**IOL Master**

**B - Scan**

OUR MISSION - YOUR VISION




**లయన్ డా॥ సిహెచ్. సత్యనారాయణమూర్తి**
ఛైర్మన్



**లయన్ కె.వి.ఆర్. నరశింహారావు**
అడ్మినిస్ట్రేటర్

**RNI Title Code : APTEL 16175 - DAARI DEEPAM (Telugu Monthly)**

Vol : 1 - Issue No : 9 June 2023




if undeliverd please return to:
**B.Ramesh Chandra Babu**
34-15-1, Doddipatal Vaari Thota
Veedhi, Tanuku - 534 211
West Godavari, Ap
Phone No : 93971 14495

Printed Matter - Book Post

To :

Printer, Publisher and Owner Bhupatiraju Ramesh Chandrababu, Published from 34-15-1, Doddipatla Vaari Thota Veedhi, Tanuku - 534 211, AP. Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, 520 004. Editor : DVVS Varma.